సత్యమేవ జయతే


సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+6+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 15
సంచిక: 288

ఆదివారం 8-1-2023



'అవినీతి, అసత్య వార్తలు క్యాన్సర్ కన్నా ప్రమాదకరం'

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



HOME IS WHERE THE STORY BEGINS...

AP RERA No. P03280073150



MVV GV THE GRAND

Sai Priya Layout, Madhurawada, VIZAG

Madhurawada is an amazing neighbourhood spruced with development and design. Marked as the buzzing IT hub full of opportunities for software professionals, it is located on the stretch of NH 16. What makes this place special is its strong connectivity to the city centre, best proximity to schools, hospitals, malls and leisure zones all around. With the appreciation value growing exponentially each year, investing in MVV GV -The Grand is not just about living in the most happening community but also a great value for money.

GRAND LIFESTYLE AWAITS YOU!













PROJECT HIGHLIGHTS

- GVMC-Approved Gated community
- Super Deluxe Construction
- 100% Vaastu compliant
- Clubhouse (5 Floors)- 65,725 sft
- Fully Furnished 3-Star rated Luxury Guest suites
- Balaji Temple
- Indoor & Outdoor games
- Children's Play Area
- Terrace Swimming Pool at Clubhouse
- Ultra-modern Gym (Separate for Ladies & Gents)
- Supermarket
- 322 Seat Mini - Theatre /Auditorium
- Multi-cuisine Food courts & Restaurant
- Walking Track & Jogging Track
- Clinics
- Spa /Saloon /Beauty Parlour
- Designer Landscaped lawns with Sit-outs
- CCTV & Security Intelligence
- Sewage Treatment Plant (STP)
- Open air recreation lawn for small gatherings
- ATM
- Facility Management Initiative-Life membership
- Estate maintenance crew for each block
- 100% Power Back-up
- 24x7 Water & Security
- MyGate
- Wi-Fi Enabled Community
- On-Site Management
- Sewage Treatment Plant
- Valet Trash
- Round-the-clock Maintenance
- Outdoor Mosquito Trap
- Premium Lift Lobbies
- Emergency Assembly Point
- Individual Digital Water Meters
- Service /Cargo Lifts
- Fire Protection System

Hitha Designs (+91-40-2330 6819) www.hitha.com

M.V.V BUILDERS
VISAKHAPATNAM

25 SUCCESSFUL YEARS

Corporate Office
1st Floor, D.No.4-62-1, Plot No. 21
MVV Builders, Near Post office
Lawsons Bay Colony
Visakhapatnam - 530017
www.mvvbuilders.com

Site Office
Plot No. 27, L.P No-2/91,
Madhurawada (Post)
Visakhapatnam - 530048
mvvgvthegrand.sales@gmail.com
www.mvvgvthegrand.com

For sales:
98489 16600, 99129 36600
90713 32233, 90713 30033



సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+6+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00

సంపుటి: 15
సంచిక: 288

ఆదివారం 8-1-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
ఆదివారం ॥ 8-1-2023

రేపు ప్రవాసీ భారతీయ దివస్

జీవితంలో అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో విదేశాలకు వెళ్లినవారు తమను తాము నిరూపించుకునే దిశగా సాగుతారు. కలల లక్ష్యాలను చేరుకోవడానికి శ్రమించడంతో పాటు తమ చుట్టూ ఉన్నవారికి చేయూతనివ్వాలనుకుంటారు. తమ మూలాలను గుర్తుపెట్టుకొని సొంత గడ్డ అభ్యున్నతికి పాటుపడాలని తపిస్తుంటారు. వారి ఆలోచనలతో మరికొందరి అడుగులకు స్ఫూర్తిగా నిలుస్తారు. విదేశాల్లో తాము ఎంచుకున్న రంగాల్లో కృషి చేస్తూనే సేవా కార్యక్రమాల ద్వారా స్వదేశంలో ఉన్నవారికి చేయూతనందిస్తున్నారు విజయవాడ వాసి అయేషా, ఖమ్మం జిల్లా వాసి ఝాన్సీ.


అయేషా


ఝాన్సీరెడ్డి

విదేశాల్లో ఉన్నా స్వదేశంలో సేవ

పిల్లలకు కష్టం విలువ తెలియాలని..

విజయవాడ నుంచి వెళ్లి అమెరికాలో స్థిరపడ్డారు ఆయేషా. ఉద్యోగం, కుటుంబం బాధ్యతలతో బిజీగా ఉన్న ఆమె సేవాకార్యక్రమాలవైపు మళ్లిన ఆలోచనావిధానం గురించి తెలిపారు.

'మా కుటుంబంతో కాలిఫోర్నియాలో స్థిరపడ్డాను. నేను చేస్తున్న సేవాకార్యక్రమాలకు ఇటీవల నాన్‌ప్రాఫిట్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ కూడా అందుకున్నాను. ఉద్యోగినిగా ఉన్న నేను మొదట ఒక తల్లిగా మా పిల్లలకు సేవా ప్రపంచాన్ని పరిచయం చేయాలనుకున్నాను. అదే సమయంలో మా చుట్టుప్రక్కల ఉండే పిల్లల పరిస్థితి గమనించాను. పిల్లల్లో మానవతా విలువలు పెంచాలని కమ్యూనిటీ సర్వీస్ చేయాలనే సదుద్దేశంతో ఏడేళ్ల క్రితం ఎంపవర్ అండ్ ఎక్సెల్ సంస్థని ప్రారంభించాను. ఇప్పుడు వందలాది మందికి పైగా వలెంటీర్లు మా ఆర్గనైజేషన్‌లో సేవలందిస్తున్నారు. మా అమ్మానాన్నలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నారు. వారిని చూడటం కోసం మొదట మా పిల్లలను తీసుకొని ఇండియాకు వచ్చేదాన్ని. మారుమూల గ్రామాల్లోని పాఠశాల పరిస్థితులు ఎలా ఉంటాయో తెలుసు కాబట్టి, ఆ స్కూళ్లలో లైబ్రరీలను ఏర్పాటు చేయాలనే ఆలోచన వచ్చింది. స్వచ్ఛందంగా పనిచేసే మిత్రులు కొందరు పరిచయమయ్యారు. వారితో నిరంతరం కాంటాక్ట్‌లో ఉంటూ అమెరికాలో మేమున్న ప్రాంతంలో సేకరించిన పుస్తకాలను ఆంధ్రాలోని గ్రామాల స్కూళ్లకు అందజేసేవాళ్లం. ఈ కార్యక్రమం ప్రతియేటా నిర్వహించేవాళ్లం. నాతోపాటు ప్రతి యేటా వలెంటీర్లుగా వర్క్ చేసే పిల్లలు కనీసం పది మందినైనా ఇండియాకు తీసుకువచ్చేదాన్ని. వారితో ఇక్కడి స్కూల్ పిల్లలకు వర్క్‌షాప్స్ కండక్ట్ చేసేదాన్ని. ఆ తర్వాత సమస్యలు తెలుస్తున్న కొద్దీ వాటి మీద దృష్టి పెడుతూ వచ్చాను. అందరం ఉపాధి కోసం విదేశాలకు వచ్చినవాళ్లమే. కాని మా మూలాలను ఎప్పటికీ మర్చిపోలేం. ఈ పరిస్థితులలోనే స్వదేశంలోని పిల్లలకు సర్వీస్ చేయాలనుకున్నాను. ట్రైబల్ ఏరియాలోని పిల్లలకు మా సేవలు అందేలా కృషి చేస్తుంటాను. స్వచ్ఛంద సంస్థల ద్వారా మా సేవకార్యక్రమాలను నిర్వహిస్తుంటాం. నిరుపేదలకు ఏదైనా సాయం కావాలని మా దృష్టికి వస్తే ఇక్కడ ఫండ్ రైజింగ్ కి వెబ్‌సైట్ లో ప్రకటిస్తాం. ఇప్పటి వరకు మన వాళ్లు ఎవరో ఒకరు స్పందిస్తూనే ఉన్నారు'' అని తెలిపారు ఆయేషా.

మహిళల శ్రేయస్సు కోసం..

ఖమ్మం జిల్లా వాసి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి. అమెరికాలో రియల్ ఎస్టేట్ రంగంలో తనదైన ముద్ర వేశారు. మహిళలు, బాలికల సంక్షేమం కోసం అక్కడే 'వెటా' పేరుతో స్వచ్ఛంద సంస్థను స్థాపించి, వివిధ కార్యక్రమాల ద్వారా సేవలందిస్తున్నారు. అలాగే, పుట్టి పెరిగిన గడ్డకు మేలు చేయాలనే ఆలోచనతో స్వదేశంలోనూ సేవాకార్యక్రమాలు చేస్తున్నారు.

''లక్ష్యం పెద్దదిగా ఉండాలి. ఎన్ని అడ్డంకులు ఎదురైనా దానిని సాధించే దిశగానే మన అడుగులు ఉండాలి. ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ అమెరికా వెళ్లి, అక్కడ చిన్న చిన్న ఉద్యోగాలు చేశాను. పిల్లలు పుట్టాక వారిని చూసుకునే క్రమంలో ఉద్యోగాన్ని మానేసి, రియల్ ఎస్టేట్ రంగంలోకి వచ్చాను. ఒక మహిళ ఏం చేస్తుంది ఈ రంగంలో అనుకునేవారికి నా విజయం ద్వారానే సమాధానం చెప్పాను. అమెరికాలోని మన భారతీయ మహిళల సమస్యల గురించి అర్థం చేసుకున్నాను. సొంతంగా ఎదగాలనుకునేవారు, ఉద్యోగాలు చేయాలనుకునేవారు, గృహహింస వంటి బాధలు పడేవారు .. అన్ని రకాలుగా జీవితంతో పోరాటం చేసేవారున్నారు. అలాంటివారి శ్రేయస్సు కోసం పనిచేయాలని 'వెటా'ను స్థాపించాను. మన విజయాలను మన అనుకున్న నలుగురికి కూడా పంచాలి. మా సొంత ఊళ్లకు వచ్చినప్పుడు అక్కడి పరిస్థితులను గమనించి అభివృద్ధి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ వచ్చాం. మా ఊరు బనిగండ్లపాడు గ్రామంలోనే కాదు, మా వారు పుట్టి పెరిగిన వరంగల్ జిల్లా తొర్రూరులోనూ అభివృద్ధి కార్యక్రమాలు చేశాం. గ్రంథాలయాలను ఏర్పాటు చేశాం. స్కూల్ భవనాలను కట్టించి, ప్రభుత్వానికి అప్పజెప్పాం. తొర్రూరులో హాస్పిటల్ కట్టించాం. గ్రామపంచాయితీ ఆఫీసు వంటివి ఏర్పాటు చేశాం. మా చుట్టుపక్కల మరో ఆరు గ్రామాల వరకు మా సేవలు అందిస్తుంటాం. విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నది మా ఆలోచన. అందుకే, పేద విద్యార్థులకు ప్రతి యేటా ఆర్థిక సాయం చేస్తుంటాం. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా మాకు చేతనైంత సాయం అందించాలన్నదే మా సిద్ధాంతం. ముందుగా మనకు మనంగా ఎదగాలి. అందుకోసం ఎంతటి కష్టమైనా పడాలి. అలాగే, నలుగురి మేలు కోసం పాటుపడినప్పుడే మన జీవితానికి సంతృప్తి లభిస్తుంది'' అని వివరించారు ఝాన్సీరెడ్డి.

ముగ్గు - ముచ్చట

15 చుక్కలు
7 వరకు
నిలువు చుక్క




మంగిపూడి శకుంతల
సికింద్రాబాద్

21 చుక్కలు
11 వచ్చేవరకు
నందు చుక్కలు




యం. మౌనిక
అనంతపురం

ముగ్గులు పంపవలసిన చిరునామా:
ముగ్గు-ముచ్చట, సాక్షి ఫ్యామిలీ,
సాక్షి టవర్స్, రోడ్ నెం.1,
బంజారాహిల్స్, హైదరాబాద్-34.
ఈ మెయిల్:
muggulu.sakshi@gmail.com
(మీ ఊరుతోపాటు కాలనీ - వీధి పేరు కూడా రాయండి)

శాంతి కోసం స్త్రీ శక్తి





ఎప్పుడు, ఏ అడుగులో మందుపాతర పేలుతుందో తెలియని కల్లోల ప్రాంతం అది. అక్కడ శాంతిపరిరక్షణ కార్యక్రమాలలో పాలుపంచుకోవడం అనేది కత్తి మీద సాముకు మించిన కఠినవ్యవహారం. సుడాన్, దక్షిణ సుడాన్ సరిహద్దులలోని రణక్షేత్రంలో అడుగుపెట్టబోతున్నారు మనదేశ మహిళా శాంతి పరిరక్షకులు. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ ఉద్యమంలో భాగం అవుతూ, లార్జెస్ట్ సింగిల్ యూనిట్‌గా కొత్త చరిత్ర సృష్టించారు ఇండియన్ ఉమెన్ పీస్‌కీపర్స్...

సుడాన్, దక్షిణ సుడాన్‌ల సరిహద్దు నగరం అభేయ్. చక్కని వ్యవసాయానికి, సంపన్న చమురు క్షేత్రాలకు ప్రసిద్ధిగాంచిన 'అభేయ్'పై ఆధిపత్యం కోసం, స్వాధీనం చేసుకోవడం కోసం సుడాన్, దక్షిణ సుడాన్‌లు పోటీ పడుతుంటాయి. ఇరుదేశాల మధ్య సాయుధ ఘర్షణల వల్ల ఈ ప్రాంతానికి శాంతి కరువైంది. రక్తపాతమే మిగిలింది. సరిహద్దు ప్రాంతాలలో జాతి, సాంస్కృతిక, భాష వివాదాలు కూడా హింసకు ఆజ్యం పోస్తున్నాయి.

సుడాన్, దక్షిణ సుడాన్‌ల సాయుధ ఘర్షణలలో అభి నగరంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు ఘోరంగా దెబ్బతిన్నాయి. వందలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. అక్కడ భవిష్యత్ అనేది ప్రశ్నార్థకంగా మారింది.

ఇలాంటి పరిస్థితులలో అభిలో ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. యూఎన్ చేపడుతున్న పీస్‌కీపింగ్ మిషన్‌లలో మన దేశం ముఖ్యమైన పాత్ర నిర్వహిస్తోంది. వాటిలో మహిళల ప్రాతినిధ్యానికి మొదటి నుంచి తగిన ప్రాధాన్యత ఇస్తోంది.

పశ్చిమ ఆఫ్రికా దేశమైన లైబీరియాలో యూఎన్ పీస్‌కీపింగ్ మిషన్ కోసం మన దేశం 2007లో 'ఆల్-ఉమెన్ టీమ్'ను ఏర్పాటు చేసి, అలా ఏర్పాటు చేసిన తొలి దేశంగా గుర్తింపు పొందింది భారత్.

మన మహిళా బృందాలు లైబీరియాలో శాంతిపరిరక్షణ కార్యక్రమాలకు మాత్రమే పరిమితం కాలేదు. వివిధ విషయాలలో స్థానికులను చైతన్యం చేశారు. ప్రజలకు రోల్‌మోడల్‌గా నిలిచారు. అక్షరాస్యతకు ప్రాధాన్యత పెరిగేలా చేశారు.

గత కొంత కాలంగా ఐక్యరాజ్య సమితి శాంతిపరిరక్షణ ఉద్యమాలలో మహిళల ప్రాతినిధ్యానికి ప్రాధాన్యత ఇచ్చి ప్రచారం చేస్తోంది. 2007లోనే 'ఆల్ ఉమెన్' టీమ్ ఏర్పాటు చేయడం ద్వారా ఎన్నో దేశాలకు ఆదర్శంగా నిలిచింది భారత్. 'ఛాంపియన్ ఆఫ్ జెండర్ మెయిన్‌స్ట్రీమింగ్'గా గుర్తింపు పొందింది.

ప్రపంచ వ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి చేపడుతున్న శాంతిపరిరక్షణ ఉద్యమాలలో మన దేశ మహిళలకు మంచి పేరు ఉంది. ధైర్యంగా విధులు నిర్వహించడమే కాదు, స్థానికులతో కలిసిపోతున్నారు. వారి కుటుంబాల్లో ఒకరిగా మారుతున్నారు. మహిళల సమస్యలను అర్థం చేసుకొని వారిని చైతన్యం వైపు నడిపిస్తున్నారు.

తాజాగా 'అభేయ్' ప్రాంతంలో విధులు నిర్వహించే 'లార్జెస్ట్ సింగిల్ యూనిట్'గా ఇండియన్ ఉమెన్ పీస్‌కీపర్స్ చరిత్ర సృష్టించారు. ఈ యూనిట్‌లో వివిధ హోదాలలో ఉన్న 27 మంది మహిళలు పనిచేస్తున్నారు.

కాస్త వెనక్కి వెళితే... కిరణ్ బేడీ, మేజర్ సుమన్ గవాని, శక్తిదేవి... మొదలైన అధికారులు ఐక్యరాజ్య సమితి శాంతిపరిరక్షణ ఉద్యమాలలో తమదైన ముద్ర వేసి ఎంతోమందికి స్ఫూర్తి ఇచ్చారు.

హెల్త్

చలికాలం

కొన్ని ఆరోగ్య సమస్యలు... సూచనలు!

చలికాలం కొన్ని ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. కండరాల నొప్పులూ, కీళ్లనొప్పులూ, కొన్నిరకాల చర్మ సమస్యలు వచ్చే ఆస్కారం ఉంటుంది. అంతేకాదు... ఈ సమయంలోనే కొన్ని వైరస్‌లు మరింతగా విజృంభిస్తాయి. దాంతో ముక్కు, ఊపిరి తిత్తులకు సంబంధించిన సమస్యలూ సాధారణంగా కనిపిస్తాయి. ఈ సీజన్‌లోని వాతావరణమే ఈ సమస్యలను తెచ్చిపెడుతుంది. ఈ సీజన్‌లో సాధారణంగా వచ్చే ఆరోగ్య సమస్యలు, వాటికి పరిష్కారాలేమిటో తెలుసుకునేందుకు ఉపయోగపడే కథనం.



కండరాలూ... కీళ్లనొప్పులు


చలికాలంలో కండరాల నొప్పులు, కీళ్లనొప్పులు తీవ్రమై, మరింతగా పెరిగినట్లుగా అనిపించడం బాధితులకు అనుభవంలోకి వచ్చే విషయమే. ఇందుకు కొన్ని అంశాలు కారణమవుతాయి.

- చలి కారణంగా దేహం పైభాగం వేడిని కోల్పోతుంది. దాంతో మన చర్మం పైభాగంలోని రక్తనాళాలు కుచించుకుపోతాయి. ఇలా కుచించుకుపోవడాన్ని వాసో కన్‌స్ట్రిక్షన్ అంటారు. ఫలితంగా ఆ ప్రాంతాలకు రక్తప్రసరణ కూడా ఒకింత తగ్గుతుంది. దాంతో చర్మంలోని నొప్పిని గ్రహించే భాగాలైన పెయిన్ సెన్సర్స్ మరింత ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. దీనివల్ల చిన్న దెబ్బకే ఎక్కువ నొప్పి అనిపిస్తుంది. అందుకే చలికాలంలో ఒంటికి గాయాలైతే... నొప్పి తీవ్రత ఎక్కువగా అనిపిస్తుంటుంది. కండరాల నొప్పులు పెరగడానికి ఇది ఓ కారణం.
- ఈ సీజన్‌లో చలికి కీళ్లు బిగుసుకుపోతుంటాయి. ఫలితంగా వాటిలోని సాధారణ కదలికలు తగ్గుతాయి. ఈ తగ్గుదల కారణంగా మనం చేసే కొద్దిపాటి వ్యాయామమూ తగ్గుతుంది. ఫలితంగా పోషకాలూ సరిగా అందవు. ఈ కారణం చేత కూడా కీళ్ల నొప్పులు బాగా పెరిగిపోతాయి.
- చాలామందిలో చలికాలంలో నొప్పిని భరించే శక్తి తగ్గుతుంది. అందుకే బాధితులు మామూలు రోజుల్లో అనుభవించే నొప్పులు కూడా ఈ కాలంలో పెరిగినట్లుగా అనిపిస్తాయి.
- మామూలుగా ఇతర కాలాలతో పోలిస్తే... ఈ సీజన్‌లో సూర్యుడు చాలా తక్కువ సేపు ఉంటాడు. ఫలితంగా చలికాలంలో పగటి నిడివి తగ్గుతుంది. దాంతో మనం సూర్యరశ్మికి ఎక్స్‌పోజ్ అయ్యే కాలమూ తగ్గుతుంది. ఈ కారణం చేత మన ఎముకలకు అవసరమైన విటమిన్-డి మోతాదూ తగ్గుతుంది.

ఒళ్లునొప్పులు, కండరాల నొప్పులూ... పరిష్కారాలు

- బయట చలిగా ఉన్నప్పుడు దేహానికి తగినంత వేడినిచ్చే దుస్తుల్ని ధరించాలి. చేతులకు గ్లౌవ్స్, కాళ్లకు సాక్స్ వేసుకోవడం మంచిది. ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి మోకాళ్ల, మోచేతుల వద్ద మందంగా ఉండే దుస్తులు వాడాలి.
- ఈ సీజన్‌లో వ్యాయామాలు చేయాలి. ఫలితంగా రక్తసరఫరా ఉత్తేజితమై మామూలు స్థాయికి రావడంతో నొప్పిని తెలిపే సెన్సర్స్ కూడా పనిచేస్తాయి. దాంతో చాలావరకు నొప్పి తగ్గుతుంది.
- చాలామంది చలి కారణంగా నీళ్లు తక్కువగా, కాఫీ, టీ వంటివి ఎక్కువగా తాగేస్తారు. దళసరిగా ఉండే మందపాటి దుస్తులు, స్వెటర్లు ధరిస్తారు. దాంతో మనకు తెలియకుండానే మనం చెమట రూపంలో నీటిని కోల్పోవడం వల్ల మనకు తెలియకుండానే దేహం డీహైడ్రేషన్‌కు లోనవుతుంది. ఈ కారణాల వల్ల శరీరంలో నీళ్లు, లవణాల మోతాదులు గణనీయంగా తగ్గిపోతాయి. అందుకే ఈ సీజన్‌లో వీలైనంత ఎక్కువగా నీళ్లు తాగుతూ ఉండాలి.
- అవసరమైనవారు డాక్టర్ సలహా మేరకు విటమిన్-డి సప్లిమెంట్స్ వాడాలి. ఒకవేళ ఆస్టియో ఆర్థరైటిస్ బాధితులైతే ఈ సీజన్ వారిని మరిన్ని బాధలకు గురిచేస్తుంది. ఇలాంటివారు తమ డాక్టర్ సలహా మేరకు విటమిన్-డి సప్లిమెంట్లు తప్పక వాడాల్సిందే. మాంసాహారులైతే కొవ్వు తక్కువ ఉండే మాంసాహారాలనూ, అలాగే డి-విటమిన్ ఉండే వెన్న, పాలు వంటి పదార్థాలు ఈ సీజన్‌లో ఎక్కువగా తీసుకుంటూ ఉండాలి.
- ఈ సీజన్‌లో వీలైనంత మేరకు దెబ్బలు తగలకుండా జాగ్రత్త పడాలి. బయటకు వెళ్తున్నప్పుడు ఎదురురాళ్లు తగలకుండా మంచి షూస్ ధరించాలి. వేళ్లు బయటకు కనపడే చెప్పులు, స్లిప్పర్స్ వేసుకున్నప్పుడు వేళ్లకు ఎదురురాయి తగిలి, చిన్నదెబ్బ తగిలినా, జివ్వుమనడం, బాధ ఎక్కువగా ఉండటం తెలుస్తుంది. షూస్ వల్ల కాళ్లకూ, కాలివేళ్లకు పూర్తి రక్షణ కలుగుతుంది. వ్యాయామం చేస్తున్నప్పుడు మోకాళ్లకు ధరించే నీ-ప్యాడ్స్, నీ క్యాప్స్ వంటి ఉపకరణాలు ధరించడం వల్ల దెబ్బలను వీలైనంతగా నివారించుకోవచ్చు.

చలికాలంలో ఈ సూచనలూ, జాగ్రత్తలతో కీళ్ల, కండరాల నొప్పులను చాలావరకు నివారించుకోవచ్చు. బాధల నుంచి చాలావరకు రక్షణ పొందవచ్చు. ఈ సూచనలు పాటించాక కూడా కండరాల నొప్పులు, కీళ్ల నొప్పులు తగ్గకపోతే ఒకసారి డాక్టర్‌ను కలిసి తగిన పరీక్షలు, ఆ మేరకు చికిత్స తీసుకోవడం చాలా అవసరం.


డాక్టర్ కె. శివరాజు
సీనియర్ ఫిజీషియన్

జలుబు... ఇతర వైరల్ జ్వరాలు

మనలో జలుబు రావడానికి తాజాగా దాదాపుగా సమాజంలో అందరినీ బాధపెట్టిన కరోనాతోపాటు మరో రెడువందల రకాల వైరస్‌లు కారణం. ఈ వైరస్‌లను, వాటిలో కనిపించే కొన్ని సమాన లక్షణాలను బట్టి గ్రూపులు చేస్తే అందులో ఆరు రకాల గ్రూపులతో జలుబులు వస్తుంటాయని తేలింది. అవే... 1) ఇన్‌ఫ్లుయెంజా, 2) పారా ఇన్‌ఫ్లుయెంజా, 3) రైనోవైరస్, 4) ఎడినో వైరస్, 5) హ్యూమన్ రెస్పిరేటరీ సిన్సీషియల్ వైరస్ 6) ప్రస్తుతం మళ్లీ మరోసారి బీఎఫ్-7 వేరియెంట్ అంటూ ఆందోళన పరుస్తున్న కరోనా వైరస్... ఇవన్నీ జలుబులో కనిపించే లక్షణాలను వ్యక్తపరిచే వైరస్‌లే.

లక్షణాలు...

జలుబులో కొద్దిగా జ్వరం, తలనొప్పి, గొంతునొప్పి, గొంతులో గరగర, ముక్కు నుంచి కళ్ల నుంచి నీరు కారడం, ఒళ్లునొప్పుల వంటి లక్షణాలు కనిపిస్తాయి. సాధారణంగా వైరస్ సోకాక 5-7 రోజుల్లో ఈ లక్షణాలన్నీ తగ్గిపోతాయి. అయితే అరుదుగా కొన్నిసార్లు మాత్రం ఈ వైరస్‌లు ఊపిరితిత్తుల్లోకి ప్రవేశించి నిమోనియా అనే ప్రమాదకరమైన పరిస్థితికి కారణమవుతాయి.

శ్వాసవ్యవస్థలోని పైభాగంలో అంటే అప్పర్ రెస్పిరేటరీ ట్రాక్ట్‌లో ఉంటే సమస్య దానంతట అదే తగ్గిపోతుంది. కానీ వైరస్ మరికాస్త లోతుకు వెళ్లి లోయర్ రెస్పిరేటరీ ట్రాక్ట్ వరకు వ్యాపిస్తే అది నిమోనియాకు దారితీస్తుంది. అప్పుడు సమస్య తీవ్రమవుతుంది. కొన్నిసార్లు ముక్కు, శ్వాసకోశ వ్యవస్థల్లోని సన్నని ఎపిథీలియల్ పొర దెబ్బతినడం వల్ల అక్కడికి బ్యాక్టీరియా చేరి సైనసైటిస్, ఫ్యారింజైటిస్ వంటి కొన్ని ఇతర సమస్యలూ వచ్చే అవకాశమూ ఉంది.

ఇక ఇప్పుడు మరోసారి చైనా వంటి ప్రాంతాల్లో సమస్య వస్తుండటంతో, మన దగ్గర కూడా బీఎఫ్-7 కేసులు కొన్ని కనిపిస్తుండటంతో మునుపటిలాగే మాస్కులు ధరించడం, తరచూ సబ్బుతో, శానిటైజర్‌తో చేతులు కడుక్కోవడం, భౌతిక దూరాలను పాటించడం, గుంపులకు దూరంగా ఉండటం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఇవన్నీ మనకు మునుపు కూడా తెలిసిన విషయాలే.

నివారణ... * సమతుల ఆహారం తీసుకుంటూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. దాంతో రోగనిరోధక శక్తి పెంపొందుతుంది. దీనివల్ల జలుబే గాక మరెన్నో రుగ్మతలనుంచి రక్షణ లభిస్తుంది. * జలుబు వచ్చినవారు చేతిరుమాళ్లు, టిష్యూపేపర్లు వంటివాటిని అడ్డుపెట్టుకోవడం అవసరం. ఇదే జాగ్రత్త కరోనా వ్యాప్తినీ అరికడుతుందని గుర్తుపెట్టుకోవాలి. దీనికితోడు చేతుల శానిటైజేషన్, భౌతిక దూరం జాగ్రత్తలూ ఇటు జలుబునూ, అటు కరోనానూ నివారిస్తాయి.

చికిత్స: సాధారణంగా దీనికి చికిత్స లేదు... లక్షణాలను బట్టి జ్వరానికి పారాసిటమాల్, ముక్కులు పట్టేసినప్పుడు నాసల్ డీ-కంజెస్టెంట్స్‌తో ఉపశమనం కలగవచ్చు. గొంతునొప్పి, గొంతులో గరగర ఉన్నవారు లోజెంజెర్స్ వాడవచ్చు. అలాగే ఉప్పునీళ్లతో పుక్కిలించవచ్చు.

థైరాయిడ్ క్యాన్సర్

మెడ కింది భాగంలో ఉండే థైరాయిడ్ గ్రంథి థైరాక్సిన్ అనే హార్మోన్ విడుదల చేస్తుంది. హార్మోన్లు విడుదల చేసే గ్రంథుల్లో ఒక పెద్ద గ్రంథి అయిన థైరాయిడ్ మన జీవ ప్రక్రియలన్నింటినీ నియంత్రిస్తుంది. అందుకే బాగా బరువు పెరిగినా, తగ్గినా, జుట్టు ఎక్కువగా రాలినా, అవాంఛిత రోమాలు వచ్చినా, గుండె దడ, నెలసరి సరిగ్గా రాకపోవడం, కళ్లు బయటకు వచ్చినట్టు ఉండటం, మానసిక స్థితిలో అనేక మార్పులు (మూడ్ డిజార్డర్స్) ఇలాంటి లక్షణాలు కనిపిస్తే థైరాయిడ్ హార్మోన్‌లో హెచ్చు తగ్గులను తెలిపే టీ3, టీ4, టీఎస్‌హెచ్ పరీక్షలను చేయించుకోవడం తప్పనిసరి. అంతేకాదు... ఈ గ్రంథి క్యాల్షియమ్‌ను నియంత్రించే కాల్సిటోనిన్ అనే హార్మోన్‌ను కూడా విడుదల చేస్తుంది.

అయితే పై సమస్యలన్నీ థైరాయిడ్ గ్రంథి పనితీరుకు సంబంధించినవి. థైరాయిడ్ గ్రంథి మీద ఒక గడ్డ ఏర్పడి, అది అపరిమితంగా పెరిగిపోవడమే థైరాయిడ్ క్యాన్సర్. చాలామందిలో వయసు పెరిగేకొద్దీ కనిపించే ఈ నాడ్యూల్స్ (కణుతులు) 95 శాతం వరకు క్యాన్సర్‌కు సంబంధించినవి కావు.



జెనెటిక్ మ్యూటేషన్, ఏవైనా కారణాల వల్ల ఎక్కువగా రేడియేషన్‌కు గురవడం, న్యూక్లియర్ పవర్ ప్లాంట్స్‌కు బాగా దగ్గరలో ఉండటం, ఫ్యామిలీ హిస్టరీలో గాయిటర్ (థైరాయిడ్ గ్రంథి వాపు) సమస్య వంటి సమస్యలు థైరాయిడ్ క్యాన్సర్‌కు కొంతవరకు కారణం కావచ్చు. పురుషులలో కంటే మూడు రెట్లు ఎక్కువగా స్త్రీలలో కనిపించే ఈ క్యాన్సర్‌ను ముందుగా తెలుసుకుంటే పూర్తిగా నయం చేయవచ్చు.

ఆసియా దేశాలలో స్త్రీలలో ఎక్కువగా కనిపించే ఈ క్యాన్సర్‌లో... పాపిలరీ థైరాయిడ్ క్యాన్సర్ అనేది ఒక రకం. ఈ తరహా క్యాన్సర్‌లో 80% వరకు ఇదే ఉంటుంది. ఫాలిక్యులార్ థైరాయిడ్ క్యాన్సర్, మెడ్యులరీ థైరాయిడ్ క్యాన్సర్, ఎనాప్లాస్టిక్ థైరాయిడ్ క్యాన్సర్, థైరాయిడ్ లింఫోమా అనే ఐదు రకాలుగా వ్యక్తమవుతుంది.

మన దేశంలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ తీరప్రాంతాల్లో నివసించేవారిలో పాపిలరీ క్యాన్సర్ ఎక్కువ. పిల్లలు రేడియేషన్‌కు ఎక్కువగా గురయితే ఈ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువ.

మెడ భాగంలో గడ్డ కనిపించినా, గొంతులో మార్పు, బొంగురుపోయినట్లు ఉండటం, మింగడం కష్టంగా ఉండటం, మెడలోనూ, గొంతులో నొప్పి, శ్వాస కష్టంగా ఉండటం, లింఫ్ నాళాల్లో నొప్పి, వాపు లాంటి లక్షణాల్లో ఏదైనా కనిపించినప్పుడు అల్ట్రాసౌండ్ సహాయంతో చేసే నీడిల్ బయాప్సీ వంటి పరీక్షలు చేసి క్యాన్సర్ ఉన్నదా లేదా అని నిర్ధారణ చేస్తారు. ఇంకా అవసరాన్ని బట్టి న్యూక్లియర్ స్కాన్, సీటీ స్కాన్, ఎమ్మారై, థైరాయిడ్ ఇమేజింగ్ వంటి పరీక్షలు కూడా చేసి క్యాన్సర్ ఏ దశలో ఉంది, ఎంతవరకు వ్యాప్తి చెందింది అనే అంశాలు నిర్ధారణ చేసుకుని, చికిత్స మొదలుపెడతారు.

థైరాయిడ్ క్యాన్సర్ టైపు, స్టేజ్‌లను బట్టి చికిత్స చేసే పద్ధతులు ఉంటాయి. అవసరాన్ని బట్టి గడ్డవరకే తీసివేయడం లేక మొత్తం థైరాయిడ్ గ్రంథిని తీసేయడం, రేడియో యాక్టివ్ అయోడిన్, హార్మోన్ ట్రీట్‌మెంట్ బయటి నుంచి రేడియేషన్ ఇవ్వడం వంటివి చేస్తారు. మెడ ముందు చిన్నవిగా ఉన్న థైరాయిడ్ గడ్డలను ఇప్పుడు కీహోల్ సర్జరీ ద్వారా కూడా తీసేయడం జరుగుతోంది. ఈ సర్జరీకి అనుభవజ్ఞులైన సర్జన్స్ చాల ముఖ్యం. లేదంటే మాట పడిపోవడం, గాలిపీల్చడం కష్టంగా ఉండటం, చుట్టూ ఉన్న నరాలు దెబ్బతినడం, పారాథైరాయిడ్ గ్రంథి దెబ్బతిని క్యాల్షియమ్ లెవల్స్ పడిపోవడం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. బయటి నుంచి ఇచ్చే రేడియేషన్ థెరపీతోపాటు, రేడియో యాక్టివ్ అయోడిన్‌ను క్యాప్సూల్ రూపంలో లేదా లిక్విడ్ రూపంలో ఇస్తారు. సాధారణంగా ఈ క్యాన్సర్‌కు కీమోథెరపీని... ఇంకే చికిత్సలూ పనిచేయనప్పుడు ఇస్తారు.


శస్త్రచికిత్స తర్వాత థైరాయిడ్ హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీని జీవితాంతం వాడాలి.

సర్జరీ చేసి,చికిత్స ఇచ్చిన తర్వాత కూడా క్యాన్సర్ కణాలు ఎక్కడైనా మిగిలి ఉంటే తిరిగి శరీరంలో ఎక్కడైనా క్యాన్సర్ రావచ్చు. కాబట్టి ఎప్పటికప్పుడు డాక్టర్ల పర్యవేక్షణలో ఉండాలి. చాలావరకు థైరాయిడ్ క్యాన్సర్‌కు విజయవంతంగా చికిత్స చేస్తున్నప్పటికీ, చికిత్స ఎంతవరకు విజయవంతం అవుతుంది, తర్వాత వారి జీవితకాలం ఎంతవరకు ఉంటుంది అన్న విషయాలు ఈ కాన్సర్‌ను ఎంత ముందుగా గుర్తించారు, ఏ రకమైన క్యాన్సర్, ఆ క్యాన్సర్ ప్రవర్తన తీరు వంటి అంశాల మీద ఆధారపడి ఉంటుంది. అయితే ఈ క్యాన్సర్ సర్జరీ సున్నితమైనది కాబట్టి అనుభవం ఉన్న సర్జన్, మంచి సదుపాయాలు ఉన్న హాస్పిటల్‌కు వెళ్తే, సర్జరీ తర్వాతి ఇబ్బందులు చాలావరకు తగ్గుతాయి.

రేడియేషన్‌కు, న్యూక్లియర్ పవర్ ప్లాంట్స్‌కు దూరంగా ఉండటం ద్వారా కొంతవరకు ఈ క్యాన్సర్‌ను నివారించవచ్చు. కానీ ఇది ఎందుకు వస్తుందో ఖచ్చితమైన కారణాలు తెలియవు. కాబట్టి లక్షణాలు కనిపించగానే స్పందించడం ముఖ్యం.



డా. సీహెచ్. మోహన వంశీ
చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్ట్,
ఒమెగా హాస్పిటల్స్, హైదరాబాద్
ఫోన్ నంబరు 9849022121


'రాష్ట్రాన్ని దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా తీర్చిదిద్దాలనేది నా స్వప్నం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+6+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00 సంపుటి: 15 సంచిక: 288

SUNDAY Special ఆదివారం 8-1-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



టి20 సిరీస్ భారత్ సొంతం

శ్రీలంకతో జరిగిన మూడో టి20లో 91 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించింది. 2-1తో సిరీస్‌ను గెలుచుకుంది. సూర్యకుమార్ యాదవ్ సెంచరీతో చెలరేగాడు.

- వివరాలు VIలో



బీసీసీఐ సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా చేతన్

బీసీసీఐ ఐదుగురు సభ్యులతో కొత్త సెలక్షన్ కమిటీని ప్రకటించింది. చైర్మన్‌గా చేతన్ శర్మ, సభ్యులుగా సలీల్ అంకోలా, సుబ్రతో బెనర్జీ, శివ్ సుందర్ దాస్, ఎస్.శరత్‌ను నియమించింది.

- వివరాలు VIలో



'ఎయిరిండియా' నిందితుని అరెస్టు

ఎయిరిండియా విమానంలో ప్రయాణికురాలిపై మూత్రం పోసిన ఘటనలో నిందితుడు శంకర్‌మిశ్రాను పోలీసులు అరెస్టు చేశారు.

వివరాలు 6లో ▸



మెక్ కార్తీ విజయం

అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్‌గా రిపబ్లికన్ నేత కెవిన్ మెక్‌కార్తీ ఎన్నికయ్యారు. 435కి గాను ఆయనకు 216 ఓట్లు వచ్చాయి.

వివరాలు 6లో ▸



పాక్‌లో నిత్యావసరాలకూ కటకట

పాక్‌లో ఏమీ కొనేటట్టు లేదు.. తినేటట్టు లేదు.. కొందామన్నా దొరికేటట్టు లేదు. ప్రధాన ఆహారమైన గోధుమ పిండీ దొరకట్లేదు.

వివరాలు 6లో ▸



200 కోట్ల ప్రయాణాలు

'చున్ యున్' వేడుకల 40 రోజుల్లో చైనీయులు దేశ, విదేశాల నుంచి సొంతూళ్లకు 200 కోట్ల ప్రయాణాలు చేయనున్నట్లు అంచనా.

వివరాలు 6లో ▸

ఏది నిజం?

ప్రాణాలు తీసే సభల కోసం.. రామోజీ మరో ఉద్యమం!

- రోడ్లపై మాత్రమే సభలను నిషేధించిన ప్రభుత్వం
- ఆ జీవోకు వక్రభాష్యం చెబుతూ.. ర్యాలీలనూ నిషేధించారని వార్తలు
- రోజూ మంత్రులు ఎక్కడకు వెళ్లినా.. వీరికి వర్తించవా? అంటూ కథనాలు
- మంత్రులు వెళ్లినపుడు అక్కడకు జనం వస్తే.. వారితో కలిసి నడిస్తే తప్పా?
- గురు, శుక్రవారాల్లో కుప్పంలో చంద్రబాబు ర్యాలీలు.. దానికి 'పాదయాత్ర' అని పేరుపెట్టి మరీ ప్రచురించిన 'ఈనాడు'
- జీవోను ఉల్లంఘిస్తూ ఒకటి, రెండు చోట్ల రోడ్డుపై ప్రసంగించిన బాబు
- వాటిని ప్రచురించకుండా.. బాబు బైఠాయింపు ఫొటోలే వేసిన రామోజీ
- అయినా రోడ్లపై సమావేశాలు, సభలను నిషేధించటం తప్పా?

4లో

● మేడిన్ ఆంధ్రా బ్రాండింగ్

ఎగుమతుల్లో జోష్

రాష్ట్ర ప్రభుత్వ చర్యలతో మూడేళ్లలో 50 శాతం పెరుగుదల

- విదేశీ మార్కెట్ ఎగుమతి అవకాశాలపై ప్రత్యేక దృష్టి
- 2019–20లో రాష్ట్రం నుంచి రూ.1,04,829 కోట్ల వాణిజ్య ఎగుమతులు
- ఈ ఏడాది రూ.1.50 లక్షల కోట్లు దాటుతుందని అంచనా
- గత అక్టోబర్ నాటికి రూ.93,938 కోట్ల ఎగుమతుల నమోదు
- 26 జిల్లాలకు ప్రత్యేక ఎగుమతుల కార్యాచరణ ప్రణాళిక
- 2030 నాటికి దేశ ఎగుమతుల్లో 10% వాటా సాధించడమే లక్ష్యం
- ఇందుకు అనుగుణంగా 4 గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు, 9 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం
- ఫిషింగ్ హార్బర్లతో అదనంగా 4.5 లక్షల టన్నుల మత్స్య సంపద
- ప్రభుత్వ చర్యలతో ఎగుమతుల సన్నద్ధత సూచీల్లో ఏపీ ర్యాంకు మెరుగు

రాష్ట్రంలో ఒక్కో జిల్లా ఒక్కో వస్తువుకు పేరుగాంచింది.. ఈ వస్తువులను గుర్తించి దిగుమతి చేసుకుంటున్న దేశాలు.. ఇతర దేశాల్లోనూ ఈ తరహా వస్తువులకు ఉన్న మార్కెటింగ్ అవకాశాలు.. విదేశీయులు నచ్చేలా, మెచ్చేలా ఈ వస్తువుల నాణ్యతను మరింత మెరుగు పరచడంతో పాటు ధ్రువీకరించడం.. నిర్ణీత వ్యవధిలోగా ఆయా దేశాలకు ఎగుమతి చేసేలా మౌలిక సదుపాయాలు విస్తృతం చేయడం.. తదితర విషయాల్లో మూడేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవ అద్భుత ఫలితాలిస్తోంది. మన ఉత్పత్తులన్నింటికీ 'మేడిన్ ఆంధ్రా' బ్రాండింగ్ ద్వారా ఎగుమతులు రయ్.. మంటూ దూసుకెళ్తున్నాయి. పోర్టులు, హార్బర్ల నిర్మాణంతో భవిష్యత్తులో మరెన్నో దేశాల్లో ఏపీ బ్రాండ్లు హల్‌చల్ చేయనున్నాయి.



సాక్షి, అమరావతి: అంతర్జాతీయంగా పలు దేశాల్లో ఉన్న మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకుంటూ రాష్ట్ర ఎగుమతులను పెంచే విధంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లో మేడిన్ ఆంధ్రా బ్రాండ్‌కు ప్రచారం కల్పించడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ముఖ్యంగా మన దేశం నుంచి ఎగుమతి అవుతున్న ఉత్పత్తులను గుర్తించి, ఆ దేశాల్లో మరింతగా విస్తరించడానికి కావాల్సిన నాణ్యతా ప్రమాణాలను ఏ విధంగా పాటించాలన్నదానిపై ఎగుమతిదారులకు అవగాహన కల్పిస్తుండటంతో గత మూడేళ్లలో రాష్ట్ర ఎగుమతులు 50 శాతం మేర

మిగతా 2వ పేజీలో ▶

నేడు గ్రూప్‌-1 ప్రిలిమ్స్

- 18 జిల్లాల్లోని 297 పరీక్ష కేంద్రాల్లో నిర్వహణ
- హాజరు కానున్న 1,26,449 మంది అభ్యర్థులు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో గ్రూప్‌–1 పోస్టుల భర్తీకి నేడు (ఆదివారం) ప్రిలిమినరీ పరీక్ష (స్క్రీనింగ్ టెస్ట్) జరగనుంది. పరీక్ష కోసం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) పకడ్బందీగా ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 18 జిల్లాల్లోని 297 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నారు. మొత్తం 1,26,449 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12 వరకు పేపర్‌–1, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు

మిగతా 2వ పేజీలో ▶

12 నుంచి 18 వరకు

సంక్రాంతి సెలవులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని పాఠశాలలకు ఈనెల 12వ తేదీ నుంచి సంక్రాంతి సెలవులు ప్రారంభం కానున్నాయి. ఈనెల 18 వరకు మొత్తం 7 రోజుల పాటు సెలవులుంటాయి. ముందు సంక్రాంతి సెలవులను 11 నుంచి 16 వరకు ఇచ్చేలా అకడమిక్ క్యాలెండర్‌ను ప్రకటించారు. 17న స్కూళ్లు తిరిగి ప్రారంభించేలా సెలవులు నిర్ణయించారు. అయితే 16న కనుమ ఉండడం, అదే రోజు ఊర్ల నుంచి బయలుదేరి మరునాడే స్కూళ్లకు రావడం అంటే ఇబ్బంది అవుతుందని పలు సంఘాలు, ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేశారు. సెలవులను 18వ తేదీవరకు పొడిగించాలని కోరారు. ఆ మేరకు



పాఠశాలల పనిదినాలకు ఇబ్బంది కలుగకుండా కొత్తగా సెలవుల షెడ్యూల్‌ను విద్యా శాఖ ప్రకటించింది. ఈ 7 రోజుల సెలవు దినాల్లో ఒక రోజు కాంపన్సేటరీ సెలవు అని విద్యాశాఖ పేర్కొంది.

కందుకూరు, గుంటూరు ఘటనలపై విచారణ కమిషన్

కమిషన్ ఆఫ్ ఎంక్వైరీగా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.శేషశయనారెడ్డి

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం..
- తొక్కిసలాటకు కారణాలు.. కారకులెవరో తేల్చాలని నిర్దేశం
- ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చర్యలను ప్రతిపాదించాలని సూచన
- బాధ్యతల స్వీకారం నుంచి నెలలోగా విచారణ పూర్తి చేసి నివేదిక ఇవ్వాలి

2లో



అర్చకులకు పూర్తి వైద్య ఖర్చుల చెల్లింపు

- అర్చక సంక్షేమ నిధి నుంచి చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

■ దేవదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో పనిచేసే అర్చకులు, వారి కుటుంబ సభ్యుల్లో ఎవరైనా అనారోగ్యం పాలైతే నూరు శాతం వైద్య ఖర్చులను అర్చక సంక్షేమ నిధి నుంచి తిరిగి చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. అర్చకుల సంక్షేమం దృష్ట్యా సీఎం జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు.

2లో



'కార్పొరేట్'కు కన్నుకుట్టేలా..

- టీడీపీ ప్రభుత్వంతో పోలిస్తే బోధనాస్పత్రుల్లో పెరిగిన ఓపీ, ఐపీ, సర్జరీలు
- రాష్ట్రవ్యాప్తంగా 2018–19లో సుమారు 2.98 లక్షల సర్జరీలు.. అదే 2022 ఏప్రిల్ నుంచి డిసెంబర్ మధ్య 3.61 లక్షల సర్జరీలు
- రోజుకు 22 వేలకు పైగా ఓపీలు నమోదు





ప్రకాశం జిల్లాకు చెందిన ఓ వ్యక్తి 2017 నుంచి ఉన్నట్లుండి కండరాలు బిగుసుకుపోయే సమస్యతో బాధపడుతున్నాడు. ఒంగోలు, గుంటూరు, విజయవాడల్లోని కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స తీసుకున్నా ఫలితం లేకపోవడంతో నాలుగేళ్లపాటు నరకయాతన అనుభవించాడు. వెళ్లిన ప్రతి ఆస్పత్రిలో సీటీ స్కాన్, ఎంఆర్ఐ, ఎక్స్‌రే అంటూ శరీరంలోని ప్రతి అవయవాన్ని పరిశీలించారు. ఒకరు వెన్నెముకలో సమస్య ఉందని, మరొకరు నాడీవ్యవస్థలో సమస్య ఉందని.. అనేక రకాల మందులు రాసిచ్చి ఫీజులు గుంజారే తప్ప ఎక్కడా నయంకాలేదు. చివరి ప్రయత్నంగా 2021లో బాధితుడిని కుటుంబసభ్యులు గుంటూరు జీజీహెచ్‌కి తీసుకెళ్లారు. వైద్యపరీక్షల అనంతరం అతడు 'స్టిఫ్ పర్సన్ సిండ్రోమ్' అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్నట్టు న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ సుందరాచారి నిర్ధారించారు. మూడ్రోజుల చికిత్స తరువాత ఆ వ్యక్తి అందరిలాగే లేచి నడవడం ప్రారంభించాడు.

- వివరాలు 8లో

పుంజు భలే రంజుగా!



- సంప్రదాయం నుంచి సంపాదనగా మారిన కోడి పందాలు

7లో

ఇక ఆన్‌లైన్‌లోనే వివాహ రిజిస్ట్రేషన్లు

- రిజిస్ట్రేషన్ల శాఖ వెబ్‌సైట్‌లో ప్రత్యేకంగా రెండు ఆప్షన్లు
- ఆన్‌లైన్‌లో వివరాలు పూర్తి చేసి స్లాట్ బుక్ చేసుకోవాలి
- ఆ తర్వాత సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో సర్టిఫికెట్ జారీ

- వివరాలు 2లో


పల్నాడు జిల్లా ముప్పాళ్లలో మహిళకు పింఛన్ అందజేస్తున్న మంత్రి అంబటి రాంబాబు


బాపట్ల జిల్లా భట్టిప్రోలులో లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్న మంత్రి మేరుగు నాగార్జున




పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో పింఛన్లు ఇస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి


చిత్తూరు జిల్లా సోమల మండలం కందూరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ఇక ఆన్‌లైన్‌లోనే వివాహ రిజిస్ట్రేషన్లు

- ప్రస్తుతం ప్రయోగాత్మకంగా ప్రారంభమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు
- త్వరలో పూర్తి స్థాయిలో ప్రారంభం



సాక్షి, అమరావతి: ఇక వివాహ రిజిస్ట్రేషన్లు మరింత సులభతరం కానున్నాయి. ఆన్‌లైన్‌లోనే నమోదు చేసుకునే విధానాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటికే ప్రయోగాత్మకంగా ఆన్‌లైన్‌లో వివాహ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. త్వరలో పూర్తి స్థాయిలో ఈ విధానం అందుబాటులోకి రానుంది. ఇప్పటివరకు హిందూ వివాహాలు, ప్రత్యేక వివాహాలను సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో మాన్యువల్‌గా రిజిస్టర్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకు అవసరమైన ఫొటోలు, ఆధార్ కార్డులు, ముగ్గురు సాక్షులతో రిజిస్ట్రేషన్ చేసుకునేవాళ్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి సంబంధిత ఫామ్ పూర్తి చేసి సబ్ రిజిస్ట్రార్‌కి ఇచ్చేవారు. ఆయన దాన్ని సరి చూసి పుస్తకంలో నమోదు చేసుకునేవారు. ఆ తర్వాత సర్టిఫికెట్‌పై సంతకం పెట్టి దాన్ని ఇచ్చేవాళ్లు. ఇకపై ఈ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే జరగనుంది.

ఇక నుంచి ఆన్‌లైన్‌లోనే..

www.registrations.ap.gov.inలో హిందూ వివాహాలు, ప్రత్యేక వివాహాలు అనే రెండు ఆప్షన్లు ఉన్నాయి. హిందూ వివాహమైతే దానిపై క్లిక్ చేసి మొబైల్ నంబర్ లేదా ఇ–మెయిల్ ద్వారా ఓటీపీతో లాగిన్ అయ్యే అవకాశం ఉంటుంది. అనంతరం ఆన్‌లైన్‌లోనే ఫామ్‌ని పూర్తి చేసి, ఆధార్ కార్డులు, పెళ్లి ఫొటోలు, పదో తరగతి సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత రిజిస్ట్రార్ ఆఫీసుకు వెళ్లేందుకు స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ల చట్టం ప్రకారం.. కచ్చితంగా రిజిస్ట్రార్ ముందు హాజరు కావాలని ఉండడంతో స్లాట్ బుక్ చేసుకుని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాలి. సమగ్ర ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (సీఎఫ్ఎంఎస్) ద్వారా రిజిస్ట్రేషన్ ఫీజును ఆన్‌లైన్‌లో చలానా ద్వారా కట్టే అవకాశం కల్పించారు. ఆ తర్వాత ఆన్‌లైన్‌లో నమోదు చేసిన దరఖాస్తును సబ్ రిజిస్ట్రార్‌కి ఇస్తే ఆయన దాన్ని పరిశీలించి.. సాక్షులతో సంతకాలు పెట్టించుకుని వెంటనే సర్టిఫికెట్‌ను జారీ చేస్తారు. రిజిస్ట్రేషన్ అయ్యాక సర్టిఫికెట్‌లో వాళ్ల ఫొటోలూ జతచేస్తున్నారు. ఆ తర్వాత అదే ఆన్‌లైన్‌లోనూ వస్తుంది.మొన్నటివరకు ఒకరోజు తర్వాత సర్టిఫికెట్ ఇస్తుండగా ఆన్‌లైన్‌లో వెంటనే రానుంది.

ప్రత్యేక వివాహాలకు ఇలా..

హిందూ వివాహ చట్టం ప్రకారం కాకుండా జరిగిన పెళ్లిళ్లను ప్రత్యేక వివాహాల కింద రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. దీనికి వెబ్‌సైట్‌లో ప్రత్యేకంగా అవకాశం కల్పించారు. దీనికి ఒక నెల నోటీసు పీరియడ్ ఉంటుంది. అంటే నెల ముందు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే దానిపై రిజిస్ట్రార్ కార్యాలయం అభ్యంతరాల స్వీకరణకు బోర్డులో నోటీసును పెడుతుంది. అభ్యంతరాలు లేకపోతే నెల తర్వాత వెంటనే రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేసుకోవచ్చు.

పక్కాగా వివాహ సమాచారం

ఆన్‌లైన్ విధానం వల్ల వివాహ సమాచారం పక్కాగా ఉంటుంది. ఏ రోజు ఎన్ని పెళ్లిళ్లు జరిగాయనే వివరాలు ఉంటాయి. ప్రస్తుతం ఏటా 3 నుంచి 4 లక్షల హిందూ వివాహాలు నమోదవుతున్నాయి. అలాగే 50 వేల లోపు ప్రత్యేక వివాహాలు జరుగుతున్నాయి. ఆన్‌లైన్ విధానంతో వీటి రిజిస్ట్రేషన్లు సులభతరం కానున్నాయి. – వి.రామకృష్ణ, కమిషనర్ అండ్ ఐజీ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ

మరింత మెరుగ్గా సేవలు..

ఈ ఆన్‌లైన్ విధానానికి ఇంకా మెరుగులు దిద్దుతున్నారు. సబ్ రిజిస్ట్రార్ ఫిజికల్ సిగ్నేచర్ కాకుండా డిజిటల్ సిగ్నేచర్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. సీఎఫ్ఎంఎస్ ద్వారా చలానా కట్టే విధానాన్ని ఇంకా సులభతరం చేయనున్నారు. ఫోన్ పే, గూగుల్ పే వంటి వాటి ద్వారా కూడా చెల్లించే అవకాశం కల్పించనున్నారు. అలాగే ఆధార్ అథెంటికేషన్‌ను కూడా ఆన్‌లైన్‌లోనే పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నారు. తద్వారా వివాహ రిజిస్ట్రేషన్లను ఆన్‌లైన్‌లోనే పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. ఆ తర్వాత ఈ విధానాన్ని లాంఛనంగా పూర్తిస్థాయిలో ప్రారంభించనున్నారు. అప్పటివరకు వివాహ రిజిస్ట్రేషన్లు ప్రయోగాత్మకంగా ఆన్‌లైన్‌లో జరగనున్నాయి.

అర్చకులకు పూర్తి వైద్య ఖర్చుల చెల్లింపు

అర్చక సంక్షేమ నిధి నుంచి చెల్లించేందుకు సర్కారు నిర్ణయం

సాక్షి, అమరావతి : దేవదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో పనిచేసే అర్చకులు, వారి కుటుంబ సభ్యుల్లో ఎవరైనా అనారోగ్యం బారిన పడితే నూరు శాతం వైద్య ఖర్చులను అర్చక సంక్షేమ నిధి నుంచి తిరిగి చెల్లించేందుకు (రీయింబర్స్‌మెంట్) ప్రభుత్వం నిర్ణయించింది. కొన్నేళ్లుగా వైద్యం కోసం చేసే ఖర్చులో అర్చక సంక్షేమ నిధి నుంచి 50 శాతం వరకు మాత్రమే చెల్లింపులు జరుగుతున్నాయి. దానిని వంద శాతం పెంచుతూ.. తక్షణమే అమలు చేయాలని ఉప ముఖ్యమంత్రి (దేవదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఉప ముఖ్యమంత్రి కార్యాలయం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసింది. అర్చకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని అందులో తెలిపారు. ఇనాం భూములపై వంతుల వారీగా, ధూపదీప నైవేద్యం పథకం కింద, నెలసరి వేతనంపై పని చేస్తున్న అర్చకులందరికీ ఇకపై నూరు శాతం వైద్య ఖర్చులను తిరిగి చెల్లిస్తామని పేర్కొన్నారు. ప్యానల్ డాక్టర్ నిబంధనల మేరకు సూచించిన మొత్తం ఖర్చును చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిపారు. ఇటీవల ప్రారంభించిన అర్చక సంక్షేమ నిధి ఆన్‌లైన్ వెబ్‌సైట్ www.aparchakawelfare.org ద్వారా అర్జీలు నమోదు చేసుకోవాలని మంత్రి సూచించారు.

క్లుప్తంగా...

పింఛన్ల పంపిణీ 9 వరకు పొడిగింపు

అన్ని జిల్లాల డీఆర్‌డీఏ పీడీలకు సెర్ప్ సీఈవో సమాచారం

సాక్షి, అమరావతి : సామాజిక పింఛన్ల పంపిణీని ప్రభుత్వం ఈ నెల తొమ్మిదో తేదీ వరకు పొడిగించింది. జనవరి ఒకటో తేదీ నుంచి పింఛన్ మొత్తాన్ని రూ.2,750కు పెంచడంతో పాటు ఈ నెల నుంచి ప్రభుత్వం కొత్తగా 2.31 లక్షల మందికి పింఛన్లు మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జనవరి ఒకటి నుంచి ఏడో తేదీ వరకు పింఛన్ల పంపిణీ వారోత్సవాలను కూడా నిర్వహించారు. ఈ వారోత్సవాల్లో భాగంగా లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారు. కాగా, ప్రతి నెలా ఐదో తేదీ వరకే పింఛన్లను పంపిణీ చేస్తున్న ప్రభుత్వం.. ఈ సారి 9 వరకూ పొడిగించాలని నిర్ణయించింది. ఈ మేరకు సెర్ప్ సీఈవో అన్ని జిల్లాల డీఆర్‌డీఏ పీడీలకు సమాచారం ఇచ్చారు. జనవరి ఒకటో తేదీ నుంచి పింఛన్ల పంపిణీకి గాను ప్రభుత్వం 64.04 లక్షల మందికి రూ.1,765 కోట్ల మొత్తాన్ని విడుదల చేయగా.. శనివారం సాయంత్రానికే 99.07 శాతం మందికి పంపిణీ పూర్తయినట్టు సెర్ప్ అధికారులు వెల్లడించారు. 63,46,650 మందికి ఇప్పటికే 1,748.41 కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం పంపిణీ చేసింది. మిగిలిన వారి కోసం.. ఆది, సోమవారాల్లో కూడా వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేస్తారని అధికారులు వెల్లడించారు.

అమెరికా నుంచి వచ్చిన దంపతులకు కరోనా పాజిటివ్

గుంటూరు మెడికల్ : అమెరికా నుంచి గుంటూరు వచ్చిన దంపతులకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. సుమారు పదిరోజుల కిందట ముత్యాలరెడ్డినగర్‌కు చెందిన దంపతులు అమెరికా నుంచి గుంటూరు వచ్చి శుక్రవారం ప్రైవేటు ల్యాబ్‌లో కరోనా నిర్ధారణ పరీక్షలు చేయించుకున్నారు. కరోనా పాజిటివ్ రిపోర్టు శనివారం రావడంతో సమాచారం తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు బాధితుల ఇంటికి వెళ్లి వారికి హోమ్ ఐసోలేషన్ కిట్స్ అందజేసి, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కరోనా ఫోర్త్ వేవ్ కేసులు కొంతకాలంగా విదేశాల్లో నమోదవుతున్న నేపథ్యంలో జీనోమ్ సీక్వెన్స్ కోసం బాధితుల శాంపిల్స్‌ను విజయవాడ ప్రభుత్వ మైక్రోబయాలజీ ల్యాబ్‌కు తరలిస్తున్నట్లు వైద్య అధికారులు తెలిపారు.

కానిస్టేబుల్ పోస్టులకు 5,09,579 దరఖాస్తులు

- మొత్తం 6,100 పోస్టులకు 22న పరీక్ష
- నేడు, రేపు దరఖాస్తుల్లో మార్పులకు అవకాశం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో కానిస్టేబుల్ పోస్టులకు 5,09,579 మంది దరఖాస్తు చేశారు. సివిల్ కానిస్టేబుల్, ఏపీఎస్పీ కానిస్టేబుల్ కలిపి మొత్తం 6,100 పోస్టుల భర్తీకి పోలీసు నియామక మండలి ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ పోస్టులకు దరఖాస్తు గడువు శనివారంతో ముగిసింది. మొత్తం 5,20,625 మంది ఫీజు చెల్లించారు. వారిలో 5,09,579 మంది ఆన్‌లైన్లో దరఖాస్తులు సమర్పించారు. ఆన్‌లైన్ దరఖాస్తుల్లో అభ్యర్థులు మార్పులు చేసేందుకు ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సోమవారం సాయంత్రం 5 గంటల వరకు పోలీసు నియామక మండలి అవకాశం కల్పించింది. ఈ పోస్టుల భర్తీకి ప్రిలిమినరీ పరీక్ష ఈ నెల 22న జరగనుంది. అభ్యర్థులు హాల్ టికెట్లను ఈ నెల 12 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పోలీసు నియామక మండలి తెలిపింది.

'సీఎం జగన్ మాటిచ్చారు.. నెరవేర్చారు'

చిన్నారి హనీ వెన్నంటే నిలిచారు..

సాక్షి అమలాపురం: 'మాట తప్పరు.. మడమ తిప్పరు' అనే విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి నిరూపించుకున్నారు. అల్లవరం మండలం నక్కా రామేశ్వరానికి చెందిన చిన్నారి కొప్పాడి హనీ కాలేయానికి గాకర్స్ వ్యాధి సోకి బాధపడుతోంది. అరుదైన ఈ వ్యాధికి రూ.కోటి ఖరీదైన వైద్యం అందించేందుకు సీఎం హామీ ఇచ్చారు. దానిని అమలు చేసి చూపించారు. అక్కడితో ఆగలేదు.. ఆ పాప ఆలనాపాలనా కోసం నెలకు రూ.10 వేల చొప్పున పింఛన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నారు.

అక్టోబర్‌లో తొలి ఇంజెక్షన్

హనీకి ప్రతి 15 రోజులకు ఒకసారి రూ.74 వేలు విలువ చేసే సెరిజైమ్ ఇంజెక్షన్ చేయాల్సి ఉంది. తొలి విడతగా రూ.10 లక్షలతో 13 ఇంజెక్షన్లు తెప్పించారు. మరో రూ.40 లక్షలతో 52 ఇంజెక్షన్లు తెప్పించేందుకు చర్యలు తీసుకున్నారు. అక్టోబర్ 2వ తేదీన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, అమలాపురం మునిసిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి స్థానిక ఏరియా ఆస్పత్రిలో తొలి ఇంజెక్షన్ అందజేశారు.

ప్లకార్డు చూసి... స్పందించిన సీఎం



గత ఏడాది జూలై 26న గోదావరి వరదల వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు సీఎం వైఎస్ జగన్ కోనసీమలో పర్యటించారు. బాధితులను పరామర్శించి గంటిపెదపూడిలోని హెలీప్యాడ్ వద్దకు తిరిగి వెళుతున్న సీఎం జగన్‌కు 'సీఎం గారూ.. మా పాపకు వైద్యం అందించండి' అని ప్లకార్డు పట్టుకుని హనీ తల్లిదండ్రులు కనిపించారు. వారిని తన వద్దకు పిలిపించుకున్న సీఎం వైఎస్ జగన్ హనీకి వచ్చిన కష్టం వివరాలు తెలుసుకుని పాప వైద్యానికి తాను అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.

నెలవారీ రూ.పది వేల పింఛన్



రూ.కోటి విలువైన వైద్యానికి అంగీకరించడమే కాదు... హనీ ఆలనాపాలనా చూసేందుకు నెలకు రూ.10 వేల చొప్పున పింఛన్ అందేలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. జనవరి నెల నుంచి ఆ బాలికకు పింఛన్ అందిస్తున్నారు. ఈ నెల 6వ తేదీన కలెక్టర్ శుక్లా తొలి పింఛన్‌ను హనీ కుటుంబ సభ్యులకు అందజేశారు. సీఎం జగన్ ఆదేశాలతో హనీకి అమలాపురం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఉచితంగా విద్యను అందించేందుకు ఏర్పాట్లు చేశారు.

నేడు గ్రూప్–1 ప్రిలిమ్స్

▶ మొదటి పేజీ తరువాయి

పేపర్–2 నిర్వహిస్తారు. ఒక్కో పేపర్‌లో 120 చొప్పున ప్రశ్నలుంటాయి. అభ్యర్థులు హాల్ టికెట్లతోపాటు నిర్దేశిత గుర్తింపు కార్డును పరీక్ష కేంద్రాల వద్ద చూపించాలి. ఉదయం 9 గంటల నుంచి 9.30 గంటల వరకు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఆ తర్వాత 15 నిమిషాల గ్రేస్ పీరియడ్ కింద 9.45 గంటల వరకు అనుమతి ఉంటుంది. అలాగే మధ్యాహ్నం 1 గంట నుంచి 1.30 వరకు పరీక్ష హాల్లోకి వెళ్లాలి. 15 నిమిషాల గ్రేస్ పీరియడ్ కింద 1.45 గంటల వరకు అనుమతిస్తారు. ఆ తర్వాత ఎవరినీ అనుమతించరు. అభ్యర్థి దరఖాస్తులో బయోడేటా వివరాలను తప్పుగా పేర్కొని ఉంటే ఇన్విజిలేటర్ వద్ద అందుబాటులో ఉన్న నామినల్ డేటాను అప్‌డేట్ చేసుకోవాలి. అభ్యర్థికి ఇచ్చే ఓఎమ్మార్ సమాధాన పత్రం ఒరిజినల్, డూప్లికేట్ కాపీలుగా ఉంటుంది. పరీక్ష పూర్తయ్యాక అభ్యర్థి ఒరిజినల్ కాపీని ఇన్విజిలేటర్‌కు ఇచ్చి డూప్లికేట్ కాపీని తన వద్ద ఉంచుకోవాలి. ప్రాథమిక 'కీ' ఆదివారం రాత్రి లేదా సోమవారం విడుదల చేస్తారు. పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించడమే తమ లక్ష్యమని ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ తెలిపారు.

కందుకూరు, గుంటూరు ఘటనలపై విచారణ కమిషన్

సాక్షి, అమరావతి: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరులో డిసెంబర్ 28న, గుంటూరులో జనవరి 1న తెలుగుదేశం పార్టీ నిర్వహించిన కార్యక్రమాల్లో జరిగిన తొక్కిసలాటలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీగా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.శేషశయనారెడ్డిని నియమించింది. కందుకూరు, గుంటూరుల్లో తొక్కిసలాటకు కారణాలు.. వాటికి కారకులు. ఏర్పాట్లలో ఏమైనా లోటుపాట్లు ఉన్నాయా?, అనుమతుల ఉల్లంఘన ఏమైనా జరిగిందా? ఉల్లంఘిస్తే దానికి బాధ్యులెవరు? వంటి అంశాలపై విచారణ చేయాలని సూచించింది. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంస్థాగతంగా చేపట్టాల్సిన చర్యలను ప్రతిపాదించాలని పేర్కొంది. బాధ్యతలు స్వీకరించిన రోజు నుంచి నెలలోగా విచారణ పూర్తి చేసి, నివేదిక ఇవ్వాలని నిర్దేశించింది. ఈ మేరకు శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు (జీవో ఎంఎస్ నంబర్ 7)ను జారీ చేశారు.

చంద్రబాబు ప్రచార పిచ్చికి 11 మంది బలి..: 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 28న కందుకూరులో టీడీపీ అధినేత చంద్రబాబు రోడ్ షో నిర్వహించారు. ముందుగా అనుమతులు తీసుకున్న ప్రదేశంలో కాకుండా అతి ఇరుకైన సందులో రోడ్ షో నిర్వహించడంతో తొక్కిసలాట జరిగి 8 మంది మరణించారు. అదేవిధంగా ఈ నెల 1న గుంటూరులో చంద్రన్న సంక్రాంతి కానుక, అన్నగారి జనతా వస్త్రాల పంపిణీ పేరుతో సభ నిర్వహించారు. సభలో చంద్రబాబు ప్రసంగించి వెళ్లిపోయాక కానుకల పంపిణీలో తొక్కిసలాట జరిగి ముగ్గురు మహిళలు బలయ్యారు. చంద్రబాబు ప్రచార పిచ్చి వల్లే 11 మంది బలయ్యారని సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ ఘటనలపై సమగ్ర విచారణ చేయించి.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. దీంతో ప్రభుత్వం ఈ రెండు ఘటనలపై కమిషన్స్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్–1952 (సెంట్రల్ యాక్ట్ 60/1952)లో సెక్షన్–3 కింద కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ విచారణకు ఆదేశించింది.

ఎగుమతుల్లో జోష్

▶ మొదటి పేజీ తరువాయి

వృద్ధి చెందాయి. తొలిసారి 2019–20లో రూ.లక్ష కోట్లు దాటిన రాష్ట్ర ఎగుమతులు.. మూడేళ్లు గడిచేసరికి రూ.లక్షన్నర కోట్ల మార్కును అందుకుంటున్నాయి. 2019–20లో రూ.1,04,829 కోట్లుగా ఉన్న రాష్ట్ర ఎగుమతులు 2020–21లో రూ.1,24,744, 2021–22లో రూ.1,43,843 కోట్లుగా నమోదయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నాటికి రాష్ట్రం నుంచి రూ.93,938 కోట్ల విలువైన ఎగుమతులు జరగ్గా, మార్చి నాటికి ఈ విలువ లక్షన్నర కోట్లను అధిగమిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎగుమతుల్లో కీలకమైన క్వాలిటీ సర్టిఫికెట్‌పై అవగాహన కల్పిస్తుండటంతో ఆహార ఉత్పత్తుల ఎగుమతుల్లో భారీ వృద్ధి నమోదవుతోంది. 2020–21లో కూరగాయలు, పండ్లు ఎగుమతుల విలువ రూ.12,160.24 కోట్లుగా ఉంటే.. ప్రభుత్వ చర్యలతో ఆ తర్వాత రూ.14,060.14 కోట్లకు చేరింది. అలాగే ఆహార ఉత్పత్తుల ఎగుమతుల విలువ రూ.8,286.21 కోట్ల నుంచి రూ.12,777.56 కోట్లకు పెరిగింది.

జిల్లాల వారీగా ఉత్పత్తుల ఎంపిక

రాష్ట్రంలో ఎగుమతులను ప్రోత్సహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 2021లో వాణిజ్య ఉత్సవ్ సందర్భంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ప్రకటించింది. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 26 జిల్లాలకు విడివిడిగా ఎక్స్‌పోర్ట్ యాక్షన్ ప్లాన్‌ను తయారు చేసి, ఎగుమతులను పెంచే విధంగా జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా ఒక ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. జిల్లాల వారీగా ఎగుమతికి అవకాశం ఉన్న ఉత్పత్తులను గుర్తించి, వాటిని మరింతగా ఎగుమతి చేసే విధంగా వివిధ దేశాల్లోని కొనుగోలుదారులతో చర్చలు జరపడం ద్వారా మార్కెట్‌ను విస్తృత పరుస్తోంది. ఉదాహరణకు తూర్పుగోదావరి జిల్లా కొబ్బరి పీచు, జీడిపప్పు, నర్సరీ ఉత్పత్తుల ఎగుమతిలో ముందంజలో ఉంది. ఈ జిల్లా నుంచి దిగుమతి చేసుకునే దేశాలను గుర్తించి, అక్కడ మార్కెట్ అవకాశాల విస్తరణపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఇందులో భాగంగా యూఏఈ, ఇజ్రాయిల్, కువైట్, వియత్నాం రాయబారులతో నేరుగా చర్చలు జరిపి ఎగుమతి అవకాశాలను ప్రోత్సహించడం సత్ఫలితాలు ఇచ్చింది. 2020–21లో వియత్నాంకు రూ.2,262.58 కోట్లుగా ఉన్న ఎగుమతుల విలువ ఈ చర్చల తర్వాత 2021–22లో రూ.3,833.08 కోట్లకు చేరింది. యూఏఈకి ఎగుమతులు రూ.2,941.04 కోట్ల నుంచి రూ.5,099.24 కోట్లకు చేరాయి. ముఖ్యంగా ఆయా జిల్లాలకు ప్రత్యేకంగా గుర్తింపు తెచ్చిన ఉత్పత్తులను గుర్తించి వాటికి జియోగ్రాఫికల్ ఐడెంటిఫికేషన్ (జీఐ) గుర్తింపు తీసుకువచ్చి, నాణ్యమైన ఉత్పత్తులను ఎగుమతి చేసే విధంగా ప్రోత్సహిస్తోంది. ఇందుకోసం గతంలో మూత పడిన ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్(ఏపీటీపీసీ)ను పునరుద్ధరించి ఎగుమతులను ప్రోత్సహించేలా చర్యలు తీసుకునే బాధ్యతను అప్పగించింది.

రూ.30,000 కోట్లతో పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం

ప్రస్తుతం రాష్ట్రంలో విశాఖలో మేజర్ పోర్టుతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో 5 మైనర్ పోర్టులు.. గంగవరం, కాకినాడ యాంకర్ పోర్టు, కాకినాడ డీప్ వాటర్ పోర్టు, రవ్వ క్యాపిటివ్ పోర్టు, కృష్ణపట్నం పోర్టులున్నాయి. వీటికి అదనంగా మరో నాలుగు గ్రీన్ ఫీల్డ్ పోర్టులు, తొమ్మిది ఫిషింగ్ హార్బర్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తోంది. ఇప్పటికే ప్రైవేట్ రంగంలో కాకినాడ గేట్‌వే పోర్టు, రాష్ట్ర మారిటైమ్ బోర్డు ద్వారా రామాయపట్నం పోర్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో మచిలీపట్నం, భావనపాడు పోర్టు పనులు ప్రారంభించే విధంగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. కాగా, ప్రస్తుతం ఉన్న 5 మైనర్ పోర్టుల ద్వారా సగటున 100 మిలియన్ టన్నుల సరుకును రవాణా చేస్తుండగా, కొత్తగా నాలుగు పోర్టులు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పోర్టుల నిర్వహణ సామర్థ్యాన్ని 2030 నాటికి 300 మిలియన్ టన్నులకు చేర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో రామాయపట్నం పోర్టును డిసెంబర్ 2023 నాటికి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న తొమ్మిది ఫిషింగ్ హార్బర్ల ద్వారా అదనంగా 4.5 లక్షల టన్నుల మత్స్య సంపద రావడమే కాకుండా, రాష్ట్ర స్థూల ఉత్పత్తికి అదనంగా రూ.1,000 కోట్లు వచ్చి చేరుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకోసం దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం తీర ప్రాంత అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం రూ.30,000 కోట్లకు పైగా వ్యయం చేస్తోంది. ఇదిలా ఉండగా కాకినాడ యాంకర్ పోర్టు నుంచి ఎగుమతులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లతో మౌలిక వసతులను అభివృద్ధి చేస్తోంది.

20 నుంచి 9వ ర్యాంకుకు వృద్ధి

ఎగుమతులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఎగుమతుల వాణిజ్య పరిమాణం పెరగడమే కాకుండా, ఎగుమతుల సన్నద్ధత సూచీ ర్యాంకుల్లోనూ బాగా మెరుగుపడింది. నీతి ఆయోగ్ ఏటా ఎగుమతుల సన్నద్ధత సూచీ ర్యాంకులను ప్రకటిస్తుంది. ఎగుమతులు పెంచుకోవడానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలు, సాధిస్తున్న ఫలితాల ఆధారంగా ఈ సూచీలో ర్యాంకులు నిర్ధారిస్తారు. 2020 సంవత్సరానికి నీతి ఆయోగ్ రూపొందించిన ఎగుమతుల సన్నద్ధత సూచీ 2020లో రాష్ట్రం 20వ స్థానంలో ఉండగా, 2021లో 9వ ర్యాంకుకు ఎగబాకింది. ప్రభుత్వ కృషి వల్ల ఎగుమతుల సన్నద్ధత సూచీలో ఏటా ఏపీ ర్యాంకు మెరుగు పడుతోందని నిపుణులు చెబుతున్నారు.

ఎగుమతుల పెరుగుదల ఇలా..

ఆర్థిక సంవత్సరం	ఎగుమతులు (రూ. కోట్లలో)
2019-20	1,04,829
2020-21	1,24,744
2021-22	1,43,843
2022-23(అక్టోబర్ వరకు)	93,938

2021-22లో రాష్ట్రం నుంచి ఎగుమతుల్లో టాప్ 10 రంగాలు

రంగం	ఎగుమతి విలువ (రూ.కోట్లలో)
జంతు సంబంధిత ఉత్పత్తులు	21,341.02
పండ్లు, కూరగాయలు	14,060.14
ఆహార ఉత్పత్తులు	12,777.56
మైనింగ్ ఉత్పత్తులు	6,558.23
రసాయన సంబంధిత ఉత్పత్తులు	28,430.60
మెటల్స్	17,706.14
వాహనాలు	29,941.00
ఎలక్ట్రికల్ మెషినరీ	8,419.22
టెక్స్‌టైల్స్	5,670
స్టోన్/గ్లాసెస్	3,051.28

10 శాతం వాటా లక్ష్యం

రాష్ట్రంలోని సుదీర్ఘ తీర ప్రాంతాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవడంపై రాష్ట్ర సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధానంగా దృష్టి సారించారు. ప్రస్తుతం దేశ ఎగుమతుల్లో నాలుగు శాతంగా ఉన్న రాష్ట్ర వాటాను 2030 నాటికి 10 శాతానికి పెంచాలని సీఎం లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఇందులో భాగంగా ప్రతి 50 కిలోమీటర్లకు ఒక హార్బర్ లేదా పోర్టు ఉండే విధంగా నాలుగు కొత్త పోర్టులు, తొమ్మిది ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టాం. ఇదే సమయంలో పోర్టులను అనుసంధానిస్తూ మౌలిక వసతులు, మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులను అభివృద్ధి చేస్తున్నాం. ఎగుమతుల వృద్ధి ద్వారా ఖజానాకు ఆదాయంతో పాటు ఉపాధి లభించనుంది.
– గుడివాడ అమర్‌నాథ్, పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి

విదేశీ మార్కెట్ విస్తరణపై దృష్టి



ఇప్పుడు రాష్ట్రం నుంచి ఎగుమతి అవుతున్న ఉత్పత్తులను ఆయా దేశాలు ఇంకా ఎక్కడి నుంచి దిగుమతి చేసుకుంటున్నాయి.. పక్క దేశాలకు కూడా ఎగుమతి చేసే అవకాశాలున్నాయా.. అన్న అంశాలను పరిశీలించి డేటాను క్రోడీకరిస్తున్నాం. ఇతర దేశాలతో పోటీపడుతూ ఆ దేశాల మార్కెట్‌కు విస్తరించడానికి ఎటువంటి మౌలిక వసతులు మెరుగుపర్చుకోవాలి.. ఇందుకోసం ఎటువంటి పథకాలను అమలు చేయాలన్న అంశాలను పరిశీలించి జిల్లాలు, ఉత్పత్తి ఆధారంగా కార్యాచరణ ప్రణాళికను తయారు చేస్తున్నాం. విదేశాలతో పోటీ పడటానికి క్వాలిటీ సర్టిఫికేషన్‌పై ఎగుమతిదారులకు అవగాహన కల్పిస్తున్నాం. ఇప్పటికే తూర్పుగోదావరి, విశాఖ, గుంటూరు జిల్లాలకు సంబంధించి ఈ కార్యాచరణ ప్రణాళిక పూర్తయ్యింది.
– జి.సృజన, డైరెక్టర్, పరిశ్రమల శాఖ

ఈ కామర్స్ సంస్థలపై దృష్టి

ప్రతి జిల్లా నుంచి ఎగుమతి అవకాశాలు ఉన్న ఉత్పత్తులను గుర్తించి, 2025 నాటికి ఎగుమతి లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. జిల్లా పారిశ్రామిక అధికారులు, ఏపీటీపీసీ అధికారులను సమన్వయం చేస్తూ రాష్ట్రంలోని ఎగుమతిదారులను గుర్తించి వారిని ట్రేడ్ పోర్టల్‌కు అనుసంధానం చేస్తున్నాం. అంతర్జాతీయంగా ఆన్‌లైన్ దిగ్గజ ఈకామర్స్ సంస్థలను గుర్తించి, వారి ఉత్పత్తులను ఇక్కడ నుంచి సరఫరా చేసే విధంగా లాజిస్టిక్ సప్లై చైన్స్ ఏర్పాటు చేసే విధంగా చర్చలు జరుపుతున్నాం.
– జీఎస్ రావు, జాయింట్ డైరెక్టర్ (ఎక్స్‌పోర్ట్స్)

ఇదండీ సంగతి


పార్టీలో ఏమో గానీ.. యాత్ర బయట సంచలనాలు సృష్టిస్తోంది సార్!


మన సంస్కృతి సాంప్రదాయాల ఉనికిపట్టు,
మన కుటుంబ విలువలకు మరో మెట్టు,
రామ్‌రాజ్ పంచెకట్టు.
ప్రతి తరానికైనా సంస్కారవంతమైన శైలిని అందిస్తుంది రామ్‌రాజ్
మీలో విశ్వాసాన్ని పెంచే రామ్‌రాజ్ పంచెకట్టు తో లోకాన్నే ఏలండి.
RAMRAJ
కాటన్
RAMRAJ
కాటన్ • లినెన్
భారతీయ సంస్కృతి
• పంచలు
• షర్ట్‌లు
• బనియన్లు
SCAN QR CODE
FOR STORE LOCATION
VIJAYAWADA : NO.27-16-90A Governorpet, Besant Road • Door No.40-1-151, M.G.Road (Bandar Road), Labbipet
Available at Ramraj Cotton Showrooms and All Leading Textile Shops | shop online @ www.ramrajcotton.in



ఒకడి గర్వము వానిని తగ్గించును.
వినయ మనస్కుడు ఘనత నొందును.
- క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం
దక్షిణాయనం, హేమంత ఋతువు
పుష్యమాసం, **తిథి:** బ.విదియ పూర్తి (24గంటలు)
పుష్యమి తె.4.42 వరకు (తెల్లవారితే సోమవారం),
తదుపరి ఆశ్లేష, **నక్షత్రం:** పుష్యమి తె.4.42 వరకు
(తెల్లవారితే సోమవారం), తదుపరి భరణి,
వర్జ్యం: ఉ.10.56 నుండి 12.42 వరకు,
దుర్ముహూర్తం: సా.4.07 నుండి 4.51 వరకు,
అమృతఘడియలు: రా.9.46 నుండి 11.22 వరకు.

సూర్యోదయం : 6.36
సూర్యాస్తమయం : 5.37
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

సుఖ్విందర్ సింగ్ (హిమాచల్ సీఎం)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు


"ఎందుకింత టైమ్ పట్టింది సుఖ్విందర్?!".. అని ఆశ్చర్యపోతూ అడిగారు కేసీ వేణుగోపాల్!

ఆయన నన్ను అలా అడగ్గానే ఆయన పక్కనే ఉన్న రాజీవ్ శుక్లా తన చేతివాచీ చూసుకున్నారు. వేణుగోపాల్ కాంగ్రెస్ కోర్ గ్రూప్ సభ్యులు. రాజీవ్ శుక్లా కోర్ గ్రూప్‌లోని సబ్-గ్రూప్‌లో మెంబరు.

"ఉన్నఫళంగా వచ్చేయమని మీరు నాకు ఫోన్ చేయించిన సమయానికి నేను అసెంబ్లీ సెషన్స్‌లో ఉన్నాను గోపాల్‌జీ. అక్కడి నుంచి హుటాహుటిన ధర్మశాల ఎయిర్‌పోర్ట్‌కి వెళ్లి, ఢిల్లీ ఫ్లయిట్ ఎక్కేటప్పటికి కొంత సమయం గడిచిన మాటైతే వాస్తవం.." అన్నాను.

"నేనంటున్నది ఢిల్లీకి మీరు ఆలస్యంగా రావడం గురించి కాదు సుఖ్విందర్. కొత్త ప్రభుత్వం వచ్చి నెల గడుస్తున్నా, కొత్త ఏడాది వచ్చి పది రోజులు కావస్తున్నా మీరింకా కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయలేకపోవడం గురించి! పట్టుమని పదిమందితో ఒక లిస్టు పంపలేకపోయారు!! ఏంటి మీ ప్రాబ్లం చెప్పండి సుఖ్విందర్.." అని అడిగారు వేణుగోపాల్.

"మూడుసార్లు ప్రయత్నించాను గోపాల్‌జీ.



ఒకసారి ప్రతిభాసింగ్ అడ్డుపడ్డారు. ఇంకోసారి రాజేంద్ర అర్లేకర్ అడ్డుపడ్డారు. మధ్యలో ఒకసారి కరోనా వచ్చిపడింది.." అని చెప్పాను.

"ఏమంటున్నారు ప్రతిభాసింగ్?" అన్నారు.

"ఆమె చాలా లాజికల్‌గా మాట్లాడుతున్నారు గోపాల్‌జీ. 'ముప్పై ఏళ్లుగా హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్, బీజేపీ ఒకదాని తర్వాత ఒకటిగా మారుతూ వస్తున్నాయి. కాంగ్రెస్ వచ్చిన ప్రతిసారీ నా భర్తే ముఖ్యమంత్రిగా ఉంటూ వచ్చారు. ఈసారి కాంగ్రెస్ వంతు వచ్చినా నా భర్త జీవించి లేరు కనుక ఆయన స్థానంలో నేను కదా ముఖ్యమంత్రిగా ఉండాలి. కానీ మీరు నన్ను ఉండనివ్వలేదు కాబట్టి మంత్రివర్గంలో సగంమందైనా మా ఎమ్మెల్యేలు ఉండాలి..' అని ప్రతిభాసింగ్ పట్టుపడుతున్నారు గోపాల్‌జీ.." అని చెప్పాను.

"మరి రాజేంద్ర అర్లేకర్ ఎందుకు అడ్డుపడుతున్నారు సుఖ్విందర్? గవర్నర్‌కి మనతో వచ్చిన ఇబ్బందేంటి?" అని అడిగారు.

"పనిగట్టుకునేమీ ఆయన అడ్డుపడటం లేదు గోపాల్‌జీ. మంత్రివర్గం అనే మాట వినిపించిన ప్రతిసారీ ఏదో ఒక పని మీద ఆయన తన బర్త్ ప్లేస్ గోవాకు వెళ్లవలసి వస్తున్నట్లుంది .." అని చెప్పాను.

రాజీవ్ శుక్లా మళ్లీ తన చేతివాచీ చూసుకోవడం గమనించాను నేను. ఈ ప్రశ్నలు-సమాధానాల సెషన్ అయిపోతే తను వెళ్లిపోవచ్చన్నట్లుగా ఉన్నారు శుక్లా.

"కరోనా అన్నారు! అదేంటి?" అన్నారు వేణుగోపాల్.

"కరోనాతో నేను రెండు వారాలు ఐసోలేషన్‌లో ఉండవలసి వచ్చింది గోపాల్‌జీ. మంత్రివర్గం ఏర్పాటులో ఆలస్యం జరగడానికి అది కూడా ఒక కారణం" అన్నాను.

"ఈ మూడేనా కారణాలు, ఇంకేమైనా ఉన్నాయా?" అని అడిగారు వేణుగోపాల్.

"ఆ మూడే.. గోపాల్‌జీ" అని చెప్పాను.

పెద్దవాళ్ల తప్పును ఎత్తి చూపవలసి వచ్చినప్పుడు, మనవే మూడు తప్పుల్ని ఎత్తి చూపించుకోవడం వల్ల మన తప్పేమీ లేకుండా పోతుందని అనుభవం మీద నేను తెలుసుకోగలిగాను.

నిజానికి నేను చెప్పిన ఆ మూడూ అసలు కారణాలే కాదు. అసలు కారణం వేరే ఉంది. రెండు వారాల క్రితమే నేను రాజీవ్ శుక్లాకు మంత్రులు కాదగినవారి లిస్ట్ పంపించాను. హిమాచల్ ప్రదేశ్‌కు పార్టీ ఇంచార్జి అయివుండి కూడా శుక్లా ఇప్పటివరకు ఆ లిస్టును ఓకే చేయించనే లేదు!

"సరే సుఖ్విందర్.. ఈ లిస్టును ఫైనల్ చెయ్యండి" అని ఒక లిస్టును నా చేతికిచ్చారు వేణుగోపాల్! అది నేను శుక్లాకు పంపిన లిస్టు కాదు కానీ, ఆ లిస్టులో ఉన్న పేర్లన్నీ నేను శుక్లాకు పంపినవే!!

మళ్లొకసారి తన చేతి వాచీ చూసుకుంటూ నావైపు చూశారు శుక్లా! "న్యూ ఇయర్ గిఫ్టుగా వచ్చింది సుఖ్విందర్. ఎలా ఉంది వాచీ? బాగుంది కదా.." అన్నారు!!

ప్రాణాలు తీసే సభల కోసం...

రామోజీ మరో ఉద్యమం

రోడ్లపై మాత్రమే సభలను నిషేధించిన ప్రభుత్వం

ఆ జీవోకు వక్రభాష్యం చెబుతూ... ర్యాలీలనూ నిషేధించారని వార్తలు

- బాబు పబ్లిసిటీ పిచ్చితోనే కందుకూరులోని ఇరుకు రోడ్డులో 8 మంది మృతి
- మృతుల్లో కూలి డబ్బుల కోసం ఆశపడి సభకు వచ్చిన వారు కూడా...
- ఇకపై ఇలాంటి ఘటనలు జరగకూడదనే... రోడ్లపై సభలు వద్దన్న ప్రభుత్వం
- ప్రత్యామ్నాయ స్థలాల్లో, మైదానాల్లో సభలకు ఎలాంటి అడ్డంకులూ లేవు
- రోడ్లపై సభలు వద్దంటే టీడీపీకెంత ఇబ్బందో వైఎస్సార్ సీపీకీ అంతే
- జనానికి మాత్రం ఈ జీవోతో ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తొలగే అవకాశం
- జనహితం వదిలేసి బాబు హితం కోసం రామోజీరావు కొత్త డ్రామా



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Home Department - Public Meetings/Assembly - on roads and Road sides/margins Issue of directions under the Police Act 1861 - Orders - Issued

HOME (LEGAL.II) DEPARTMENT

G.O.Rt.No.01 Dated:02.01.2023
Read:

The Police Act, 1861 (5 of 1861), dated 22.03.1861.

ORDER:

It is brought to the notice of the Government that several fatal incidents involving loss of life and injury and inconvenience is being caused to general public due to public meetings/ gatherings on roads and Road margins. Of recent occurrence, is the unfortunate incident of loss of lives of 8 persons, in a meeting at Kandukuru, Nellore District on account of the public meeting of a political party being held on a road. The conduct of Assembly and processions on public roads and public streets is regulated under the provisions of the Police Act, 1861.

2. Section 3 of the Police Act, 1861 reads as under:

3. Superintendence in the State Government: - The superintendence of the police throughout a general police-district shall vest in and shall be exercised by the State Government to which such district is subordinate, and except as authorized under the provisions of this Act, no person, officer or, Court shall be empowered by the State Government to supersede or control any police functionary.

3. Section 30, 30A and 31 of the said Act read as under:

30. Regulation of public assemblies and processions and licensing of the same- (1) The District Superintendent or Assistant District Superintendent of Police may, as occasion requires, direct the conduct of all assemblies and processions on the public roads, or in

ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో



కుప్పంలో రోడ్డుపై ర్యాలీగా వెళ్తున్న చంద్రబాబు నాయుడు

'ఈనాడు' వేదికగా చంద్రబాబు, రామోజీరావు ఇప్పుడు మరో ఉద్యమం మొదలెట్టారు. 'జీవో-1'కు వ్యతిరేకంగా!!?. ఒకరకంగా ఇది కూడా అలనాటి 'మద్య నిషేధ ఉద్యమం' లాంటిదే. అంటే పూర్తిగా తమ అవసరాల కోసం చేస్తున్నదే. అప్పట్లో తమ పోటీ పత్రిక ఆర్థిక మూలాలు మద్యం ఆదాయంలో ఉన్నాయని భావించి... దాన్ని సమూలంగా నాశనం చేసేందుకు ఏకంగా మద్య నిషేధ ఉద్యమాన్నే నడిపించిన చరిత్ర 'ఈనాడు'ది. మద్య నిషేధం జరిగి ఆ పోటీ పత్రిక పూర్తిగా దెబ్బతిన్నాక... మళ్లీ తన ఫిలిం సిటీలో మద్యం లేకుంటే మనుగడ అసాధ్యమని భావించి... మద్య నిషేధానికి తూట్లు పొడుస్తూ 'మరో ఉద్యమం' మొదలెట్టారు రామోజీరావు. ప్రతిరోజూ ఎక్కడ ఎవరి దగ్గర ఓ చిన్న మద్యం సీసా దొరికినా... దానికి తన పత్రికలో ప్రముఖ స్థానమిస్తూ రాష్ట్రమంతటా విచ్చలవిడిగా మద్యం ఏరులైపారుతోందనే వార్తలు రాయించారు. చివరకు ప్రభుత్వం నిషేధించినా మద్యాన్ని ఆపటం కష్టమని.. ఎవరికి వారే మద్యాన్ని మానేయాలనే సంపాదకీయంతో ముక్తాయింపునిచ్చి... మళ్లీ మద్యాన్ని అమల్లోకి తెప్పించారు. అంతటి ఘనచరిత్ర రామోజీరావుది.

ఏది నిజం?



ఇప్పుడు జీవో-1కు వ్యతిరేకంగా 'ఈనాడు', ఇతర ఎల్లో మీడియా రెండు మూడు రోజులుగా వేస్తున్న వార్తలన్నీ అలాంటివే. ఎక్కడికైనా మంత్రి వెళ్లినపుడు ఓ యాభైమంది ఎదురొస్తే... భారీగా ర్యాలీలు చేసేశారంటూ ఓ ఫోటో!!. వీళ్లకు జీవో వర్తించదా? అని ప్రశ్నిస్తూ ఓ వార్త. మూడు రోజులుగా తమ ముఠాధిపతి చంద్రబాబునాయుడు కుప్పంలో భారీగా ర్యాలీలతో వెళుతున్నా, జీవోను ధిక్కరించి కొన్నిచోట్ల రోడ్లపైనే సభలు పెడుతున్నా ఆ ఫోటోలు మాత్రం వేయటం లేదు. పోలీసుల తీరుకు నిరసనగా చంద్రబాబు బైఠాయింపు... ఆసుపత్రిలో కార్యకర్తలకు బాబు పరామర్శ... లాంటి ఫోటోలే వస్తున్నాయి. కాకపోతే అప్పట్లో 'ఈనాడు' నిజమే చెప్పేదని నమ్మేవారు. ఇప్పుడు... ఈనాడు నిజం చెప్పదని నమ్ముతున్నారు. అంతే తేడా!!.

అయినా చంద్రబాబు నాయుడు గానీ, రామోజీరావు గానీ 'జీవో-1' చదివారా? పోనీ చూశారా? అందులో ర్యాలీలు, రోడ్‌షోలకు అనుమతి లేదని ఎక్కడైనా ఉందా? రోడ్లపై బహిరంగ సభలు, సమావేశాలను మాత్రమే నిషేధిస్తున్నట్లు పేర్కొనలేదా? మరి ఎందుకీ రాద్ధాంతం? గడిచిన రెండు రోజులుగా కుప్పంలో చంద్రబాబు నాయుడు ర్యాలీగా కార్యకర్తలను వెంటేసుకుని తిరుగుతూనే ఉన్నారు కదా? రోడ్లపై ప్రదర్శనలకు ముందుగా పోలీసుల నుంచి అనుమతి తీసుకోవాలని జీవోలో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ... అనుమతి తీసుకోవడానికి నిరాకరిస్తూ పోలీసులపై ఎదురు దాడికి దిగుతున్న చంద్రబాబును ఏమనుకోవాలి? ఆయనకు మద్దతుగా పెన్నెత్తి... ప్రతిరోజూ మంత్రుల ప్రతి కార్యక్రమాన్నీ వివాదాస్పదం చేస్తున్న 'ఈనాడు'ను, ఇతర ఎల్లో మీడియాను ఏమనుకోవాలి? అసలు మీరు జీవో చదివారా? ఏం! ర్యాలీలు, పాదయాత్రల కోసం ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలంటే అందులో తప్పేమైనా ఉందా? ఒకవేళ ఎక్కడైనా వైఎస్సార్ సీపీ నాయకులు గానీ, మంత్రులు గానీ అలాంటి ర్యాలీలు చేస్తుంటే వారికి పోలీసుల నుంచి అనుమతి ఉందో లేదో ముందు తెలుసుకోవాలి కదా? అలా తెలుసుకోకుండా వైఎస్సార్ సీపీకి ఆంక్షలు వర్తించటం లేదంటూ ఎందుకీ అబద్ధపు రాతలు?

ఏం రామోజీ... ఇవి టీడీపీకి వర్తించవా?

ఒకే రోజు... ఒకే అంశాన్ని రెండు రకాలుగా రాసిన పాత్రికేయం 'ఈనాడు'ది. ఈ రామోజీ మార్కు పాత్రికేయాన్ని తెలుగు రాష్ట్రాల్లో తప్ప ఇంకెక్కడా చూడలేం. ఎందుకంటే కుప్పంలో చంద్రబాబు నాయుడు ఆర్ అండ్ బీ అతిథి గృహం నుంచి పాదయాత్రగా వెళుతున్నారనే ఓ ఫోటోను సాక్షాత్తూ ఈనాడే ప్రచురించింది. అదే 'ఈనాడు'... 'నన్ను బయట తిరగనివ్వకూడదనే జీవో-1 తెచ్చారు' అనే చంద్రబాబు నాయుడి ఆక్రోశానికీ పెద్దపీట వేసింది. అంటే! బయట తిరుగుతూనే... నన్ను బయట తిరగనివ్వటం లేదు అని చంద్రబాబు ఏడ్చే ఏడుపు దేనికి సంకేతం? ఈ ఏడుపులో ఇసుమంత కూడా నిజం లేదని తెలియటం లేదా?

పైపెచ్చు ఇదే 'ఈనాడు' ఎన్టీఆర్‌జిల్లా నందిగామలో వైఎస్సార్‌సీపీ నేతల పాదయాత్రను శుక్రవారం ప్రచురిస్తూ... తీవ్రమైన అక్కసు వెళ్లగక్కింది. పాదయాత్ర ఎలా చేస్తారు? ప్రభుత్వ ఉత్తర్వులు వీరికి వర్తించవా? అని ప్రశ్నించింది. శనివారం దీనికి కొనసాగింపుగా... ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గంలో మంత్రి సురేష్ కార్యక్రమాన్ని కూడా 'ఈనాడు' ఇదే పంథాలో వ్యతిరేకించింది. అక్కడ ఓ కార్యక్రమంలో పాల్గొనటానికి మంత్రి వెళ్లినపుడు కొందరు ఎదురొచ్చారు. వారితో కలిసి నడుస్తూ వెళ్లటాన్ని కూడా రాద్ధాంతం చేస్తూ... మంత్రికి జీవో వర్తించదా? అని ప్రశ్నించింది. అసలు జీవో-1 ప్రకారం రోడ్లపై సభలు, సమావేశాలను మాత్రమే నిషేధించారన్న విషయం 'ఈనాడు'కు తెలియదా? తెలిసి కూడా ఎందుకీ నకిలీ ఉద్యమాలు... నకిలీ రాతలు? ఇంకెన్నాళ్లు మీ రాతలతో మభ్యపెడతారు రామోజీ?

ఆ జీవో ఎందుకు తెచ్చారో రాయరేం?

జీవో-1కు వ్యతిరేకంగా రెచ్చిపోయి మరీ దిగజారుడు సంపాదకీయాన్ని రాసేసిన రామోజీరావు... ఆ జీవోను ఎందుకు తెచ్చారనేది అక్షరం కూడా రాయటం లేదు. ఇరుకు రోడ్లయితే జనం తక్కువ ఉన్నా భారీగా కనిపిస్తారన్న ఉద్దేశంతో... అనుమతి తీసుకున్న రోడ్లో కాకుండా... కందుకూరులో 50 మీటర్లు ముందుకెళ్లి మరీ సభను నిర్వహించి 8 మంది ప్రాణాలను చంద్రబాబు నాయుడు బలితీసుకోవటం వాస్తవం కాదా? డ్రోన్ షాట్లకోసం, పబ్లిసిటీ పిచ్చి కోసం బాబు చేసిన దుస్సాహసమే ఈ 8 మంది ప్రాణాలను తీసిందని ఒక్క అక్షరం ముక్క కూడా రాయరేం రామోజీ? అందుకే ఇకపై ఎవరూ ఇరుకు రోడ్లలో సభలు పెట్టి జనాన్ని బలిపెట్టకుండా ప్రభుత్వం ఈ జీవో తెచ్చిందని ఎందుకు చెప్పరు? ఒక వేళ ప్రభుత్వం ఎలాంటి చర్యా తీసుకోకుండా ఉంటే... రోడ్లపై సభలతో మరింత మంది మరణిస్తే అప్పుడు దానికి జవాబుదారీ ఎవరు? ప్రభుత్వం బాధ్యతాయుతంగా స్పందించటాన్ని కూడా తప్పు బడితే ఎలా? సభలు, సమావేశాల్ని రోడ్లపైనే పెట్టవద్దన్నారు తప్ప పూర్తిగా నిషేధించలేదు కదా? మైదానాలు, ప్రత్యామ్నాయ ప్రదేశాల్లో నిర్వహించుకోవచ్చని చెప్పటమే కాక... అలాంటి స్థలాలను వెదికి సిద్ధం చేయాలంటూ అధికార యంత్రాంగాన్ని కూడా ఆదేశించింది. ఇది కూడా తప్పేనా?

ఆ జీవో ఓ సంస్కరణ....

ఎంతటి గొప్ప ప్రయాణమైనా ఒక్క అడుగుతోనే మొదలవుతుంది. ఈ జీవో కూడా అలాంటిదే. ఇన్ని రోజులూ రోడ్లపై సభలతో ట్రాఫిక్ ఎక్కడికక్కడ స్తంభించి పోయి జనం కూడా ఇబ్బంది పడ్డారనేది కాదనలేని నిజం. మునుపటి ప్రభుత్వాలు దీన్నిలాగే కొనసాగిస్తూ వచ్చాయి కాబట్టి... ఈ ప్రభుత్వం కూడా యథాతథ స్థితిని కొనసాగించింది. కానీ కందుకూరు సభ ఏకంగా 8 మంది అమాయకుల్ని బలి తీసుకుంది. సభకు వస్తే కూలిడబ్బులిస్తామని తెలుగుదేశం పార్టీ ఆశ చూపించటంతో అక్కడికి వచ్చి బలైపోయిన వారు సైతం ఈ 8 మందిలో ఉన్నారు. ఈ సంఘటన ఎందుకు జరిగిందంటే... ఇరుకు రోడ్లయితే జనం బాగా వచ్చినట్లు కనిపిస్తారనే ఉద్దేశంతో విశాలమైన రోడ్లోంచి వాహనాన్ని ముందుకు తీసుకెళ్లి మరీ సభ నిర్వహించటం వల్ల. కాబట్టే ప్రభుత్వం తన బాధ్యతగా స్పందించింది. రోడ్లపై సభలు, సమావేశాలను నిషేధించింది. దీంతో జనం ఇబ్బందులు కూడా తొలగనున్నాయి. ఇకపై సభలు, సమావేశాల వల్ల రోడ్లపై గంటల తరబడి ట్రాఫిక్ ఆగిపోయే పరిస్థితి ఉండదు. మరి దీన్ని హర్షించాలి కదా? ఈ జీవోకు వ్యతిరేకంగా వైఎస్సార్ సీపీ గనక ఎక్కడైనా రోడ్లపై సభ పెడితే... అప్పుడు కదా ప్రశ్నించాల్సింది. అసలు ఈ జీవో మంచిదా... చెడ్డదా అని మొదట అడగాల్సింది ఎవరిని? కందుకూరులో మరణించిన 8 మంది తాలూకు కుటుంబీకులను కాదా? వారినడిగితే చెబుతారు కదా ఇలాంటి జీవో అవసరం ఉందో లేదో!!. మనుషుల ప్రాణాలకు ఏ కొంచెం విలువ ఇచ్చేవారైనా చెబుతారు కదా... రోడ్లపై సభల్ని నిషేధించాల్సిన అవసరం ఉందో... లేదో? అవన్నీ వదిలేసి ప్రతిరోజూ మీ రాజకీయ రాతలేల? చంద్రబాబు అధికారం కోల్పోతే మీకెందుకు అంత అసహనం రామోజీరావు గారూ? మీరు ప్రింటింగ్ యంత్రాల్లో పోస్తున్నది ఇంకులా... బకెట్లకొద్దీ బురదనా? ఏం... రోడ్లపై సభలను నిషేధిస్తే తెలుగుదేశానికి ఉండే ఇబ్బంది వైఎస్సార్ సీపీకి ఉండదా? దీనికి మద్దతిస్తున్న బీజేపీకి ఉండదా? అయినా సరే విశాల జనహితం కోసం... జనం ప్రాణాలు పోకుండా ఉండటం కోసం వారంతా ఈ జీవోను స్వాగతించారు కదా? మరి తెలుగుదేశం, దాని తరఫున మీరు ఇంతలా రెచ్చిపోతున్నారెందుకు?

బాబుకు బాజాలు కొట్టలేరనేనా?

చంద్రబాబు సభలకు జనం రావటం లేదనేది పచ్చి నిజం. అందుకే ఇరుకు సందుల్లో సభలు పెట్టి... వాటిని డ్రోన్ షాట్లతో చిత్రించి... ఎల్లో మీడియాలో జన ప్రభంజనంగా ప్రచారం చేసే వ్యూహాన్ని మొదలెట్టారు. తరవాత కానుకలిస్తామంటూ ఆశపెట్టి రప్పించే దారుణానికి దిగారు. మరో అడుగు ముందుకేసి మార్ఫింగ్ ఫోటోలనూ ప్రచారంలోకి తెచ్చే దుస్సాహసానికి ఒడిగడుతున్నారు. అయితే రోడ్లపై సభలను నిషేధించటంతో యావత్తు ఎల్లో ముఠా గొంతుల్లో వెలక్కాయ పడింది. ఏదో చిన్న సందుల్లోకైతే బలవంతంగా కొంతమందిని తరలించగలం గానీ... మైదానాల్లో సభలంటే జనాన్ని సమీకరించటం తమ వల్ల కాదని టీడీపీ నేతలు ఇప్పటికే స్పష్టం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో బాబు సభలు వెలవెలపోతే ఆ పార్టీ కాస్తయినా కోలుకోవటం కష్టం. అందుకే జీవోకు వ్యతిరేకంగా ఉద్యమం మొదలెట్టింది ఎల్లో ముఠా. ఆ జీవోతో సామాన్య ప్రజలకు ప్రయోజనమే తప్ప ఎలాంటి ఇబ్బందీ లేదు. కానీ దాన్ని ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టుగా చెబుతూ గావు కేకలు పెట్టడంలో జనహితం ఎంత ఉందో రామోజీరావుకే తెలియాలి.

ఇది ర్యాలీ కాదా బాబూ...!

కుప్పంలో మీడియా మైకులు తన దగ్గర పెట్టినపుడల్లా పోలీసులపై ఆవేశంతో ఊగిపోయిన చంద్రబాబు నాయుడు... తను మాత్రం ప్రభుత్వ ఉత్తర్వులను యథేచ్ఛగా ఉల్లంఘిస్తూనే వచ్చారు. గురు, శుక్ర వారాల్లో రోడ్లపై పాదయాత్ర, ర్యాలీ చేస్తూ... అక్కడక్కడ ఆగి సభలా ప్రసంగించారు కూడా. గురువారం ఆయన బసచేసిన ఆర్ అండ్ బీ అతిథి గృహానికి 300 మీటర్ల దూరంలో కల్యాణ మండపం ఉండగా... అక్కడి కార్యకర్తల సమావేశం కోసం ర్యాలీగా వెళ్లారు. కాకపోతే దీనికి ఎల్లో మీడియాను మాత్రమే ఆహ్వానించారు!. శుక్రవారం గుడుపల్లెలోనూ దాదాపు 300 మీటర్లు బస్టాండు వరకూ ర్యాలీ సాగించారు. ర్యాలీ తరవాత.. అక్కడే అర గంట సేపు ధర్నా కూడా చేసి... తన వాహనంపైకి ఎక్కి ప్రసంగించారు కూడా. ఇక శుక్రవారం రాత్రి సంగనపల్లిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద సైతం సభ నిర్వహించారు. ఇన్ని ఉల్లంఘనలు చేసి కూడా... ప్రభుత్వంపై విరుచుకుపడటమే చంద్రబాబు మార్కు రాజకీయం.

విశ్లేషణ



ప్రొ॥ కంచ ఐలయ్య షెపర్డ్

సైన్స్ – విశ్వాసం

ఈ విశ్వం సైన్స్ సూత్రాలపై ఆధారపడి మనుగడ సాగిస్తోంది. వ్యక్తిగతమైన విశ్వాసాలను పక్కన పెట్టి సశాస్త్రీయంగా ఆలోచించిన దేశాలూ, జాతులూ అభివృద్ధిలో ముందున్నాయి. అలా అభివృద్ధి చెందు తున్న దేశాల్లో సంప్రదాయవాదులు అధికారం చేపట్టి శాస్త్రీయంగా ఆలోచించేవారినీ, ప్రశ్నించే వారినీ దైవ దూషకులుగా చిత్రించడం ప్రమాదకరం. భారత్‌లో ఇప్పుడు జరుగుతున్నది ఇదే.

ఆర్ఎస్ఎస్, బీజేపీ 2014లో ఢిల్లీలోనూ అనేక రాష్ట్రాల్లోనూ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సైన్స్‌కీ, విశ్వాసానికీ మధ్య ఘర్షణ దాదాపుగా జాతీయ రాజకీయాల్లో కేంద్ర స్థానాన్ని ఆక్రమించింది. తమను తాము పూర్తిగా మతపరమైన వారిగా పరిగణించుకుంటూనే ప్రత్యేకించి హిందువు లేదా ముస్లిం విశ్వాసాలను విమర్శించేవారు వెనువెంటనే రాజకీయీకరణకు గురైపోయారు. మనోభావాలను గాయపర్చేవారిపై న్యాయపరమైన వ్యాజ్యాలు దేశంలో ఎన్నో రెట్లు పెరిగిపోయాయి. విశ్వాసం జాతి ముఖ్యమైన విలువగా ముందుకొచ్చింది. మానవ చింతనా ప్రక్రియగా సైన్స్‌ని ఏమాత్రం సీరియస్‌గా తీసుకోవడం లేదు. అలాగే దాన్ని జాతీయాంశంగానూ పరిగణించడంలేదు.

వ్యక్తిగత చింతన అవసరం

దేశంలో సాధారణ వాతావరణం ఇలా ఉండగా, జనవరి 3న సైన్స్ కాంగ్రెస్‌ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభిస్తూ... భారత దేశం మరింతగా సృజనాత్మక శాస్త్రాన్ని పెంపొందించాలని చెప్పారు. అయితే సైన్స్ వర్సెస్ విశ్వాసం (మత విశ్వాసం) ప్రాతిపదికన రేగుతున్న ప్రతి ఘర్షణలోకి తన పార్టీ వ్యక్తులు తలదూర్చవద్దని ఆయన హెచ్చరించకపోతే, ఇక సృజనాత్మక సైన్స్ ఎలా అభివృద్ధి చెందుతుంది? తమ సజీవ చరిత్రలో సైన్స్, విశ్వాసం మధ్య ఘర్షణ నెలకొంటున్నప్పుడు ఆరెస్సెస్/బీజేపీ కార్యకర్తలు, నేతలు సైన్స్‌ని బలపర్చడం మనం చూడలేదు. తమ శ్రేణులలో వ్యక్తిగత చింతనను వీరు అనుమతించలేదు. చైనా, రష్యన్ కమ్యూనిస్టు పార్టీలు సరిగ్గా దీనికి వ్యతిరేకంగా వ్యవహరించాయి. వ్యక్తిగత విశ్వాసం ప్రాతిపదికపై చేసే ఎటువంటి ఆలోచననూ అను మతించలేదు. అధికారంలో ఉండగా ఆ పని



చేసినందుకు అది సృష్టించగలిగిన సమస్య లను సృష్టించింది కూడా. అరబ్ పాలకులు లేదా పాకిస్తాన్, లేదా అఫ్గానిస్తాన్ పాలకులు... వ్యక్తులు లేదా బృందాలకు చెందిన సైన్స్ కేంద్రక భావజాల వైఖరిని ఎన్నడూ బలపర్చలేదు. వారు తమదైన స్వయంగా అభివృద్ధి చేసుకున్న సైన్స్‌ను కలిగి ఉన్నారా? లేదు. వారు ఇప్పుడు పూర్తిగా పాశ్చాత్య సైన్స్ లేదా చైనా సైన్స్‌పై ఆధారపడుతున్నారు. ప్రస్తుత ధోరణి ఇలాగే కొనసాగితే, భారత్ కూడా అదే ఉచ్చులో పడి సైన్స్ ఉనికి లేని పూర్తి విశ్వాసంతో నిండిన దేశంగా కొనసాగుతుంది.

విశ్వాసమే జాతీయవాదమని, శాస్త్రీయ చింతన జాతి వ్యతిరేకమనే ధోరణి దేశంలో పెరుగుతోంది. అదే సమయంలో సమీప భవిష్యత్తులో చైనాను, పాశ్చాత్య దేశాలను సవాలు చేయగలిగే స్థాయికి భారత్ అభివృద్ధి చెందుతోందని కూడా వీరు చెబుతున్నారు. శాస్త్రీయ చింతనను చంపేయడం ద్వారా, లేదా పిల్లల్లో, పెద్దల్లో ప్రశ్నించే తత్వాన్ని చంపేయడం ద్వారా ప్రాచీనతే భారత నాగరికత అని అదే జాతి భవిష్యత్ ఎజెండాగా ఉండాలని వారు కృతనిశ్చయంతో ఉంటున్నట్లు కనిపిస్తున్నారు. శాస్త్రీయమైన ప్రతిదాన్నీ దైవదూషణగా భావించే మధ్యప్రాచ్య చింతనతో మానసికంగా వీరు పోటీ పడు తున్నట్లుంది.

ఆలోచించే మనసుపై ఆంక్షలా?

ఈ క్రమంలో వీరు మర్చిపోతున్నది ఏమిటంటే, మానవ జీవితమే శాస్త్ర ప్రక్రియతో ప్రారంభమైందనీ, పిల్లలను శాస్త్రీయ దృక్పథంతో పెంచడంతోనే సైన్సూ వృద్ధి చెందుతుందనీ. ఉదాహరణకు, ఒక శిశువు పుట్టినప్పుడు పాలు ఇవ్వడం లేక ఇతర ఆహార పదార్థాలను అందించడం శాస్త్రీయ ప్రక్రియ. పాలు పట్టే దశ నుంచి ఆహారం తీసుకునే దశ వరకు శిశువు జీవితంలోకి విశ్వాసం ప్రవేశించలేదు. తల్లితండ్రుల విశ్వాసానికి సంబంధించిన పూజ లేదా ప్రార్థన వంటి విశ్వాసాల ద్వారా లేక విద్యాబోధనలో నిర్దిష్ట శిక్షణా ప్రక్రియ ద్వారా పిల్లల మనస్సులో విశ్వాస భావన ప్రారంభమవుతుంది. గురుకులాలు, మదరసాలు చారిత్రకంగా చేసింది ఇదే. సైన్స్‌ను బోధించడం అనే భావనే వీటిలో లేదు. కానీ ఆధునిక పాఠశాల విభిన్నమైనది.

ఆధునిక పాఠశాల వ్యవస్థ ప్రధానంగా సైన్స్ బోధనకు సంబంధించినది. అలాగే కొంతమేరకు విశ్వాసాలకు సంబం ధించిన అంశాలు కూడా దీంట్లో భాగమై ఉంటాయి. పాఠశాల బోధనలో విశ్వాసమే ముఖ్యాంశంగా మారిపోతే, మానవ మనస్సు శాస్త్రీయ ప్రయోగశాలల్లో పని చేయలేదు. ఎందు కంటే విశ్వాసం ప్రయోగాన్ని ఆమో దించదు. విశ్వాసం వైపే పూర్తిగా మొగ్గు చూపిన ప్రస్తుత రాజకీయ ధోరణి ప్రయోగాన్ని అంగీకరించదు. విశ్వాసం కలిగిన మనస్సులు భారత్‌ను పాలిస్తే, దీర్ఘకాలంపాటు జాతీయ వాదానికి విశ్వాసమే కేంద్ర బిందువుగా ఉంటే, జాతి ప్రస్తుత దిశనుంచి మధ్యయుగాల దిశకు వెనక్కు వెళ్లిపోతుంది. భారతీయ వ్యతిరేకమనీ, జాతి వ్యతిరేకమనీ పేర్కొంటూ శాస్త్రీయంగా ఆలో చించడం నుంచి భారతీయ మనస్సులను అడ్డుకునేలా వీరు చట్టాలను రూపొందించగలరు. ప్రతి దినం ఆలోచించే మనస్సుపై ఆదిమ కాలపు ఆంక్షలను విధించడం పరిపాటిగా మారింది. ఓటరుతో సహా ప్రతి సగటు మనిషీ భారత పౌరుడే అయినందున విశ్వాసం మాత్రమే జీవిత విధానంలా కనిపిస్తోంది.

వెనక్కి నడుస్తాం

పాశ్చాత్య ప్రపంచంలో రష్యా లేదా మధ్యప్రాచ్యం నుంచి ఆయిల్ పైప్ లైన్లు వంటి సప్లై చైన్ వ్యవస్థ ఉన్నంత వరకు, పాశ్చాత్య మానవుల స్థిరమైన శాస్త్రీయ చింతన నుంచి అవి రూపొందించిన సైన్స్, ఇంజనీ రింగ్, మెడిసిన్ లేదా టెక్నా లజీలను మనం ఉపయోగిం చవచ్చు. శాస్త్రీయ చింతనతో కూడిన ఈ సప్లయ్ చైన్ అందుబాటులో లేకుండా పోయినట్లయితే, మనం కాలి నడకను మొదలెడతాం. మన దైన పాత ఆహారాన్ని ఆర గిస్తాం. మన పాత కాలపు గృహాల వంటి వాటిలోనే జీవితం గడుపుతూ... ఇది మన గొప్ప నాగరిక విలువ అనుకుంటూ మనల్ని మనం సమర్థించుకుంటూ గడిపేస్తాం. ఎందుకంటే మన సొంత పిల్లలు ఇళ్లలో, వీధుల్లో విమర్శనాత్మకంగా ఆలోచించ డానికి అనుమతి ఉండదు. ఇతర ఆచరణలను యువ మన స్కులు ప్రశ్నించడానికి అనుమతించనప్పుడు తమ సొంత ఆచ రణలను కూడా వారు ప్రశ్నించలేరు. మనం ఎక్కడికి పోతు న్నామో కూడా వారికి తెలీదు.

విమర్శనాత్మక చింతనాపరులు రోడ్లమీద, టీవీ చానెల్స్‌లో, వార్తాపత్రికలలో దాడులకు గురవుతుండటం మన పిల్లలు చూసినప్పుడు, దూషణలకు గురవుతున్న తమ తండ్రిలాగా, తృణీకరణ పాలవుతున్న తమ తల్లిలాగా ఆలోచించడాన్ని నేర్చుకోకూడదని వారు తమకుతాముగా భావించడం మొదలెడతారు. తాము కూడా విశ్వాసానికి తలొంచాలని, సైన్స్‌ని ద్వేషించాలని వారు భావిస్తారు. ఇలాంటి ఇళ్లలో ఎవరైనా మూస శిక్షణ ద్వారా ఇంజనీర్ కావచ్చు లేదా డాక్టర్ కావచ్చు లేదా ల్యాబ్‌లో సైంటిస్టు కావచ్చు కూడా. కానీ ఆ ఇంట్లో, ఆ ఫ్యాక్టరీలో, ఆ ఆసుపత్రిలో, లేదా ఆ ల్యాబ్‌లో అసలు సిసలు ఆవిష్కరణలు కానీ, విమర్శతో కూడిన సృజనాత్మక మనస్సు గానీ అభివృద్ధి చెందే అవకాశమే లేదు.

ఎవరు అధర్మం?

నేలను దున్నే రైతుకు కాకుండా, సన్యాసికి మాత్రమే ప్రశంసలు దక్కుతున్నప్పుడు, సైన్స్ లేదా గణిత శాస్త్ర ఉపాధ్యాయుడికి కాకుండా మత ఉపాధ్యాయుడికి మాత్రమే ప్రశంసలు లభిస్తున్నప్పుడు పిల్లలు ఎవరి నుంచి నేర్చుకోవాలని కోరుకుంటారు? ఇప్పుడు భారతీయ పాలక పార్టీ, దాని నాయకులు, కేడర్లు, స్త్రీపురుషులు ప్రపంచానికి విశ్వాస మార్గాన్ని చూపాలనీ, ప్రపంచమంతటా సమృద్ధిగా దాన్ని పంపిణీ చేయాలనీ కోరు కుంటున్నారు. బహుశా అరబ్ ప్రపంచంలో మాత్రమే వీరి విశ్వాస మార్గాన్ని చేపట్టేవారు ఉంటారు తప్ప మరెక్కడా ఉండరు. ఇతర దేశాలు సైన్సులో వారి పునాదిని విస్తరించు కోవడంలో బిజీగా ఉంటుంటాయి మరి.

వ్యాసకర్త ప్రముఖ రచయిత, సామాజిక కార్యకర్త


సంక్రాంతి
షాపింగ్ మొత్తం
ఇప్పుడు బడ్జెట్‌లో
పూర్తవుతుంది
DMart®
Daily Discounts Daily Savings
సంక్రాంతి స్పెషల్
₹46 మాత్రమే లూజు సోనా మసూరి కర్నూల్ రైస్ 1 కిలో**
₹33 మాత్రమే లూజు గోధుమ పిండి 1 కిలో**
₹112 మాత్రమే లూజు తూర్ దాల్ తాండూర్/ లూజు తూర్ దాల్ స్టాండర్డ్ 1 కిలో**
₹102 మాత్రమే లూజు మినపప్పు, గుళ్ళు 1 కిలో**
₹37 మాత్రమే లూజు చిన్న చక్కెర 1 కిలో**
₹59 మాత్రమే బెల్లం పెద్దది 900 గ్రా
₹22* మాత్రమే కొబ్బరికాయ పెద్దది
₹109 మాత్రమే తెల్ల నువ్వులు 500 గ్రా
₹389 మాత్రమే జీడిపప్పు 500 గ్రా
₹139 మాత్రమే దేశవాళీ కిస్మిస్ 500 గ్రా
₹309 మాత్రమే బాదంపప్పు, అమెరికన్ 500 గ్రా
నిత్యావసర వస్తువులు
కొనండి 1 పొందండి 1 ఉచితంగా క్యాడ్‌బరీ ఫ్యూజ్ హోమ్ ట్రీట్స్ 170.5 గ్రా ఎంఆర్‌పి ₹120
కొనండి 1 పొందండి 1 ఉచితంగా క్యాడ్‌బరీ జెమ్స్ సర్‌ప్రైజ్ (గుళ్ళు) 15.8 గ్రా ఎంఆర్‌పి ₹45
₹109 మాత్రమే సన్‌ఫీస్ట్ డార్క్ ఫ్యాంటసీ చాకో ఫిల్స్ 300 గ్రా ఎంఆర్‌పి ₹170
₹139 మాత్రమే రాజాం గార్లిక్ మిక్చర్ 800 గ్రా ఎంఆర్‌పి ₹199
₹55 మాత్రమే ఆశీర్వాద్ వెర్మిసెల్లి 850 గ్రా ఎంఆర్‌పి ₹87
₹79 మాత్రమే సన్‌ఫీస్ట్ యిప్పీ మ్యాజిక్ మసాలా నూడిల్స్ 540 గ్రా ఎంఆర్‌పి ₹109
₹75 మాత్రమే థమ్స్ అప్/ స్ప్రైట్ బాటిల్ 1.75 లీ ఎంఆర్‌పి ₹99
₹249 మాత్రమే సఫోలా హనీ 1 కిలో ఎంఆర్‌పి ₹430
ఎంఆర్‌పిపై ₹4 తగ్గింపు జెర్సీ ఫుల్ క్రీమ్ మిల్క్ 475 మి.లీ
₹49 మాత్రమే దావత్ పులావ్ బాస్మతి రైస్ 500 గ్రా ఎంఆర్‌పి ₹75
₹765 మాత్రమే ఫ్రీడమ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ 5 లీ ఎంఆర్‌పి ₹1,000
₹1,499 మాత్రమే ఫస్ట్ క్లాస్ రిఫైన్డ్ పామోలిన్ ఆయిల్ 15 లీ ఎంఆర్‌పి ₹2,350
₹99 మాత్రమే ఆబాద్ ఆవు/గేదె నెయ్యి జార్ 200 మి.లీ ఎంఆర్‌పి ₹142
₹315 మాత్రమే బ్రూక్ బాండ్ 3 రోజెస్ టీ 500 గ్రా ఎంఆర్‌పి ₹390
₹139 మాత్రమే శుభ్‌కార్త్ దర్శన కర్పూర పూజా ఆయిల్ 900 మి.లీ ఎంఆర్‌పి ₹220
₹195 మాత్రమే డాబర్ బాదం హెయిర్ ఆయిల్ 500 మి.లీ ఎంఆర్‌పి ₹305
₹182 మాత్రమే కోల్గేట్ యాక్టివ్ సాల్ట్ జంట ప్యాక్ 500 గ్రా ఎంఆర్‌పి ₹282
కొనండి 1 పొందండి 1 ఉచితంగా మంగళ్‌దీప్ 4 ఇన్ 1/మోగ్రా పూజ అగర్‌బత్తీ 108 స్టిక్స్ ఎంఆర్‌పి ₹70
₹197 మాత్రమే గోద్రేజ్ సింథాల్ లైమ్ డియో సబ్బు 4x150 గ్రా ఎంఆర్‌పి ₹247
₹335/395 మాత్రమే ఏరియల్ మ్యాటిక్ టాప్/ఫ్రంట్ లోడ్ లిక్విడ్ డిటర్జెంట్ రీఫిల్ 2 లీ ఎంఆర్‌పి ₹425/485
హోమ్ ఎసెన్షియల్స్
₹49* నుంచి మకర సంక్రాంతి స్టీల్ స్పెషల్
₹59* నుంచి ఓపల్‌వేర్ డిన్నర్ ప్లేట్
₹39* నుంచి ప్లాస్టిక్ కంటెయినర్లు
₹35* నుంచి మెలమైన్ ట్రేస్
₹699* నుంచి నాన్‌స్టిక్ 3 పీసుల సెట్ ఎంఆర్‌పి ₹945
₹349* మాత్రమే రెక్రాన్ పిల్లో ప్యాక్ 2 16x24 ఎంఆర్‌పి ₹500
₹1,345* మాత్రమే గలీచా 5x7 ఫీట్ ఎంఆర్‌పి ₹1,595
₹99* నుంచి హెయిర్ బ్రష్‌లు
₹1,499* మాత్రమే కొనండి 1 పొందండి 1 ఉచితంగా కాప్రెస్ హ్యాండ్ బ్యాగ్
దుస్తులు
₹399* నుంచి గర్ల్స్ ఫ్రాక్
₹199* నుంచి గర్ల్స్ టాప్
₹229* నుంచి గర్ల్స్ జీన్స్
₹99* నుంచి బాయ్స్ మరియు గర్ల్స్ టీ-షర్ట్
₹249* నుంచి బాయ్స్ షర్ట్
₹249* నుంచి బాయ్స్ జీన్స్
₹399* నుంచి బాయ్స్ కార్గో ప్యాంట్‌లు
₹199* నుంచి లేడీస్ లాంగ్ కుర్తీలు
₹99* నుంచి లేడీస్ దుపట్టా
₹199* నుంచి లేడీస్ యాంకిల్ కాటన్ స్ట్రెచ్ లెగ్గింగ్స్
₹499* నుంచి లేడీస్ డ్రెస్‌లు
₹399* నుంచి మెన్స్, ఉమెన్స్ మరియు కిడ్స్ వింటర్‌వేర్
₹99* నుంచి లేడీస్ టీ-షర్ట్
₹149* నుంచి లేడీస్ ఫ్యాన్సీ టాప్
₹349* నుంచి లేడీస్ జీన్స్
₹179* నుంచి లేడీస్ శాండిల్స్
₹99* నుంచి లేడీస్ స్లిప్పర్
₹99* నుంచి మెన్స్ ఫ్యాన్సీ టీ-షర్ట్
₹199* నుంచి మెన్స్ ఫార్మల్/ క్యాజువల్ షర్ట్
₹349* నుంచి మెన్స్ ఫార్మల్ ట్రౌజర్/జీన్స్
₹399* నుంచి మెన్స్ కాటన్ చినోస్
ఎంఆర్‌పిపై 25% తగ్గింపు అన్నీ బ్రాండెడ్ మెన్స్ అండర్‌గార్మెంట్స్
కనీసం 6% డిస్కౌంట్
• విజయవాడ: 0866-2434675 • విజయవాడ-2 ఎయిర్‌పోర్టు రోడ్డు: 0866-2841026 • బెంజ్ సర్కిల్: 0866-2473752 • మచిలీపట్నం: 0867-2254001 • ఖమ్మం (తెలంగాణ): 08742-220003 • గుడివాడ: 08674-241801 • మర్రిపాలెం: 0891-2976630
• కుంచన పల్లి గుంటూరు డీ మార్ట్: 8645247269 • నాజ్ సెంటర్, గుంటూరు: 0863-2228329 • గుంటూరు రింగు రోడ్డు: 0863-2335002 • ఒంగోలు: 0859-2234057 • మధురవాడ (వైజాగ్ 1): 0891-2524275 • గాజువాక: 0891-2744230
• సూర్యా బాగ్: 08912521120 • కాకినాడ : 0884-2371630 • ఏలూరు : 08812-242993 • రాజమండ్రి (హుకుంపేట): 0883-2979701 • రామదాసపేట: 0883-2475777 • తుని : 08854-252001 • భీమవరం: 9154846430 • తణుకు: 08819-295903
• తిరుపతి-1 - ఎయిర్‌బైపాస్: 9059226944/844 • తిరుపతి-2 - కరకంబాడి: 8712609182/183/184 • ఎంఎస్‌ఆర్ నగర్ (నెల్లూరు): 0861-2351669
బొమ్మలు చూపించడానికి మాత్రమే ఇవ్వబడ్డాయి మరియు వాస్తవ ఉత్పాదనల కంటే భిన్నంగా ఉండొచ్చు • ఉత్పాదనల లభ్యతను బట్టి విక్రయ ధరలు మారిపోవచ్చు. స్టాక్స్ ఉన్నంత వరకే ఉత్పాదన ఆఫర్‌లు చెల్లుతాయి • ప్రాంతాలను బట్టి ఆఫర్‌లు మారిపోవచ్చు
• ఈ ప్రకటనలో ప్రదర్శించిన బ్రాండ్‌లు సంబంధిత బ్రాండ్ యజమానులకు చెందినవి. • ^ధరలు, డిస్కౌంట్లు మార్చడానికి మరియు ఉత్పాదనలను తన విచక్షణ మేరకు విక్రయించడానికి యాజమాన్యానికి హక్కు ఉంది • ఎంపికచేసిన ఉత్పాదనల (పన్నులన్నిటితో కలుపుకుని) • నియమ నిబంధనలు వర్తిస్తాయి • విక్రయ ధర *1 యు/ **1 కిలోకు.

పంజాబ్ మంత్రి ఫౌజా సింగ్ రాజీనామా



చండీగఢ్: పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వానికి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఉద్యానశాఖ మంత్రి ఫౌజా సింగ్ సరారి (61) శనివారం రాజీనామా చేశారు. కాంట్రాక్టర్ల నుంచి డబ్బు ఎలా గుంజాలంటూ సన్నిహితులతో ఆయన మాట్లాడిన ఆడియో క్లిప్ వివాదాస్పదమైంది. అధికారులను అడ్డుపెట్టుకుని ధాన్యం రవాణా కాంట్రాక్టర్ల నుంచి డబ్బు ఎలా వసూలు చేయాలనే విషయమై సన్నిహితుడొకరితో ఫౌజా చేసిన సంభాషణ ఆడియో క్లిప్ గత సెప్టెంబర్‌లో బయటకు వచ్చింది. దాంతో ఆయన్ను అరెస్ట్ చేయాలని, పదవి నుంచి తొలగించాలని ప్రతిపక్షాలు అప్పట్నుంచీ డిమాండ్ చేస్తున్నాయి. గత ఏడాది మేలో లంచం ఆరోపణల నేపథ్యంలో భగవంత్ మాన్ కేబినెట్‌లోని ఆరోగ్య మంత్రి విజయ్ సింగ్లా రాజీనామా చేయడం తెలిసిందే. ఫౌజా సింగ్ స్థానంలో పటియాలా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ బల్బీర్ సింగ్‌కు కేబినెట్‌లో చోటు దక్కింది. సీఎం మాన్ ఆయనకు ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖను కేటాయించారు.

రోబో లాయర్!



వాషింగ్టన్: న్యాయవాదుల సేవలు నానాటికీ ఖరీదైన వ్యవహారంగా మారుతున్నాయి. ఈ భారీ ఫీజులతో పని లేకుండా ఓ రోబో లాయర్ మన తరఫున ఎంచక్కా కోర్టులో వాదిస్తే? బాగుంటుంది కదా! కృత్రిమ మేధతో పని చేసే అలాంటి రోబో లాయర్ ప్రపంచంలోనే తొలిసారిగా అమెరికాలో అందుబాటులోకి రానుంది. డునాట్‌పే అనే కంపెనీ తయారు చేసిన ఈ రోబో వచ్చే ఫిబ్రవరిలో ఒకే కేసులో తన క్లయింట్‌కు సహకరించనుంది. కోర్టులో వాదనలు జరిగినంతసేపూ సలహాలు సూచనలు అందించనుంది. స్మార్ట్ ఫోన్ సాయంతో వాదనలు వింటూ, ఏం చెప్పాలో, ఎలా స్పందించాలో తన క్లయింట్‌కు ఎప్పటికప్పుడు ఇయర్ ఫోన్లో చెబుతుందట. అయితే క్లయింట్ పేరు, వాదనలు జరిగే కోర్టు తదితర వివరాలను సదరు కంపెనీ ప్రస్తుతానికి గోప్యంగా ఉంచుతోంది. స్టాన్‌ఫర్డ్ వర్సిటీకి చెందిన కంప్యూటర్ సైంటిస్ట్ జోషువా బ్రౌడర్ దీని వ్యవస్థాపకుడు. తన యాప్ ఆధారిత రోబో లాయర్లు ముందు లాయర్ల వ్యవస్థ మొత్తాన్నీ భర్తీ చేయాలన్నది ఆయన ఆకాంక్ష! అదెంత మేరకు నెరవేరుతుందో చూడాలి.

భూమ్మీద పడనున్న నాసా పాత ఉపగ్రహం


ముప్పు తక్కువేనంటున్న శాస్త్రవేత్తలు



కేప్ కెనావెరల్ : అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థకు చెందిన 38 ఏళ్ల నాటి పాత ఉపగ్రహం ఒకటి అంతరిక్షం నుంచి భూమ్మీద పడబోతోంది. అయితే దీనివల్ల వచ్చే ముప్పు అత్యంత తక్కువని నాసా శాస్త్రవేత్తలు తెలిపారు. 2,450 కేజీలున్న ఈ ఉపగ్రహం సేవా కాలం ముగిసిపోయింది. దీనిని అంతరిక్షంలో మండిస్తారు. అయినప్పటికీ ఆ ఉపగ్రహం శిథిలాలు చిన్న చిన్నవి భూమిపై పడే అవకాశాలున్నాయి. 9,400 శిథిలాల ముక్కల్లో ఒక్క దాని ద్వారా మాత్రమే ప్రమాదం ఉంటుందని శాస్త్రవేత్తలు తెలిపారు. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం రాత్రి ది ఎర్త్ రేడియేషన్ బడ్జెట్ శాటిలైట్ (ఈఆర్‌బీఎస్) భూమిపైకి పడిపోనుంది. 1984లో ప్రయోగించిన ఈ ఉపగ్రహం రెండేళ్లు సేవలు అందించింది. సూర్యుడి నుంచి రేడియోధార్మిక శక్తిని భూమి ఎలా గ్రహిస్తుందన్న దానిపై ఈ ఉపగ్రహం సేవలు చేసింది. 2005 నుంచి దీని సేవలు నిలిచిపోయాయి.

వృద్ధాప్యానికి చెక్!

- వయసు పెరగడాన్ని ఆలస్యం చేయొచ్చు
- వయో సంబంధ రోగాలకూ మెరుగైన చికిత్స
- తాజా పరిశోధన ఫలితాలతో కొత్త ఆశలు



వృద్ధాప్యం. మనిషి పరిణామ క్రమంలో అనివార్యమైన దశ. చాలామందికి నరకప్రాయం, బాధాకరం అయిన దశ కూడా. ఒంట్లో అవయవాలన్నీ ఒక్కొక్కటిగా శిథిలమవుతూ పట్టు తప్పి క్రమంగా పనికి రాకుండా పోతుంటే, అన్నింటికీ ఇతరులపై ఆధారపడాల్సిన నిస్సహాయత కుంగదీస్తుంటే, నీడలా వెంట తిరుగుతూ దోబూచులాడే మృత్యువు ఎప్పటికి కరుణిస్తుందా అని ఎదురు చూస్తూ దుర్భరంగా గడుస్తుంటుంది. అలాంటి వృద్ధాప్యాన్ని వీలైనంత వరకూ వాయిదా వేయగలిగితే? ఆ దిశగా ఇప్పటికే పరిశోధనలు మహా జోరుగా జరుగుతున్నాయి. సౌరశక్తి సాయంతో వయసు పెరుగుదలను బాగా నెమ్మదింపజేయవచ్చని అటువంటి అధ్యయనమొకటి తాజాగా చెబుతుండటం ఆసక్తికరం!

ఎండలో నిలబడితే ఏమొస్తుందంటే విటమిన్ డి అనేస్తాం. కదా! ఇకపై ఎండలో నిలబడటం ద్వారా ముసలితనానికి టాటా చెప్పేయొచ్చని, వయసు పెరుగుదలను బాగా తగ్గించుకోవచ్చని అంటోంది తాజా అధ్యయనమొకటి. "సౌరశక్తిని మానవ కణాలు నేరుగా వాడుకునేందుకు అవసరమైన రసాయన శక్తిగా మార్చడం ద్వారా వాటిని ఎక్కువ కాలం పాటు జీవించేలా చేయొచ్చు. కణాల్లోని కీలకమైన మైటోకాండ్రియాలో నిర్దిష్టమైన జన్యుమార్పులు చేయడం దీన్ని సాధించవచ్చు. ఇప్పటికిప్పుడే కాకపోయినా సమీప భవిష్యత్తులో ఇది సాధ్యమై తీరుతుంది" అంటూ అది కుండబద్దలు కొడుతుండటం ఆసక్తికరం! వృద్ధాప్యానికి దారి తీసే అంశాల్లో మనిషి కణజాలంలోని కీలకమైన మైటోకాండ్రియా పనితీరు మందగించడమే ప్రధాన కారణం. కాకపోతే ఎటువంటి జీవక్రియలు ఇందుకు కారణమవుతాయన్నది మనకింకా తెలియదు. ఈ సంక్లిష్ట ప్రక్రియను అర్థం చేసుకోవడానికి ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయి. "సౌరశక్తిని రసాయన శక్తిగా మార్చి నిర్దిష్ట పద్ధతితో కణ కేంద్రకంలోని ప్రోటాన్లను శక్తిమంతం చేస్తే మైటోకాండ్రియాలోని జీవన పరిమాణాన్ని పెంచేందుకు తోడ్పడే సమలక్షణాలు సమృద్ధిగా పెరుగుతాయి. యుక్త వయసులో ఇలా కణజాలంలోని మైటోకాండ్రియా సామర్థ్యాన్ని పెంచడం ద్వారా వయసు పెరుగుదలను బాగా నెమ్మదింపజేయొచ్చు. వయో సంబంధిత వ్యాధులకు మరింత మెరుగైన చికిత్స కూడా అందజేయడం వీలు పడుతుంది" అని యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్‌లోని రోచెస్టర్ మెడికల్ సెంటర్‌కు చెందిన పరిశోధకులు పేర్కొన్నారు.

ఇలా చేశారు...: మౌలిక జీవపరమైన సూత్రాలను అవగాహన చేసుకోవడానికి చిరకాలంగా శాస్త్రవేత్తలు పరిశోధనలు జరుపుతున్న ఒకరకం నట్టలనే ఈ అధ్యయనానికి ఎంచుకున్నారు. వాటి కణజాలంలోని మైటోకాండ్రియాలో జన్యుపరంగా మార్పుచేర్పులు చేశారు. అనంతరం సౌరశక్తి సాయంతో దాన్ని పరిపుష్టం చేశారు. సూర్యరశ్మిని గ్రహించడం ద్వారా మైటోకాండ్రియా పైపొరలోని అయాన్లన్నీ మరింత శక్తిమంతంగా మారి దాని సామర్థ్యంతో పాటు తాజాదనం కూడా బాగా పెరిగాయి. మైటోకాండ్రియా–ఓఎన్‌గా పిలుస్తున్న ఈ ప్రక్రియ ద్వారా మెటబాలిజం రేటులో వృద్ధి జరిగి సదరు నట్టలు మరింత ఆరోగ్యకరంగా మారాయి. పైగా వాటి జీవితకాలం కూడా 30 నుంచి 40 శాతం దాకా పెరగడం గమనించారు. "మా పరిశోధనలు విజయవంతమయ్యాయి. వాటిని ఇంకాస్త ముందుకు తీసుకెళ్తే వయో మనుషుల్లోనూ సంబంధమైన వ్యాధులను మరింత మెరుగ్గా నయం చేయడమే గాక ఆరోగ్యకరంగా, నిదానంగా వృద్ధాప్యం వైపు సాగేలా చూసే మార్గం చిక్కుతుంది" అని పరిశోధనలో పాలు పంచుకున్న సీనియర్ ఆథర్ ఆండ్రూ వొజోవిక్ చెప్పుకొచ్చారు. "మనిషి శరీరంలో జీవక్రియలపరంగా మైటోకాండ్రియా పోషించే సంక్లిష్టమైన పాత్రను గురించి ఈ అధ్యయనం ద్వారా మరిన్ని విశేషాలు వెలుగులోకి వచ్చాయి. దీని ఫలితాలు జర్నల్ నేచర్‌లో పబ్లిషయ్యాయి.

- సాక్షి, నేషనల్ డెస్క్

శక్తి కేంద్రం...



మైటోకాండ్రియాను కణం తాలూకు శక్తి కేంద్రంగా చెప్పొచ్చు. కణాల్లో జరిగే జీవ క్రియలకు కావాల్సిన శక్తిని ఇవే తయారు చేస్తాయి. కణంలో రెండు పొరలతో కూడుకుని ఉండే మైటోకాండ్రియాలు స్థూప, గోళాకృతుల్లో ఉంటాయి. జీవ క్రియలు చురుగ్గా సాగే కణాల్లో వీటి సంఖ్య అపారంగా ఉంటుంది. మైటోకాండ్రియా పనితీరు ఎంతగా తగ్గుతుంటే అవయవాలు క్షీణించి శిథిలమయ్యే ప్రక్రియ అంతగా వేగం పుంజుకుంటుంది.

బిహార్‌లో 'కులగణన'

పాట్నా: బిహార్‌లో కులాలవారీగా జనాభా గణన శనివారం ప్రారంభమైంది. ఈ లెక్కింపుని చరిత్రాత్మకమైనదిగా ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ అభివర్ణించారు. సమాజంలోని బలహీన వర్గాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఈ ప్రక్రియతో శాస్త్రీయమైన డేటా అందుబాటులోకి వస్తుందని చెప్పారు. కులాలవారీగా జనగణన ప్రారంభమైన సందర్భంగా తేజస్వి యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ మహాఘటబంధన్‌లో అన్ని పార్టీలు కులజన గణనకు అనుకూలంగా ఉన్నాయని కేవలం బీజేపీ మాత్రమే విమర్శిస్తోందన్నారు. "రాష్ట్రంలో ఒక చరిత్రాత్మక ప్రక్రియ మొదలైంది. మహాఘట్‌బంధన్ ప్రభుత్వం ఈ భారీ కసరత్తుకి శ్రీకారం చుట్టింది. దీని ద్వారా బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన శాస్త్రీయమైన సమాచారం అందుబాటులోకి వచ్చి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతాయి" అని చెప్పారు. బీజేపీ నిరుపేదల వ్యతిరేక పార్టీ కాబట్టి ఈ తరహా ప్రక్రియలకు మద్దతుని వ్వదని విమర్శించారు.



క్లుప్తంగా...

ఉక్రెయిన్‌కు అమెరికా 375 కోట్ల డాలర్ల సాయం

వాషింగ్టన్: రష్యా దండయాత్రతో సతమతమవుతున్న ఉక్రెయిన్‌కు అమెరికా మరోసారి భారీ సాయం ప్రకటించింది. ఉక్రెయిన్‌కు 375 కోట్ల డాలర్ల మిలటరీ సాయాన్ని అందిస్తామని అమెరికా విదేశాంగ మంత్రి టోని బ్లింకెన్ శుక్రవారం వెల్లడించారు. అమెరికా రక్షణ శాఖ నుంచి వెనువెంటనే 285 కోట్ల డాలర్ల మిలటరీ సాయం అందుతుందని చెప్పారు. విదేశాంగ శాఖ నుంచి అందే 22.5 కోట్ల డాలర్లు ఉక్రెయిన్ మిలటరీ ఆధునీకరణకు, దీర్ఘకాలంలో ఆ దేశం సాయుధ సంపత్తి పెంచుకోవడానికి కేటాయిస్తున్నామని చెప్పారు. ఈ సారి అందించే సాయంతో ఇప్పటి వరకు అమెరికా ఉక్రెయిన్ చేసిన సాయం 2 వేల కోట్లకు పైగా డాలర్లకు చేరుకుంది. అమెరికా ఈ స్థాయిలో ఏ దేశానికి ఇప్పటివరకు సాయం అందించలేదు. ఉక్రెయిన్‌కు తొలి సారిగా 50 ఎం2–ఏ2 బ్రాడ్లీ సాయుధ వాహనాలను అందిస్తోంది. ఈ సాయుధ వాహనాల్లో పదాతిదళ బెటాలియన్‌కు పూర్తి స్థాయి రక్షణ కవచాలు , యాంటీ ట్యాంకు క్షిపణులు, 2,50,000 రౌండ్ల 25ఎంఎం మారణాయుధాలు ఉంటాయని పెంటగాన్ వెల్లడించింది. అంతేకాకుండా 100ఎం–113 సాయుధ సిబ్బందిని తీసుకువెళ్లే వాహనాలు, 50 మైన్–రెసిస్టెంట్స్, మెరుపుదాడుల్ని ఎదుర్కొనే వాహనాలు కూడా ఉంటాయని వివరించింది.

4 'ఐ'లపైనే దృష్టి: మోదీ

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ శనివారం దేశవ్యాప్తంగా ఉన్న వెనుకబడిన బ్లాక్‌ల అభివృద్ధి కోసం ఉద్దేశించిన అభిలషణీయ బ్లాక్ పథకం(అస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం)ను ప్రారంభించారు. వెనుకబడిన జిల్లాల అభివృద్ధి పథకంలో మాదిరిగానే ఈ కార్యక్రమంలో కూడా భారత్ అభివృద్ధికి నాలుగు స్తంభాలైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్(మౌలికరంగం), ఇన్వెస్ట్‌మెంట్(పెట్టుబడి), ఇన్నోవేషన్(ఆవిష్కరణ), ఇంక్లూజన్(సమ్మిళితం)లపైనే దృష్టి సారించాలన్నారు. రాష్ట్రాల చీఫ్ సెక్రటరీల రెండో జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో ప్రధాని శనివారం ప్రసంగించారు. ప్రపంచ సప్లై చైన్‌ను స్థిరతను సాధించేందుకు దేశాలన్నీ భారత్‌వైపే చూస్తున్నాయన్నారు. ఇందుకోసం చిన్న, మధ్య శ్రేణి పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ విషయంలో రాష్ట్రాలే చొరవచూపాలన్నారు. అసంబద్ధ అనుమతులు, కాలం చెల్లిన చట్టాలు, నిబంధనలను పక్కనబెట్టాలని చీఫ్ సెక్రటరీలను కోరారు.

ఇరాన్‌లో మరో ఇద్దరికి ఉరిశిక్ష


దుబాయ్: దేశంలో నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళనలను అణచివేసే క్రమంలో ఇరాన్ ప్రభుత్వం శనివారం మరో ఇద్దరికి ఉరిశిక్ష అమలు చేసింది. వీరిద్దరూ నిరసనల సందర్భంగా ఒక జవానును చంపినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వారి నేరాంగీకార వీడియోను ప్రభుత్వ టీవీ చానల్ ప్రసారం చేసింది.

అమెరికాలో టీచర్‌పై ఆరేళ్ల విద్యార్థి కాల్పులు

నోర్‌ఫోల్క్: అమెరికాలో చిన్నారుల చేతుల్లో కూడా తుపాకీ పేలుతోంది. వర్జీనియాలో రిచ్‌నెక్ ఎలమెంటరీ స్కూలులో ఆరేళ్ల విద్యార్థి తన క్లాస్‌రూమ్‌లో పాఠం చెబుతున్న టీచర్‌పై హఠాత్తుగా కాల్పులకు దిగాడు. ఈ కాల్పుల్లో టీచర్ తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అదృష్టవశాత్తూ విద్యార్థులెవరికీ గాయాలు కాలేదని పోలీసు చీఫ్ స్టీవ్ డ్రూ చెప్పారు. ఆ విద్యార్థి హ్యాండ్‌గన్‌తో క్లాసుకి హాజరైనా ఎవరూ గుర్తించలేకపోయారు. దీంతో ఈ దారుణం జరిగింది. విద్యార్థి మైనర్ కావడంతో పోలీసులు క్లాసు లోపల జరిగిన విషయాలు వెల్లడించలేదు.

పీఎఫ్‌ఎఫ్‌పై కేంద్రం నిషేధం

న్యూఢిల్లీ: దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫ్రంట్(పీఏఎఫ్‌ఎఫ్)పై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. "జమ్మూకశ్మీర్ తదితర ప్రాంతాల్లో హింసాత్మక చర్యలకు దిగుతున్న జైషే మహ్మద్‌కు ఇది మారుపేరు. ఇతర ఉగ్ర సంస్థలతో కలిసి హింసాత్మక చర్యలకు కుట్ర పన్నుతోంది. యువతను ఉగ్ర భావజాలం వైపు ఆకర్షిస్తోంది" అని కేంద్ర హోం శాఖ పేర్కొంది. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం ప్రకారం పీఏఎఫ్‌ఎఫ్‌పై నిషేధం విధిస్తున్నట్లు వెల్లడించింది.



ఇది గాజు పలక కాదండోయ్. ఎల్‌జీ సంస్థ తయారుచేసిన పారదర్శక టీవీ! అమెరికాలోని లాస్ వెగాస్ సిటీలో కన్జూమర్ ఎలక్ట్రానిక్స్ షోలో దీనిని ప్రదర్శించారు.

40 రోజులు.. 200 కోట్ల ప్రయాణాలు

నూతన సంవత్సర వేడుకల కోసం యాత్రలకు సిద్ధమవుతున్న చైనీయులు

షాంఘై: చైనాలో ఒక వైపు భారీగా కరోనా కేసులు నమోదవుతుండగా 'చున్ యున్'లూనార్ కొత్త సంవత్సరం వచ్చిపడింది. శనివారం నుంచి మొదలైన 'చున్ యున్'వేడుకల 40 రోజుల సమయంలో చైనీయులు దేశ, విదేశాల నుంచి సొంతూళ్లకు 200 కోట్ల ప్రయాణాలు సాగించనున్నట్లు అంచనా. గత ఏడాదితో పోలిస్తే ఇది 99.5% ఎక్కువని, 2019 ప్రయాణాల్లో 70.3% అని చైనా రవాణా శాఖ తెలిపింది. ప్రపంచంలోనే ఇది అతిపెద్ద వలస సందర్భంగా పేర్కొంది. కోవిడ్ మహమ్మారి కారణంగా 2020 నుంచి చైనీయులు కొత్త ఏడాది ఉత్సవాలకు, ప్రయాణాలకు దూరంగా ఉండిపోయారు. ఇటీవల ప్రభుత్వం ఆంక్షలను సడలించడంతో ఈసారి భారీగా ప్రయాణాలకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 21 నుంచి అధికారికంగా మొదలయ్యే లూనార్ కొత్త ఏడాది ఉత్సవాలు 40 రోజులపాటు కొనసాగుతాయి. జనమంతా సొంతూళ్లకు చేరుకుని కుటుంబసభ్యులతో కలిసి పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఇప్పటికే దేశం కోవిడ్‌తో సతమతమవుతుండగా, కోట్లాదిగా జనం రాకపోకలు సాగించడం అగ్నికి ఆజ్యం పోసినట్లవుతుందన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. పట్టణాలు, గ్రామాల్లో కేసులు పెరిగితే, ఆస్పత్రుల్లో సరిపడా ఐసీయూ బెడ్లు, వెంటిలేటర్లు లేవని అంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం కోవిడ్ పరీక్షలను నిలిపివేసి చికిత్సలు, వ్యాక్సిన్ల పంపిణీపై దృష్టి పెట్టింది. మార్చి 31వ తేదీ వరకు బాధితులకయ్యే చికిత్స ఖర్చులో 60% తగ్గిస్తామని ప్రభుత్వం తెలిపింది. జనరిక్ కరోనా టీకా పాక్స్‌లోవిడ్‌ను చైనాలో తయారు చేసి, పంపిణీ చేసే విషయమై ఫైజర్ కంపెనీతో చర్చలు జరుపుతోంది.

ఎట్టకేలకు...

ప్రతినిధుల సభ స్పీకర్‌గా మెక్‌కార్తీ

- 216 ఓట్లతో అతికష్టమ్మీద విజయం
- సుదీర్ఘంగా 15 రౌండ్లు సాగిన పోటీ
- ఒక దశలో ఉద్రిక్తత, సభ్యుల గొడవ

వాషింగ్టన్: నాలుగు రోజుల ప్రతిష్టంభనకు తెర పడింది. 15 రౌండ్ల మారథాన్ ప్రక్రియ అనంతరం అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ ఎన్నిక ఓ కొలిక్కి వచ్చింది. సొంత పార్టీ సభ్యుల సహాయ నిరాకరణ నేపథ్యంలో సభలో ఉద్రిక్తత, గొడవల వంటి నాటకీయ పరిణామాల మధ్య రిపబ్లికన్ నేత కెవిన్ మెక్‌కార్తీ (57) ఎట్టకేలకు స్పీకర్‌గా ఎన్నికై ఊపిరి పీల్చుకున్నారు. ఒకటి తర్వాత ఒకటిగా వరుస రౌండ్లలో వెక్కిరించిన అవమానకర పరాజయాల తర్వాత శుక్రవారం అర్ధ రాత్రి (భారత కాలమానం ప్రకారం శనివారం మధ్యాహ్నం) తర్వాత జరిగిన ఓటింగ్‌లో ఆయన అతికష్టమ్మీద నెగ్గారు. 435 మంది సభ్యులున్న ప్రతినిధుల సభలో ఆయనకు 216 ఓట్లు రాగా డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి హకీం సెకూ జెఫ్రీస్‌కు 212 ఓట్లొచ్చాయి. అధికార డెమొక్రటిక్ పార్టీకి చెందిన 82 ఏళ్ల నాన్సీ పెలోసీ స్థానంలో ఆయన స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. గత నవంబర్లో జరిగిన మిడ్‌టర్మ్ ఎన్నికల్లో ప్రతినిధుల సభలో రిపబ్లికన్ పార్టీ 222 స్థానాలు గెలుచుకోగా డెమొక్రటిక్ పార్టీ 212 సీట్లకు పరిమితమై మెజారిటీ కోల్పోవడం తెలిసిందే. తన ఎన్నిక చాలా సులువుగా జరిగిందంటూ స్పీకర్‌గా తొలి ప్రసంగంలో మెక్‌కార్తీ చమత్కరించారు. దేశాన్ని పీడిస్తున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై దృష్టి పెడతానన్నారు. ఆయన్ను అధ్యక్షుడు జో బైడెన్ అభినందిచారు.

ఐదు రోజులు.. 15 రౌండ్లు...

మెక్‌కార్తీ అభ్యర్థిత్వాన్ని సొంత పార్టీ సభ్యులే తీవ్రంగా వ్యతిరేకించడంతో స్పీకర్ ఎన్నిక ప్రక్రియ ఆద్యంతం రిపబ్లికన్ పార్టీకి ఇబ్బందికరంగానే సాగింది. మెజారిటీకి 218 ఓట్లు అవసరం కాగా తొలి రెండు రౌండ్లో 203 ఓట్లే వచ్చాయి. మూడో రౌండ్లో 202కు తగ్గాయి. 13వ రౌండ్ దాకా కూడా ఏకంగా 20 మంది రిపబ్లికన్ సభ్యులు మెక్‌కార్తీకి వ్యతిరేకంగానే ఓటేస్తూ వచ్చారు. చివరికి వారిలో పలువురిని తన వైపు తిప్పుకుని శుక్రవారం 14వ రౌండ్‌కల్లా అతికష్టమ్మీద 216 ఓట్లు సాధించగలిగారు. అప్పటికీ ఆరుగురు రిపబ్లికన్ సభ్యులు వ్యతిరేకంగా ఓటేయడంతో మెజారిటీ మాత్రం సాధ్యపడలేదు. దాంతో తొలి రౌండ్ నుంచీ తనకు వ్యతిరేకంగా ఓటేస్తూ వస్తున్న మాట్ గేట్జ్ తదితర సొంత పార్టీ సభ్యులతో సభలోనే మెక్‌కార్తీ సంప్రదింపులకు దిగారు. ఆ క్రమంలో వారిద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. వారితో పాటు ఇరువురి మద్దతుదారుల మధ్య భౌతిక దాడులకూ దారి తీసింది! పలువురు సీనియర్ రిపబ్లికన్ సభ్యులు వారికి నచ్చజెబుతూ కన్పించారు. చివరికి 15వ రౌండ్లో గేట్జ్‌తో పాటు మరో ముగ్గురు రిపబ్లికన్ సభ్యులు తటస్థంగా ఉండటంతో మెజారిటీ మార్కు 215కు తగ్గింది. దాంతో అప్పటికే 216 ఓట్లు సాధించిన మెక్‌కార్తీ గెలిచి ఊపిరి పీల్చుకున్నారు.



మెక్‌కార్తీ విజయానందం

ఐదో సుదీర్ఘ పోటీ

తాజా ఎన్నిక అమెరికా చరిత్రలో ప్రతినిధుల సభ స్పీకర్ ఎన్నికకు జరిగిన ఐదో సుదీర్ఘ పోటీగా నిలిచింది. 1855లో జరిగిన ఎన్నిక ఏకంగా రెండు నెలల పాటు ఏకంగా133 రౌండ్లు కొనసాగి చరిత్ర సృష్టించింది!

చరిత్ర సృష్టించిన హకీం

ప్రతినిధుల సభలో అధికార డెమొక్రటిక్ పార్టీ నేతగా హకీం సెకూ జెఫ్రీస్ వ్యవహరించనున్నారు. ప్రతినిధుల సభలో ఒక పార్టీకి సారథ్యం వహిస్తున్న తొలి నల్ల జాతీయునిగా ఆయన చరిత్ర సృష్టించారు. ప్రతినిధుల సభలో డెమొక్రాట్లకు సారథులుగా వహించిన వారిలో రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జన్మించిన తొలి నేత కూడా ఆయనే. మెక్‌కార్తీని స్పీకర్‌గా ఎన్నుకోవడానికి రిపబ్లికన్లు 15 రౌండ్ల పాటు ఆపసోపాలు పడగా హకీంకు మాత్రం ప్రతి రౌండ్‌లోనూ డెమొక్రాట్ల 212 ఓట్లూ గంపగుత్తగా పడ్డాయి. "అన్ని రంగులు, ఖండాలు, మతాల వారికీ.. సామ్యవాదుల నుంచి స్వలింగ సంపర్కులు దాకా అందరికీ అమెరికా నెలవు. మేమంతా ఎప్పటికీ ఒక్కటిగానే ఉంటాం" అంటూ ఈ సందర్భంగా హకీం భావోద్వేగంతో మాట్లాడారు.

నిత్యావసరాలకూ కటకట

పాకిస్తాన్‌లో అల్లాడుతున్న జనం

- గోధుమపిండికి తీవ్ర కొరత
- నూనె, నెయ్యి ధరలు చుక్కల్లో



కరాచీలో గోధుమ పిండి ప్యాకెట్ల కోసం ఎగబడుతున్న జనం

లాహోర్: పాకిస్తాన్‌లో ఆర్థిక సంక్షోభం అంతకంతకూ తీవ్రతరమవుతోంది. ఏమీ కొనేటట్టు లేదు, ఏమి తినేటట్టు లేదు, కొందామన్నా ఏమీ దొరికేటట్టు లేదు అన్నట్టుగా పరిస్థితులు మారిపోతున్నాయి. తినే తిండికి కూడా కొరత ఏర్పడుతోంది. ప్రజలకు ప్రధాన ఆహారమైన గోధుమ పిండి లాహోర్‌లో దొరకడం లేదు. దీంతో ప్రజలు ఎనలేని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విదేశీ నిల్వలు తరిగిపోవడం, నిత్యావసర వస్తువుల ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయి. పంచదార, నూనె, నెయ్యి వంటి ధరలు సామాన్యులకు అందుబాటులో లేవు. 15 కేజీల గోధుమ పిండి బ్యాగ్ ఖరీదు రూ.2,050గా ఉంది. దేశవ్యాప్తంగా గోధుమపిండి, పంచదార, నెయ్యి, ధరలు 25 నుంచి 62 శాతం పెరిగాయి. నిత్యావసరాలపై సబ్సిడీలన్నీ ఎత్తేయడంతో ప్రజలపై ధరల పిడుగు పడింది. ద్రవ్యోల్బణం రేటు వారానికి 1.09 % చొప్పున పెరుగుతోంది! పాకిస్తానీలు వినియోగించే వంటనూనెలో 90 శాతం దిగుమతుల ద్వారా లభిస్తోంది. విదేశీ మారక నిల్వలు కేవలం మూడు వారాలకు సరిపడా మాత్రమే ఉండటంతో వంటనూనెను అత్యవసరాల జాబితా నుంచి తొలగించారు. మార్చిలో రంజాన్ మాసం ప్రారంభమవుతున్నందున నెయ్యి, నూనెల సరఫరాను చక్కదిద్దాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.

పడిపోతున్న రూపాయి విలువ

అప్పుల కుప్పగా మారిపోయిన పాకిస్తాన్‌లో రూపాయి విలువ క్రమంగా క్షీణిస్తోంది. డాలర్‌తో పోలిస్తే పాక్ రూపాయి 227కు పడిపోయింది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు 550 కోట్ల డాలర్లకు పరిమితమై ఎనిమిదేళ్ల కనిష్ట స్థాయికి చేరాయి. పరిస్థితి ఆందోళనకరమేనని ఆర్థిక మంత్రి ఇషాక్ దార్ అంగీకరించారు. ఒక రియల్ ఎస్టేట్ పెట్టుబడిదారుల సమావేశంలో మాట్లాడిన ఆయన "పాకిస్తాన్ ప్రభుత్వం ఆర్థికంగా చాలా సంక్షోభంలో ఉంది. 2016లో ప్రభుత్వం మాకు అప్పగించినప్పుడు విదేశీ ద్రవ్య నిల్వలు 2,400 బిలియన్ డాలర్లు ఉండేవి. ఇప్పుడు అవి కూడా మా దగ్గర లేవు. కానీ ఈ తప్పు నాది కాదు. వ్యవస్థది" అని ఆయన చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 3 శాతం కంటే తక్కువగా వృద్ధి రేటు ఉంటుందనే అంచనాలున్నాయి.

'ఎయిరిండియా' నిందితుని అరెస్టు

- బెంగళూరులో పట్టుకున్న ఢిల్లీ పోలీసులు
- రెండు వారాల రిమాండ్
- బాధిత మహిళకు ఎయిరిండియా క్షమాపణ



న్యూఢిల్లీ: ఎయిరిండియా విమానంలో తోటి ప్రయాణికురాలిపై మూత్రం పోసిన ఘటనలో నిందితుడు శంకర్ మిశ్రాకు ఢిల్లీ న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. న్యూయార్క్ నుంచి ఢిల్లీకి వస్తున్న ఎయిరిండియా విమానంలో నవంబర్ 26వ తేదీన ఈ ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. నిందితుడు ఉద్దేశపూర్వకంగానే పోలీసు విచారణకు సహకరించడం లేదని తెలుస్తోందని మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ అనామిక పేర్కొన్నారు. ఘటన సమయంలో విమాన సిబ్బంది, కొందరు ప్రయాణికులు నిందితుడిని గుర్తించాల్సి ఉన్నందున శంకర్ మిశ్రాను మూడు రోజుల కస్టడీకి అప్పగించాలన్న పోలీసుల వినతిని మేజిస్ట్రేట్ తోసిపుచ్చారు. ప్రజల నుంచి ఒత్తిళ్లు వస్తున్నాయనే కారణంతో కస్టడీకి కోరడం తగదన్నారు. నిందితుడి పరోక్షంలో విమాన ప్రయాణికులు, సిబ్బంది వాంగ్మూలం నమోదు చేస్తే సరిపోతుందన్నారు.

ఢిల్లీ నుంచి బెంగళూరుకు..

అంతకుముందు మిశ్రా కోసం ఢిల్లీ పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. మొబైల్ ఫోన్ చివరి లొకేషన్ జనవరి 3న బెంగళూరుగా చూపించింది. స్నేహితులతో సోషల్ మీడియా ద్వారా అతను టచ్‌లో ఉన్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. శుక్రవారం రాత్రి బెంగళూరు మహదేవపురలోని చిన్నప్ప లేఔట్‌లో అదుపులోకి తీసుకుని ఢిల్లీకి తరలించారు.

బాధితురాలిని ఇబ్బందులకు గురిచేశారు

ఈ ఘటనలో ఎయిరిండియా సిబ్బంది బాధ్యతారాహిత్యాన్ని బాధితురాలి పక్క సీట్లో ప్రయాణించిన డాక్టర్ సుగతా భట్టాచార్య వెల్లడించారు. "మిశ్రా నిర్వాకానికి బాధితురాలి దుస్తులు, సీటు పూర్తిగా తడిచి దుర్వాసన వెదజల్లుతున్నా మరో సీటు కేటాయించకుండా పైలట్ ఆమెను రెండు గంటలపాటు ఇబ్బందిపెట్టారు. ఫస్ట్‌క్లాస్‌లో నాలుగు సీట్లు ఖాళీగా ఉన్నా వెంటనే సిబ్బంది సీటివ్వలేదు. ఆ ఘటనతో మేమంతా షాకయ్యాం" అంటూ లిఖితపూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలికి ఎయిరిండియా సీఈవో కాంప్‌బెల్ విల్సన్ క్షమాపణలు చెప్పారు. "సిబ్బంది సరిగా వ్యవహరించాల్సింది. పైలట్‌తో పాటు నలుగురికి షోకాజ్ నోటీసులిచ్చాం. విమానంలో ప్రయాణికులకు మందు సరఫరా చేయడాన్ని సమీక్షిస్తాం" అన్నారు.


అనకాపల్లి జిల్లా నాతవరంలో పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్


బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా క్రాపచింతలపూడిలో వృద్ధురాలికి కరపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే పొన్నాడ

గడప గడపకు మన ప్రభుత్వం


వైఎస్సార్ జిల్లా పైడిపాలెంలో మహిళతో మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి


కర్నూలులోని పెద్దపడఖానాలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

పుంజు భలే రంజుగా!

సంప్రదాయం నుంచి సంపాదనగా మారిన కోడి పందేలు

సాక్షి, అమరావతి: బరిలో తలపడే పుంజులు అత్యంత పౌరుషంతో పోరాడుతాయి. ఓడిపోయిన పుంజు తోక ముడిచి బరినుంచి పారిపోతే.. గెలిచిన పుంజు తన యజమాని ఉప్పొంగిపోయేంత గర్వాన్ని ఇచ్చేది. పుంజుల పోరాటం చూపరులకు సైతం ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చేది. తొలినాళ్లలో సరదా కోసం మొదలైన పందాలు ట్రెండ్ మార్చుకుంటున్నాయి. ఇప్పుడు కోడి పందాలంటే విశాలమైన మైదానం.. భారీ టెంట్లు.. ప్రేక్షకులు కూర్చుని వీక్షించేలా ప్రత్యేకంగా గ్యాలరీలు.. ఫ్లాష్‌లైట్ల కాంతులు.. భారీ సంఖ్యలో జన సందోహం నడుమ జాతరను తలపించేలా మారిపోయింది. ప్రత్యేక శిక్షణ పొందిన పుంజులను పహిల్వాన్ మాదిరిగా వాటి కాళ్లకు పదునైన కత్తులు కట్టి బరిలో దింపుతున్నారు. రక్తమోడుతున్నా వీరోచితంగా పోరాడి ఒక కోడి గెలిస్తే.. మరో కోడి ప్రాణాలు విడుస్తుంది. ఆ తరువాత పెద్ద మొత్తంలో నగదు చేతులు మారుతుంది. సంక్రాంతి మూడు రోజుల్లోనే ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో రూ.వందలాది కోట్లు కోడి పందాల మాటున చేతులు మారుతున్నాయి. తాజాగా ఒకచోట కోడి పందాలు వేసి.. వాటిని సోషల్ మీడియాలో లైవ్‌లో చూపించి బెట్టింగ్‌లు వేసుకునే స్థాయికి చేరింది.



అలా మొదలై..

పూర్వం దేశంలోని అనేక ప్రాంతాల్లో కోడి పందాలు వినోదం కోసం మొదలై వీరోచిత పోరాటాలకు దారితీశాయని చరిత్ర చెబుతోంది. తొలినాళ్లలో అడవి కోళ్లు లేదా పెరటి కోళ్లు పోరాడుకునేలా ప్రేరేపించి వినోదం పొందేవారు. పల్నాడు యుద్ధం (1178–1182) కోడి పందాల్లో తలెత్తిన వివాదం వల్లే సంభవించినట్టు చరిత్ర చెబుతోంది. బొబ్బిలి యుద్ధంలోనూ కోడి పందాలు జరిగాయి. రాను రాను కోడి పందాలు ఆంధ్రప్రదేశ్‌తోపాటు కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఒడిశా రాష్ట్రాల్లో జూదం తరహాలో మార్పు చెందాయి. సుమారు రెండున్నర దశాబ్దాలుగా సంక్రాంతి అంటే కోడి పందాలు అనేలా మారిపోయాయి. సంక్రాంతి మూడు రోజులపాటు నిర్వహించే కోడి పందాల కోసం ఐదు నెలల ముందు నుంచే ప్రత్యేకంగా ఎంపిక చేసిన కోడి పుంజులను తీర్చిదిద్దుతారు. వాటి పెంపకానికి రూ.లక్షల్లో వెచ్చిస్తున్నారు.

అంతా శాస్త్ర ప్రకారమే..

కోడి పందాల్లో ఆరితేరిన వారంతా కుక్కుట శాస్త్రాన్ని అనుసరిస్తారు. పందెం వేసే రోజున నక్షత్రాన్ని బట్టి తారాబలం చూసి కోడి రంగు, జాతిని ఎంపిక చేస్తారు. వాటిలో నెమలి, గౌడ నెమలి, తెల్ల నెమలి, కోడి నెమలి, కాకి డేగ, కక్కెర, నల్ల కక్కెర, రసంగి, గాజు కుక్కురాయి, అబ్రాస్, ఎర్రడేగ వంటి జాతులు ఉంటాయి. వీటిలో తెల్ల నెమలి, గౌడ నెమలి, రసంగి, అబ్రాస్ పుంజులు ఎంతటి ప్రత్యర్థిపైన అయినా గెలిచే శక్తి ఉంటుందని నమ్ముతారు.

కొందరికి ఇదే ఉపాధి

సంక్రాంతి మూడు రోజులపాటు సాగే కోడి పందాలే కొందరికి ఉపాధి మార్గంగా మారిపోయాయి. కోడి పుంజు పెంపకం, విక్రయం, కోళ్లకు కత్తులు కట్టడం, పందాల నిర్వహణకు షామియాన టెంట్లు, కుర్చీలు, ఇతర ఏర్పాట్లపై అనేక మంది ఆధారపడుతుంటారు. కోడి పందాల నిర్వాహకులు సైతం ప్రత్యేక ఏర్పాట్లు చేసినందుకు కేవుల్ (పందెం డబ్బులో 10 శాతం) తీసుకుని రూ.లక్షలు గడిస్తుంటారు. పందాల బరికి ఆనుకుని పేకాట, కోతాట, గుండాట వంటి జూదాల జాతరపైనా అనేక మంది ఆధారపడుతుంటారు. పందాల రాయుళ్లకు అందుబాటులో కోడి పకోడి, పలావ్, కూల్‌డ్రింక్స్, సిగరెట్, ఇతర తినుబండారాలు వంటి అనేక స్టాల్స్‌తో ఇంకొందరు ఉపాధి పొందుతుంటారు.

బాలకృష్ణ వెళ్తున్న హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్


హెలికాప్టర్‌లో నుంచి అభివాదం చేస్తున్న బాలకృష్ణ

ఒంగోలు: ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ సూచనలతో సినీహీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ శనివారం ఒంగోలులో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. ఒంగోలులో శుక్రవారం రాత్రి 'వీరసింహారెడ్డి' సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్‌కు హాజరైన బాలకృష్ణ శనివారం ఉదయం 9.38 గంటలకు స్థానిక పోలీస్ ట్రైనింగ్ కాలేజీ (పీటీసీ) మైదానానికి చేరుకుని హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కు బయలుదేరారు. హెలికాప్టర్ బయలుదేరిన 14 నిమిషాల్లోనే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) నుంచి అందిన సూచనలతో మళ్లీ ఒంగోలు పీటీసీలో ల్యాండ్ చేశారు. ఆకాశం మేఘావృతమైనట్లు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నుంచి సమాచారం రావడంతో అత్యవసరంగా హెలికాప్టర్‌ను ఒంగోలులో నిలిపివేసినట్లు పోలీసు అధికారులకు పైలెట్ తెలిపారు. బాలకృష్ణ మధ్యాహ్నం వరకు పీటీసీ ప్రిన్సిపాల్ గదిలోనే వేచి ఉన్నారు. అక్కడే భోజనం చేసి మధ్యాహ్నం 1.10 గంటలకు తిరిగి ఏటీసీ నుంచి అనుమతి రావడంతో హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట చంద్రిక రవి ఉన్నారు.

క్లుప్తంగా...

అంతర్ వర్సిటీ పోటీలకు శాయ్ క్రీడాకారుడు


విష్ణువర్ధన్

సాక్షి, అమరావతి: అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (శాయ్) క్రీడాకారుడు ఎంపికయ్యాడు. పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు డీఎస్సార్ స్టేడియంలోని శాయ్ శిక్షణ సంస్థలో అథ్లెటిక్స్‌లో తర్ఫీదు పొందిన డి.విష్ణువర్ధన్ అంతర్ కళాశాలల పోటీల్లో ప్రతిభ చాటాడు. ఇటీవల నాగార్జున వర్సిటీలో జరిగిన 800, 1500 మీటర్ల అథ్లెటిక్స్‌లో బంగారు పతకాలు సాధించాడు. దీంతో విష్ణువర్ధన్ చెన్నైలో జరిగే సౌత్, వెస్ట్ యూనివర్సిటీ అథ్లెటిక్స్ పోటీలకు నాగార్జున వర్సిటీ తరఫున ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా క్రీడాకారుడిని ఏలూరు డీఎస్ఏ అధికారి, శాయ్ సెంటర్ ఇన్‌చార్జి, అథ్లెటిక్స్ కోచ్ వినాయక ప్రసాద్ అభినందించారు.

తప్పును కప్పిపుచ్చుకోవడానికే అసత్య ఆరోపణలు

- సీఐడీ డీజీ సునీల్‌కుమార్



సాక్షి, అమరావతి: కొందరు నిందితులు తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికే సీఐడీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని సీఐడీ డీజీ పీవీ సునీల్‌కుమార్ చెప్పారు. కానీ తాము పక్కా ఆధారాలతోనే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నియమించిన 13 మంది స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్(ఎస్‌పీపీ)లకు శనివారం మంగళగిరిలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. ఒకేసారి 13 మంది స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకానికి అనుమతిచ్చిన సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సీఐడీ, ఆర్థిక నేరాలకు సంబంధించిన కేసుల విషయంలో సహేతుకమైన ఆధారాలతోనే కోర్టుల్లో వాదించాలని ఎస్‌పీపీలకు సూచించారు. సరైన ఆధారాలతో వాదించినప్పుడే సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలను నియంత్రించగలమన్నారు. ఇందుకోసం సీఐడీ అధికారులు, ఎస్‌పీపీలు సమన్వయంతో పని చేయాలన్నారు. సైబర్ నేరాలకు పాల్పడుతున్న దాదాపు 3 వేల మందిని గుర్తించినట్లు తెలిపారు.

రేపటి తరానికి చుక్కానిలా చరిత్ర

- ఏపీ హిస్టరీ కాంగ్రెస్ సదస్సులో వైవీయూ వీసీ సూర్యకళావతి



మాట్లాడుతున్న వైవీయూ వీసీ ఆచార్య మునగల సూర్యకళావతి

వైవీయూ: రేపటి తరానికి చుక్కానిలా చరిత్ర ఉంటుందని కడపలోని యోగి వేమన యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మునగల సూర్యకళావతి అన్నారు. శనివారం వైవీయూలోని ఏపీజే అబ్దుల్ కలాం గ్రంథాలయ ప్రాంగణంలో 45వ ఏపీ హిస్టరీ కాంగ్రెస్ ప్రారంభమైంది. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ సదస్సును ఏపీ హిస్టరీ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్‌కాంత్ చౌదరి, లోకల్ సెక్రటరీ ఆచార్య కంకణాల గంగయ్య సమన్వయం చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ కడపకు చారిత్రక నేపథ్యం ఉందన్నారు. చింతకుంట రేఖాచిత్రాలు, గండికోట శిల్పసంపద, వందేళ్ల నాటి ఆలయాలు, దర్గా ఇలా ప్రతిదీ చారిత్రకంగా పేరొందినవేనన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ పురాతన, ఆధునిక చరిత్రలకు ఆలంబనగా చరిత్ర కాంగ్రెస్ 45వ సెషన్స్ నిలవాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ ఆచార్య కె.కృష్ణారెడ్డి, ఏపీ హిస్టరీ కాంగ్రెస్ వ్యవస్థాపకులు, ప్రముఖ చరిత్రకారులు ఆచార్య వకుళాభరణం రామకృష్ణ, ఏపీ హిస్టరీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.ఆర్.ప్రసాద్‌రెడ్డి ప్రసంగించారు. అనంతరం 45వ ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ పరిశోధనల ప్రొసీడింగ్స్ సావనీర్‌ను, 44వ సెషన్ పుస్తకం, డాక్టర్ కె.నరసింహులు రాసిన 'పర్‌స్పెక్టివ్స్ ఆఫ్ సోషల్ అండ్ ఎకనామిక్ హిస్టరీ ఆఫ్ మిడీవల్ కడప రీజియన్' అనే పుస్తకం, డాక్టర్ కె.హేమమంజరీ రాసిన 'కడప త్రూ ద ఏజెస్ ఫ్రం ఎర్లీయస్ట్ టైం టు 1600 ఏడీ' అన్న పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు.

రైతుల చెంతకు సాంకేతికత

- సాగు అవసరాలు తీర్చేందుకు సాఫ్ట్‌వేర్ అభివృద్ధి
- ఆర్గానిక్ మహోత్సవ్‌లో రైతులకు వివరిస్తున్న స్టార్టప్ కంపెనీలు
- రైతులకు ఉచితంగా ఇస్తామంటున్న స్టార్టప్ కంపెనీలు


ఆర్గానిక్ మహోత్సవ్‌లో వస్తువులు పరిశీలిస్తున్న రైతులు

సాక్షి, అమరావతి: పది ఎకరాల్లో ఒకే పంట సాగు చేస్తే అవసరాన్ని బట్టి ఎరువులు, పురుగుమందులు ఒకే రీతిలో పిచికారీ చేస్తుంటారు. అయితే ఇవి కొన్నిచోట్ల తక్కువగా, మరికొన్ని చోట్ల ఎక్కువగా పంటకు చేరుతాయి. దీనివల్ల పంట ఎదుగుదల, దిగుబడిపై ప్రభావం పడుతుంది. ఈ సమస్యకు శాటిలైట్ మ్యాపింగ్ చక్కటి పరిష్కార మార్గమని పలు స్టార్టప్ కంపెనీల ప్రతినిధులు తెలిపారు. పంటలకు వ్యాపించే తెగుళ్లు, చీడపీడలను ఆధునిక టెక్నాలజీ ద్వారా ముందుగానే గుర్తించి అరికట్టవచ్చని చెప్పారు. పైరుకు నీరు పెట్టడం, మందులు పిచికారీ చేయడం, పంటను మార్కెట్‌లో విక్రయించడం వంటి అన్ని పనులను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సులభంగా పూర్తి చేయవచ్చని తెలిపారు. ఇందుకోసం బ్లాక్‌చైన్ టెక్నాలజీ ద్వారా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రైతుల కోసం పలు స్టార్టప్ కంపెనీలు అభివృద్ధి చేసిన సాఫ్ట్‌వేర్‌లను విజయవాడలో నిర్వహిస్తున్న ఐదవ ఆర్గానిక్ మహోత్సవ్‌లో ప్రదర్శనకు ఉంచారు. ఆయా సాఫ్ట్‌వేర్‌ల పనితీరు గురించి రైతులకు వివరిస్తున్నారు. స్టార్టప్ కంపెనీల ప్రతినిధులతో వ్యవసాయ, ఉద్యాన, రైతు సాధికారత సంస్థ అధికారులు సమావేశమై వారు అభివృద్ధి చేసిన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు ఏ మేరకు ఉపయోగపడుతుందనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏపీఐసీ–కేఎల్ స్టార్టప్ ఫౌండేషన్ సీఈవో అలోక్ గోవిల్, రోటీయాప్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వాహకుడు అర్షద్, బ్లాక్ చైన్ టెక్నాలజీ డెవలపర్ సన్నీ, సత్యా సిస్టమ్స్ ఎండీ శ్రీధర్ కోట్రా తదితరులు తాము అభివృద్ధి చేసిన టెక్నాలజీని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ సహకారంతో రైతులకు ఈ టెక్నాలజీని ఉచితంగా అందిస్తామని కంపెనీల ప్రతినిధులు వెల్లడించారు. మరోవైపు ఆర్గానిక్ మహోత్సవ్–సీ ఫుడ్ ఫెస్టివల్‌కు రెండోరోజు శనివారం ఎన్టీఆర్, కృష్ణ, గుంటూరు, బాపట్ల, ఏలూరు, గోదావరి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు వచ్చారు. సేంద్రియ ఉత్పత్తుల సాగు, మార్కెటింగ్‌పై రైతులు, వినియోగదారులు, వ్యాపారులతో సెమినార్, రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆర్గానిక్ మహోత్సవ్, సీ ఫుడ్ ఫెస్టివల్‌కు అనూహ్య స్పందన లభిస్తోందని నిర్వాహకుడు భూమి ఆర్గానిక్స్ ఎండీ మాగులూరి రఘురామ్ తెలిపారు.

రూ.1.07 కోట్ల విలువైన బంగారం స్వాధీనం

ఇద్దరు నిందితుల అరెస్టు

తాటిచెట్లపాలెం(విశాఖ ఉత్తర): అక్రమంగా తరలిస్తున్న 1,860.5 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. దీని విలువ రూ.1.07 కోట్లు ఉంటుందని అంచనా. డీఆర్ఐ అందించిన వివరాల ప్రకారం.. గురువారం తెల్లవారుజామున షాలిమార్–సికింద్రాబాద్ (12773) ఏసీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో హౌరా (షాలిమార్) నుంచి ఇద్దరు వ్యక్తులు విశాఖపట్నంకు వస్తున్నారు. డీఆర్ఐ విశాఖపట్నం రీజనల్ యూనిట్‌కు అందిన సమాచారంతో వీరిని అదుపులోకి తీసుకుని తనిఖీలు చేయగా కరిగించిన కడ్డీల రూపంలో ఉన్న సుమారు 1860.5 గ్రాముల బంగారాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.1.07కోట్లు ఉంటుంది. బంగారాన్ని వీరు బంగ్లాదేశ్ నుంచి తీసుకొచ్చి కోల్‌కతాలో కరిగించి వివిధ రూపాల్లో తయారు చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ ఇద్దరు వ్యక్తులను కస్టమ్స్ చట్టం 1962 ప్రకారం అరెస్టు చేసి కస్టడీ నిమిత్తం విశాఖపట్నం కేంద్ర కారాగారానికి పంపించారు.

ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడాలి

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామకృష్ణప్రసాద్



పెనమలూరు: ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రామకృష్ణప్రసాద్ అన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం కానూరు సిద్ధార్థ న్యాయ కళాశాలలో శనివారం లావు వెంకటేశ్వరరావు ఆరో స్మారక ఉపన్యాస కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఏళ్ల తరబడి ఉన్న కార్యనిర్వహణ లోపాల కారణంగా ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందన్నారు. అలాంటి సమయంలో న్యాయ స్థానాలు జోక్యం చేసుకుని రాజ్యాంగ విలువలు కాపాడుతూ సుస్థిరమైన తీర్పులిస్తున్నాయని చెప్పారు. న్యాయవాదులు కూడా సరైన ప్రమాణ పత్రాలు కోర్టు ముందుంచుతూ న్యాయస్థానాల సమయం వృథా కాకుండా సహకరించాలని సూచించారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి దామోదర్, లావు నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ చెన్నుపాటి దివాకర్‌బాబు, సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

జీవో నంబర్–1ని ఉల్లంఘించలేదు

- ఎల్లో మీడియా కథనాలు అబద్ధం
- మంత్రి ఆదిమూలపు సురేష్

సాక్షి, అమరావతి: తాను జీవో నంబర్–1ని ఉల్లంఘించి రోడ్ షో నిర్వహించినట్లు ఎల్లో మీడియాలో వచ్చిన కథనాలు అవాస్తవమని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం వెల్లంపల్లిలో తాను రోడ్ షో నిర్వహించడంతో ట్రాఫిక్ స్తంభించినట్టు ఎల్లో మీడియా కథనాలు ప్రచురించడాన్ని ఆయన తప్పుబట్టారు. గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించేందుకు తాను వెళ్లానన్నారు. అయితే తాను 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించినట్టు ఎల్లో మీడియా చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అక్కడ ఏం జరిగిందో నిజం తెలుసుకోకుండా కథనాలు ప్రచురించడం పత్రికా విలువలకు విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైవే దగ్గరలో గుడి ఉండడంతో కొబ్బరికాయ కొట్టేందుకు మాత్రమే తాను కారు దిగానన్నారు. అక్కడకు కార్యకర్తలు వస్తే దాన్ని రోడ్ షోగా చిత్రిస్తే ఎలా అని ప్రశ్నించారు. తాను అక్కడుండగా ఒక్క నిమిషం కూడా ట్రాఫిక్ ఆగలేదన్నారు. ట్రాఫిక్ స్తంభించినట్టు నిరూపిస్తారా అని ఎల్లో మీడియాకు సవాల్ విసిరారు. జీవోలను, చట్టాలను ఉల్లంఘించడం టీడీపీ నేతలకు అలవాటని చెప్పారు. తమకు చట్టంపై గౌరవం ఉందన్నారు. చంద్రబాబుకు ఎలా మేలు చేయాలా అని ఎల్లో మీడియా అనుక్షణం తపన పడుతోందని ఎద్దేవా చేశారు. అందుకోసమే తమపై తప్పుడు కథనాలు ప్రచురిస్తోందని మండిపడ్డారు. అసత్యాలు వండి వార్చితే ఊరుకోబోమని హెచ్చరించారు.

సిసలైన సైకో చంద్రబాబు నాయుడే

832వ రోజు దీక్షల్లో బహుజన పరిరక్షణ సమితి నేతలు


రిలే దీక్షల్లో బహుజన పరిరక్షణ సమితి నాయకులు

తాడికొండ : ఓట్ల కోసం తోక పార్టీలతో కలిసి కులవాదులు డ్రామాలాడుతున్నారని బహుజన పరిరక్షణ సమితి నేతలు మండిపడ్డారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 832వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షల్లో శనివారం పలువురు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. పేదలకు ఇంగ్లిషు మీడియం విద్య అందకుండా కోర్టుల్లో కేసులు వేయడంతో పాటు, వికేంద్రీకరణ జరగనీయకుండా అడ్డుకుంటున్న చంద్రబాబును జనం తరిమికొట్టడం ఖాయమన్నారు. మామ దగ్గర సైకిల్‌ను దొంగిలించి.. సైకో రాజకీయాలు చేస్తూ జనంలో తిరుగుతున్న సిసలైన సైకో చంద్రబాబేనని ధ్వజమెత్తారు. కందుకూరు, గుంటూరు ఘటనల్లో ప్రజలు చనిపోతే కనీసం చలించకుండా ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు చేస్తూ కుప్పంలో పర్యటనలు చేయడమంటే ప్రజలను రెచ్చగొట్టడం కాదా.. అని ప్రశ్నించారు. బహుజనులను బలిచేస్తున్న దొంగ సభలను రద్దుచేయకుంటే ప్రజలు రాళ్లతో కొడతారని హెచ్చరించారు. ప్రచారార్భాటాల కోసం చంద్రబాబు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుంటే చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. అధికారమే పరమావధిగా బాబు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మరనేది గుర్తుంచుకుంటే మంచిదని, ఇకనైనా కళ్లు తెరిచి పేదల పక్షాన నిలువకపోతే ఆయనను ప్రజల్లో తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో బహుజన పరిరక్షణ సమితి నేతలు మాదిగాని గురునాథం, బొలిమేర శామ్యూల్, పెరికే వరప్రసాద్, నూతక్కి జోషి, బేతపూడి సాంబయ్య, పులి దాసు, ఈపూరి ఆదాం, కారుమూరి పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యప్రదేశ్ కేంద్రంగా ఆయుధాల తయారీ

- కీలక సూత్రధారి రాజ్‌పాల్ సింగ్
- మరో 4 తుపాకీలు స్వాధీనం
- నిందితుల నుంచి వివరాలు రాబట్టిన అనంతపురం పోలీసులు

అనంతపురం శ్రీకంఠం సర్కిల్: పలు రాష్ట్రాల్లో అక్రమ ఆయుధాల సరఫరా, కిరాయి హత్యలతో సంబంధమున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసిన అనంతపురం పోలీసులు.. వారి నుంచి కీలక వివరాలను రాబట్టారు. మధ్యప్రదేశ్‌లోని తొమ్మిది కేంద్రాల్లో అక్రమంగా ఆయుధాలను తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ విషయాన్ని అనంతపురం ఎస్పీ ఫక్కీరప్ప శనివారం మీడియాకు వెల్లడించారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో నకిలీ కరెన్సీ, గంజాయి, అక్రమ ఆయుధాల సరఫరాతో పాటు కిరాయి హత్యలతో సంబంధమున్న కర్ణాటకకు చెందిన జంషీద్, ముబారక్, అమీర్ పాషా, గోవాకు చెందిన రియాజ్ షేక్, మధ్యప్రదేశ్‌కు చెందిన రాజ్‌పాల్ సింగ్ జునేజా అలియాస్ ఛోటు, చున్నీలాల్, సుతార్‌లను పోలీసులు గత డిసెంబర్‌లో అరెస్టు చేశారు. ఏడు రోజుల పాటు వారిని కస్టడీకి తీసుకుని విచారించారు. అక్రమ ఆయుధాల తయారీ, సరఫరాలో రాజ్‌పాల్‌సింగ్‌ను కీలక సూత్రధారిగా గుర్తించారు. రాజ్‌పాల్ మధ్యప్రదేశ్‌లోని వేర్వేరు ప్రాంతాల్లో 9 అక్రమ ఆయుధాల తయారీ కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు తేల్చారు. పలు రాష్ట్రాల్లోని ముఠాలకు రాజ్‌పాల్ ఆయుధాలు, డ్రగ్స్ సరఫరా చేసినట్లు గుర్తించారు. నిందితులకు తీవ్రవాదులతో సంబంధాలు ఉన్నాయేమోనన్న కోణంలోనూ విచారణ చేస్తామని ఎస్పీ చెప్పారు. అవసరమైతే ఎన్ఐఏకు కేసు బదిలీ చేసే అంశంపై చర్చిస్తామన్నారు. కాగా, నిందితులిచ్చిన సమాచారం మేరకు 'అనంత' పోలీసులు మధ్యప్రదేశ్‌లోని ఉమర్టి గ్రామంలో ఉన్న అక్రమ ఆయుధాల తయారీ కేంద్రంపై దాడి చేసి.. తుపాకుల తయారీకి వాడే పరికరాలను, 4 తుపాకీలు, 2 తూటాలు, 2 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీంతో వీరి నుంచి మొత్తంగా 22 తుపాకులు, 97 తూటాలు, 31 కేజీల గంజాయి, 2 కార్లు స్వాధీనం చేసుకున్నట్లయ్యింది. కాగా, పోలీసులను డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి అభినందించి.. రూ.25 వేల రివార్డు ప్రకటించారు. డీఎస్పీ బి.శ్రీనివాసులు, సీఐ యుగంధర్, ఆర్ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐలు రామకృష్ణారెడ్డి, శివ, తదితరులను ఎస్పీ అభినందించారు.


ముఠా నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలు, పరికరాలను చూపుతున్న ఎస్పీ ఫక్కీరప్ప

క్లుప్తంగా...

వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై టీడీపీ దాడి

- బీరు బాటిళ్లు, రాళ్లతో దాడికి పాల్పడ్డ టీడీపీ కార్యకర్తలు
- పలువురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు గాయాలు
- చిత్తూరు జిల్లా రొంపిచెర్లలో ఉద్రిక్తత



రొంపిచెర్లలో టీడీపీ కార్యకర్తలు రోడ్డుపై విసిరిన బీరు సీసాలు

రొంపిచెర్ల (చిత్తూరు జిల్లా): చిత్తూరు జిల్లా రొంపిచెర్లలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై టీడీపీ కార్యకర్తలు దాడులకు దిగారు. బీరు బాటిళ్లు, రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిలో పలువురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు గాయపడ్డారు. ఐదు రోజులక్రితం సోమలలో తెలుగుదేశం పార్టీ వర్గీయులు ఘర్షణలకు దిగారు. టీడీపీ కార్యకర్తలు రొంపిచెర్ల క్రాస్‌లో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన బ్యానర్లను తొలగించి చెప్పులతో కొట్టి కాల్చివేశారు. దీనిపై రొంపిచెర్ల సర్కిల్‌లో శనివారం ఉదయం ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. తిరిగి సాయంత్రం ఇరువర్గాలు రొంపిచెర్ల సర్కిల్‌కు చేరుకోగా.. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై టీడీపీ కార్యకర్తలు విచక్షణరహితంగా దాడికి పాల్పడ్డారు. దీంతో రొంపిచెర్లలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. విషయం తెలుసుకున్న రొంపిచెర్ల ఎస్‌ఐ శ్రీనివాస్ పోలీసు బలగాలతో అక్కడికి చేరుకున్నారు. కొద్దిసేపటికి కల్లూరు, భాకరాపేట, పీలేరు, ఎర్రావారిపాళ్యం స్టేషన్ల నుంచి పోలీసులు రొంపిచెర్లకు చేరుకుని.. పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. కాగా, దాడుల విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ సభ్యుడు రెడ్డీశ్వర్‌రెడ్డి రొంపిచెర్ల చేరుకుని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. రొంపిచెర్ల మండలంలో ఉనికి కోసమే టీడీపీ ఘర్షణలకు పాల్పడుతోందని అన్నారు.

ముస్లింలంటే చిన్నచూపేల చంద్రబాబూ..

వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్ బాషా మండిపాటు



సాక్షి, అమరావతి: ముస్లిం సోదరులను అవమానించిన ప్రతిపక్ష నేత చంద్రబాబుకు పుట్టగతులుండవని వక్ఫ్ బోర్డు చైర్మన్, వైఎస్సార్‌సీపీ మైనారిటీ సెల్ చైర్మన్ వి.ఖాదర్ బాషా మండిపడ్డారు. కుప్పం పర్యటనలో మైనారిటీల పట్ల చంద్రబాబు ప్రదర్శించిన తీరు యావత్ ముస్లిం సమాజాన్నే దిగ్భ్రాంతికి గురిచేసిందని ఖాదర్ బాషా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముస్లింలపై ఇంతకాలం కపట ప్రేమ కనబరచిన చంద్రబాబు అసలు రూపం కుప్పం వేదికగా బట్టబయలైందని తెలిపారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన చంద్రబాబుకు ఎంతో అభిమానంగా, గౌరవ సూచకంగా ముస్లింలు ధరించే టోపీ పెట్టాలని ప్రయత్నించిన మైనారిటీ నేతను అవమానకరంగా పక్కకు నెట్టేయడం తమనెంతో బాధపెట్టిందని పేర్కొన్నారు. చంద్రబాబుకు, సీఎం వైఎస్ జగన్‌కు ఉన్న తేడాను ముస్లింలు గమనించాలని పిలుపునిచ్చారు.

'కందుకూరు' ఘటనపై జ్యుడీషియల్ కమిషన్ వేయండి

- ఇకపై రాజకీయ సభలు, రోడ్‌షోలకు అనుమతివ్వకుండా పోలీసులను ఆదేశించండి
- హైకోర్టులో పాత్రికేయుడు బాలగంగాధర్ తిలక్ పిల్
- సంక్రాంతి సెలవులు ముగిశాక విచారిస్తామన్న ధర్మాసనం

సాక్షి, అమరావతి: నెల్లూరు జిల్లా కందుకూరులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నిర్వహించిన రోడ్‌షోలో జరిగిన తొక్కిసలాటలో పలువురు మరణించిన ఘటనపై విచారణ జరిపేందుకు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటుకు ఆదేశాలు జారీచేయాలని హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. ఇక నుంచి రాజకీయ పార్టీలు నిర్వహించే సభలు, రోడ్‌షోలకు అనుమతివ్వకుండా పోలీసులను ఆదేశించాలని కోరుతూ పాత్రికేయుడు కొట్టి బాలగంగాధర్ తిలక్ ఈ పిల్ దాఖలు చేశారు. రాజకీయ పార్టీలు నిర్వహిస్తున్న రోడ్‌షోలు, బహిరంగ సభలను నియంత్రించే విషయంలో పోలీసులు సరిగా వ్యవహరించడంలేదని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా రాజకీయ పార్టీలు రోడ్‌షోలు, బహిరంగ సభలను నిర్వహించుకునేలా చర్యలు తీసుకునేలా పోలీసులను ఆదేశించాలని ఆయన తన వ్యాజ్యంలో కోర్టును కోరారు. అలాగే, బహిరంగ సభలు, రోడ్‌షోల విషయంలో సుప్రీంకోర్టు తీర్పును అమలుచేసేలా పోలీసులను ఆదేశించాలని కూడా ఆయన అభ్యర్థించారు. ఈ వ్యాజ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, వైఎస్సార్‌సీపీ, టీడీపీ, జనసేన, బీజేపీలను ప్రతివాదులుగా పేర్కొన్నారు. ఈ వ్యాజ్యంపై అత్యవసరంగా విచారణ జరపాలని పిటిషనర్ తరఫు న్యాయవాది వీఆర్ రెడ్డి కొవ్వూరి.. న్యాయమూర్తులు జస్టిస్ శేషసాయి, జస్టిస్ దుప్పల వెంకటరమణ ధర్మాసనం ముందు ప్రస్తావించారు. సంక్రాంతి సెలవులు ముగిసిన వెంటనే విచారణ జరుపుతామని ధర్మాసనం తెలిపింది.

'కార్పొరేట్'కు కన్నుకుట్టేలా..

ప్రభుత్వ బోధనాస్పత్రుల్లో పెరిగిన ఓపీ, ఐపీ, సర్జరీలు

కృష్ణాజిల్లా పెనమలూరుకు చెందిన 44 ఏళ్ల బసవయ్య ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి. గత నెల 20వ తేదీ ఉదయం విధినిర్వహణలో ఉండగా ఇతనికి ఎడమ చేయి, కాలు చచ్చుబడిపోయాయి. దీంతో తోటి ఉద్యోగులు హుటాహుటిన విజయవాడ జీజీహెచ్‌కు తరలించారు. బ్రెయిన్‌స్ట్రోక్‌గా వైద్యులు నిర్ధారించారు. గంటన్నరలోనే వైద్యులు థ్రోంబలైజ్ ఇంజక్షన్ ఇచ్చారు. ఐదున్నర గంటల్లో బసవయ్య లేచి ఎవరి సాయంలేకుండా నడవగలిగాడు.

సాక్షి, అమరావతి: ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యులకు అంతుపట్టని అరుదైన వ్యాధులకు ప్రభుత్వ బోధనాస్పత్రుల్లో మంచి వైద్యం లభిస్తోంది. దీంతో పెద్దాస్పత్రులపై ప్రజల్లో నమ్మకం రోజురోజుకు పెరుగుతోంది. పెద్దాస్పత్రుల్లో సేవలు పొందుతున్న వారిసంఖ్య ఏటా పెరుగుతూ వస్తోంది. టీడీపీ ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ వైద్య రంగంపై సీఎం జగన్ నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారిస్తోంది. ఈ క్రమంలో విలేజ్ క్లినిక్ నుంచి బోధనాస్పత్రుల వరకూ అన్ని స్థాయిల్లో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు లభిస్తున్నాయి.



గణనీయంగా పెరిగిన సర్జరీలు

టీడీపీ హయాంలో ప్రభుత్వాస్పత్రుల్లో ఎలుకలు కొరికి శిశువులు మృతిచెందడం, సెల్‌ఫోన్ టార్చ్‌లైట్‌ల వెలుతురులో ఆపరేషన్లు చేసిన ఘటనలు రాష్ట్ర ప్రజలు చూశారు. ఇప్పుడు అదే ఆస్పత్రుల్లో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కన్నా మెరుగైన, నాణ్యమైన వైద్యసేవలు లభిస్తున్నాయి. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం టీడీపీ ప్రభుత్వ హయాంతో పోలిస్తే బోధనాస్పత్రుల్లో గణనీయంగా సర్జరీల సంఖ్య పెరగడమే. 2018–19లో రాష్ట్రంలోని ప్రభుత్వ బోధనాస్పత్రుల్లో 1.99 లక్షల మైనర్, 98 వేల మేజర్ సర్జరీలు నిర్వహించారు. అప్పట్లో ఏడాది కాలంలో జరిగిన సర్జరీల కంటే ఎక్కువ సర్జరీలను ప్రస్తుతం 9 నెలల్లోనే చేపట్టారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబర్ నెలాఖరు నాటికి అన్ని బోధనాస్పత్రుల్లో 2,42,980 మైనర్, 1,18,482 మేజర్ సర్జరీలను చేశారు. ఈ లెక్కన పరిశీలిస్తే టీడీపీ హయాంలో రోజుకు సగటున 870 సర్జరీలు నిర్వహిస్తే, ప్రస్తుతం రోజుకు సగటున 1,338 సర్జరీలు చేపడుతున్నారు.

రోజుకు 22వేలకు పైగా ఓపీలు

ఇక ప్రస్తుతం బోధనాస్పత్రుల్లో రోజుకు 22 వేల మందికి పైగా అవుట్ పేషెంట్ (ఓపీ) సేవలు పొందుతున్నారు. అదే విధంగా 2,400 మంది వరకూ ఇన్ పేషెంట్ (ఐపీ) సేవలు అందుకుంటున్నారు. 2022 ఏప్రిల్ నుంచి డిసెంబర్ మధ్య రాష్ట్రవ్యాప్తంగా బోధనాస్పత్రుల్లో 60.99 లక్షలకు పైగా ఓపీలు, 6.25 లక్షలకు పైగా ఐపీలు నమోదయ్యాయి. అత్యధికంగా కర్నూల్ జీజీహెచ్‌లో 6.06 లక్షల మంది ఓపీ సేవలు పొందారు. ఆ తర్వాత విశాఖ కేజీహెచ్‌లో 5.34 లక్షలు, కాకినాడ జీజీహెచ్‌లలో 5.31 లక్షల ఓపీలు నమోదయ్యాయి.

వివిధ డీఎంఈ ఆస్పత్రుల్లో గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకూ ఓపీలు ఇలా..

ఆస్పత్రి	ఓపీలు
జీజీహెచ్ అనంతపురం	4,90,322
జీజీహెచ్ రాజమండ్రి	2,14,916
జీజీహెచ్ మచిలీపట్నం	1,68,786
జీజీహెచ్ కర్నూల్	6,06,733
జీజీహెచ్ ఒంగోలు	1,50,195
జీజీహెచ్ ఏలూరు	2,66,389
జీజీహెచ్ గుంటూరు	4,54,783
జీజీహెచ్ కాకినాడ	5,31,500
జీజీహెచ్ నంద్యాల	3,13,442
జీజీహెచ్ విజయవాడ	5,00,809
జీజీహెచ్ నెల్లూరు	1,79,194
జీజీహెచ్ శ్రీకాకుళం	1,87,929
జీజీహెచ్ తిరుపతి	2,82,043
కేజీహెచ్ విశాఖ	5,34,930
జీజీహెచ్ విజయనగరం	3,07,502
జీజీహెచ్ కడప	2,97,502
విమ్స్	81,582

నాడు అవస్థలు.. నేడు అత్యున్నత ప్రమాణాలు

టీడీపీ పాలనలో ప్రభుత్వాస్పత్రులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. అప్పట్లో బోధనాస్పత్రుల్లో మందులు, వైద్యులు, వైద్య సిబ్బంది, ఇతర వసతుల కొరత తీవ్రంగా వేధించేది. కానీ, 2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం వైఎస్ జగన్ ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ సారించారు. ఈ క్రమంలో మానవ వనరుల కొరతకు చెక్‌పెడుతూ వైద్యశాఖ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా 47 వేలకు పైగా పోస్టులు భర్తీచేపట్టారు. దీంతో 2019తో పోలిస్తే ప్రస్తుతం ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధన, ఇతర ఆస్పత్రుల్లో వైద్యుల సంఖ్య పెరిగింది. ఇక టీడీపీ ప్రభుత్వంలో ఎసెన్షియల్ డ్రగ్స్‌కు కూడా కొరత ఉండేది. కానీ, ప్రస్తుత ప్రభుత్వం మందుల కొరతకు తావులేకుండా, డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలు కలిగిన మందులను 608 రకాల వరకూ బోధనాస్పత్రుల్లో అందుబాటులో ఉంచుతోంది. ఇందులో 530కు పైగా రకాల మందులను సెంట్రల్ ప్రొక్యూర్‌మెంట్ రూపంలో సరఫరా చేస్తోంది. మిగిలిన మందులను ఆస్పత్రుల్లో అవసరాలకు అనుగుణంగా స్థానికంగా కొనుగోలు చేస్తున్నారు. ఇందుకు కూడా ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుచేశారు. ఆరోగ్యశ్రీలోనూ టీడీపీ హయాంలో కేవలం 1,059 రకాల వ్యాధులకు చికిత్స అందిస్తే.. ఇప్పుడు ఏకంగా 3,255 రకాలకు చికిత్స అందిస్తున్నారు. అంతేకాక.. నాడు–నేడు కింద రూ.16వేల కోట్లకు పైగా నిధులతో ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో 17 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుతోపాటు, ప్రస్తుతం ఉన్న బోధనాస్పత్రులు, కళాశాలలను బలోపేతం చేస్తున్నారు. గడిచిన మూడున్నరేళ్లలో ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా ఇప్పటికే ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 207 పీజీ సీట్లు పెరిగాయి. ఇవేకాక.. గత ఏడాది మరో 630 పీజీ సీట్ల పెంపునకు కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ ఆమోదం తెలిపింది.

వైద్య సేవలు బాగున్నాయి



బైక్‌పై వెళ్తుంటే కింద పడిపోయా. తలకు బలంగా దెబ్బ తగిలింది. గుంటూరు నగరంలోని పలు ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యులు చేతులెత్తేయటంతో గుంటూరు జీజీహెచ్‌కు తీసుకొచ్చారు. జీజీహెచ్ న్యూరోసర్జరీ వైద్యులు వెంటనే స్పందించి డిసెంబరు 15న తలకు పెద్ద ఆపరేషన్ చేసి నా ప్రాణాలు కాపాడారు. నిజానికి.. ప్రభుత్వాస్పత్రుల్లో చికిత్స అంటే నాకు భయం ఉండేది. అయితే, ప్రైవేట్ ఆస్పత్రులకు ఏ మాత్రం తీసిపోకుండా ప్రభుత్వాస్పత్రుల్లోనూ సేవలు అందుతున్నాయని తెలిసొచ్చింది.

– దాసరి వంశీ, ప్రత్తిపాడు, గుంటూరు జిల్లా

సేవలను మరింత మెరుగుపరిచేలా



బోధనాస్పత్రుల్లో సేవలను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వాస్పత్రులను తీర్చిదిద్దాలనేది సీఎం జగన్ లక్ష్యం. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా.. బోధనాస్పత్రుల్లో వేల సంఖ్యలో పోస్టులను భర్తీచేసింది. దీంతో వైద్యుల సంఖ్య పెరిగింది. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితంగా ఓపీ, ఐపీ, సర్జరీ సేవలు గతంతో పోలిస్తే పెరిగాయి.

– డాక్టర్ వినోద్‌కుమార్, డీఎంఈ

అనుమతి తీసుకోవాలంటే నిషేధించినట్లా?

- చంద్రబాబు, ఎల్లో మీడియాను నిలదీసిన మంత్రి బొత్స
- రోడ్ షో, ర్యాలీలు నిషేధించినట్లు జీవో–1లో ఎక్కడ ఉంది?
- రోడ్లు, మార్జిన్‌లపై బహిరంగ సభలు మాత్రమే నిషేధం
- ప్రత్యేక పరిస్థితుల్లో పోలీసుల అనుమతితో అక్కడా నిర్వహించుకోవచ్చు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో జాతీయ, రాష్ట్ర రహదారులపై రోడ్ షోలు, ర్యాలీలను నిషేధించినట్లుగా జీవో–1లో ఎక్కడ ఉందో చూపాలని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, ప్రతిపక్షాలు, ఎల్లో మీడియాకు విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సవాల్ విసిరారు. రహదారులపై, మార్జిన్‌లలో బహిరంగ సభలను మాత్రమే నిషేధించినట్లు ఆ జీవోలో ఉందని గుర్తుచేశారు. ప్రత్యేక పరిస్థితులలో పోలీసుల అనుమతి తీసుకుని అక్కడ కూడా బహిరంగ సభలను నిర్వహించుకోవచ్చని కూడా ఆ జీవోలో ఉందని స్పష్టం చేశారు. ఆ జీవోను పూర్తిగా చదివి.. ఇందుకు భిన్నంగా ఉంటే చూపించాలన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. మంత్రి కాబట్టి బొత్సకు ఆ జీవో వర్తించదా... అంటూ చంద్రబాబు బరితెగించి మాట్లాడారని మండిపడ్డారు. చట్టం ఎవరికీ చుట్టం కాదని.. ప్రతిపక్షాలకు, అధికారపక్షానికి ఒకే నిబంధనలు ఉంటాయని స్పష్టంచేశారు. తాను మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ చేసి వెళ్లిపోయానని, ఆ తర్వాత నిబంధనల ప్రకారమే ర్యాలీ నిర్వహించారని చెప్పారు. మంత్రి బొత్స ఇంకా ఏమన్నారంటే..

పోలీసులు సహకరించబట్టే బాబు రోడ్ షో

- ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే ఆ జీవోను ప్రభుత్వం జారీ చేసిందని చంద్రబాబు, ఆయన తోక పార్టీలు, ఎల్లో మీడియా నాలుగు రోజులుగా రాద్ధాంతం చేస్తున్నాయి. కుప్పంలో నిబంధనల మేరకు సభ నిర్వహించుకోవాలని చెప్పిన పోలీసులపై చంద్రబాబు నోరు పారేసుకోవడం దుర్మార్గం. పోలీసులు సహకరించడం వల్లే ఆ మాత్రమైనా రోడ్ షో నిర్వహించుకోగలిగారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్‌లు పోలీసుల అనుమతితోనే పాదయాత్రలు చేశారు.
- కందుకూరులో ఇరుకు సందుల్లో సభ పెట్టి ఎనిమిది మందిని.. ఉచితంగా సరుకులు ఇస్తామని ఆశ చూపి గుంటూరులో ముగ్గురిని చంద్రబాబు పొట్టన పెట్టుకుంటే ప్రభుత్వం చూస్తూ కూర్చోవాలా? చంద్రబాబు దుర్మార్గాల వల్లే ప్రభుత్వం ఈ జీవో ఇచ్చిందని ఎల్లో మీడియాకు తెలియదా?
- ప్రజాదరణ లేని చంద్రబాబు హైదరాబాద్ వెళ్లి ఇంట్లో కూర్చోవాలి. సందు గొందుల్లో సభ పెట్టి.. ఇతర పార్టీల స్లీపర్ సెల్స్ రావడం వల్లే ప్రజలు చనిపోయారని మాట్లాడటం సిగ్గుచేటు. ఆయన తనయుడు లోకేశ్ కూడా అంతే. బాబు వ్యక్తీకరించలేని భావజాలాన్ని ప్రచారం చేసేందుకే జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ రణస్థలంలో సభ పెడుతున్నాడు.

రక్తపు మరకలు తుడిచేందుకే ఈ జీవో

- చంద్రబాబు, ఎల్లో మీడియాపై మాజీ మంత్రి కన్నబాబు మండిపాటు
- ముద్రగడ, చిరంజీవి, జగన్‌లను నాడు ఏ చట్టంతో నిర్బంధించారు?
- ప్రజల ప్రాణాలకు విలువ కట్టడం బాబుకు మామూలే



సాక్షి ప్రతినిధి, కాకినాడ: చంద్రబాబు అంటించిన రక్తపు మరకలను తుడిచేందుకే రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్–1ని తీసుకువచ్చిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కురసాల కన్నబాబు చెప్పారు. ఆయన శనివారం కాకినాడలో మీడియాతో మాట్లాడారు. కేవలం ప్రజల భద్రత దృష్ట్యా ఆ జీవోను అమలు చేస్తున్నట్టు పునరుద్ఘాటించారు. ప్రజల ప్రాణాలు తీసిందే కాకుండా వారికి కనీసం క్షమాపణలు కూడా చెప్పకుండా, రోడ్డెక్కి రాద్ధాంతం చేస్తున్నారని ఆక్షేపించారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుంటే సభల్లో తొక్కిసలాటలు జరిగి అమాయకుల ప్రాణాలుపోతే బాధ్యులెవరని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే ప్రభుత్వ కర్తవ్యమని స్పష్టంచేశారు. చంద్రబాబునో.. మరెవరినో... అడ్డుకోవడానికే జీవో–1 తెచ్చారన్నట్లు టీడీపీ వక్రీకరిస్తోందన్నారు. ఆ జీవోలో అసలు ఏముందో ఒకసారి చదివి అర్థం చేసుకోవాలని ప్రతిపక్షాలు, పచ్చ మీడియాకు ఆయన హితవుపలికారు. నిర్ణీత ప్రదేశాలు, ముందస్తు అనుమతితో ఎక్కడైనా సభలు, ర్యాలీలు నిర్వహించుకోవచ్చనే విషయం జీవోలో స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రచారం కోసమే చంద్రబాబు ఇటువంటి డ్రామాలకు తెర తీశారన్నారు.

మితిమీరిన దుష్ప్రచారం

జీవో–1పై ఎల్లో మీడియా దుష్ప్రచారానికి హద్దు లేకుండా పోయిందని కన్నబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. '2016లో తుని ఘటన అనంతరం తూర్పుగోదావరి జిల్లాలో మూడేళ్లు 1861 పోలీస్ యాక్ట్ అమలు చేయడం చంద్రబాబు మరిచిపోయారా? తన ఇంటి వద్ద శాంతియుతంగా దీక్ష చేస్తుంటే ఏ చట్టంతో ముద్రగడ పద్మనాభాన్ని నిర్బంధించారు? ఆయన్ను పరామర్శించేందుకు వెళుతుంటే చిరంజీవిని ఎందుకు అడ్డుకున్నారు? ప్రత్యేక హోదా ఉద్యమం కోసం సీఎం జగన్ విశాఖ ఎయిర్ పోర్టుకు వస్తే ఏ చట్టంతో నిర్బంధించారు? మంత్రి రోజాను విజయవాడలో అరెస్ట్ చేసి జీపులో కుక్కినప్పుడు ఇవేమీ గుర్తుకు రాలేదా? అప్పుడు టీడీపీ, భజన పార్టీలు ఎందుకు నోరు మెదపలేదు? ఇప్పుడు సిగ్గుమాలిన రాతలతో దుష్ప్రచారం చేస్తున్నారు' అని మండిపడ్డారు. కందుకూరు, గుంటూరు ఘటనల్లో చనిపోయిన వారి ప్రాణాలకు చంద్రబాబు కట్టిన వెల రూ.25 లక్షలన్నారు. ప్రజల ప్రాణాలకు వెల కట్టడం బాబుకు మామూలేనని, తన మద్దతుదారుల వ్యాపారం, వారి బాగోగులు తప్ప చంద్రబాబుకు ఏమీ పట్టవని ధ్వజమెత్తారు. 'చంద్రబాబు అంటేనే అబద్ధాల ఫ్యాక్టరీ. రోడ్డు షోలు, ర్యాలీలు నిషేధిస్తామని ఎక్కడా చెప్పలేదు. ఇప్పుడు మన దేశం, రాష్ట్రంలో అమలవుతోందిన్న బ్రిటిష్ నాటి చట్టాలే. నాడు బాబు నిర్బంధ కాండలు ఎల్లో మీడియాకు అందంగా కనిపించాయి. ఇప్పుడంతా దుర్మార్గమట!' అని మండిపడ్డారు.

తెలంగాణ

పీవీ మధ్యే మార్గమే దేశానికి రక్ష!

- పీవీ స్మారకోపన్యాస కార్యక్రమంలో మాజీ ప్రధాని మన్మోహన్ సలహాదారు సంజయ్ బారు

సాక్షి, హైదరాబాద్: రాజకీయంగా భిన్న పార్టీలకు చెందిన వారైనప్పటికీ.. మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, అటల్ బిహారీ వాజ్‌పేయిలు ఒకే నాణేనికి ఉన్న రెండు పార్శ్వాలని ప్రఖ్యాత జర్నలిస్టు, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సలహాదారు సంజయ్ బారు అభిప్రాయపడ్డారు. దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందినది, అన్ని రంగాల్లోనూ ముందంజ వేసింది కూడా పీవీ, వాజ్‌పేయి, మన్మోహన్‌సింగ్‌ల పాలనలోనే అని ఆయన గణాంకాలతో సహా వివరించారు. పీవీ గ్లోబల్ ఫౌండేషన్ శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన పీవీ స్మారకోపన్యాస కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1950ల నుంచి 2015 వరకూ దేశ ఆర్థికాభివృద్ధిని పరిశీలిస్తే.. 2000–2015 మధ్యకాలంలోనే సగటు ఆర్థికాభివృద్ధి అత్యధికంగా 7.5 శాతంగా నమోదైందని, ఈ కాలంలోనే దేశంలో పేదరికం గణనీయంగా తగ్గిందని తెలిపారు. 1990లో ప్రధానిగా పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణల ప్రభావం 2000 సంవత్సరం నుంచి కనిపించడం మొదలైందని అన్నారు. 'భారతరత్న'కు అన్ని విధాలుగా అర్హుడు పీవీ అని.. మన్మోహన్ పాలనలో ఆయనకు ఈ అవార్డు దక్కకపోవడం తనను ఆశ్చర్యానికి గురి చేసిందని అన్నారు.

ఇకపై ఓపెన్ హార్ట్ సర్జరీల అవసరం లేదు

- గుండెకు పర్క్యూటనస్ వ్యాడ్ వాల్వులు
- అరగంటలో ఆపరేషన్.. 24 గంటల్లో డిశ్చార్జి
- 99.9% విజయవంతానికి ఛాన్స్
- 'సాక్షి'తో అమెరికా వైద్య నిపుణుడు ప్రసాద్ చలసాని



డాక్టర్ ప్రసాద్ చలసాని

సాక్షి, విశాఖపట్నం: గుండెకు నిబ్బరాన్నిచ్చే ఆధునిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. ఇన్నాళ్లూ హృద్రోగులకు వారి పరిస్థితిని బట్టి స్టెంట్లు వేస్తున్నారు. అందుకు వీలుకాని పరిస్థితి ఉంటే ఓపెన్ హార్ట్ సర్జరీలు చేస్తున్నారు. ఈ సర్జరీకి 4 నుంచి 6 గంటల సమయం పడుతోంది. పైగా వారం, 10 రోజులకు పైగా ఆస్పత్రిలో ఉండాల్సి వస్తుంది. ఓపెన్ హార్ట్ సర్జరీలు రోగికి నొప్పితోపాటు వైద్యులకు ప్రయాసతో కూడుకున్న పని. ఈ నేపథ్యంలో తాజాగా పర్క్యూటనస్ వ్యాడ్స్ (వెంట్రిక్యులర్ అసిస్ట్ డివైసెస్) వాల్వ్ రీప్లేస్‌మెంట్ విధానం అందుబాటులోకి వచ్చిందని అమెరికాలోని ఫ్లోరిడాకు చెందిన ప్రఖ్యాత హృద్రోగ నిపుణుడు ప్రసాద్ చలసాని తెలిపారు. విశాఖపట్నంలో ఏఏపీఐ నిర్వహిస్తున్న గ్లోబల్ హెల్త్ సమ్మిట్‌కు వచ్చిన ఆయన శనివారం 'సాక్షి'తో మాట్లాడారు. గుండెపోటుకు గురైన వారికి ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండా చిన్నపాటి సర్జరీ ద్వారా ఈ వాల్వులను రీప్లేస్ చేస్తారన్నారు. హృద్రోగికి ఈ వాల్వుల అమరిక కేవలం అర గంట నుంచి గంటలోపే వైద్యులు పూర్తి చేస్తారని చెప్పారు. ఈ శస్త్రచికిత్స జరిగిన 24 గంటల్లోపే రోగిని ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేయవచ్చన్నారు. దీని సక్సెస్ రేటు 99.9 శాతం ఉందని తెలిపారు. అమెరికాలో పర్క్యూటనస్ వ్యాడ్ వాల్వుల వినియోగం జరుగుతోందని, భారత్‌లో ఇప్పుడిప్పుడే ఈ విధానం అందుబాటులోకి వస్తోందని చెప్పారు. ఇప్పటివరకు విశాఖ, హైదరాబాద్‌వంటి నగరాల్లో అతి కొద్దిమందికి మాత్రమే వీటిని అమర్చారన్నారు. ఇందుకయ్యే ఖర్చు రూ.20 లక్షల వరకు ఉందని, అందువల్ల ప్రస్తుతానికి సామాన్యులకు భారమేనన్నారు. ముున్ముందు ఖర్చు తగ్గే అవకాశముందని తెలిపారు. 35 ఏళ్లు దాటిన వారెవరైనా హైకొలెస్ట్రాల్, మధుమేహం, రక్తపోటు, కాల్షియం, పరీక్షలను విధిగా చేయించుకోవాలని ఆయన సూచించారు.

ప్రీ మెచ్యూర్ పిల్లల్లో అంధత్వం: డాక్టర్ వీకే రాజు



డాక్టర్ వీకే రాజు

నెలలు నిండకుండా పుట్టిన శిశువులు అంధత్వానికి గురవుతున్నారని అమెరికా ఐ ఫౌండేషన్ అధ్యక్షుడు, చైల్డ్ హుడ్ బ్లైండ్‌నెస్ వైద్య నిపుణుడు డాక్టర్ వీకే రాజు తెలిపారు. వీరిలో బ్లడ్ వెసల్స్ అభివృద్ధి చెందకపోవడం, మెదడు కణాలు(బ్రెయిన్ సెల్స్) దెబ్బతినడం వల్ల చూపు కోల్పోతారని చెప్పారు. ఏఏపీఐ సదస్సులో పాల్గొనేందుకు అమెరికా నుంచి వచ్చిన ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ.. ప్రపంచంలో ఏటా 3.5 మిలియన్ల మంది నెలలు నిండని శిశువులు జన్మిస్తున్నారన్నారు. ఇలా పుట్టిన వారిలో 6నుంచి 8 శాతం మందిలో అంధత్వ ప్రభావం ఉంటోందని అధ్యయనాల్లో తేలిందన్నారు. రెటీనల్ కెమెరాల ద్వారా శిశువు పుట్టిన కొద్దిరోజుల్లోనే ఈ సమస్యను గుర్తించవచ్చన్నారు. అందువల్ల నెలలు నిండకుండా జన్మించిన చిన్నారులను రోజుల వ్యవధిలోనే కంటి వైద్య నిపుణుల వద్దకు తీసుకెళ్లి పరీక్షించాలని సూచించారు. పిల్లలు 20 నిమిషాలకు మించి అంతరాయం లేకుండా మొబైల్ ఫోన్లను వీక్షించకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. లేకపోతే పిల్లలకు మయోపియా(దూరం కనిపించకుండా పోయే ప్రమాదం) సంభవిస్తుందన్నారు.

పోలీసులపై జేసీ ప్రభాకర్‌రెడ్డి జులుం

- సెక్షన్ 30 అమల్లో ఉండగా అనుమతి లేకుండా వార్డుల్లో అస్మిత్ పర్యటన
- అడ్డుకున్న పోలీసులపై జేసీ ప్రభాకర్ చిందులు



పోలీసులపై జులుం ప్రదర్శిస్తున్న టీడీపీ మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రి: తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి పోలీసులపై జులుం ప్రదర్శించారు. ఆగ్రహంతో ఊగిపోతూ చిందులు తొక్కారు. టీడీపీ తాడిపత్రి నియోజకవర్గ ఇన్‌చార్జి, ప్రభాకర్ రెడ్డి కుమారుడు అస్మిత్ రెడ్డి శనివారం సాయంత్రం పట్టణంలోని ఒకటో వార్డులో పర్యటించేందుకు నివాసం నుంచి బయల్దేరారు. పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమల్లో ఉన్నందున ముందస్తు అనుమతి లేనిదే వార్డుల్లో పర్యటించకూడదని పోలీసులు ఆయన్ను ఒకటో వార్డు గాంధీనగర్ వద్ద అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి అక్కడికి చేరుకుని పోలీసులపై చిందులు తొక్కారు. డీఎస్పీ వీఎన్‌కే చైతన్య జోక్యం చేసుకుని.. శాంతిభద్రతల విషయంలో ఎవరినీ ఉపేక్షించబోమని, నిబంధనలు అందరికీ ఒకేలా వర్తిస్తాయని స్పష్టంచేశారు. ఆంక్షలు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవంటూ జేసీ ప్రభాకర్‌రెడ్డిని పంపించివేశారు.

పదేపదే పచ్చి అబద్ధాలు

- హిందూజాతో విద్యుత్ ఒప్పందంపై 'తోకపత్రిక' మళ్లీ విషప్రచారం
- ఒప్పందంపై సీఎం అమితాసక్తి అంటూ అర్థంలేని ఆరోపణలు
- 1998లో ఒప్పందం జరగగా, 2016 జూలైలో విద్యుత్ కేంద్రం ప్రారంభం
- 2018లో హిందూజాతో ఒప్పందం నుంచి డిస్కంలు వైదొలగాలని గత ప్రభుత్వం నిర్ణయించింది
- స్థిరచార్జీలపై నిర్ణయం తీసుకోకపోయినా చెల్లింపులు జరుగుతున్నాయని ఎలా రాస్తారు?
- 'తోకపత్రిక' తప్పుడు రాతలపై మంత్రి పెద్దిరెడ్డి ఫైర్



సాక్షి, అమరావతి: హిందూజా సంస్థతో గత ప్రభుత్వాలు చేసుకున్న ఒప్పందాలపై సుప్రీంకోర్టు ఉత్తర్వులను గౌరవిస్తూ వాటిని అమలుచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై టీడీపీ తోకపత్రిక వక్రీకరించి అవాస్తవాలను ప్రచురిస్తోందని విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండిపడ్డారు. హిందూజాతో విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందానికి సంబంధించి 'హిందుజాకు ఇచ్చేది నిజమా–కాదా?' శీర్షికతో మరోసారి ఓ అసత్య కథనంతో రాష్ట్ర ప్రభుత్వంపై తోకపత్రిక విషం చిమ్మిందని ఆయన విమర్శించారు. హిందూజాకు చెల్లింపుల విషయంలో సీఎం జగన్ అమితాసక్తిని చూపుతున్నారంటూ తప్పుడు వార్తలతో ప్రభుత్వంపైనా, సీఎంపైనా తోకపత్రిక తన అక్కసును మరోసారి చాటుకుందన్నారు. ఇటువంటి తప్పుడు కథనాలతో ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు తోకపత్రిక చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా ఖండించిన మంత్రి.. శనివారం 'సాక్షి'కి అందుకు సంబంధించిన వాస్తవాలను వెల్లడించారు. ఆయన ఏమన్నారంటే..

గత ప్రభుత్వ నిర్ణయమే కారణం..

హిందూజాతో మొదటిసారిగా ఈ విద్యుత్ కొనుగోలు ఒప్పందం 1998లో కుదిరింది. వివిధ కారణాలతో విద్యుత్ కేంద్రం నెలకొల్పడంలో జాప్యం జరిగింది. 2016 జూలైలో ఈ విద్యుత్ కేంద్రం వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. ఇక 2018లో గత ప్రభుత్వం హిందూజాతో ఒప్పందం నుంచి వైదొలగాలని పంపిణీ సంస్థ (డిస్కం)లకు నిర్దేశించింది. దానికి అనుగుణంగా డిస్కంల అభ్యర్థన మేరకు అప్పటి ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) అనుమతిచ్చింది. అప్పటి నుంచి ఈ ఒప్పందంపై న్యాయపరమైన వివాదాలు ప్రారంభమయ్యాయి. అంతిమంగా 2022 ఫిబ్రవరిలో దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ ఒప్పందం రద్దు కుదరదని తీర్పు ఇచ్చింది. మరోవైపు ఇన్నిరోజులూ హిందుజా విద్యుత్ కేంద్రం అందుబాటులో ఉన్నప్పటికీ పూర్తి విద్యుత్ తీసుకోలేకపోవటానికి గత ప్రభుత్వం 2018లో తీసుకున్న నిర్ణయమే కారణం.


కోర్టు ఉత్తర్వులు ప్రభుత్వం అమలుచేయాలి..

ఇక హిందూజాపై సుప్రీంకోర్టు, అప్పిలేట్ ట్రిబ్యునల్, రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఇచ్చిన తీర్పులు ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్నాయని తోకపత్రిక అవగాహన లేకుండా రాసింది. అప్పిలేట్ ట్రిబ్యునల్ ఫర్ ఎలక్ట్రిసిటీ (ఏపీటీఈఎల్) ఇచ్చిన తీర్పు డిస్కంలకు వ్యతిరేకంగా ఉండటంతో అవి సుప్రీంకోర్టుని ఆశ్రయించాయి. అయితే, ఏపీటీఈఎల్ ఇచ్చిన తీర్పుని అంగీకరిస్తూ సుప్రీంకోర్టు 2022 ఫిబ్రవరి 2న తీర్పు ఇచ్చింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తుది ఉత్తర్వులను అమలుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. స్థిరచార్జీల చెల్లింపు కోసం హిందూజా చేసిన దరఖాస్తుపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ అంశం ఇంకా ప్రభుత్వ పరిశీలనలోనే ఉంది. వాస్తవాలిలా ఉంటే.. హిందూజాకు చెల్లింపులు చేస్తున్నారంటూ దురుద్దేశపూర్వకంగానే తోకపత్రిక పూర్తి అవాస్తవాలను ప్రచారం చేస్తోంది. సుప్రీంకోర్టు, అప్పిలేట్ ట్రిబ్యునల్, రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఇచ్చిన ఉత్తర్వులను ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. పరిశీలన పూర్తయిన తరువాతే దీనిపై నిర్ణయం తీసుకుంటుంది.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



యాదవ/కట్నం ప్రసక్తి లేదు/M.Tech/ Govt.Asst.ఇంజినీర్/RWS/65,000/-PM/ 5'11" ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-10033]

విశ్వబ్రాహ్మణ/ B.Tech /Govt.JPA/ జెన్‌కో / 45,000/-PM/5'9"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-10033]

క్రిస్టియన్ మాదిగ/ M.Tech / C.Govt. సైంటిస్ట్ /ISRO / 85,000/-PM / "6" ఎత్తు / 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-10033]

బెస్త, గంగపుత్ర, అగ్నికుల క్షత్రియ/ B.Tech / Govt.ఇన్‌స్పెక్టర్ /కస్టమ్స్ Dept/ 70,000/-PM/"6"ఎత్తు 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. 9908222406 [HA-10033]

SC హిందు మాదిగ / కట్నం ప్రసక్తి లేదు/ B.Tech/C.Govt.Asst.మేనేజర్/యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా /75,000/-PM/5'10"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-10033]

క్రిస్టియన్ మాల/46 సం॥/ విడోయర్/ఇంజినీర్/ ఇద్దరు పిల్లలు, ఎలాంటి బాదరబందీలేని వధువు కావలెను. Ph: 8985285497 [HA-10036]

కుల, మత, ఆస్తి ప్రసక్తిలేదు/ మొదటి మరియు రెండవ, వయస్సుతో సంబంధంలేదు. 100% గ్యారంటీగా సంబంధం కుదుర్చబడును. Ph: 8317552065 [HA-10036]

Brahmin/ 34/5'6"/ పురోహితం/ Well Settled వరుడునకు వధువు కావలెను. కట్నం అవసరం లేదు. Ph: 8688860224 [HA-46782]

క్రిస్టియన్ మాల/కట్నం ప్రసక్తిలేదు/ B.Tech, NIT/ SWE/ 1 Lakh PM/ సొంత ఇల్లు & కారు/4'5" ఎత్తు/ 27 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 8919759359 [HA-13160]

SC మాల/కట్నం ప్రసక్తిలేదు/ B.Tech/ C. Govt. గెజిటెడ్ ఆఫీసర్/ 80,000/-pm/ 6' ఎత్తు/ 31 సం॥ల అందమైన వరునికి తగిన వధువు కావలెను. Ph: 8897389698 [HA-13160]

నాయిబ్రాహ్మణ/B.Tech/ C. Govt. J.T.O / BSNL/ 62,000/-pm/ 5'10" ఎత్తు/28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 9581317506 [HA-13160]

క్రిస్టియన్ మాల/కట్నం ప్రసక్తిలేదు/ 28/5'9"/ M.Tech/ C. Govt. Asst. Exq. ఇంజినీర్/ONGC/ 1 Lakh pm అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-13160]

యాదవ/M.Tech, IT/ C. Govt. Sr. ఇంజినీర్/ రైల్వే/80,000/-pm/ 5'9" ఎత్తు/ 28 సం॥ల వరునికి వధువు కావలెను. కట్నం ప్రసక్తిలేదు. Ph: 9515755529 [HA-13160]

రెడ్డి/25y /5'7' / 20LPA & 29y/ 5'9"/15LPA/ రెండోపెళ్ళి / 35y/5'10"/ 26LPA & 43/5'8"/ Govt/18LPA/ "మా సేవ". PH/WA: 9346333580 [HA-13162]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/MBA/UK/Business-Hyd/ Handsome Boy/1994 /5'11" / 250Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/Business/B.Tech/MBA/Very Handsome Boy/1995/6'Feet/ 100Cr /3L/M/Rental income Hyd. * Cont: K.C. Reddy Ph: 9849321309/9347807015

Reddy/ Business/B.Tech/1990/6'/ 1000Cr/Handsome Boy.* Cont : K.C. Reddy-Mar-Bureau-B.Hills-Hyd. Ph:9849321309/9347807015

Reddy/MBBS/MD / 1995/5'10" /300Cr. * 1994/5'9"/ 50Cr. *1994/5'9"/ 75Cr. * USA Doct - 1989/5'9". *1992/5'11". * 1988/6'. * Cont:K.C. Reddy- Hyd. Ph:9849321309

Reddy/B.Tech/IIT/MS/USA/230K/ Rich Family/1994/5'7"/ *IIT/Job India/ 1992/5'9"/25L/yr. * Cont: K.C. Reddy- Hyd. Ph: 9347807015

Reddy/Business / Good Industry/ B.Tech /1997/5'11"/Very Handsome Boy/ 75Cr * Cont : K.C. Reddy- Hyd. Ph: 9849321309 /9347807015

Reddy/USA-Citizen/BS/Business/Own Company / 1995 / 5'10" /Very Handsome Boy/70Cr/200K. *Cont: K.C. Reddy - Hyd. Ph: 9347807015

Reddy/Divorcee/B.Tech/MBA/Job & Business / Fair / 1994 / 5'10" /200Cr. * Cont : K.C. Reddy - B.Hills- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Now in Hyd/B.Tech/MS/H1/ USA/1991/5'11" /140K /200Cr. *1989/ 5'7"/100K/100Cr.*Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/MS/Job-Hyd-24L /Yr/100Cr/Father-Burocrat. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015

వరుడు కావలెను

Reddy/MBBS/PG. *1994/5'3"/75Cr. *1993/ 5'3"/50Cr. *1990/100Cr. *1993/5'7"/100Cr. *1994/5'4"/50Cr. *1994/5'10"/50Cr. *1996/ 5'4"/50Cr. Cont: K.C. Reddy. Ph: 9849321309

Reddy/B.Tech/ MS/ USA/1997/5'5"/10Cr. *1996/5'8"/15Cr. 1996/5'7"/50Cr. 1990/ 5'8"/100Cr. 1996/5'5"/15Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/Most Beautiful/1996/5'9"/100Cr. *1990/ 5'8" /160K /100Cr. *1996/5'7"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/ MBA/Most Beautiful/(Father Burocrat)/1995/5'5"/70Cr * Cont: K.C. Reddy-Mar-Bureau- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech / 1994 / 5'6"/ 100Cr * 1995/ 5'8"/ 100Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Road No.3, B.Hills- Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/Divorcee/BDS-Doc / USA/ 1995 / 5'5" / 8Cr/Needs USA alliance & Well Settled. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/BE/(NIT)/MBA/Most Beautiful /1996/5'9"/10Cr.* Need Good Alliance India or Abroad. *Cont: K.C. Reddy - Hyd. Ph: 9347807015

Reddy/B.Tech/Most Beautiful/Rich. *LLM/1995/5'3"/150Cr.*MS/1996/5'9"/ 100 Cr. *BBA/1997/5'4"/100Cr. *1994/ 5'6"/ 100Cr. *1995/5'8"/100Cr * 9347807015

Reddy/ MS/ INDIA/ 1994/ 5'3"/ 200Cr/ * MBA/ 1988/ 5'3"/ 200Cr * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/MBBS/1998/5'7"/50Cr. *1996/5'8"/40 Cr. *1999/5'4"/200Cr. *1995 / 5'2"/ 50Cr. * PG/1995/ 5'7"/20Cr. *1995/5'5"/50Cr. *1997/ 5'3"/25Cr. * Cont: Ph: 9849321309

[D-428]

2వ పెళ్లి/37yr/Govt. ఎంప్లాయ్, 2,00,000/- (pm)/ కుల పట్టింపు లేదు బాగా స్థిరపడిన అందమైన వరుడికి వధువు కావలెను (పిల్లలు ఉన్నా OK) సంప్ర: 7386550413 [H-792692]

36 సం॥ల బిజినెస్ మ్యాన్‌కి, సెకండ్ మ్యారేజ్, కుల, ప్రసక్తిలేని వరుడుకి సెకండ్ మ్యారేజ్ విడో, పిల్లలు ఉన్న సం॥ ది॥. No డౌరీ, Hyd. Ph: 7396730091 [H-776389]

25y - 45y, మున్నూరు కాపు, MNC, Software, Degree వరులు కలరు. (బంధువులు) వారికి తగిన వధువులు కావలెను. No Brokers Urgent. Ph: 7993640784 / 8978040784 [H-776389]

కాపు/33yrs/5'7"/ ఇంటర్/ సొంత వ్యాపారం, బ్రాహ్మణ/36yrs/5'9"/B.Ed/ లెక్చరర్, వెల్‌సెటిల్డ్ అయిన వరులకు అందమైన వధువులు కావలెను. Ph: 8500427582 [H-776389]

Cate No Bar/ 1st మ్యారేజ్/ 39/5'7"/ MCA/ Pvt. Job/ Hyd. 35,000/- / 1 Cr ప్రాపర్టీ గల వరునికి తగిన వధువు కావలెను. Call / Whatsapp: 9550216901 [H-787475]

2వ పెళ్లి/ కులపట్టింపు లేదు, 45 yrs/PG/Govt/ ఆఫీసర్ 3 లక్షలు (pm) పిల్లలు లేని తెల్లని అందమైన వెల్‌సెటిల్డ్ వరుడికీ వధువు కావలెను (పిల్లలు ఉన్నా OK) సంప్ర: 7396213324 [H-792953]

కులపట్టింపు లేదు/ఆర్యవైశ్య /31/ 5'6"/PG/ 70 వేలు, 1CR ఆస్తి గల వరునకు చదువుకున్న వధువు కావలెను త్వరగా చేయలనుకున్న వారు సంప్ర: 8639798537 [H-792953]

40 years, MBA, Padmashali CNB, 2nd Match, 30 Lakhs PA, Business3 Crore Property-Seeks Suitable Bride. Contact:9849046331 [HA-10036]

Political- Software-Business man, 56, OC wants tall Business life Partner Lady, 6360474663, Widow Ok. [HA-46751]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, MS, 29, 5' 11", Sr Analyst, 115 K, H1, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, 27, 5' 10", IT Cloud Architect, 20 Cr, USA. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK, BE BITS, 28, 5' 10" SWE, 120 K Pounds, 6 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 31, 5'7", Accenture, 29 L P/A, 5 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి MBBS, 23, 5' 4", Doctor, Hyderabad, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE, MTech IIIT, 26, 5' 3", SWE, 25 L P/A. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 4", SWE, 200 K, 2 Crores, USA, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 28, 5' 2", Sr Consultant, 90,000 P/M, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి Australia, BE, MS, 28, 5' 8", Analyst, 90 K, 5 Crores.Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి CA, 27, 6' 2", Associate, 15 L P/A, 10 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 5' 11", PG Doctor, Rich, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce BE, MS, 33, 5' 10", SWE, H1, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 25, 5' 4", SWE, 50 Crores, Hyd, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 5", Business Analyst, 95 K, 25 Cr, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, 28, 5' 3", Doctor, Rich, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి DivorceMS, 31, 5' 7", Manager, 200 K, 5 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 98480118

LETTER

2nd Marriage / Sunni Muslim/39/5'8"/ Andhra (Vijayawada) 93K P/M, Working in Hyd-No Children Looking for Marriage Proposal Send Bio-Data & Photo to marriage_heaven@hotmail.com [H-792953]


★★

BC/65+Y/Rtd.Govt.పెన్షనర్/Pm.50వేలు, వెల్ సెటిల్డ్ వారికి, కులప్రసక్తిలేని 50Y పైబడిన సాంప్రదాయ లైఫ్ పార్టనర్ (వధువు) కావలెను. కాంటాక్ట్ : 8886339797 [S-1182412]

క్షత్రియ రాజులు, గవర్నమెంట్ ఉద్యోగం, సొంత ఇళ్ళు, 48 సం॥, 2వ పెళ్ళి వెల్ సెటిల్డ్ వరునకు కులప్రశక్తి లేని వధువు కావలెను. డైరెక్ట్ సంప్ర॥ 9573428169. [B-786713]

2nd మ్యారేజి, అగ్రకులము, 64Y, కోల్ బిజినెస్ గల వరునకు ఏ బాదర బందీ లేని ఆరోగ్యము, ఆర్థిక స్తోమత గల వధువు కావలెను. స్వయంగా సంప్రదించండి. VJA. 95055 78732. [B-1197884]

వరుడు కావలెను



వడ్డెర/MA/Govt.గ్రూప్-I ఆఫీసర్/ ICDS / 70,000/-PM / 5'4" ఎత్తు /25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph : 9966760501 [HA-10033]

రెండోపెళ్లి/కుల పట్టింపు లేదు/54y/ 5'3"/ Govt/1LPm/2 కోట్లు & 45y/5'3"Govt/80 వేలు/ఒక కోటి & 36y/5'4"/50వేలు/70 లక్షలు/"మా సేవ". PH/WA: 9346333580 [HA-13162]

గౌడ/50 లక్షల ఆస్తి/M.Sc/Govt. Jr. Asst/ఫారెస్ట్ Dept/40,000/-PM/5'5" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-10033]

కాపు, నాయుడు, బలిజ/24y/5'3"/17 లక్షలు & 28y/5'2"/ 28 లక్షలు/రెండవ పెళ్లి/ 33y/5'4"/75 లక్షలు & 44y/5'1"/Govt/50 లక్షలు/"మా సేవ". PH/WA: 9346333580 [HA-13162]

SC హిందు మాల/B.Tech/Govt.సబ్ ఇంజినీర్ / ఎలక్ట్రికల్ Dept/65,000/-PM/ 5'5" ఎత్తు / 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. 9618007652 [HA-10033]

రజక/ M.SC / C.Govt. స్టెనోగ్రాఫర్/ రైల్వేస్ / 46,000/-PM / 5'5" ఎత్తు /25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [HA-10033]

క్రిస్టియన్ మాల/B.Tech/IIT/C.Govt. సైంటిస్ట్/DRDO/60,000/PM/5'6"ఎత్తు /26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [HA-10033]

మాల/22y/5'2"/15 లక్షలు & 26y/5'1"/ 25 లక్షలు/మాదిగ/ 26y/5'3"/33 లక్షలు & 32y / 5'4" /Govt /45 లక్షలు/ "మా సేవ". PH/WA: 9346333580 [HA-13162]

చౌదరి/ విడో/60Y/ తెల్లనిచాయ/పెన్షనర్/ సొంతఇల్లు గల పిల్లలులేని ఒంటరి వధువుకు మంచి వరుడు కావలెను. Ph: 9177883844 [H-793252]

కమ్మనాయుడు/ విడో/58/ తక్కువ చదువు/ సొంత వ్యాపారం/ రెండు చిన్న ఇళ్ళు/ మంచి మనస్సుగల ఒంటరి వధువుకు మంచి వ్యక్తిత్వం గల వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 8297484478 [H-793252]

OC/50y/విడో/ సెంట్రల్ గవర్నమెంట్ జాబ్/Own Cement Factory/18 acr Lands/ 18 Lac income/ కోట్ల ప్రాపర్టీ గల వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 7416718458 [H-793252]

రెడ్డి/విడో/ 59y/ డిగ్రీ/ ప్రభుత్వ రిటైర్డ్/ 3 ఇళ్ళుగల ఒంటరి వధువుకు స్నేహ స్వభావం గల వరుడు కావలెను Ph: 9154778755 [H-793252]

యాదవ/విడో/ 51y/ సొంత ఇల్లు/ 5 ఎకరాల పొలం/ సొంత బిజినెస్ గల వధువుకి కుల, ఆస్తి పట్టింపు లేని వరుడు కావలెను. Ph: 9121433952 [H-793252]

BC/ 39/ 5'3"/ డిగ్రీ/ బిజినెస్/ సొంత ఫ్యాక్టరీ కలిగి 5L PM, బాగా స్థిరపడిన బాదరబందీలేని ఏకైక విడో వధువుకు వరుడు కావలెను. Ph: 9573943211, 9346929647 [HA-10036]

రెడ్డి/2nd మ్యారేజ్/ కుల, ఆస్తి ప్రసక్తిలేదు/A:30 / డిగ్రీ గల అందమైన వధువుకు మంచి వరుడు కావలెను. (ఇల్లరికం Ok). సంప్ర: 9100717575 [HA-10036]

SC మాదిగ/ఏకైక కుమార్తె/B.Tech/ C. Govt. బ్యాంక్ క్లర్క్/SBI/ 40,000/-pm/ 5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 7032058965 [HA-13160]

వడ్డెర/B.Tech/ గ్రూప్-2 ఆఫీసర్/Sr. అకౌంటెంట్/60,000/-pm/ 5'3" ఎత్తు/ 27 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618579861 [HA-13160]

క్రిస్టియన్ మాల/M.Sc/ Govt. Asst. మేనేజర్/SBI/ 5'4" ఎత్తు/ 34 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 8790016395 [HA-13160]

క్రిస్టియన్ మాల/ఏకైక కుమార్తె/ 25/5'4"/B.Tech/ Govt. A.E/ ఇరిగేషన్ Dept./ 50,000/- pm/ అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6309258463 [HA-13160]

రెడ్డి/విడో/45 సం॥/5'6"/ హైదరాబాద్/ సొంత బిజినెస్/ కోట్ల ఆస్తి గల అందమైన పిల్లలు లేని ఒంటరి వధువుకి వరుడు కావలెను. వాట్సప్: 9030129988 [HA-13160]

కమ్మ /40Yr/ కులపట్టింపులేదు/ఫెయిర్/Govt ఎంప్లాయ్ 1Lac (PM), వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ. సొంత బిజినెస్ & 4 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం Ok) సంప్ర: 9492081545 [H-792692]

2వ పెళ్లి /36Yr/Govt ఎంప్లాయ్/ 2,50,000/- (PM) కుల ప్రసక్తి లేదు బాగా స్థిరపడిన అందమైన వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా OK), సంప్ర: 9502046384 [H-792692]

No Caste Bar/ 1వ, 2వ, 1 కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు. వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం Ok. త్వరగా చేసుకునే వారికోసం మాత్రమే, Ph:W: 7794960803 [H-776389]

రెడ్డి/విడో/38 సం॥/5'3" ఎత్తు/ సొంత ఇల్లు, 20 ఎకరాలు పొలం స్థిరాస్తి కలిగిన, పిల్లలులేని ఒంటరి వధువుకు వరుడు కావలెను. ఆస్తి, కులం పట్టింపులేదు. వాట్సప్: 9441145961 [H-776389]

రెండవ పెళ్ళి/విడో/55y/ Fair/ ఆంధ్ర/Hyd లో Own House (Rents), Lands/ Well Settled పిల్లలులేని ఏ బాదరబందీలేని ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 8519803423 [H-787475]

కుల పట్టింపులేదు/డైవర్సీ/41y/ Govt. Job/ Economics & Statistic Dept/ 1L pm/ Own House/ 30 ఎ॥ తోటలు/ కోట్ల ప్రాపర్టీ గల ఆర్థికంగా స్థిరపడిన వధువుకు వరుడు కావలెను. Ph: 8125551246 [H-787475]

చౌదరి/విడో/48y/ C. Govt. Job/ VRS/ 50,000/- pm/ Hyd లో Own హౌస్, ఆంధ్రాలో తోటలు & Business/ 3 L pm/ కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు FC/BC వరుడు కావలెను. (ఇల్లరికం/ పిల్లలున్నా Ok). Ph: 9032603925 [H-787475]

2వ పెళ్ళి. కులపట్టింపులేదు/35 yrs/M.Sc, B.Ed/ Govt టీచర్/ 1Lac (PM), పిల్లలు లేని తెల్లని అందమైన వెల్‌సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను+ పిల్లలు ఉన్న Ok సంప్ర: 7396213324 [H-792953]

బ్రాహ్మణ/30/5'2"/B.Com. & 34/5'2"/ ఇంటర్. *35/5'3"/B.Tech *36/5'4"/ఇంటర్. *38/ 5'4"/ డిగ్రీ వధువులకు జాబ్/బిజినెస్/ పురోహితం వరులు కావలెను. వాట్సాప్: 7893005879 [HA-13161]

ఆర్యవైశ్య / పద్మశాలి / రెడ్డి 25 సం॥ / 5.4' సొంత ఇల్లు, డిగ్రీ, కిరాణాషాపు, టీచర్స్ 30 లక్షల ఆస్తి, అలాగే 2వ పెళ్ళికి తగిన వరుడు ఇల్లరికం కావలెను. Ph: 8121112471. [A-236]

వెలమ కులపట్టింపులేదు. 45, R & B Dept /సివిల్ ఇంజనీర్ / విడో పిల్లలు లేరు 17ఎకరాల భూమి గల వధువుకి వరుడు కావలెను. 9177869039 [G-6095]

Wanted Bride Grome for P.G. Medico/ 27 Years/ 5'.4", Fair/ ONLY Daughter of A Special Chief Secretary. Preferably decent family Dalith / Tamil / Telugu Civil Servant/ P.G. Doctor or well Established Industrialist/ Business Man with IIT/IIM Background. 9701735718/9959225451. [T-361]

★★

SC మాల క్రిస్టియన్ వయస్సు 30 సం॥లు, H: 5'4", M.Tech. గవర్నమెంట్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ వధువుకి వరుడు Govt. ఎంప్లాయ్‌కాని సాఫ్ట్‌వేర్ కాని కావలెను. డైరెక్ట్ Ph : 77949 11019 [R-1155644]

కుల పట్టింపు లేదు/58Y/Widow/ ఆంధ్ర Gv.t/R.T.D/Own House/Rents/ పిల్లలు లేరు..ఎలాంటి బాదర బంధీలేని వధువుకు వరుడు కావలెను. సంప్ర: 83096 75570. [T-1736]

వేదికలు



సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే. శ్రీ బాలాజీ దుర్గ మ్యారేజ్ బ్యూరో. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. Ph: 9885144375 [A-787475]

వడ్డెర వధువు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి: 9381553423 [HA-13158]

శ్రీ. ఆర్యవైశ్య / 1st/2nd/లేటు వధూ / వరుల వివాహ సంబంధముల ఫాస్ట్ సెటిల్‌మెంట్‌కై వెంటనే ఫోటో, బయోడేటా పంపండి. సంప్ర : జి. సుప్రజా గుప్తా: "మా సేవ". PH/WA: 9493163996 [HA-13162]

1వ/2వ/లేట్/ పెన్షనర్స్ స్త్రీలకు మరియు పురుషులకు కులపట్టింపు లేని అన్నికులాల వారికి వ॥ 21-80 సం॥ పెళ్లి సంబంధాలు చూడబడును. సంప్ర: 7330860610 [H-792692]

2వ పెళ్ళి/ సంబంధాలు మాత్రమే అన్ని కులాలకు వయస్సుతో నిమిత్తం లేకుండా మంచిపేరు, సంప్రాదాయ పద్ధతి మరియు ఇల్లరికం సంబంధాలు కలవు సంప్ర: 9346631045 [H-792953]

BRAHMIN పెళ్ళి సంబంధాలకై సంప్ర॥ Verified Profilesతో నమ్మకమైన సంస్థ. *Shyam. Ph: 6281389448/ Blue Trend Matrimonial (P) Ltd. [H-13163]

KAPU పెళ్ళి సంబంధాలకై సంప్ర॥ Verified Profilesతో నమ్మకమైన సంస్థ. *Nikhil. Ph: 9000487865/ Blue Trend Matrimonial (P) Ltd. [H-13163]

KAMMA-Reddy-Padmashali పెళ్ళి సంబంధాలకై సంప్ర॥ Verified Profilesతో *Shyam. Ph: 6281389448/ Blue Trend Matrimonial (P) Ltd. [H-13163]

MADIGA-MALA పెళ్ళి సంబంధాలకై సంప్ర॥ Verified Profilesతో నమ్మకమైన సంస్థ. *Srinivas. Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [H-13163]

CHRISTIAN పెళ్ళి సంబంధాలకై సంప్ర॥ Verified Profilesతో నమ్మకమైన సంస్థ. *Srinivas. Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [H-13163]

SC మాల హిందువులకు మాత్రమే. B.Tech/ M.Tech /IAS / IPS / MBBS / MD /MCA/Abroad & Govt Job Holders సంప్ర: శ్రీలక్ష్మి మ్యారేజ్ బ్యూరో సాయిరాం. Ph: 8008988513, 9000919182 [H-792568]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/ Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాలకాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690309 [H-793251]

అబ్రాడ్ & ఇండియాలో ఉన్నవారికి డాక్టర్స్, సాఫ్ట్‌వేర్స్, బిజినెస్, గ్రూప్ 1,2 ఆఫీసర్లు వ్యక్తిగత శ్రద్ధతో తొందరగా పెళ్లి సంబంధాలు కుదర్చబడును. పూర్ణమ్యాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-424]

15 రో॥ అన్ని కులముల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల అతి పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriages.com, ✆ 94418 29644, 94920 33897, 94407 85888 W [B-934]

కమ్మ, కాపు, యాదవ, SC : USA, UK, మెడిసిన్, IIT, IIM, NRI, మ్యారేజెస్ వధూవరుల సంబంధాలకై అర్జెంట్‌గా సంప్ర॥ 92484 94810, 81065 01199. [M-244]

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజినీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-792692]

★★

మాల (క్రైస్తవ, హిందూ), M.Tech, M.S., MBA, MCA, M.B.B.S. చదువులతో డాక్టర్స్, సాఫ్ట్‌వేర్, బ్యాంక్ జాబ్స్ చేస్తున్న వధూవరుల కొరకు kalyanamala.org ✆ 94405 45049 [B-1197876]

కాపు, తెలగ, తూర్పు కాపు, బలిజ, నాయుడు వధువు / వరుల వివాహ పరిచయ వేదిక 22/01/23, ఉ॥ 9.00 గం॥లకు, నాయుడు గ్రాండ్ హోటల్ A/C, గోపాలపట్నం, వైజాగ్. ఫోన్: 92478 80567, 83309 83711 [V- 5595]

వైభవంగా శ్రీవారి ప్రణయ కలహోత్సవం



ప్రణయ కలహోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు



జస్టిస్ ఎన్వీ రమణ దంపతులకు శ్రీవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో ధర్మారెడ్డి

తిరుమల: తిరుమలలో శ్రీవారి ప్రణయ కలహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. శ్రీమలయప్ప స్వామివారు పల్లకి ఎక్కి మహాప్రదక్షిణ మార్గంలో పుష్కరిణి వద్దకు వచ్చారు. ఇంతలో అమ్మవార్లు చెరొక పల్లకిపై అప్రదక్షిణంగా స్వామివారికి ఎదురుగా వచ్చి నిలుచున్నారు. పురాణ పఠనం జరుగుతుండగా అమ్మవార్ల తరపున జియ్యంగార్లు పూలచెండ్లతో స్వామివారిని మూడుసార్లు తాడించారు. స్వామి వారు బెదిరినట్లుగా నటించి తానేమీ తప్పు చేయలేదని అమ్మవార్లను ప్రాధేయపడతారు. అనంతరం అమ్మవార్లు శాంతించి స్వామివారికి ఇరువైపులా చేరి కర్పూర హారతులు అందుకుని ఆలయానికి చేరుకున్నారు. ఆ తర్వాత ఆస్థానం నిర్వహించారు. ఈ ఉత్సవంలో శ్రీనమ్మాళ్వార్ రచించిన ఆళ్వార్ దివ్య ప్రబంధంలోని పాశురాలను నిందాస్తుతి శైలిలో అర్చకులు పారాయణం చేయడం ప్రత్యేకత.

శ్రీవారిని దర్శించుకున్న జస్టిస్ ఎన్వీ రమణ

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శ్రీవారిని భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ దంపతులు వైకుంఠ ద్వారంలో శనివారం దర్శించుకున్నారు. ముందుగా వీరికి ఈవో ఏవీ ధర్మారెడ్డి సాదర స్వాగతం పలికారు. అలాగే శ్రీవారిని కర్ణాటక మంత్రి ఆనంద్ సింగ్, మాజీ క్రికెటర్ వి.వి.ఎస్.లక్ష్మణ్, సినీ నటుడు బ్రహ్మానందం, మ్యూజిక్ డైరెక్టర్ డ్రమ్స్ శివమణి, ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సోమయాజులు, తెలంగాణ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి తదితరులు స్వామివారిని వైకుంఠ ద్వారంలో దర్శించుకున్నారు.

నిర్ణీత సమయంలో శ్రీవారి దర్శనం:

తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. నిర్ణీత సమయంలో కేటాయించిన టైమ్స్ స్లాట్ టికెట్లకు త్వరితగతిన దర్శనమవుతోంది. శుక్రవారం అర్ధరాత్రి వరకు 44,887 మంది స్వామి వారిని దర్శించుకోగా, 17,702 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామి వారికి కానుకల రూపంలో హుండీలో రూ.4.53 కోట్లు సమర్పించారు.

వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫాపై విస్తృత అవగాహన

- అర్హులందరూ పథకాలు అందుకోవాలనేది ప్రభుత్వ ఆశయం
- దరఖాస్తు చేసుకున్న పక్షం రోజుల్లో డిజిటల్ వివాహ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి
- దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చూడండి
- కలెక్టర్లకు సీఎస్ జవహర్‌రెడ్డి ఆదేశం



సాక్షి, అమరావతి : వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా పథకాలను అర్హులైన వారందరికీ సంతృప్తస్థాయిలో అమలుచేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని.. ఇందుకోసం ఈ పథకాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన పెంచాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కేఎస్ జవహర్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. వివాహాల సంఖ్యతో పోలిస్తే వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫాల రిజిస్ట్రేషన్ల సంఖ్య చాలా తక్కువగా ఉందని ఇటీవల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ తెలిపారు. ఏ పథకమైనా సంతృప్త స్థాయిలో అర్హులందరికీ వర్తింపచేయడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విధానమని స్పష్టంచేశారు. ఇందులో భాగంగానే వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీతోఫాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని కలెక్టర్లకు సీఎస్ సూచించారు.

నాడు అర్హులను ఎలా తగ్గించాలన్నదే ధ్యాస

నిజానికి.. గత ప్రభుత్వం ఏ పథకానికైనా అర్హులను ఎలా తగ్గించాలని ఆలోచిస్తే అందుకు భిన్నంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దరఖాస్తులు తక్కువగా ఎందుకు వచ్చాయని ఆలోచిస్తోంది. అంతేకాక.. వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీతోఫా పథకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి అర్హులందరూ రిజిస్ట్రేషన్ చేయించుకునేలా చర్యలను చేపడుతోంది. ఇక గత ఏడాది అక్టోబర్ 1 నుంచి వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీతోఫా అమల్లోకి వచ్చాయి. అప్పటి నుంచి ఈ నెల 4 వరకు వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫాకు 7,203 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఈ నేపథ్యంలో.. వివాహాల సంఖ్యతో పోలిస్తే ఈ రెండు పథకాలకు వచ్చిన దరఖాస్తుల సంఖ్య తక్కువగా ఉన్నందున ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు చర్యలను చేపట్టాల్సిందిగా కలెక్టర్లను ఆదేశించారు. ఈ రెండింటి కోసం గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకున్న వారికి పక్షం రోజుల్లోగా డిజిటల్ వివాహ ధ్రువీకరణ పత్రాలను జారీచేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. దరఖాస్తులు పెండింగ్ లేకుండా కూడా సకాలంలో ఆమోదించాలని కలెక్టర్లకు సూచించారు. పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్లు, గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శి వివాహ ధ్రువీకరణ పత్రాలను ఆమోదించాలన్నారు.

నియమ నిబంధనలివే..

బీసీ, ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు, మైనార్టీ వర్గాలు, భవన కార్మికుల కుటుంబాలకు వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా వర్తింపజేస్తున్న విషయం తెలిసిందే. వివాహమైన 60 రోజుల్లోపు దగ్గరలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో సంప్రదించి వివాహ ధ్రువీకరణ పత్రాన్ని దరఖాస్తు చేసుకుని పొందవచ్చును. వరుడు, వధువు తప్పనిసరిగా పదవ తరగతి ఉత్తీర్ణత అయి ఉండాలని, అలాగే వివాహ తేదీ నాటికి వధువు వయస్సు 18 ఏళ్లు, వరుడు వయస్సు 21 ఏళ్లు నిండి ఉండాలి. గ్రామాల్లో నెలకు రూ.పది వేలు, పట్టణ ప్రాంతాల్లో నెలకు రూ.12 వేలలోపు ఆదాయం గల వారు ఇందుకు అర్హులు.

విశాఖలో జీ-20 సదస్సుకు పకడ్బందీ ఏర్పాట్లు

- జీవీఎంసీ పరిధిలో 97 కిలోమీటర్ల మేర రోడ్లు ఆధునికీకరణ
- పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి



మాట్లాడుతున్న పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి

దొండపర్తి (విశాఖ దక్షిణ): విశాఖపట్నంలో మార్చి 28, 29 తేదీల్లో జరగనున్న జీ–20 వర్కింగ్ గ్రూప్ సదస్సును విజయవంతం చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి తెలిపారు. విశాఖలో శనివారం ఆమె అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం జిల్లాల కలెక్టర్లు సుమిత్ కుమార్, ఎ.మల్లికార్జున, మునిసిపల్ కమిషనర్ రాజాబాబు, పోలీస్ కమిషనర్ శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులతో జీ–20 సదస్సు ఏర్పాట్లపై సమీక్షించారు. శ్రీలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ జీ–20 సదస్సులో 45 దేశాలు పాల్గొంటున్నాయని వెల్లడించారు. 150 మంది వరకు విదేశీ ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. రాష్ట్రం నుంచి 50 మంది వరకు ఈ సదస్సులో పాల్గొంటారని వివరించారు. విశాఖ పర్యాటక అందాలను విదేశీ ప్రతినిధులకు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించడానికి డిజిటల్ బ్రోచర్ సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రాచీన బౌద్ధారామాలతోపాటు పర్యాటక ప్రాంతాలను మరింత సుందరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో 97 కిలోమీటర్ల మేర రోడ్ల ఆధునికీకరణ పనులు చేపడతామన్నారు. విదేశీ ప్రతినిధులకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని చెప్పారు. విశాఖ జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడుతూ జీ–20 సదస్సు నిర్వహణకు 8 జిల్లా కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కమిటీలు రాష్ట్ర స్థాయి కమిటీలకు అనుబంధంగా పనిచేస్తాయన్నారు.


ఆరోగ్య సేవల్లో అసమానతలు తొలగాలి

- గ్లోబల్ హెల్త్ సమ్మిట్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ గవర్నర్లు విశ్వభూషణ్ హరిచందన్, తమిళిసై

సాక్షి, అమరావతి/సాక్షి, విశాఖపట్నం: ఆరోగ్య సేవల విషయంలో ధనవంతులు, పేదల మధ్య.. పట్టణ, గ్రామీణ ప్రజల మధ్య కొనసాగుతున్న అసమానతలు తొలగిపోవాల్సిన అవసరముందని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. విశాఖపట్నంలో జరుగుతున్న 'గ్లోబల్ హెల్త్ సమ్మిట్–సీఈవో ఫోరమ్'లో శనివారం గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ విజయవాడ రాజ్‌భవన్ నుంచి వర్చువల్‌గా మాట్లాడారు. దేశ ప్రజల ఆరోగ్య సంరక్షణకు అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్(ఏపీపీఐ) అందిస్తున్న సేవలను గవర్నర్ అభినందించారు. దేశంలో శక్తివంతమైన ఫార్మాస్యూటికల్, బయోటెక్నాలజీ పరిశ్రమలతో పాటు కార్పొరేట్ ఆస్పత్రులున్నప్పటికీ.. పోషకాహార లోపం, తక్కువ జనన బరువు సమస్యలను ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఇవి అకాల మరణాలు, జీవితకాల అనారోగ్య సమస్యలకు దారితీస్తున్నాయన్నారు. వీటిని అధిగమించేందుకు కేంద్రం ఆయుష్మాన్ భారత్ ద్వారా పేదలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందిస్తోందన్నారు.

మాతాశిశు మరణాలు తగ్గాలి..

మహిళా సాధికారతకు ప్రధాని మోదీ అధిక ప్రాధాన్యమిస్తున్నారని తెలంగాణ గవర్నర్ తమిళిసై అన్నారు. ఏపీపీఐ సదస్సులో 'మహిళల ఆరోగ్యం, మహిళా సాధికారత' అనే అంశంపై ఆమె హైదరాబాద్ రాజ్‌భవన్ నుంచి వర్చువల్‌గా మాట్లాడారు. మాతా శిశుమరణాలు బాగా తగ్గాలని ఆకాంక్షించారు. కోవిడ్ సమయంలో వైద్యులు బాగా పనిచేశారని ప్రశంసించారు. కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సత్యవతి, ఏపీ గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా పాల్గొన్నారు.



వర్చువల్ విధానంలో ప్రసంగిస్తున్న గవర్నర్ హరిచందన్

‘తెలుగు జాతి రత్నం మాధవపెద్ది’



సురేష్‌కు అవార్డు బహూకరిస్తున్న బుద్ధప్రసాద్

తెనాలి: తెలుగు పద్యాన్ని హృద్యంగా ఆలపించి, తెలుగుతనాన్ని జీవితకాలం ఆచరించిన నేపథ్య గాయకుడు మాధవపెద్ది సత్యం తెలుగు జాతి రత్నమని శాసనసభ మాజీ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ శ్లాఘించారు. ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు మాధవపెద్ది సత్యం శతజయంతి వేడుకను శివ ఫౌండేషన్ (చెన్నై) ఆధ్వర్యంలో శనివారం రాత్రి గుంటూరు జిల్లా తెనాలిలో ఘనంగా నిర్వహించారు. మాధవపెద్ది సత్యం–ప్రభావతి దంపతుల అవార్డులను ప్రముఖ సినీ సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్, నేపథ్య గాయని ఎస్పీ శైలజకు ప్రదానం చేశారు. సభకు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు. ‘తానా’ మాజీ అధ్యక్షుడు డాక్టర్ తోటకూర ప్రసాద్, రామినేని ఫౌండేషన్ చైర్మన్ ధర్మప్రచారక్ రామినేని, కన్వీనర్ పాతూరి నాగభూషణం, గుంటూరు కళాదర్బార్ అధ్యక్షుడు పొత్తూరు రంగారావు, సినీనటి జయలలిత, రెయిన్‌బో ట్రస్ట్ వ్యవస్థాపకురాలు డాక్టర్ డి.జీవనలతకు శివ ఫౌండేషన్ 2023 అవార్డులను బహూకరించారు. ఇదే వేదికపై డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి, నృత్యగురువులు ఎండీ గిరి, రంగనాయకి, చిలువూరు సురేష్‌ను సత్కరించారు. మాధవపెద్ది సత్యం ఏకైక కుమారుడు, అంతర్జాతీయ నృత్య కళాకారుడు, శివ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మాధవపెద్ది మూర్తి స్వాగతం పలికారు.

19 లేదా 20న తెలంగాణకు ప్రధాని మోదీ రాక!

సాక్షి, హైదరాబాద్: ప్రధాని నరేంద్రమోదీ ఈ నెల 19న లేదా 20న రాష్ట్రానికి రానున్నట్టు తెలిసింది. పర్యటనలో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను మోదీ ప్రారంభించనున్నారు. సికింద్రాబాద్ స్టేషన్ నుంచి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ఆయన ప్రారంభిస్తారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి విజయవాడ మధ్య (కాజీపేట మీదుగా) ఈ ఎక్స్‌ప్రెస్‌ను నడుపుతారు. తర్వాత ఈ రైలును విశాఖపట్నం దాకా విస్తరించనున్నారు. గతంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సర్వీసులను మోదీ ప్రారంభించిన నేపథ్యంలో.. తెలుగురాష్ట్రాల మధ్య నడపనున్న ఈ రైలును కూడా ఆయనే ప్రారంభిస్తారని చెబుతున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో మోదీ ప్రసంగించే అవకాశాలున్నాయని పార్టీవర్గాల సమాచారం.

‘ప్లాస్టిక్’పై నిషేధం పక్కాగా అమలు

- ఐదు నెలల్లో 123 పట్టణాల్లో 39,242 చోట్ల తనిఖీలు
- 75 మైక్రాన్లకంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ వాడితే కేసులు
- 117.57 టన్నుల ప్లాస్టిక్ సీజ్
- విక్రేతలు, వాడకందారులపై రూ.1.80 కోట్ల జరిమానా
- బహిరంగంగా తగులబెట్టినందుకు రూ.6.53 లక్షల జరిమానా
- ఇకపై 120 మైక్రాన్లకంటే తక్కువ మందముంటే కఠిన చర్యలు



సాక్షి, అమరావతి: పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్‌పై రాష్ట్ర ప్రభుత్వం నిఘాను తీవ్రం చేసింది. నిషేధించిన ప్లాస్టిక్ సంచుల తయారీదారులు, స్టాకిస్టులు, వినియోగదారులపై చర్యలు చేపడుతోంది. 75 మైక్రాన్లు, అంతకంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ సంచులను గతేడాది జూలై నుంచి ప్రభుత్వం నిషేధించింది. దీనిపై తయారీదార్లు, స్టాకిస్టులకు ముందుగానే కాలుష్య నియంత్రణ మండలి, మున్సిపల్ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. తయారీదార్ల విజ్ఞప్తి మేరకు గత డిసెంబర్ 31 వరకు 75 మైక్రాన్ల మందం గల ప్లాస్టిక్ సంచుల వాడకానికి అనుమతించారు. అంతకంటే తక్కువ మందం గల ప్లాస్టిక్‌పై నిషేధాన్ని కొనసాగించారు. గతేడాది జూలై నుంచి నవంబర్ వరకు ఐదు నెలల్లో రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 964 బృందాలు 39,242 చోట్ల తనిఖీ చేశాయి. 75 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ సంచులను నిల్వ చేసిన వ్యాపారుల నుంచి 117.57 టన్నుల సరుకును సీజ్ చేశారు. స్టాకిస్టులు, వాడకందారుల నుంచి రూ.1.80 కోట్లు జరిమానాగా వసూలు చేశాయి. పర్యావరణానికి హానికలిగించే రీతిలో బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ చెత్తను తగులబెట్టిన వారి నుంచి అధికారులు రూ.6,53,643 జరిమానా వసూలు చేశారు.

ఇకపై 120 మైక్రాన్ల సంచులకే అనుమతి

గత ఏడాది డిసెంబర్ 31 నుంచి ప్లాస్టిక్ వాడకంపై కొత్త నిబంధనలను కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. తయారీ నుంచి వాడకం వరకు అన్ని స్థాయిల్లోనూ పునర్వినియోగానికి అనువైన 120 మైక్రాన్ల మందం గల ప్లాస్టిక్ సంచులకే అనుమతినిచ్చింది. అంతకంటే తక్కువ మందం ఉంటే తయారీ, అమ్మకంతో పాటు వాడకంపైనా భారీ జరిమానాలు విధించేందుకు కార్యాచరణ రూపొందించారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌లోని ప్లాస్టిక్ తయారీ సంస్థల నుంచి వచ్చే సరకు లెక్కలున్నాయి, యూపీ, బిహార్ నుంచి అనుమతి లేకుండా వస్తున్న దిగుమతులపై అధికారులు నిఘా పెట్టారు. వ్యాపారులు, నిల్వదారులు ఇకపై 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న సంచులను ఉంచుకుంటే భారీ జరిమానా విధించడంతో పాటు చట్టపరంగా కేసులు నమోదు చేస్తారు.

ఉత్తరాంధ్రపై ప్రభుత్వాల చిన్నచూపు

- అన్ని వనరులున్నా ఇంకా వెనుకబాటుతనమే
- ప్రత్యేక ప్యాకేజీపై కేంద్రం తీరని అన్యాయం
- ఉత్తరాంధ్ర చర్చా వేదికలో నేతలు, మేధావుల ధ్వజం



సంఘీభావం తెలుపుతున్న నాయకులు, మేధావులు

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణ): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్తరాంధ్రను చిన్నచూపు చూస్తున్నాయని పలువురు నేతలు ధ్వజమెత్తారు. రాష్ట్రాభివృద్ధి ఉత్తరాంధ్ర అభివృద్ధితో ముడిపడి ఉందని, అన్ని వనరులున్నా ఇంకా వెనుకబాటుతనం నుంచి బయట పడలేదన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీలు రంగంలోకి దిగాలని పిలుపునిచ్చారు. కేంద్రం విభజన హామీలు నెరవేర్చలేదని, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదని, రైల్వేజోన్‌పై తాత్సారం చేస్తోందని మండిపడ్డారు. విశాఖలో శనివారం ఉత్తరాంధ్ర చర్చా వేదిక ఆధ్వర్యంలో ‘ఉత్తరాంధ్ర ప్రజలు ఏం కోరుకుంటున్నారు..’ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో సారవంతమైన భూమి, వంద మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు, సముద్రం వంటి సహజ వనరులున్నా, వెనుకబడి ఉండడానికి సరైన ప్రణాళిక లేకపోవడమే కారణమన్నారు. ప్రాంతీయ బోర్డు ఏర్పాటు చేయాలని, వలసలు లేకుండా చూడాలని, అన్ని రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే వ్యవస్థ బాగుపడుతుందన్నారు. ఈ నేపథ్యంలో స్టీల్ ప్లాంట్‌పై మాట్లాడాలని కొందరు కార్మికులు డిమాండ్ చేయగా, అందుకు ఇది వేదిక కాదని.. ఎప్పుడు, ఎక్కడ మాట్లాడాలో అక్కడ మాట్లాడతానని చెప్పారు. జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధి కోసం మాట్లాడే వారు కరువయ్యారని చెప్పారు. ఉద్యోగాలు, చదువుల కోసం ఉత్తరాంధ్ర నుంచి ఇతర ప్రాంతాలకు వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చర్చావేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు తక్షణమే పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో వ్యవసాయానికి ప్రోత్సాహం లేదని, అందుకే జీడీపీ ఉత్తరాంధ్రలో తక్కువగా ఉందన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు ఏం కోరుకుంటున్నారో స్పష్టంగా చర్చించి, కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. ప్రొఫెసర్ కె.ఎస్.చలం మాట్లాడుతూ ఉత్తరాంధ్ర భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, వాటిని కాపాడుకోవాలన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడాలని ఈ నెల 30న నిర్వహించనున్న భారీ ఆందోళనకు అన్ని పార్టీలు సహకరించాలన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్తరాంధ్రకు వెన్నుపోటు పొడుస్తున్నాయని ఆరోపించారు. టీడీపీ నేత అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్‌ను అన్యాయంగా ప్రైవేట్‌పరం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, ఎమ్మెల్సీ రఘువర్మ, సీపీఐ నేత జేవీ సత్యనారాయణమూర్తి, చర్చా వేదిక కో కన్వీనర్ భీశెట్టి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

అది కోల్డ్ స్టోరేజీ లీడర్ల చర్చా వేదిక

- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మండిపాటు
- తటస్థుల ముసుగు వేసుకున్న టీడీపీ మద్దతుదారులు
- గత ఎన్నికల్లో టీడీపీకి మద్దతుగా ప్రచారం చేసిన కొణతాల
- అయ్యన్నకు లిక్కరు ఎక్కువై కంట చెమ్మ వస్తే అది భావోద్వేగమట!
- సీపీఐకి ‘చంద్రబాబు ఆఫ్ ఇండియా’గా పేరు మార్చుకోవాలి



సాక్షి, విశాఖపట్నం: దాదాపు మూడున్నర దశాబ్దాలుగా రాజకీయాల్లో పదవులు అనుభవించిన కొంత మంది కోల్డ్ స్టోరేజీ, డార్క్ రూం లీడర్లు కలిసి ఉత్తరాంధ్ర చర్చా వేదిక పేరిట టీడీపీ వాయిస్ వినిపించారని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మండిపడ్డారు. ఈ చర్చా వేదికలో ఉత్తరాంధ్ర ప్రాంతవాసుల కంటే ఇతర ప్రాంతాల వారే ఎక్కువగా ఉన్నారన్నారు. విశాఖ పరిపాలనా రాజధానికి మద్దతుగా తీర్మానం చేసి, మిగతా అంశాలన్నీ చర్చించాల్సింది పోయి, అవేమీ లేకుండా తెలుగుదేశం టార్గెట్ చేసిన విధంగానే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, సీఎం వైఎస్ జగన్‌పై విమర్శలు చేశారని చెప్పారు. శనివారం ఆయన సర్క్యూట్ హౌస్‌లో మీడియాతో మాట్లాడారు. తటస్థుల ముసుగులో టీడీపీ నాయకులే ఈ చర్చా వేదికలో ఉన్నారని, రాజకీయ విమర్శలు చేయడానికే ఉత్తరాంధ్ర చర్చ నిర్వహించారన్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీకి మద్దతుగా ప్రచారం చేసిన కొణతాల రామకృష్ణ ఈ చర్చా వేదికకు అధ్యక్షత వహించడమే ఇందుకు ఉదాహరణ అని చెప్పారు. సీపీఐ రామకృష్ణ ‘చంద్రబాబు ఆఫ్ ఇండియా’గా పేరు మార్చుకోవాలని ఎద్దేవా చేశారు. వీరితో సహజీవనం సాగిస్తున్న నాదెండ్ల మనోహర్, ఏపీలో తుడిచి పెట్టుకుపోయిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రరాజు రాజకీయ మేధావులా? అని ప్రశ్నించారు. తాగుబోతు అయ్యన్నపాత్రుడుకి వయసు మీద పడిన దశలో అరగంట మాట్లాడిన తర్వాత కంట నీరు వస్తే అది భావోద్వేగానికి గురైనట్టు కొన్ని పచ్చ చానళ్లు చూపించడం చూస్తుంటే నవ్వొస్తోందన్నారు.

మార్చి 31 తర్వాత విశాఖ నుంచే పరిపాలన

- మార్చి 31 తర్వాత ఎప్పుడైనా విశాఖ నుంచి పరిపాలన ప్రారంభమవుతుంది. ప్రభుత్వ భూములు దోచుకున్నది టీడీపీ నేతలే. గీతం యూనివర్సిటీ టీడీపీ నాయకులది కాదా? 45 వేల కోట్ల పెట్టుబడులతో ఐటీ సెజ్.. మెడికల్ కళాశాలలు ఎప్పుడైనా ఏర్పాటు చేశారా? బాక్సైట్ కోసం జీవో ఇచ్చింది ఎవరు? చింతపల్లిలో ప్రతిపక్షనేతగా వైఎస్ జగన్ ఆందోళనలో పాల్గొనడం మరిచిపోయారా? రూ.4 వేల కోట్లకు పైగా విలువచేసే ప్రభుత్వ భూములను కాపాడి, ప్రభుత్వానికి ఆదాయాన్ని చేకూర్చాం.
- ఈనెల 6న గ్లోబల్ హెల్త్ సదస్సు జరిగింది. మార్చి 28, 29న, ఏప్రిల్ 24న జీ-20 సదస్సులున్నాయి. జనవరి 20, 21న ఐటీ సదస్సు ఏర్పాటు చేయనున్నాం. ఏపీలో బీఆర్ఎస్, కేఏ పాల్ గురించి మాట్లాడడం అనవసరం. టీడీపీ, ఎల్లో మీడియా జీవో నం.1ను వక్రీకరిస్తున్నాయి. ప్రత్యేక హోదాపై మాట్లాడే హక్కు టీడీపీకి లేదు.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District NTR - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District NTR - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794.



క్యాలెండర్ ఆవిష్కరణ

చిలకలపూడి(మచిలీపట్నం): బధిరుల ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను కలెక్టర్ పి. రంజిత్‌బాషా శనివారం ఆవిష్కరించారు. సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



పరీక్ష కేంద్రాల పరిశీలన

కోనేరుసెంటర్: మచిలీపట్నంలో ఏపీపీఎస్సీ గ్రూప్–1 పరీక్షలు జరగనున్న కేంద్రాల్లోని ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పి.జాషువా శనివారం పరిశీలించారు. పలు సూచనలు చేశారు.



ముగిసిన ఆరుద్రోత్సవాలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నటరాజ స్వామి కల్యాణ ఆరుద్రోత్సవాలు ముగిశాయి. ఆలయ ఈవో భ్రమరాంబ పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

జాతీయ ఫెన్సింగ్‌కు నాగ ప్రియూష, మహిత ఎంపిక



విజయవాడ స్పోర్ట్స్: జాతీయ ఫెన్సింగ్ అండర్–14 బాలికల పోటీలకు ప్రాతినిథ్యం వహించే రాష్ట్ర జట్టులో ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన దనియాల నాగప్రియూష, కె.వి.ఎస్.మహిత ఎంపికయ్యారని కృష్ణా జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి నాగం సతీష్‌బాబు తెలిపారు. ఇటీవల నిర్వహించిన రాష్ట్ర జట్టు ఎంపిక పోటీల్లో గన్నవరానికి చెందిన నాగప్రియూష, నూజివీడుకు చెందిన మహిత అత్యుత్తమ క్రీడా నైపుణ్యం ప్రదర్శించారని చెప్పారు. ఈ నెల 10 నుంచి 13వ తేదీ వరకు కేరళలోని కొచ్చిలో జరిగే జాతీయ పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. రాష్ట్ర జట్టు మేనేజర్‌గా కోచ్ దనియాల నాగరాజు వ్యవహరిస్తారని చెప్పారు.

ఇన్‌స్పైర్‌లో ఎన్టీఆర్ జిల్లాకు తృతీయస్థానం

పటమట(విజయవాడతూర్పు): నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్ఐఎఫ్), డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీఎస్టీ) శనివారం విడుదల చేసిన ఇన్‌స్పైర్ మనాక్–2023లో ఎన్టీఆర్ జిల్లా తృతీయ స్థానంలో నిలిచిందని జిల్లా విద్యాశాఖాధికారి రేణుక తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3,448 అవార్డ్స్ ఎంపిక కాగా ఎన్టీఆర్ జిల్లా నుంచి 279 నామినేషన్స్ ఎంపికై మూడో స్థానంలో నిలిచిందన్నారు. ఎంపికైన ఒక్కో విద్యార్థి బ్యాంకు అకౌంట్‌లో రూ.10 వేలు జమ చేస్తారని తెలిపారు. నామినేషన్ చేసిన ప్రాజెక్టులను ఎంపిక చేసిన ఎన్ఐఎఫ్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎంపికైన ప్రాజెక్టుల ప్రదర్శన త్వరలో ఉంటుందని, దీనికి విద్యార్థులు, గైడ్ టీచర్స్ జాతీయ స్థాయికి తగిన క్వాలిటీతో, మంచి వర్కింగ్ మోడల్స్ సిద్ధం చేయాలని సూచించారు.

అథ్లెటిక్స్ క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోండి

విజయవాడ స్పోర్ట్స్: మూడవ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్, జూనియర్, ఐదవ రాష్ట్ర స్థాయి సీనియర్ పారా అథ్లెటిక్స్ స్త్రీ, పురుషుల పోటీలకు ప్రాతినిథ్యం వహించే ఉమ్మడి కృష్ణా జిల్లా క్రీడాకారులు వారి పేర్లను ముందస్తుగా నమోదు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ పారా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రామస్వామి, కృష్ణా జిల్లా అసోసియేషన్ కార్యదర్శి చల్లా జాకబ్ కోరారు. 100, 200, 400, 800, 1500, 5 వేల మీటర్ల రన్నింగ్, లాంగ్‌జంప్, హై జంప్, షార్ట్‌పుట్, డిస్కస్‌త్రో, జావెలిన్‌త్రో విభాగాల్లో విశాఖపట్నంలో ఈ నెల 11వ తేదీన ఈ పోటీలు జరుగుతాయన్నారు. పోటీల్లో పాల్గొనాలనే ఆసక్తి ఉన్న జిల్లా క్రీడాకారులు ఈ నెల 10వ తేదీ లోగా 93901 31777, 91821 38499 సెల్ నంబర్లను సంప్రదించి పేర్లు రిజిష్టర్ చేసుకోవాలన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల అనంతరం జాతీయ పోటీలకు ప్రాతినిథ్యం వహించే రాష్ట్ర జట్లకు క్రీడాకారులను ఎంపిక చేస్తామని వివరించారు.

జాతీయ రోలర్ స్కేటింగ్‌లో బంగారు పతకం



విజయవాడ స్పోర్ట్స్: జాతీయ క్రీడా వేదికపై విజయవాడ స్కేటర్ వరుణ్‌కృష్ణ మరోసారి మెరిశాడు. బెంగళూరులో ఇటీవల జరిగిన 60వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఇన్‌లైన్ డౌన్ హిల్ విభాగంలో రాష్ట్రానికి ప్రాతి నిథ్యం వహించి బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నాడు. 2019లో విశాఖపట్నంలో జరిగిన జాతీయ పోటీల్లో బంగారు, 2020లో చండీఘర్‌లో జరిగిన పోటీల్లో కాంస్యం, 2021లో చండీఘర్‌లో జరిగిన పోటీల్లో రజిత పతకాలను సాధించాడు. ఈ ఏడాది స్వర్ణ పతకం సాధించి జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేసిన వరుణ్‌కృష్ణను ఉమ్మడి కృష్ణాజిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డి.దుర్గాప్రసాద్, అధ్యక్షులు జె.దుర్గాప్రసాద్, కార్యదర్శి బి.శ్రీనివాసరెడ్డి అభినందించారు.







నడిచొచ్చిన సంప్రదాయం

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు విజయవాడ ఆంధ్రా లయోలా కళాశాల మైదానంలో నడిచొచ్చాయి. స్ఫూర్తి–2023 కల్చరల్ ఫెస్ట్ ముగింపు సందర్భంగా శనివారం కళాశాలలో ఎత్నిక్ డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో ర్యాంప్ వాకింగ్ చేసి అలరించారు. గుజరాతీ, పంజాబీ, మరాఠీ, తెలుగు సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ జరిగిన ఈ కార్యక్రమం ప్రధానాకర్షణగా నిలిచింది. ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు గోళ్ల నారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాల రెక్టర్ ఫాదర్ బాలశౌరి, కరెస్పాండెంట్ ఫాదర్ సహాయరాజ్, ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ అనిల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

–గుణదల(విజయవాడ తూర్పు)

కృష్ణా వీసీగా రామ్మోహనరావు



చిలకలపూడి(మచిలీపట్నం): కృష్ణా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ (ఎఫ్ఏసీ)గా కట్టా రామ్మోహనరావు నియమితులయ్యారు. ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్–1 గా ప్రస్తుతం ఆయన తాడేపల్లి కార్యాలయంలో పనిచేస్తున్నారు. ఇప్పటివరకు వైస్ చాన్సలర్‌గా ఉన్న కేబీ చంద్రశేఖర్ పదవీ కాలం ముగియడంతో రామ్మోహనరావుకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆయన సోమవారం వైస్ చాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.

కేబీ చంద్రశేఖర్‌కు వీడ్కోలు

కృష్ణా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్‌గా పనిచేస్తున్న కేబీ చంద్రశేఖర్‌కు యూనివర్సిటీ ప్రాంగణంలో వీడ్కోలు సభను శనివారం నిర్వహించారు. 2020 జనవరి 8వ తేదీన వైస్ చాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన మూడేళ్ల పదవీకాలం ముగియడంతో ప్రొఫెసర్లు, యూనివర్సిటీ సిబ్బంది సత్కరించారు.



కేబీ చంద్రశేఖర్ దంపతులను సన్మానిస్తున్న యూనివర్సిటీ సిబ్బంది

అసాంఘికాలకు స్పాట్

- స్పా, సెలూన్ల ముసుగులో అసాంఘిక కార్యకలాపాలు
- ఇప్పటికే స్పాలు సీజ్, నిర్వాహకుల అరెస్ట్
- స్పాలపై పోలీసుల నిరంతర నిఘా
- స్టింగ్ ఆపరేషన్ ద్వారా గుట్టు రట్టు
- పంచనామా చేసి..పకడ్బందీగా కేసుల నమోదు



సాక్షి ప్రతినిధి, విజయవాడ: విజయవాడ నగరంలో భూతల స్వర్గాన్ని తలపించేలా స్పా, సెలూన్లు, వెల్‌నెస్ సెంటర్లు, బ్యూటీ పార్లర్లు నిర్వహిస్తున్నారు. బయటకు వేరే కలరింగ్ ఉన్నా లోపల మాత్రం పాడు పనులను ప్రోత్సహిస్తున్నారు. మసాజ్ సెంటర్ల ముసుగులో హైటెక్ వ్యభిచార దందా కొనసాగుతోంది. వీటి మాయలో పడి ఎంతో మంది జేబులకు చిల్లులు పడుతుండగా ఆరోగ్యాలు కూడా దెబ్బతింటున్నాయి. వీటి నియంత్రణకు పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టి.కె. రాణా నేతృత్వంలో స్టింగ్ ఆపరేషన్ నిర్వహించి విటులను అరెస్ట్‌చేసి కొందరికి ఈ మురికికూపం నుంచి విముక్తి కల్పించారు. మొదటి దశలో నగరంలో గుర్తించిన 190 స్పాలపై 18 ప్రత్యేక పోలీస్ బృందాలతో దాడులు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న స్పాలను సీజ్ చేసి నిర్వాకులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. ఇందులో కొంతమంది విటులను అదుపులోకి తీసుకొని 28 మంది యువతులకు మురికికూపం నుంచి విముక్తి కల్పించారు. వారిని వారి సొంత గ్రామాలకు పంపారు.

అనధికారికంగా నిర్వహణ..

గతంలో చేసిన తనిఖీల్లో చాలా వాటికి ఎలాంటి అనుమతులు లేకుండానే అనధికారికంగా నిర్వహిస్తున్నారు. స్పా, మసాజ్‌ల పేరుతో దోపిడీ చేస్తున్నట్లు గుర్తించారు. ఏకంగా కొన్ని స్పాలలో అసాంఘిక, అశ్లీల కార్యకలాపాలు జరుగుతున్నట్లు, అందుకు తగిన ఆధారాలు సైతం లభించడంతో పోలీసులు అటువంటి వాటిపై ఉక్కు పాదం మోపారు. రెండో దశలో పోలీసు నిఘా ఉన్నప్పటికీ గుట్టుచప్పుడు కాకుండా ఓ హైటెక్ స్పా కార్యకలాపాలు యథేచ్ఛగా సాగిస్తున్నారు. దీనిపై పోలీసులు పక్కా స్కెచ్‌తో బందరురోడ్డులో స్టింగ్ ఆపరేషన్ చేసి అక్కడ క్రాస్ మసాజ్ జరుగుతున్నట్లు నిర్ధారించుకొన్నాక, రెవెన్యూ, లోకల్ పోలీసులు, మహిళా సంరక్షణ కార్యదర్శులతో కలిసి దాడి చేసి స్పాను సీజ్ చేశారు. స్పా నిర్వాహకుడిని అరెస్ట్ చేసి, అక్కడ పట్టుబడిన యువతులను హోంకు తరలించారు. సెక్షన్ 18 కింద స్పాను ఖాళీ చేయించేలా అధికారులు హౌస్ ఓనర్‌కు నోటీసులు జారీ చేశారు. ఇవే కాకుండా గతంలో నగరంలో స్పాలకు వెళ్లిన అమాయకుల ఫొటోలను తీసి, బెదిరించి డబ్బులు గుంజుతున్న ముఠాలను గుర్తించి పోలీసులు అరెస్టు చేశారు.

పాత భవనం..లోపల భూతల స్వర్గం..

పైకి చూసేందుకు మూడు అంతస్తుల పాత భవనం అయినా లోపల మాత్రం భూతల స్వర్గాన్ని తలదన్నేలా వసతులున్నాయి. అధునాతన బాత్ సౌక్యరం కలిగి ఉంది. హైటెక్ సెక్యూరిటీ కార్డు సిస్టం ద్వారానే లోనికి ప్రవేశించేలా ఏర్పాట్లు చేశారు. మొదట స్పాలోకి వెళ్లగానే అందులో జరిగే కార్యకలాపాలు చూసుకొనేందుకు వీలుగా కస్టమర్లతో మాట్లాడేందుకు మేనేజరు, రిసెప్షనిస్ట్ ఉంటారు. వారు కస్టమర్‌కు వారి వద్ద ఉన్న వివిధ రకాల సర్వీసులను వివరిస్తారు. ఈ విధంగా కస్టమర్ తనకు కావాల్సిన సర్వీస్‌ను ఎంపిక చేసుకున్న తరువాత, వారు ఎంపిక చేసుకున్న సర్వీసుకు అనుగుణంగా రూమ్‌లకు రూ.3,700 నుంచి రూ.13,000 వరకు వసూలు చేస్తున్నారు. కస్టమర్‌కు కావాల్సిన సర్వీస్‌ను ఎంపిక చేసుకున్న తరువాత మేనేజర్ అక్కడ తన వద్ద ఉన్న ఉద్యోగిని, కస్టమర్‌తో రూమ్ లోపలికి పంపిస్తారు. రూమ్ లోపల కస్టమర్‌కు కావాల్సిన సర్వీస్ చేసే సమయంలో కస్టమర్లను మాటల్లో దించి తన హావభావాలు, డ్రెస్ కోడ్‌తో రెచ్చగొట్టేలా చేస్తారు. స్పా ఉద్యోగి కస్టమర్‌కు వివిధ రకాలైన లైంగిక సర్వీస్‌లను చెప్పి, వాటి ఖర్చుల కనుగుణంగా అదనంగా రూ. నాలుగు వేల నుంచి రూ. 30 వేల వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయాలన్నీ పోలీసు స్టింగ్ ఆపరేషన్‌లో వెలుగు చూసినట్లు సమాచారం.

కఠిన చర్యలు తీసుకొంటాం



నగరంలో స్పాలకు ఎలాంటి అనుమతులు లేవు. గత ఏడాది అక్టోబర్ నుంచి స్పాలపై నిఘా పెట్టి దాడులు చేయించాం. అందులో 15 స్పాలలో అసాంఘిక, అశ్లీల కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించి కేసులు నమోదు చేశాం. కొంత మంది అనుమతులు తీసుకొన్నామని చెబుతున్నా వాటిని అతిక్రమించి చేయకూడని పనులు చేస్తున్నారు. అటువంటి వాటిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకొంటాం. నిబంధనల విరుద్ధంగా కార్యకలాపాలు చేస్తున్న స్పాలపై దాడులు చేసి సీజ్ చేసి నిర్వాహకులను అరెస్టు చేశాం.

– టి.కె. రాణా, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్

కబడ్డీ పోటీల్లో కృష్ణా జట్ల విజయకేతనం



బాలికల జట్టుకు బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

దర్శి: మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో బాలికలు, బాలుర విభాగంలో కృష్ణా జిల్లా జట్లు ప్రథమ స్థానం సాధించి ఒక్కొక్క జట్టు రూ.75 వేల నగదు బహుమతి గెలుచుకున్నాయి. రెండో స్థానంలో ప్రకాశం జిల్లా బాలురు, బాలికల జట్లు విజయం సాధించి ఒక్కో జట్టు రూ.60 వేలు నగదు బహుమతి గెలుచుకున్నాయి. మూడో స్థానంలో బాలికల విభాగంలో విశాఖ జిల్లా జట్టు ప్రతిభ కనపరిచి రూ.40 వేలు, బాలుర విభాగంలో తూర్పు గోదావరి జిల్లా జట్టు రూ.40 వేలు నగదు బహుమతి గెలుపొందాయి. నాలుగో స్థానంలో బాలికల విభాగంలో విజయనగరం జట్టు రూ.30 వేలు, బాలుర విభాగంలో గుంటూరు జిల్లా జట్టు రూ.30 వేల నగదు బహుమతి గెలుపొందాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. అంతకు ముందు శనివారం జరిగిన ఫైనల్ పోటీలు ఉత్కంఠగా కొనసాగాయి. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం బాషా, మాజీ సర్పంచ్ చంద్రగిరి గురవారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, కేసరి శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు వీసీరెడ్డి, మోహన్‌రెడ్డి తదితరుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. బాలికల విభాగంలో ప్రథమ బహుమతిని దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తమ ట్రస్ట్ ద్వారా అందజేశారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

జేసీ శ్రీవాస్ నుపూర్ అజయ్ కుమార్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): వార్డు సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నుపూర్ అజయ్ కుమార్ అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందేలా చూడాలన్నారు. విజయవాడలోని గిరిపురం, బాడవపేట సచివాలయాలను, ఇందిరాగాంధీ స్టేడియం వద్ద ఉన్న 91, 92 సచివాలయాలను శనివారం జేసీ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడారు. వార్డు సచివాలయాల పరిధిలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సంబంధిత అధికారుల దృష్టిలో పెట్టి ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. సచివాలయ పరిధిలోని గృహ నిర్మాణ పథకం, ఓటీఎస్, పెన్షన్ల పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్ ప్రతి రోజూ తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజలతో సిబ్బంది స్నేహపూర్వకంగా మెలగాలన్నారు.



వార్డు సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న జేసీ శ్రీవాస్ నుపూర్ అజయ్ కుమార్

గతంలో కంటే ధాన్యానికి అధిక ధర

సివిల్ సప్లయిస్ డీఎం శ్రీధర్

అవనిగడ్డ: రైతులపై సంచులు, కూలి, రవాణా చార్జీల భారం లేకుండా గతంలో కంటే ఎక్కువ ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ ఎ. శ్రీధర్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వద్ద శనివారం ధాన్యం కొనుగోళ్లపై నాలుగు శాఖల అధికారులు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన నూతన విధానం వల్ల గతంలో కంటే ఎక్కువ ధరకే ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని, దీనిపై రైతులు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఒకటి రెండు చోట్ల కలిగే ఇబ్బందులను కొంతమంది భూతద్దంలో చూపించి ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. ఇలాంటి 12 మంది మిల్లర్లపై విచారణ జరుగుతోందని, వారి తప్పు ఉంటే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

27 వేల మంది రైతుల నుంచి ధాన్యం సేకరణ

జిల్లాలో 27 వేల మంది రైతుల నుంచి ధాన్యం సేకరించగా, 16వేల మందికి చెల్లింపులు జరిగాయని, మిగిలిన వారికి త్వరలోనే చెల్లింపులు చేస్తామని శ్రీధర్ చెప్పారు. ధాన్యం సేకరణకు సంబంధించి రూ.7.75 కోట్లు హమాలీ కమీషన్ చార్జీలు ఈరోజే విడుదల అయ్యాయని శ్రీధర్ తెలిపారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు..

ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. ఎక్కడైనా ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే తనకు తెలియజేస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్‌బీకేల వద్ద బిల్లింగ్ అయ్యాక రైతులు మిల్లర్ల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని, వారి ఖాతాల్లో డబ్బులు పడతాయని ఎమ్మెల్యే సింహాద్రి తెలిపారు. డీఎస్ఓ వి. పార్వతి, డీసీఓ ఫణికుమార్, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త కడవకొల్లు నరసింహారావు, తహసీల్దార్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సింహాద్రి, చిత్రంలో శ్రీధర్

రక్త పింజర్లను పట్టుకున్న అటవీ అధికారులు

గూడూరు: గూడూరులో శుక్రవారం కలకలం రేపిన కొండచిలువ ఘటనపై అటవీ శాఖ అధికారులు స్పందించారు. గ్రామంలోని పాడుబడిన బావిలో రెండు పెద్ద పెద్ద కొండచిలువలను గుర్తించిన స్థానికుడు ఊసా చిన్న స్వామి అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చాడు. దీంతో శనివారం గ్రామానికి వచ్చిన అటవీశాఖ డెప్యూటీ రేంజ్ అధికారి లెనిన్‌బాబు ఆధ్వర్యంలో సిబ్బంది వాటిని చాకచక్యంగా పట్టుకున్నారు. పట్టుబడిన రెండింటిని చాలా ప్రమాదకరమైన రక్త పింజర్లుగా లెనిన్‌బాబు తెలిపారు. సాధారణంగా ఇవి జనావాసాల సమీపంలో ఉండవని, అడవులు, కొండల్లో ఉంటాయన్నారు. రక్త పింజర్లు నోటితో గాలి ఊదినా విష ప్రభావం ఉంటుందన్నారు. గూడూరు సమీపంలోకి ఎలా వచ్చాయో అర్థం కావడం లేదన్నారు. పట్టుకున్న రక్త పింజర్లను కొండపల్లి సమీపంలోని రిజర్వు ఫారెస్టులో వదిలిపెట్టినట్లు ఆయన వెల్లడించారు. దీంతో రాత్రంతా భయాందోళనల మధ్య గడిపిన స్థానిక ప్రజలు హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నారు.


రక్త పింజర్లను పట్టుకుంటున్న అటవీ సిబ్బంది

అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి


సంఘటన స్థలంలో పరిశీలిస్తున్న పోలీసులు

నందిగామ: పట్టణంలోని సిద్ధార్థ నగర్ (పాత ఎస్సీ కాలనీ)లోని ఓ ఇంట్లో జరిగిన అగ్ని ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందింది.ఈ ఘనటకు సంబంధించి పోలీసులు అందించిన వివరాల మేరకు స్థానిక పాత ఎస్సీ కాలనీకు చెందిన ఆదాము ఇంటి వద్ద రేకుల షెడ్ ఏర్పాటుచేసి తల్లి మెరుగుల శాంతమ్మ (76)ను అందులో ఉంచారు. రోజూ మాదిరిగానే శుక్రవారం రాత్రి కూడా ఆమెకు భోజనం పెట్టారు. అనంతరం శాంతమ్మ తన షెడ్‌లోకి వెళ్లి పడుకుంది. అయితే శనివారం తెల్లవారు జామున షెడ్ నుంచి మంటలు వస్తుండటంతో గుర్తించిన ఆదాము కుటుంబసభ్యులతోపాటు చుట్టు పక్కల వారు మంటలను అదుపు చేసినప్పటికీ, అప్పటికే శాంతమ్మ శరీరం పూర్తిగా కాలిపోయి మృతిచెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

మొదటి అంతస్తు నుంచి జారిపడిన వ్యక్తి మృతి

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): పెయింటింగ్ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు మొదటి అంతస్తు నుంచి జారిపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందిన ఘటనపై ఎస్ఎన్‌పురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సింగ్‌నగర్ డాబాకొట్టు సెంటర్‌కు వద్ద నివాసముంటున్న పేరిరెడ్డి(59) పెయింటింగ్ పనులు చేస్తుంటాడు. ఈ నెల 2వ తేదీ ఉదయం 8 గంటలకు శ్రీనగర్ కాలనీలోని ఒక భవనం మొదటి అంతస్తులో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడిపోయాడు. తీవ్ర గాయాలు కావటంతో స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు ఎస్ఎన్‌పురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పొట్టకూటికి వచ్చి.. ఊబిలో చిక్కి...

చేపల వేటకు వెళ్లి ఇద్దరు మత్స్యకారులు మృతి

కృత్తివెన్ను: పొట్టకూటి కోసం ఊరుకాని ఊరు వెళ్లారు. చెరువు ఊబిలో చిక్కి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి మండలం బూరుగుపూడిలో శనివారం ఉదయం చోటుచేసుకున్న ఘటనలో కృష్ణాజిల్లాకు చెందిన ఇద్దరు మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం.. బూరుగుపూడి గ్రామంలోని దుశ్లామ్ చెరువులో చేపలు పట్టేందుకు కృత్తివెన్ను మండలం నిడమర్రు పంచాయతీ ఒర్లగొందితిప్పకు చెందిన 30 మంది మత్స్యకారులు శుక్రవారం రాత్రి వెళ్లారు. శనివారం ఉదయం బూరుగుపూడిలో వీరు చేపలు పట్టేందుకు వలతో సిద్ధమై చెరువులోకి దిగారు. వారిలో తిప్పగ్రామం (ఒర్లగొంది)కి చెందిన తిరుమారి సత్యనారాయణ (45), బస్వాని సత్యనారాయణ (52) బురదలో కూరుకుపోయారు. వెంటనే సహచరులు కిర్లంపూడి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై బి.తిరుపతిరావు తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని చెరువు అడుగున బురదలో కూరుకుపోయిన ఇరువురి మృతదేహాలను వెలికితీశారు. సంఘటనా స్థలాన్ని జగ్గంపేట సీఐ బి.సూర్యఅప్పారావు పరిశీలించారు. మృతదేహాలను ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

భవనంపై నుంచి జారి పడి సెంట్రింగ్ కార్మికుని మృతి

పెనమలూరు: తాడిగడపలో శనివారం జరిగిన ప్రమాదంలో భవన నిర్మాణ కార్మికుడు ఒకరు మృతి చెందాడు. పెనమలూరు సీఐ ఆర్.గోవిందరాజు తెలిపిన వివరాల ప్రకారం తణుకుకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు చనపర్తి వెంకటరమణ (48) గత పది సంవత్సరాలుగా నిడమానూరు రామాలయం వీధిలో ఉంటున్నాడు. అతనికి భార్య కళావతి, కుమార్తె ఉన్నారు. వెంకటరమణ శనివారం తాడిగడప గంగానమ్మ గుడి వద్ద భవన నిర్మాణ పనులకు వెళ్లాడు. అక్కడ సెంట్రింగ్ పెడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు భవనం పై నుంచి కిందపడ్డాడు. ఈ ఘటనలో అతనికి కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. అతనిని అత్యవసర వైద్య చికిత్సకు విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

13 నుంచి ఉమ్మడి కృష్ణా జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

కె.తాడేపల్లి (విజయవాడ రూరల్): సంక్రాంతి పండుగ సందర్భంగా ఈవీఈ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో కొత్తూరు తాడేపల్లి గ్రామంలో ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కమిటీ చైర్మన్ ఈదా వేదాద్రి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో గ్రామీణ ప్రాంతాలకు చెందిన అవుట్ డోర్ షటిల్ క్రీడాకారులు మాత్రమే ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్తలను సత్కరించనున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు జూనియర్స్‌కు, 8 నుంచి 12 గంటల వరకు సీనియర్స్‌కు పోటీలు జరుగుతాయన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు 12వ తేదీ రాత్రి 7గంటల లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, అనంతరం డ్రా తీస్తామన్నారు. వివరాలకు 94915 96677 మొబైల్ నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

సవరణ
07-01-2023 తేదీన సాక్షి, ఈనాడు దినపత్రికలలో ప్రచురించిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయమునకు సంబంధించిన "మా ఖాతాదారులకు ముఖ్యగమనిక" ప్రకటనలో తేది: 07-01-2022కు బదులుగా 07-01-2023 గా చదువుకోగలరు. మిగతా వాటిలో ఎటువంటి మార్పులేదు. సం/- రీజనల్ హెడ్, విజయవాడ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌర గ్రంథాలయ శాఖ

కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థలో ఖాళీగా ఉన్న ఈ క్రింది ఔట్ సోర్సింగ్ పోస్టులను భర్తీ చేయుటకు అర్హత కలిగిన స్థానిక (ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో నివసించుచున్న) అభ్యర్థుల నుండి రిజిస్టర్డు పోస్టు ద్వారా లేదా స్వయంగా గానీ 18-01-2023 సాయంత్రం గం. 5.00 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. పై గడువు తేదీ తరువాత వచ్చిన దరఖాస్తులు తిరస్కరించబడును.

పోస్టు పేరు	పోస్టుల సంఖ్య	కేటగిరి	విద్యార్హతలు
గ్రంథ పాలకులు	1 1 1 1	ఓ.సి (జనరల్) బి.సి (ఎ) ఓ.సి. (మహిళ) ఓ.సి (పిహెచ్ కోటా)	ఏదైన డిగ్రీ లేదా సర్టిఫికెట్ ఇన్ లైబ్రరీ సైన్స్‌తోపాటు కంప్యూటర్‌లో డేటా ఎంట్రీ స్కిల్ సర్టిఫికెట్ లేదా ఏదేని డిగ్రీతోపాటు కంప్యూటర్ డేటా ఎంట్రీ స్కిల్ సర్టిఫికెట్
రికార్డు అసిస్టెంట్	1	ఓ.సి (ఎక్స్ సర్వీస్) (జనరల్)	SSC పాస్‌తోపాటు కంప్యూటర్‌లో డేటా ఎంట్రీ స్కిల్ సర్టిఫికెట్

దరఖాస్తులను అన్ని వివరాలతో కూడిన బయోడేటాలో పంపవలెను

ముఖ్య గమనిక: ఏ పోస్టుకు ఏ క్యాటగిరికి దరఖాస్తు చేయుచున్నారో తప్పక దరఖాస్తుపై నమోదు చేయవలెను, అలాగే దరఖాస్తుపై తప్పనిసరిగా ఫోన్ నెంబర్‌ను నమోదు చేయవలెను. అసంపూర్తిగా దరఖాస్తును పంపినా లేక పైన తెలిపిన విధంగా దరఖాస్తుపై పోస్టు మరియు క్యాటగిరి వివరాలు నమోదు చేయని దరఖాస్తులు, అవసరమైన ధృవపత్రములు జతపరచబడని దరఖాస్తులు తిరస్కరించబడును.
వయస్సు: ది. 01-07-2023 నాటికి 18 సం.లు పూర్తి చేసి 42 సం.లోపు ఉండాలి. ఎస్.సి/ఎస్.టి./ బి.సి లకు 5 సం.రాలు వికలాంగులకు 10 సం.లు సడలింపు ఉంటుంది.
వివరాలకు: కార్యాలయ ఫోన్ నెంబర్ 08672-222221 ఉదయం గం. 11.00ల నుండి సాయంత్రం 05.00 మధ్య కార్యాలయ పనిదినములలో సంప్రదించగలరు.
నోట్: గతంలో దరఖాస్తు చేసి హాల్‌టికెట్స్ పంపబడిన వారు దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదు.
దరఖాస్తు పంపవలసిన చిరునామా: కార్యదర్శి, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ, పోర్టు రోడ్డు, మచిలీపట్నం, పిన్‌కోడ్ – 521001, కృష్ణాజిల్లా.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గుడివాడ బ్రాంచి (01461): 10/52-1, గౌరిశంకరపురం, గుడివాడ-521301.

ఇ.-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏలూరు రోడ్డు, గుడివాడ శాఖ అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం సెక్షన్ రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / హామీదారులకు నోటీసు ఇవ్వడమేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచిన స్వాధీనత చేసుకొనబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు ఇక్కడ ఏది ఉంటే అదే" ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తమును కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనుటకు పూర్వపు ఆంధ్రాబ్యాంక్, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏలూరు రోడ్డు, గుడివాడ శాఖ, విజయవాడ వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ది. 09-02-2023న అమ్మకం నిర్వహించుటకు నిర్ణయించడమైనది. విధి విధానములు: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు రిజర్వ్ ధర మరియు ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.

ఆస్తి నెం. 1 వివరాలు: ఋణగ్రహీత / హామీదారుల వివరములు: మెస్సర్స్ గాయత్రి బయో సొల్యూషన్స్ (ఇండియా) ప్రై.లి., డి.నెం. 2-1-50/1, ఫ్లాట్ నెం. 402, ఎవిఐబిఆర్ టవర్స్, జె.పి. రోడ్డు, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా, ఎపి – 534202. 2) శ్రీ వెంకటరెడ్డి సూర్యనారాయణ, తండ్రి: శ్రీ వెంకటేశ్వరరావు, డి.నెం. 5-183/2, ఆర్టీసీ అఫీస్ ఎదురుగా, ఉయ్యూరు, కృష్ణా జిల్లా – 521165. 3) శ్రీ నేరెళ్ల రామకోటయ్య, తండ్రి: శ్రీ రాములు, డి.నెం. 17-74/1, చిలుకూరివారి వీధి, ఆకివీడు, పశ్చిమగోదావరి జిల్లా, ఎపి – 534235. 4) శ్రీ గుర్రం గోవర్ధనరావు, తండ్రి: జి. పురుషోత్తం, డి.నెం. 2-1-50/1, ఎవిఐబిఆర్ టవర్స్, 4వ అంతస్తు, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా, ఎపి – 534202. 5) శ్రీ కదియం వెంకట సుబ్బారావు, తండ్రి: శ్రీ అప్పన్న, డి.నెం. 20-11-184, రెస్ట్ హౌస్ రోడ్డు, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా, ఎపి – 534202.
బకాయి మొత్తం: మెస్సర్స్ గాయత్రి బయో సొల్యూషన్స్ ప్రై.లి. వారు డిమాండ్ నోటీసు తేది: 22-01-2020 ప్రకారం చెల్లించవలసిన బకాయి రూ. 54,99,047.77/- మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు. (డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించినవి మినహాయించవలయును).
ఆస్తి వివరములు: శ్రీ గుర్రం గోవర్ధనరావు, తండ్రి: పురుషోత్తం గారి పేరిట కృష్ణా జిల్లా, కంకిపాడు మండలం, దావులూరు గ్రామం, ఆర్.ఎస్.నెం. 93/4, 96/3 వద్ద 1440 చ॥గు॥ లేదా 29.76 సెంట్ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. స్థలమునకు హద్దులు: తూర్పు: 40 అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్డు, దక్షిణం: ఆర్.ఎస్.నెం. 93/4కి చెందిన భూమి, పడమర: ప్లాట్ నెం. 16 నుండి 21, ఉత్తరం: ప్లాట్ నెం. 39
రిజర్వు ధర: రూ. 77,00,000/- ధరావత్తు: రూ. 7,70,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-

ఆస్తి నెం. 2 వివరాలు: ఋణగ్రహీత / హామీదారుల వివరములు: 1) జల్లూరి పూర్ణచంద్రరావు, తండ్రి: వెంకటేశ్వరరావు, డి.నెం. 20-39, గాంధీనగర్, పామర్రు, పామర్రు మండలం, కృష్ణా జిల్లా, ఎపి – 521157. 2) కపారి సూర్య వరసింహారావు, తండ్రి: వెంకటేశ్వరరావు, డి.నెం. 16/14, వల్లపల్లి రోడ్డు, జరుగుమిల్లి, పామర్రు మండలం, కృష్ణా జిల్లా, ఎపి – 521157. 3) సూతి సంపత్ గాంధీ, తండ్రి: సుబ్బారావు, డి.నెం. 1-35/1, ఆర్లపాడు గ్రామం, ఉండి మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఎపి – 533340
బకాయి మొత్తం: శ్రీ జల్లూరి పూర్ణచంద్రరావు & ఇతరులు డిమాండ్ నోటీసు తేది: 22-01-2020 ప్రకారం చెల్లించవలసిన బకాయి రూ. 54,99,047.77/- మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు. (డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించినవి మినహాయించవలయును).
ఆస్తి వివరముల – 2: శ్రీ జల్లూరి పూర్ణచంద్రరావు, తండ్రి: వెంకటేశ్వరరావు గారి పేరిట కృష్ణా జిల్లా, కంకిపాడు మండలం, దావులూరు గ్రామం, ఆర్.ఎస్.నెం. 93/4, 96/3, ప్లాట్ నెం. 12, 13,14,15,16,17,18,19,20,21 వద్ద 2882.06 చ॥గు॥ విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. బిటమ్ నెం. 1 కి హద్దులు (ప్లాట్ నెం. 12 నుండి 15): ఉత్తరం: ఓ.పెన్ స్పేస్, దక్షిణం: ఆర్.ఎస్.నెం. 93/4 (పి) కి భూమి, తూర్పు: 40 అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్డు, పడమర: ఆర్.ఎస్.నెం. 93/5 (పి) భూమి, బిటమ్ నెం. 2 (ప్లాట్ నెం. 17 నుండి 21) హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 22, దక్షిణం: ప్లాట్ నెం. 16, తూర్పు: ప్లాట్ నెం. 40 నుండి 44 వరకు, పడమర: 40 అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్డు, బిటమ్ నెం. 3 (ప్లాట్ నెం. 16) హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 22, దక్షిణం: ప్లాట్ నెం. 16, తూర్పు: ప్లాట్ నెం. 40 నుండి 44 వరకు, పడమర: 40 అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్డు
రిజర్వు ధర: రూ. 1,50,20,000/- ధరావత్తు: రూ. 15,02,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-

వేలం అమ్మకము యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: www.unionbankofindia.co.in నందు చూడగలరు. అధీకృత అధికారి శ్రీ డి.దేవి ప్రసాద్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తులపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు. ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేది నందు: మొబైల్ నెం. 8886737999, బ్రాంచి Mail ID: Ubin0801461@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / హామీదారులకు వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది: 03-01-2022 | ప్రదేశం: గుడివాడ
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ బ్రాంచి

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTOMOBILE

VEHICLE FOR SALE

■ మంచి రన్నింగ్ కండిషన్‌లో గల బాక్స్ టైప్ TATA-ACE, 2007 వ్యాన్ అమ్మకానికి కలదు. సంప్ర. ✆ 94401 73597, 86397 06545

EDUCATION

■ శ్రీనివాస బిజినెస్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

■ Spot Admissions in to M.Com, MA English & MA Social Work, with No Late Fee 06/01, with Late Fee 10/01, PLNM Degree College ✆ 9177408565, Last Chance

DISTANCE EDUCATION

■ Prabhas College, VJA : Andhra / ANU Centre : MBA, MCA, MA, M.Com, M.Sc., BA, B.Com, B.Sc., B/M.Lis, B.Ed(R), L.D. 31.1.23 ✆ 0866-2532525 / 1306, 94418 02525

HOME TUITIONS

■ ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్: LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT ఆల్ ట్యూటర్స్ కావాలన్నా సంప్ర॥ VJA. ✆ 92900 05677, 74165 35749

REAL ESTATE

■ గొల్లపూడి పరిసర ప్రాంతాలలో RK జనచైతన్య, కల్పతరువు మరియు ఇతర వెంచర్లలో గల ప్లాట్లు, కమర్షియల్ ప్లాట్లు, పొలాలు, అమ్మదలచిన / కొనదలచిన వారు పూర్తి వివరాలతో ✆ 81433 74366

■ 8-01-23 ఓపెనింగ్ ఆఫర్. సం॥ 20 వేలు కౌలు 10 సం॥ & 100అ తారు రోడ్డు ఫేస్ 1064 గ॥ ఫ్రీ. ఎకరం, 1/2 ఎకరం ఎర్రచందనం చెట్లపై కోట్ల ఆదాయం. ✆ 88018 03689

FLAT FOR SALE

■ సత్యనారాయణపురం బాబూరావు మేడ దగ్గర ఫ్లోర్‌కి 1 చొప్పున 3 BHK ఫ్లాట్స్, నందమూరి నగర్ రుక్మిణి ఎన్‌క్లేవ్‌లో 2 BHK, మారుతీనగర్‌లో 4 BHK, రామకృష్ణా పురంలో 2 BHK ఫ్లాట్స్ అమ్మకం. పైపులరోడ్డు 1st ఫ్లోర్‌లో షాపులు అమ్మకం. ✆ 94403 20398, 93934 24991, 92945 61111

■ 3 BHK Flats for sale, Near PVP Mall, Labbipet, Vijayawada. Ready to occupy. ✆ 99516 25958

■ సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, మారుతీ కార్ల షోరూం వెనక, షిర్డీ సాయి హైట్స్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK ఫ్లాట్స్ (1430 చ.అ) లోన్ సౌకర్యంతో అమ్మకం. ✆ 98492 42413

■ విజయవాడ, పాయకాపురం, వాంబే కాలనీ రోడ్, పైపులరోడ్ జంక్షన్ దగ్గర న్యూ 2 B/R ఫ్లాట్స్ లిఫ్ట్, కార్ పార్కింగ్ సౌకర్యంతో అమ్మబడును. 2 ఫ్లాట్స్ మాత్రమే కలవు. ✆ 94910 01333

■ విజయవాడ, సింగ్‌నగర్, షిర్డీ హోటల్ దగ్గర, 1800 S.Ft. తూర్పు ఫేస్, ఫ్లోర్‌కి 1 ఫ్లాట్ 3 BHK ఫుల్లీ ఫర్నిష్డ్, లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో అమ్మబడును. ✆ 99636 72655, 98481 28921

■ కానూరు మరియు మురళీనగర్‌లో గృహ ప్రవేశానికి సిద్ధంగా వున్న ఇండిపెండెంట్ హౌస్ మరియు గ్రూప్ హౌస్ న్యూ 3 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలవు. ✆ 70750 17255

■ VJA అయ్యప్ప నగర్ 4వ V.S రోడ్‌లో న్యూ 2 BHK ఫ్లాట్స్ (1156 SFT) లిఫ్ట్ జనరేటర్ కార్ పార్కింగ్ సౌకర్యంతో 4th ఫ్లోర్ E/F, 3rd ఫ్లోర్ E/W/F అమ్మకానికీ కలదు. 81792 94103

■ విజయవాడ అయోధ్యనగర్, రామలింగేశ్వరపేట, 6వ లైను, పద్మావతి నిలయం నందు 2 BHK with డైనింగ్ హాల్ Flat 2 years Old. Price: 51 Lakhsకు అమ్మకమునకు కలదు. ఫోన్: 89854 57273

HOUSE FOR SALE

■ VJA కంకిపాడు బైపాస్ వద్ద గేటెడ్ కమ్యూనిటీలో E/F 183 గ॥ 1200 Sft. 60L, W/F 1100 S.Ft, 55L, ఓపెన్ ప్లాట్ గ॥ 15999/- తాడిగడపలో G+1, 75L నుండి ✆ 95427 56666

■ House for Sale In Kederaswarpet 3rd Lane Vijayawada. Contact: 9849793354

LAND FOR SALE

■ హనుమాన్‌జంక్షన్‌కు 5 KM పరిధిలో, మచిలీపట్నం, నూజివీడు High-way రోడ్డులో, 100% Clear టైటిల్‌తో గల 60 సెంట్ల భూమి అమ్మకం. ✆ 73864 16666

■ N.T.R. జిల్లా, జి.కొండూరు మండలం, వెలగలేరు మాధవరం గ్రామములో ఇళ్ళ మధ్య, రోడ్డు సౌకర్యం గల Converted / Non Agricultural Land 5 ఎకరములు అమ్మకము. ✆ 89783 46447

PLOT FOR SALE

■ గొల్లపూడి 1 సెంటర్, హైవేకి దగ్గరలో 260 చ॥గ॥ ఖాళీస్థలము ఇండ్లు, అపార్ట్‌మెంట్స్ మధ్య అఫీషియల్ క్లాస్ ఏరియాలో క్లియర్ టైటిల్స్‌తో అమ్మకం ✆ 94924 33953

■ గుంటూరు సిటీ, అమరావతి రోడ్డు గోరంట్ల & లాం గ్రామాల పరిధిలోని మీ పాత ప్లాట్స్‌ను అమ్మదలచిన వారు అర్జంటుగా సంప్ర. ✆ 81849 55577

■ సొంత ఇల్లు - నిస్సటి కల - నేడే ఆశ - రేపటి అవసరం, బ్యాంక్ లోన్‌తో. పామర్రు బైపాస్ దగ్గర సెంటు 2.5ల, గుడ్లవల్లేరు కాలేజీవద్ద సెంటు 2.5 ల, పెనమలూరులో సెంటు 6ల., తాడిగడప మున్సిపాలిటీ లో సెంటు 7.5 ల. నుండి. ✆ 82474 16189

■ VJA కంచికచర్ల, గన్నవరం, బందరు రోడ్డు, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 11,000/- సంప్ర: 95051 83218

■ 266 చ.గ.ల తూర్పు ఫేసింగ్ ఇంటి స్థలము విజయవాడ పెజ్జోనిపేటలో అమ్మకానికి ఉన్నది. రైల్వేస్టేషన్‌కు దగ్గరగా కలదు. చ.గ. రూ. 42,000/- ✆ 94401 59733

■ VJA, బెంజిసర్కిల్‌కి 10 KM దూరం, బందరు రోడ్డులో, CRDA LP No. 16/22 గేటెడ్ కమ్యూనిటీలో ఫ్లాట్స్ & హౌస్ & విల్లాస్ *80% బ్యాంక్ లోన్ *స్పాట్ రిజి॥ ✆ 94404 83810, 97054 33765

■ కంకిపాడులో బస్టాండు దగ్గర బందర్‌రోడ్ ఆనుకొని ఇళ్ళ మధ్య 30 అడుగుల రోడ్‌తో 3 సెంట్ల ప్లాట్లు కలవు. కంకిపాడు బందర్‌రోడ్ & బైపాస్ రోడ్ మధ్యభాగంలో రెండు రోడ్ల ముక్కు St. Marries School ఎదురుగా గల 1 ఎకరం 75 సెంట్ల భూమి అమ్మకానికి కలదు. ✆ 98484 60546

■ విజయవాడ, శ్రీనివాసనగర్ బ్యాంకు కాలనీ, రోడ్ నెం. 1, తూర్పు ఫేస్, 250 చ॥గ॥ ఖాళీ స్థలం అమ్మబడును. ✆ 98481 28921, 70956 64444

■ నున్న ఇళ్ళ మధ్యలో వుణ్ణబిరెడ్డి కాలనీలో తారు రోడ్, కరెంట్, వాటర్‌లైన్‌తో ఇల్లు నిర్మించడానికి సిద్ధంగా ఈస్ట్, వెస్ట్ & కార్నర్ ప్లాట్లు Gh: రూ. 13000/-. కొండేటి రాంబాబు ✆ 98496 08527

■ మంగళగిరి తాడేపల్లి కార్పోరేషన్ పరిధిలోని వడ్డేశ్వర గ్రామం నందు KL యూనివర్సిటీ దగ్గరలో తూర్పు ఫేసింగ్ గల 273 చ॥గ॥ గ్రామ మధ్యలో స్థలం అమ్మబడును. సంప్ర॥ 94905 72990

■ Vijayawada Gollapudi VUDA Approved Road Corner E&S/F 267 Sq.Yard, No Brokers, Ph: 9848298081

■ విజయవాడ దగ్గర (ముస్తాబాద)లో 5 సెంట్లు / 250 గజాల ఇంటి స్థలం అమ్మకానికి కలదు. ఫోన్: 77022 65446

■ వేల్పూరు, ఉప్పులూరు రైల్వే స్టేషన్ మరియు కేసరపల్లి, గన్నవరం ఎయిర్ పోర్ట్ దగ్గర ఉడా అప్రూవల్ ప్లాట్ 214 చ.గ.లు. East Face, సూర్య భవాని వెంచర్ నందు అమ్మకానికి కలదు. ఫోన్: 77022 82413

LEASE

■ విజయవాడ-గుంటూరు జాతీయ రహదారిలో మంగళగిరి DGP ఆఫీసు ఎదురు సర్వీస్ రోడ్‌లో హ్యాపీ రిసార్ట్స్ దగ్గర, సర్వీస్ రోడ్ను ఆనుకొని 20,000 చ.అ. కమర్షియల్ ప్రిమిసెస్ లీజుకు ఇవ్వబడును. 98489 18203



TO-LET

■ కరెన్సీనగర్, నిలిశెట్టి వారి వీధిలో హోరేబు టవర్స్ నందు 3 B/R ఫ్లాట్ క్రైస్తవులకు మాత్రమే అద్దెకు ఇవ్వబడును ✆ 98103 69349, 99598 35570

■ విజయవాడ సీతారామపురం సిగ్నల్స్ దగ్గర యూనియన్ బ్యాంక్ వెనుక రోడ్డులో 2 B/R డీలక్స్ హౌస్ అద్దెకు కలదు. సంప్ర. ✆ 830 970 1101

■ విజయవాడ-1 టౌన్ శివాలయం వీధి మౌల వంజా వీధి క్రాస్, Opp. పాత ఆంజనేయ విలాస్ కాంప్లెక్స్ బిల్డింగ్ నందు 1 షాపు అద్దెకు ఇవ్వబడును. ✆ 70323 24432

■ యనమలకుదురు భగత్‌సింగ్ నగర్ రోడ్డు నెం. 8 నందు Deepu రెసిడెన్సీ, 1st ఫ్లోర్‌లో అన్ని వసతులు గల 2 B/R అద్దెకు కలదు. సంప్ర: ✆ 94412 79677, 92475 67177

■ 2 BHK House @ కొండవ్యనగర్, జ్యోతి విద్యాలయం రోడ్డు, పెనమలూరు, విజయవాడ. Rent: 6,500/- సంప్ర: ✆ 81060 13315, 94932 12434.

■ Shops Tolet for Offices, Service Centers, Clinics, Etc. Total 5 Shops, Resonable Rent, Above Smart Life Show Room, Bandar Road, Penamaluru, Vijayawada. 7997821111

■ రెంటల్ సర్వీస్ పోరంకి, తాడిగడప, కానూరు, పెనమలూరు ఏరియాలో ఇల్లు, షాపులు అద్దెకు కావాలన్నా, ఇవ్వాలన్నా. ప్రశాంతి హోమ్స్, పోరంకి. ఫోన్: 94416 78478

TO-LET COMMERCIAL

■ 1500 sft. Ground Floor, with Car Parking. Opp. All India Radio, MG Road. For Offices, Godowns etc. ✆ 77990 44455, 92480 44456

■ కానూరు పంచాయితీరాజ్ కాలనీ, విజయ ఫార్మసీ కాలేజి దగ్గర 3700 Sft గోడౌన్ అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ ✆ 92464 99456, 94408 93357

■ విజయవాడ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ సర్వీస్ రోడ్డులో 1600 అ॥ 2వ ఫ్లోర్ ఆఫీస్/కమర్షియల్ కొరకు అద్దెకు కలదు ✆ 76610 34433, 93700 34433

■ VJAగొల్లపూడి,ఆంధ్రా హాస్పిటల్ ప్రక్క నందులో G+3 బిల్డింగ్ 10000sft & వన్టౌన్ బజార్ రోడ్‌లో 1500sft షాప్, కమర్షియల్ పర్పస్‌కి అద్దెకు కలదు. 94400 52489, 94417 53656

SERVICES

■ Credit Cards, Bill Payments Available Here if you Not Possible to Pay Your Out Standings we will Help you. Cont ✆ 9703767865, 9553527865

BUSINESS OFFER

■ మంచి రన్నింగ్‌లో ఉన్న ప్రముఖ నాన్ వోవెన్ (జూట్) క్యారీ బ్యాగ్‌లు తయారీ మరియు ప్రింటింగ్ చేసే పరిశ్రమ అమ్మకానికి కలదు. విజయవాడ.సంప్ర ✆ 89199 93609

■ Business Tycoon Hub Shadow of Enterpner Enroll New Year Super offer 50% off. Please cont ✆ 81435 14395

■ ప్రశాంతి హోంకేర్, పోరంకి: ఇంటిపని, వంటపని, బేబీకేర్, ఓల్డేజ్ కేర్, పేషేంట్ కేర్ కొరకు మంచి పనిమనుషులు అనుభవమున్న కేర్‌టేకర్స్ పంపబడును. ఫోన్: 94416 78478

■ ప్రముఖ ట్రేడింగ్ కంపెనీలో తక్కువ ఇన్వెస్ట్ చేసి డైలీ ఆదాయం పొందండి. సంప్ర: 63009 82038

■ ట్రాక్ ఆన్ కొరియర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తెలంగాణ & ఆంధ్ర ఏరియాల్లో ఫ్రాంచైజీలు ఇవ్వ బడును. Ph: 8977627877 / 88014 59149 / 8448185066, ravi.kg@trackon.in

■ పెట్టుబడి మీదే పెట్టుకొని ఇంట్లో ఉంటూ కొవ్వొత్తులు, ఫ్లోర్ తుడిచే మాప్స్, పెన్సిల్స్, పేపర్ ప్లేట్స్ తయారు చేసి మాకు ఇవ్వండి వీక్లీ పేమెంట్. ఫోన్: 9491996566

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

FOR SALE

■ మా వద్ద క్యాండిల్ తయారు చేసే మిషన్లు పెద్దవి, చిన్నవి (పాతవి & కొత్తవి) క్యాండిల్ తయారీకి ఉపయోగించే మైనపు దారములు అమ్మకమునకు కలవు. ✆ 79810 31921

ASTROLOGY

■ తాళపత్రములు చూసి మీ బొటన వేలి ముద్రతో మీ పేర్లు, మీ కుటుంబ సభ్యుల పేర్లు మీ భవిష్యత్తు, మీ సమస్యలు వాటి పరిష్కారాలు చెప్పబడును. విజయవాడ. ✆ 83176 84903

PEST CONTROL

■ Dr. Pest Management Solutions చెదల నివారణలో అనుభవం కలిగిన సంస్థ. ఏలూరు రోడ్డు, కొత్తవంతెన సెంటర్, విజయవాడ. సంప్ర॥ ✆ 99480 93509, 92917 01348

TOURS & TRAVELS

■ కాకతీయ హాలిడేస్ గంగా పుష్కరాలు గంగోత్రి 7 రోజులు 20 ఏప్రిల్ / గంగా పుష్కరాలు హరిద్వార్ నేపాల్ 12 రోజులు 17 ఏప్రిల్ / గంగా పుష్కరాలు వారణాసి 12 రోజులు 14 ఏప్రిల్. Ph: 9716179357

WANTED

■ Need Female Pharmacist. Vaidya Hospital, Nakkal Road, Vijayawada. ✆ 9346677816, 7330737777.

■ హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్ (అనుభవం గల) కావలెను. విజయవాడ ప్రముఖ హాస్పిటల్‌లో 8 గంటలు పని, వారానికి 1 సెలవు, జీతం: 15,000/& + PF & ESI. ✆ 97038 13141 / 93918 42219. mfms.india@yahoo.com

■ మొగల్‌రాజపురం ఆఫీస్ నందు లేడి టెలికాలర్ కావలెను. కొత్తవారికి కూడా అవకాశం. 10am - 6pm. Sal. 10K ✆ 78158 35561

■ Join as LIC agent earn Rs. 15,000 pm + Stipend. P/Full time. Vehicle & Housing Loan. Qulf. SSC to B.Tech age. 21 above ✆ 98858 23566

■ మాడ్యులర్ కిచెన్, ఎలివేషన్ గ్లాస్ & ACP వర్క్స్ కొరకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవం అవసరం లేదు. సంప్ర: ✆ 9985153208, 96663 13007

■ NRI తల్లిదండ్రులకు, వృద్ధులకు వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561

■ హాస్పిటల్ ఆయాలు కావలెను. ఉచిత నివాస వసతి కలదు. బాలాజీ E.N.T. హాస్పిటల్, నరసింహరావు నాయుడు వీధి, సూర్యారావుపేట, VJA-2 ✆ 83318 52719. ఇంటర్వ్యూ: 10am-1pm.

■ ప్రముఖ సెక్యూరిటీలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్, సెక్యూరిటీ గార్డులు కావలెను. సంప్ర: ✆ 93982 42639, 90149 89827

■ Lecturers Wanted. Physics and Computer Science Lecturers Required Immediately Part / Full Time. Send Resume to ✆ 9966228370 (Whatsapp)

■ సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం 8 గంటలు 10 వేలు & 12 గంటలు 13 వేలు మరియు హౌస్ కీపింగ్ లేడీస్ – జీతం 9 వేలు ✆ 94922 36936

■ EDU-9 ఆఫీసులో పనిచేయుటకు లేడీ టెలీకాలర్స్ కావలెను. Qly: Degree / Diploma / B.Tech / MBA for Exp. Contact: ✆ 63664 63456

■ Wanted Marketing Executives for Solar Company. Qly: ITI, Polytechinc, BE, B.Tech, MBA. Contact: Goodwill Solar, Vijayawada. ✆ 950 234 3369

■ గుడివాడలోని వికాస్ రెసిడెన్షియల్ EM హైస్కూల్ నందు 3rd to 6th తెలుగు, సోషల్; 6th to 10th హిందీ & సోషల్ టీచర్స్, లేడీ ఆఫీస్ సూపర్‌వైజర్ కావలెను ✆ 99480 05457, 94947 25736

■ పార్ట్ టైమ్ మరియు ఫుల్ టైమ్ జాబ్ చేయడం ద్వారా రోజుకు రూ. 2,000/- నుండి రూ. 5,000/- వరకు సంపాదించవచ్చు. ఎవరైనా చేరవచ్చు. No Hidden Charges. Any One Can Join ✆ 94412 36184

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడలో వృద్ధులను / పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు (M/F) కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం16,000/- ✆ 96405 28899, 96406 48899

■ ఉద్యోగ అవకాశం. కేవలం రిటైర్డ్ & గృహిణులు మాత్రమే. అనుభవంగల ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో రిటైర్డ్ & గృహిణులు కావలెను. Q: 10th to PG, Sal: 30K + PF, ESI. ✆ 93813 01748

■ మేనేజర్స్ ప్రముఖ MNC కంపెనీలో కావలెను. Sal. + Inc + PF 30K P.M. ప్రొఫెషనల్స్, లోన్ మేనేజర్స్, ఇన్సూరెన్స్ ఏజెంట్స్‌కు అవకాశం. వ: 30 yrs + Q: Inter +. ✆ 98480 57524

■ విజయవాడ లెనిన్ సెంటర్‌లో సాంగ్స్ డౌన్‌లోడ్ చేయుటకు మరియు కూల్ డ్రింక్స్ సేల్స్ చేయుటకు యువకులు కావలెను. సంప్ర: ✆ 99852 96525

■ విజయవాడ బందరురోడ్, ఎనికేపాడులలో 8 గం॥ డ్యూటీ చేయుటకు సెక్యూరిటీ గార్డులు (స్త్రీ/పు)కావలెను. జీతం10 వేలు+PF + ESI కలదు. హౌస్ కీపింగ్, వంటవారు, అటెండర్స్(మగవారు) సెక్యూరిటీ అనుభవం గల ఫీల్డ్ ఆఫీసర్స్, కంప్యూటర్ నాలెడ్జి గల లేడీ రిసెప్షనిస్ట్ కావలెను 83747 72074

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15 వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586

■ ప్రముఖ బ్యాంక్ నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO, క్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను (M/F). ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో సంప్రదించండి: 99633 77988

■ విజయవాడ పరిధిలో మంచి ఆదాయం కొరకు అతి తక్కువ పెట్టుబడితో హెల్త్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. సంప్ర: 93928 79027

■ అరోమా ఆర్గానిక్ అగర్బత్తి కంపెనీల సేల్స్‌మేన్, సేల్స్ గర్ల్స్ మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలవారు జిల్లాల వారిగా కావలెను. ✆ 9700777753.

■ చిలకలూరిపేటలోని నాన్‌వెజ్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు వంట మాస్టారులు, సప్లయర్స్ కావలెను. భోజనం, వసతి కల్పించబడును. ఆకర్షణీయమైన జీతం సంప్ర॥ 83092 95896

■ WANTED Staff Experienced Xerox & DTP Operator Shop No. 15, IGMS Complex, Bunder Road, VJA10, Ph No: +91 89779 06856

■ Ajith Sing Nagar (IOCL Petrol Bunk) నందు పనిచేయుటకు పెట్రోల్ పంప్ గర్ల్స్ & బాయ్స్ కావలెను. Cont: 63059 59589

■ తేజ మీడియా నందు పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి మండలాల వారిగా విలేకర్లు (రిపోర్టర్స్) కావలెను. 73824 72349 email: tejamedia.hr@gmail.com

■ పనిమనుషులు, కేర్ టేకర్స్ కావలెను. ఇంటిపని, వంటపని, బేబీకేర్, ఓల్డేజ్ కేర్, పేషేంట్ కేర్ పనులకు కావలెను. ప్రశాంతి హోంకేర్, పోరంకి. ఫోన్: 94416 78478

■ Wanted Civil Engineers 1-5 yrs Experience in WAT Projects Srikakulam and Vijayawada Send CV: igniteho@gmail.com, 7893465333.

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 95736 33520, 90596 33520

■ VIP's ఇంట్లో పేషెంట్ ని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు. Rmp. Dr. Q:5th - డిగ్రీ, 10-30 వేలు జీతం. భో+రూం. ఫ్రీ. Hyd. ఫోన్: 7993580999

■ ప్రముఖ Real Flix, OTT, ఛానల్ ఎంటర్టైన్మెంట్ మరియు రియల్ న్యూస్ ఛానల్ కొరకు, మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్, ఏరియాల వారీగా రిపోర్టర్స్, కోఆర్డినేటర్స్, (ఆఫీసులో సిస్టం ఆపరేట్ చేయుటకు మరియు మోడలింగ్ కోసం లేడీస్ కావలెను) Ph: 9849793469, 8179665659

■ మీ సొంత మండలాల్లో ప్రాజెక్ట్ వర్క్ చేయుటకు మండల ఎగ్జిక్యూటివ్ కావలెను. శాలరీ 20,000+TA+DA. Qly: 10th, ఇంటర్, డిగ్రీ M/F. ✆ : 79939 36701

గోమాతల సేవలో మాదు

- గోవులంటే వల్లమాలిన ప్రేమ
- ఎనికేపాడులో అరుదైన గోజాతుల పెంపకం
- దేశీయ జాతులు వృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం
- చుట్టు పక్కల జిల్లాల్లో ఎక్కడా లేని గోజాతుల సంరక్షణ

రామవరప్పాడు: ముక్కోటి దేవతలు కొలువై ఉండే గోమాతకు మనదేశంలో ఒక విశిష్ట స్థానం ఉంది. ఆక్సిజన్‌ను శ్వాసించి ఆక్సిజన్‌ను మాత్రమే వదిలే గోవులు మన పూర్వీకుల నుంచి విశేష పూజలందుకుంటున్నాయి. ఇతిహాసాలు, గ్రంథాల్లోనూ గో విశిష్టతను ఎంతో మంది చక్కగా వివరించారు. అంతటి పవిత్రంగా భావించే గోవులను సంరక్షించి వృద్ధి చేయడమే ప్రధాన ధ్యేయంగా మలుచుకున్నారు ఎనికేపాడులో నివాసం ఉంటున్న మాదు శివరామ కృష్ణ. ఒక పక్క గౌడ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్‌గా, వైఎస్సార్ సీపీ కైకలూరు నియోజకవర్గ పరిశీలకులుగా తన విధులు నిర్వహిస్తూనే గో సంరక్షణ బాధ్యతను మరువలేదు. గత 10 సంవత్సరాలుగా అనేకమైన దేశీయ గో జాతులను సేకరించి సంరక్షిస్తున్నారు. మనకు తెలిసిన ఒంగోలు, పుంగనూరు జాతులతో పాటు ఎన్నో వ్యయ, ప్రయాసలకు ఓర్చి దేశంలోని పలు రాష్ట్రాల్లో ప్రత్యేకతలు సంతరించుకున్న గోవులను సేకరించి తన పశువుల కొట్టంలో సంరక్షిస్తున్నారు. ఎనికేపాడు కాల్వగట్టు ప్రాంతంలోని తన పొలంలో వీటికి విశాలమైన షెడ్లు నిర్మించి సేవలందిస్తున్నారు. గోవులు ఉండే ఇళ్లల్లో వ్యాధులు దరి చేరవని, గో పాలలో నిక్షిప్తమై ఉన్న ఔషధ గుణాలు సర్వరోగనివారిణిగా పని చేస్తాయని అవగాహన కల్పిస్తూ గోజాతి వృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారు.


ఎనికేపాడు పశువుల కొట్టంలో సేకరించిన ఆవులు

అనేక రాష్ట్రాలు సంచరించి ...

దేశీయ జాతులను సేకరించి వాటిని వృద్ధి చేయాలనే తలంపుతో దేశంలోని అనేక రాష్ట్రాలు తిరిగి అరుదైన గో జాతులను సేకరించారు. పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల నుంచి పలు జాతుల గోవులను తెచ్చారు. వీటిలో అత్యంత అరుదైన షాహీవాల్, రాఠీ, థార్ పార్కర్, గిర్ వంటి జాతులుండటం విశేషం. గో బ్రీడ్స్‌తో పాటు గిత్తలను కూడా పోషిస్తూ మన రాష్ట్రంలో వీటి జాతులను విస్తరించడానికి కృషి చేస్తున్నారు.

గోవుల సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలి



రైతులు గోవులను సంరక్షించాలి. గోవుల ద్వారా మనకు లభించే ఆరోగ్య ప్రయోజనాల గురించి అవగాహన పరుస్తున్నాం. ఆవుల పేడ పంట పొలాలకు సేంద్రియ ఎరువుగా ఉపయోగపడుతుంది. సారవంతమైన మేలు రకపు పంటలు పండించవచ్చు. స్వచ్ఛమైన ఆరోగ్యవంతమైన పాలు సమాజానికి అందించేందుకు కృషి చేస్తున్నాను. దేశీయ ఆవు జాతులు వృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాను. కాంక్రేజ్, గంగామహల్, మల్నాడు, వేచూరు వంటి అరుదైన గోజాతులను త్వరలో సేకరిస్తాను.

మాదు శివరామకృష్ణ, పశు పోషకులు, గౌడ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్

సేకరించిన అరుదైన గోజాతులు వాటి విశిష్టతలు ఇవే....

ఒంగోలు జాతి



మనందరికి తెలిసిన ఒంగోలు జాతి ఆవు. తెలుపు, నవ నలుపు రంగులలో ఆకర్షణీయంగా ఉంటుంది. ఈ జాతి ఆవు పాలు ఇవ్వడమే కాకుండా గిత్తలు వ్యవసాయ పనులకు సమర్థవంతంగా ఉపయోగపడతాయి. రోజుకు 5 నుంచి 6 లీటర్ల పాలు ఇస్తుంది.

షాహీవాల్



ఈ జాతి ఆవును పంజాబ్ నుంచి సేకరించారు. ఎరుపు, బ్రౌన్ రంగుల్లో అందంగా ఉంటుంది. రోజుకు 15 నుంచి 20 లీటర్ల వరకు పాలు ఇస్తుంది. ఈ జాతి పాలల్లో కాల్షియం శాతం ఎక్కువగా ఉంటుంది. ప్రోటీన్లు కూడా అధికంగా లభిస్తాయి.

థార్ పార్కర్



ఈ జాతిని రాజస్థాన్ నుంచి సేకరించారు. థార్ ఎడారి ప్రాంతంలో ప్రాచుర్యం పొందిన ఈ ఆవుకు థార్ పార్కర్‌గా పేరు వచ్చింది. అత్యంత విలువైన, అరుదైన గోవుగా ప్రసిద్ధి పొందింది. తెలుపు రంగులో ఉండే ఈ ఆవు రోజుకు 4 నుంచి 8 లీటర్ల పాలు ఇస్తుంది. ఈ జాతి ఆవు పాలను రోజుకు 50 ఎంఎల్ తాగితే ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధికి నిరోధకంగా పని చేస్తుందని వైద్యులు సూచిస్తున్నారు.

పుంగనూరు



ఈ ఆవు ప్యూర్ మ్యాన్ కౌగా ప్రసిద్ధి చెందింది. కేవలం మూడు అడుగుల ఎత్తు లోపే పెరుగుతుంది. ప్రపంచంలోనే అరుదైన ఆవుగా పరిగణించబడుతుంది. రోజుకు 2 నుంచి 3 లీటర్ల పాలు ఇస్తుంది. పాలలో అత్యధికంగా 8 శాతం వెన్న కలిగి ఉంటుంది.

రాఠీ



ఈ జాతి కూడా పంజాబ్ నుంచి సేకరించినదే. తెలుపు రంగుపై ఎరుపు, నలుపు మచ్చలతో ఆకర్షణీయంగా ఉంటుంది. రోజుకు 15 నుంచి 20 లీటర్ల పాలు ఇస్తుంది. దీని పాలలో 4.4 నుంచి 9 శాతం వెన్న కలిగి ఉంటుంది.

రెడ్ సింధి



సింధునది పరివాహక ప్రాంతంలో వృద్ధి చెందిన అతి ప్రాచీన గో జాతుల్లో ఇది ఒకటి. ఈ ఆవును పంజాబ్ నుంచి సేకరించారు. సింధూరం వర్ణంతో మెరుస్తూ ఉంటుంది. రోజుకు 8 నుంచి 15 లీటర్లు పాలు ఇస్తుంది. వ్యవసాయ పనులు, బరువులు మోయడానికి ఈ జాతి గిత్తలు వాడతారు.

గిర్ జాతి



గుజరాత్ నుంచి సేకరించిన ఈ జాతి ఆవు ఇటీవల కాలంలో విశేష ప్రాముఖ్యత పొందింది. ఈ జాతి ఆవు ఇచ్చే పాలలో బంగారు రేణువులు కలిగి ఉంటాయని శాస్త్రవేత్తలు పరిశోధనలో గుర్తించారు. రోజుకు 15 నుంచి 20 లీటర్ల పాలు ఇస్తుంది. 4.97 వెన్న శాతం ఉంటుంది. దీని పాలలో కాల్షియం, పోటాషియం పదార్థాలు ఉంటాయి.

లాల్ ఖాంధార్



మహారాష్ట్ర నుంచి ఈ ఆవును సేకరించారు. రోజుకు 5 నుంచి 6 లీటర్ల పాలు ఇస్తుంది. ఈ జాతి గిత్తలను వ్యవసాయం, బరువులు మోయడానికి వినియోగిస్తారు. ఒంగోలు గిత్తలతో సమానంగా బలిష్ఠంగా ఉంటాయి.

సీపెట్‌లో భవితకు బాటలు

- చదువుతో పాటు కచ్చితంగా ఉద్యోగం
- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి విద్యార్థుల రాక
- వృత్తి నైపుణ్యంతో రాణించేలా శిక్షణ ఇస్తున్న సంస్థ

గన్నవరం రూరల్: విద్యతో పాటు ఉద్యోగం అందించాలనే లక్ష్యంగా నడుస్తున్న భారత ప్రభుత్వ సంస్థ సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సీపెట్) రాష్ట్రానికే తలమానికంగా ఉంది. గన్నవరం మండలం సూరంపల్లి గ్రామంలో 2019 అక్టోబరు 24వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేంద్ర మంత్రి సదానంద గౌడతో కలసి ఈ సంస్థను ప్రారంభించారు. ఆనాటి నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల విద్యార్థులకు విద్యనందిస్తూ వారికి ఉద్యోగాలు కల్పిస్తూ ఆయా కుటుంబాల్లో వెలుగు రేఖలు నింపుతోంది.


సీపెట్ ముఖద్వారం


యంత్రంపై ప్లాస్టిక్ తయారీ విధానం వివరిస్తున్న అధ్యాపకుడు


ల్యాబ్‌లో విద్యార్థులకు బోధిస్తున్న అధ్యాపకురాలు

సీపెట్ అందించే కోర్సులు

3 సంవత్సరాల కాల పరిమితితో డిప్లొమో ఇన్ ప్లాస్టిక్ మౌల్డ్ టెక్నాలజీ (డీపీఎంటీ) డిప్లొమో ఇన్ ప్లాస్టిక్ టెక్నాలజీ (డి.పి.టి) కోర్సులను అందిస్తోంది. 10వ తరగతి విద్యార్హతతో విద్యార్థులు తేలిగ్గా ఈ కోర్సుల్లో జాయిన్ కావచ్చు. 3 సంవత్సరాల అనంతరం చివరి సంవత్సరం చదువు కొనసాగుతుండగానే ప్రముఖ ప్లాస్టిక్ కంపెనీలలో ఉద్యోగాలను ఈ విద్యార్థులు సాధిస్తున్నారు.

పీజీ కోర్సుల్లో

ఏదైనా బీఎస్సీ విద్యార్హతతో, రెండు సంవత్సరాల పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమో ఇన్ ప్లాస్టిక్ ప్రాసెసింగ్ అండ్ టెస్టింగ్ కోర్సును సీపెట్ అందిస్తోంది. దీంతో నైపుణ్యం కలిగిన పీజీలు ఈ రంగంలో ఉన్నత ఉద్యోగాలు సాధించారు.

వంద శాతం ఉద్యోగాలు

ప్లాస్టిక్ తయారీ రంగంలో ఈ విద్యార్థులకు 100 శాతం ఉద్యోగాలు లభిస్తున్నాయి. జాతీయంగా నిపుణుల కొరతను తీర్చేందుకు సీపెట్ ఎంతో కృషి చేస్తోంది. సంప్రదాయ విధానాలు కాకుండా వృత్తి నైపుణ్యంతో రాణించే ప్రతిభను సీపెట్ నేర్పుతోంది. ఇండస్ట్రీలలో పని చేసే క్రమంలో ఏ యంత్రాలపై వారు పని చేయాల్సి ఉందో అవే యంత్రాలను సీపెట్ సంస్థ ఏర్పాటు చేసి నైపుణ్యాన్ని నేర్పిస్తుంది. దీంతో ఉద్యోగాల్లో రాణించటం ఇక్కడ చదువుకున్న వారికి ఎంతో సులభంగా ఉంటుంది. సీపెట్ నిపుణులకు ప్లాస్టిక్ సంస్థల యాజమాన్యాలు విశేషంగా ఉద్యోగాలు అందిస్తున్నాయి.

ఉద్యోగాల కల్పన

సీపెట్ ప్రారంభం నుంచి ఇప్పటివరకూ 495 మంది ఉత్తీర్ణత సాధించగా అందరికీ ఉద్యోగాలు లభించాయి. మరో 288 మంది ఇప్పటికే శిక్షణలో ఉన్నారు. దేశీయంగా మల్టీ నేషనల్ కంపెనీలు, సంస్థలతో పాటు అంతర్జాతీయంగా ఇక్కడ చదువుకున్న విద్యార్థులు 18 మంది విదేశాల్లో ఉద్యోగాలు సాధించారు.

కోర్సుల్లో సీట్లు

డిప్లొమో ఇన్ ప్లాస్టిక్ టెక్నాలజీలో 60, డిప్లొమో ఇన్ మౌల్డ్ టెక్నాలజీలో 60, పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమో ఇన్ ప్లాస్టిక్ ప్రాసెసింగ్ అండ్ టెస్టింగ్‌లో 30 సీట్లు ఏటా మెరిట్ ఆధారంగా భర్తీ చేస్తారు.

కోర్సుల వల్ల ప్రయోజనాలు

డీపీటీ కోర్సుతో ప్లాస్టిక్ మెటీరియల్ తయారు చేయటం, నేర్చుకోవటం, పరీక్షించటం, ఉత్పత్తి ప్రక్రియల్లో నైపుణ్యం సాధిస్తారు. డీపీఎంటి కోర్సులో ప్లాస్టిక్‌ను తయారు చేసే విధానం, వివిధ ఆకృతుల్లో ఆ వస్తువులను తయారు చేయడానికి కావాల్సిన మూలాలను (నమూనాలు) నైపుణ్యంగా తయారు చేసి సంస్థలకు అందిస్తారు. టెస్టింగ్ అండ్ క్వాలిటీ కంట్రోల్‌లో నైపుణ్యం సాధించడం వీరి సొంతం అవుతుంది.

అడ్మిషన్‌ల ప్రక్రియ

ప్రతి సంవత్సరం ఫిబ్రవరిలో అడ్మిషన్‌ల ప్రక్రియ ప్రారంభం అవుతుంది. 10వ తరగతి చదివే విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దీనికోసం డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సీపెట్.జీవోవి.ఇన్ వెబ్ సైట్‌ను పరిశీలించవచ్చు. దేశవ్యాప్తంగా సీపెట్ నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ ద్వారా మెరిట్ ప్రాతిపదికగా సీట్ల భర్తీ జరుగుతుంది. జూలై 2వ వారంలో ఈ పరీక్ష నిర్వహిస్తారు.

జగనన్న వసతి దీవెన, విద్యా దీవెన ఆలంబన

దూర ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చి చదువుకుంటున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన పథకాలతో అండగా నిలుస్తోంది. పేద విద్యార్థులు ఈ పథకాలు ఆలంబనతో చదువుకుంటూ తమ భవిష్యత్‌ను ఉన్నతంగా నిర్మించుకుంటున్నారు. ఉద్యోగాల సాధనతో ఆ కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారు.

మంచి శిక్షణ ఇచ్చారు



ప్రాక్టికల్స్ మాకు చక్కగా ఉపయోగపడ్డాయి. ఏ ప్లాస్టిక్ సంస్థలోనైనా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించే ధైర్యం వచ్చింది. మంచి శిక్షణ ఇచ్చారు.

–రాచూరి అజయ్‌కుమార్, నున్న

ఉద్యోగం సాధించటం ఆనందంగా ఉంది



సీపెట్‌లో చదువు, శిక్షణతో ఉద్యోగ సాధన సాధ్యమైంది. అన్ని వసతి సౌకర్యాలతో పాటు ఉద్యోగం సాధించటం ఆనందంగా ఉంది.

–పిల్లి వినోద్, కడప

చదువుతో అవకాశాలు మా ముందు నిలిపారు



ఈ చదువు మా భవిష్యత్‌కు బాటలు వేసింది. మాలోని సామర్థ్యాలు వెలికితీశారు. ప్రతిభకు పదును పెట్టారు. ఉద్యోగ అవకాశాలను ముందు నిలిపారు.

–తేళ్ళ జ్ఞానేంద్ర రెడ్డి, నెల్లూరు

విదేశాల్లోనూ ఉద్యోగాలు



ఇక్కడ చదివే విద్యార్థులు తప్పక ప్లాస్టిక్ ఇండస్ట్రీలలో ఉద్యోగాలు సాధిస్తారు. శిక్షణలో వారికి ఏర్పాటు చేసిన యంత్రాలు అన్ని ఇండస్ట్రీలలో ఉంటాయి కాబట్టి వాటిపై పని చేయటం చాలా సులభంగా ఉంటుంది. 80 నుంచి 90 శాతం దేశ వ్యాప్తంగా సీపెట్ విద్యార్థులే ఉద్యోగులుగా ప్లాస్టిక్ పరిశ్రమల్లో పనిచేస్తున్నారు. ఇదీ ప్లేస్‌మెంట్ ఓరియంటెడ్ కోర్సు. వీరికి బాగా డిమాండ్ ఉంది. ఇతర దేశాల్లో సైతం సీపెట్ విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించటం మాకెంతో గర్వకారణం. మంచి భవిష్యత్‌కు సీపెట్ వేదిక. 10వ తరగతి పాసైన విద్యార్థులు కేవలం మూడు సంవత్సరాలు కాలంలోనే స్వశక్తితో ఉద్యోగం సాధించి ఆ కుటుంబాలకు అండగా నిలబడుతున్నారు.

శేఖర్, సీపెట్ హెడ్ అండ్ జాయింట్ డైరెక్టర్

హోరాహోరీగా

పాలిటెక్నిక్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్


వాలీబాల్ పోటీల్లో తలపడుతున్న పాలిటెక్నిక్ క్రీడాకారులు

విజయవాడ స్పోర్ట్స్: పాలిటెక్నిక్ అంతర కళాశాలల 25వ క్రీడా పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం రెండో రోజు జరిగిన పోటీల్లో జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు మినహా మిగిలిన అన్ని క్రీడాంశాల్లో పోటీలు ముగిశాయని, విజేతలకు ఆదివారం ట్రోఫీలు అందజేస్తామని ఆర్గనైజర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ విజయసారథి తెలిపారు.

విజేతలు వీరే....

100 మీటర్ల రన్నింగ్ బాలికల విభాగంలో ఎస్.పుష్ప (జేకేఆర్ కాలేజీ, పామర్రు), జి.మల్లేశ్వరి (జేకేఆర్ కాలేజీ, పామర్రు), బి.సునీత (జ్యోతి కాలేజీ, కలవపాముల) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు. 200 మీటర్ల రన్నింగ్ బాలికల విభాగంలో వర్షిత (జేకేఆర్ కాలేజీ, పామర్రు), కె.రాజేశ్వరి (ఏఏఎన్‌ఎం వీవీఎస్‌ఆర్ కాలేజీ, గుడ్లవల్లేరు), ఎం.జానకి (జీపీడబ్ల్యు, నందిగామ), షార్ట్‌పుట్ బాలికల విభాగంలో వైష్ణవి (ఏఏఎన్‌ఎం వీవీఎస్ ఆర్ కాలేజీ, గుడ్లవల్లేరు), ఆర్.నాగభవాని (శ్రీవాహిని కాలేజీ, తిరువూరు), జె.తేజశ్రీదేవి(జ్యోతికాలేజీ, కలవపాముల), డిస్కస్‌త్రో బాలికల విభాగంలో భూమిక(శ్రీవాసవి కాలేజీ, పెడన), వి.వేముశ్రీ (దివిసీమ కాలేజీ, అవనిగడ్డ), సి.హెచ్.వైష్ణవి (ఏఏఎన్‌ఎం వీవీఎస్‌ఆర్ కాలేజీ, గుడ్లవల్లేరు), బాలుర 800 మీటర్ల రన్నింగ్‌లో మానస (ఏఏఎన్‌ఎం వీవీఎస్‌ఆర్ కాలేజీ, గుడ్లవల్లేరు), జి.దివాకర్ (ప్రభుత్వ పాలిటెక్నిక్, విజయవాడ), జె.సాధు(ఏఏఎన్‌ఎం వీవీఎస్‌ఆర్ కాలేజీ, గుడ్లవల్లేరు) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు. చెస్ బాలికల విభాగంలో కె.నాగశ్రీ(ప్రభుత్వ పాలిటెక్నిక్, విజయవాడ), ఎం.కీర్తి (ప్రభుత్వ పాలిటెక్నిక్, కలిదిండి), బాలుర విభాగంలో పి.సాయివిశ్వనాథ్ (ఏఏఎన్ఎం వీవీఎస్‌ఆర్ కాలేజీ, గుడ్లవల్లేరు), జి.సాయికృష్ణ (ప్రభుత్వ పాలిటెక్నిక్, మచిలీపట్నం), వాలీబాల్ బాలికల విభాగంలో ఏఏఎన్‌ఎం వీవీఎస్ ఆర్ కాలేజీ, జ్యోతి పాలిటెక్నిక్, బాలుర విభాగంలో నూజివీడు పాలిటెక్నిక్, ఏఏఎన్‌ఎం వీవీఎస్ ఆర్ కాలేజీ, టేబుల్ టెన్నిస్ బాలికల విభాగంలో ఏఏఎన్‌ఎం వీవీఎస్‌ఆర్ కాలేజీ, శ్రీవాహిని పాలిటెక్నిక్, బాలుర విభాగంలో ఎంవీఆర్ పాలిటెక్నిక్, ఎంబీసీ పాలిటెక్నిక్, ఖోఖో బాలికల విభాగంలో ఏఏఎన్‌ఎం వీవీఎస్‌ఆర్ కాలేజీ, వాసవి పాలిటెక్నిక్ కళాశాలల జట్లు వరుసగా విన్నర్, రన్నర్‌లుగా నిలిచాయి.


కబడ్డీ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

దక్షిణ భారత ఖో–ఖో పోటీలకు కృష్ణా జట్టు

గుడివాడరూరల్: దక్షిణ భారత విశ్వ విద్యాలయ ఖో–ఖో పోటీల్లో పాల్గొనేందుకు కృష్ణా విశ్వ విద్యాలయం జట్టు గుడివాడ అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకుందని, ఈ జట్టు అద్భుత విజయాలను సాధించాలని ఏఎన్ఆర్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెఎస్ అప్పారావు ఆకాంక్షించారు. ఈ నెల 2, 3 తేదీల్లో కృష్ణా విశ్వ విద్యాలయం అంతర్ కళాశాలల ఖో–ఖో పోటీలు జరగగా ఆ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను దక్షిణ భారత విశ్వ విద్యాలయ ఖో–ఖో పోటీలకు ఎంపిక చేశారు. దీంతో వారికి వారం రోజుల పాటు కళాశాలలో శిక్షణ ఇచ్చారు. ఈ క్రీడాకారులు ఈ నెల 9వ తేదీన కాకినాడ జేఎన్‌టీయూలో జరగనున్న పోటీల్లో పాల్గొనేందుకు బయలుదేరారు. క్రీడాకారులను ప్రిన్సిపాల్ డాక్టర్ పిజెఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శివనాథ్, ఫిజికల్ డైరెక్టర్ వీర్ల గోపి క్రీడాకారులను అభినందించారు.


ఎంపిక చేసిన ఖోఖో జట్టుతో కళాశాల సెక్రటరీ, అధ్యాపకులు

గ్రూప్ -1 పరీక్ష కేంద్రాల పరిశీలన

కోనేరుసెంటర్: మచిలీపట్నంలో ఏపీపీఎస్సీ గ్రూప్ -1 పరీక్ష కేంద్రాలను జిల్లా ఎస్పీ పి.జాషువా శనివారం పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున 100 మీటర్ల దూరం వరకు నిషిద్ధ ప్రదేశంగా పరిగణించాలని తెలిపారు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్‌ను పటిష్టంగా అమలు పరచాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా 19 పరీక్ష కేంద్రాల్లో 7627 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో అభ్యర్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్ణీత సమయంలోగా హాల్లోకి వెళ్లేలా చూడాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు కేంద్రాల్లోకి సెల్ ఫోన్ లు, ఇతర వస్తువులు లోనికి అనుమతించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే అభ్యర్థుల సౌకర్యార్థం ట్రాఫిక్ పరంగా ఎలాంటి అంతరాయం కలుగకుండా సంబంధిత అధికారులు ట్రాఫిక్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏఎస్పీ ఎన్. వెంకటరామాంజనేయులు, బందరు డీఎస్పీ మాసుంబాషా, ఆర్ పేట సీఐ కొండయ్య, మచిలీపట్నం ఎస్ఐ నాగరాజు పాల్గొన్నారు.

కేఎల్‌యూ ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

- ఫిబ్రవరి 3 నుంచి రెండవ విడత ప్రవేశ పరీక్ష
- మెరిట్ విద్యార్థులకు రూ.100 కోట్ల ఉపకార వేతనాలు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): కేఎల్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్‌క్యాంపస్‌లలో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించి మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో దేశ వ్యాప్తంగా డిసెంబర్ నెలలో నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలను యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పార్థసారథి వర్మ శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్ తరువాత ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులను ప్రోత్సహించి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో గత 12 సంవత్సరాలుగా దేశ వ్యాప్తంగా ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మొదటి విడత పరీక్షకు అనూహ్య స్పందన లభించిందని, దేశ వ్యాప్తంగా 50 వేల మందికి పైగా పరీక్షకు హాజరయ్యారని చెప్పారు. కేఎల్‌యూ ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలో మెరిట్ ర్యాంకుతో పాటు ఇంటర్ మార్కులు, జేఈఈ పరీక్షల్లో వచ్చిన పర్సెంటేజ్ ఆధారంగా తమ క్యాంపస్‌లలో ఇంజినీరింగ్ కోర్సులలో చేరాలనుకునే విద్యార్థులకు 10 నుంచి 100 శాతం ఫీజులో రాయితీ ఇస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు ఫీజు రాయితీ కోసం ప్రతి ఏటా రూ. 100 కోట్ల మేర ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసినట్లు పార్థసారథివర్మ తెలిపారు. యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు మాట్లాడుతూ రెండవ విడత ప్రవేశ పరీక్షను ఫిబ్రవరి 3 నుంచి 10 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ప్రవేశ పరీక్ష దరఖాస్తు, మెరిట్ స్కాలర్‌షిప్ వంటి వివరాలతో పాటు యూనివర్సిటీ సాధిస్తున్న క్యాంపస్ ప్లేస్‌మెంట్స్, జాతీయ స్థాయి అవార్డులు, వసతులు వంటి పూర్తి వివరాలను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. కేఎల్‌యూనివర్సిటీ.ఇన్ వెబ్ సైట్ ద్వారా పొందవచ్చని చెప్పారు. సమావేశంలో యూనివర్సిటీ ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల నిర్వహణ కన్వీనర్ డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.



ఫలితాలు విడుదల చేస్తున్న కేఎల్ యూనివర్సిటీ ఉప కులపతి పార్థసారథి వర్మ

సకల కళామణి

శ్లోకం.. పద్యం.. గీతం ఏదైనా అనర్గళం

- భగవద్గీతలోని 700 శ్లోకాలు కంఠస్థం
- శతక పద్యాలు, అష్టకాలు, దాశరథి శతకాలు అవపోసన
- 11 ఏళ్ల వయస్సులోనే జాతీయ స్థాయిలో అవార్డులు, సత్కారాలు
- విజయవాడ చిన్నారి మండవ అన్వైత మణి జ్ఞాపకశక్తి అమోఘం

ఆ పాప వయస్సు 11 ఏళ్లు.. కానీ ఆమె జ్ఞానం అబ్బురపరుస్తుంది. ఆమె జ్ఞాపక శక్తి ఆశ్చర్యపరుస్తుంది. తెలుగు, సంస్కృత భాషల్లోని పద్యాలు, శ్లోకాలు, స్తోత్రాలను అవపోసన పట్టింది. నిద్రలో లేపి అడిగినా చెప్పేస్తుంది. వాటి అర్థాలు కూడా వివరించగలుగుతుంది. అంతే కాదు తానే స్వయంగా పద్యాలు, కవితలు, కథలు రాసేస్తుంది. స్కూల్‌కు వెళుతూనే పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని అనేక బహుమతులు గెల్చుకుంది. తను పోటీలో పాల్గొని బహుమతి లేకుండా రాలేదంటే అతిశయోక్తి కాదేమో!

– మొగల్రాజపురం(విజయవాడతూర్పు)



సాధించిన బహుమతులతో అన్వైత మణి

ప్రతిభ అమోఘం..

విజయవాడకు చెందిన మండవ అన్వైత మణి భగవద్గీతలోని 18 అధ్యాయాల్లో 700 శ్లోకాలను కంఠస్థం చేసింది. అధ్యాయాల్లో ఏ శ్లోకం గురించి చెప్పమన్నా శ్లోకంతో పాటుగా అర్థాన్ని కూడా ఎంచక్కా వివరిస్తుంది. భగవద్గీతలోని శ్లోకాలే కాదు పోతన భాగవత పద్యాలు, కృష్ణశతకం, దాశరథి శతకం, బాల రామాయణం, సౌందర్యలహరి, కనకధారస్తోత్రం ఇలా అన్నింటినీ కంఠోపాఠంగా చెప్పేస్తుంది. కేవలం సంస్కృత, తెలుగు పద్యాలు చెప్పడమే కాదు.. కథలు చెప్పడం, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో కూడా అన్వైత మణి ప్రతిభ చూపుతోంది.

సంగీతం నేర్చుకునేందుకని వెళ్లి..

అన్వైత మణి తల్లిదండ్రుల పేర్లు ఎం.శ్రీరతన్, సాయికవిత. సంగీతం నేర్పించడానికి తమ ఇంటి దగ్గరలోని మీనాక్షి అనే టీచర్ దగ్గరకు మణిని పంపించేవారు. అన్వైత మణిలో ఉన్న జ్ఞాపకశక్తిని సంగీతం టీచర్ మీనాక్షి గుర్తించి భగవద్గీతను కంఠస్థం చేయించారు. ఇప్పటికీ నిత్యం ఇంట్లో భగవద్గీతలోని అధ్యాయాల్లో రోజు కొకటి చదువుతూ ఉండటం ఆమెకు అలవాటైంది. అన్వైత మణి ఇంత జ్ఞాపకశక్తి రావడానికి మీనాక్షి టీచర్‌తో పాటుగా తన స్కూల్ డైరెక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి కారణమని తల్లిదండ్రులు చెప్పారు. డాక్టర్ కావాలన్నది తన లక్ష్యమని అన్వైత మణి వివరించింది.

స్కూల్లోనూ చలాకీగా..


గణపతి సచ్చిదానంద స్వామి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న అన్వైత

అన్వైత మణి ప్రస్తుతం విజయవాడ సిద్ధార్థ నగర్‌లోని ఓ ప్రైవేటు స్కూల్‌లో 7వ తరగతి చదువుతోంది. తరగతి గదిలోని వారే కాదు, స్కూల్‌లోని వారందరూ అన్వైత మణి స్నేహితులే. చిన్న పిల్లలను చెల్లి, తమ్ముడు అంటూ.. తన కంటే వయస్సులో పెద్ద వారిని అక్క, అన్నయ్య అంటూ ఆప్యాయంగా పలుకరిస్తోంది. స్కూల్లో ఖాళీ సమయాల్లో తరగతి గదిలో తోటి విద్యార్థులకు కథలు చెబుతోంది.

గ్యాడ్జెట్స్‌కు దూరం: తల్లి కవిత


తల్లిదండ్రులతో అన్వైత

చిన్నతనం నుంచి అన్వైత మణి గ్యాడ్జెట్స్‌కు దూరంగా ఉండేదని ఆమె తల్లి సాయి కవిత అన్నారు. స్కూల్ నుంచి ఇంటికి రాగానే స్నానం చేయడం, శ్లోకాల అధ్యయనం లేదా మీనాక్షి టీచర్ దగ్గరకు వెళ్లి సంగీతం ప్రాక్టీస్ చేయడం ఇదే తనకు తెలిసిందని వివరించారు. కరోనా సమయంలో ఆన్‌లైన్‌లో క్లాసులకు హాజరైన సమయంలో గ్యాడ్జెట్స్ (సెల్‌ఫోన్, టీవీల)కు కొద్దిగా అలవాటు పడిందని.. కరోనా వైరస్ భయం తగ్గిన తర్వాత స్కూల్ బుక్స్‌కు దగ్గర కావడంతో గ్యాడ్జెట్స్‌కు మళ్లీ దూరం అయ్యిందన్నారు. మా వల్ల మళ్లీ అన్వైత మణి గ్యాడ్జెట్స్‌కు అలవాటు పడకూడదని వీలైనంత వరకూ మేము తను ఉన్నప్పుడు ఫోన్ వినియోగించబోమని వివరించారు.

అన్వైత మణి సాధించిన బహుమతులు..

- భారత సంస్కృత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు పద్యాల పోటీలు, సర్వోత్తమ గ్రంథాయం నిర్వహించిన తెలుగు పద్యాల పోటీల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి.
- గుంటూరు జిల్లాలోని వీవీఐటీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన బాలోత్సవ్‌లో సంస్కృత శ్లోకాల పోటీల్లో (2018, 2019) మొదటి బహుమతి.
- చిన్మయ గీత ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు పద్యాల పోటీల్లో జిల్లా స్థాయి పోటీల్లో మొదటి బహుమతి.
- విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో పుస్తక మహోత్సవంలో నిర్వహించిన కథలు చెప్పే పోటీల్లో మొదటి బహుమతి.
- వాగ్దేవీ కళాపీఠం ఆధ్వర్యంలో సంస్కృత పద్యాలు చెప్పే పోటీల్లో మొదటి బహుమతి.
- ఫెస్టివ్ ఆఫ్ ఇండియన్ డ్రాయింగ్ పోటీల్లో మొదటి బహుమతి.
- శ్రీమద్ భాగవత్ గీతా పరీక్షలో గోల్డ్ మెడల్ పొంది గణపతి సచ్చిదాంద స్వామిచే గోల్డ్ మెడల్ అందుకుంది.
- చెన్నైలోని సంస్కృత స్కూల్ నిర్వహించిన శ్లోకాల పోటీల్లో గీత స్టార్‌గా అన్వైత మణి నిలిచింది.
- 2020లో 'తానా' నిర్వహించిన వరల్డ్ తెలుగు కల్చరల్ ఫెస్ట్‌లో కథలు చెప్పే పోటీల్లో రెండో స్థానంలో నిలిచింది. కరోనా కారణంగా ఈ పోటీలు ప్రపంచ స్థాయిలో ఆన్‌లైన్‌లో జరిగాయి.

సెక్యులరిజాన్ని రక్షించుకోవాలి



నాస్తిక మహాసభల్లో మాట్లాడుతున్న ది మోడ్రన్ నేషనలిస్ట్ ప్రతిక జాయింట్ ఎడిటర్ కుమరేశన్

- ది మోడ్రన్ నేషనలిస్ట్ పత్రిక జాయింట్ ఎడిటర్ కుమరేశన్
- అంతర్జాతీయ నాస్తిక మహాసభలు ప్రారంభం

పటమట(విజయవాడతూర్పు): సమాజంలో అభ్యుదయ, నాస్తిక, మానవవాద ఉద్యమాలు సెక్యులరిజాన్ని బలపరుస్తూ రక్షించుకోవాలని తమిళనాడుకు చెందిన ది మోడ్రన్ నేషనలిస్ట్ పత్రిక జాయింట్ ఎడిటర్ కుమరేశన్ అన్నారు. గోరా 120వ జయంతి, సరస్వతి గోరా 110వ జయంతి సందర్భంగా బెంజిసర్కిల్ వద్ద ఉన్న నాస్తిక కేంద్రంలో అంతర్జాతీయ నాస్తిక మహాసభలు శనివారం ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు నిర్వహించే ఈ సభలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న కుమరేశన్ మాట్లాడారు. రాజ్యాంగం సెక్యులర్‌గా ఉన్నప్పటికీ ప్రభుత్వాలు మతవాద శక్తులకు లొంగిపోయి సెక్యులరిజానికి వక్రభాష్యాలు చెబుతున్నాయని తెలిపారు. సెక్యులరిజం పరంగా ప్రభుత్వ విధానాల్లో, చట్టసభల్లో ఏ విధమైన మత ప్రమేయం ఉండకూడదని చెప్పారు. కానీ ప్రభుత్వాలు పనిగట్టుకుని మతాన్ని ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. అమెరికాకు చెందిన ఫ్రీడమ్ ఫ్రమ్ రిలీజియస్ ఫౌండేషన్ కో–ఫౌండర్ డాన్ బర్కార్, జర్మనీకి చెందిన అమరదేవ్, ఇంగ్లాండ్‌కు చెందిన ఉత్తమ్ నిరుల, బ్రిటీష్ హైకమిషన్‌కు చెందిన శక్తి ఎడమరుకు, ఫెడరేషన్ ఆఫ్ నేషనలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేంద్ర నాయక్, మహారాష్ట్రకు చెందిన అంధశ్రద్ధ నిర్మూలన సమితి అధ్యక్షుడు అవినాష్ పాటిల్ నాస్తిక ఆవశ్యకతపై ప్రసంగించారు. అంతర్జాతీయ మానవవాద ఉద్యమాలు తదితర అంశాల గురించి చర్చాగోష్టులు నిర్వహించారు. డాక్టర్ నరేంద్ర నాయక్ మహాత్ముల గుట్టురట్టు చేస్తూ ప్రదర్శించిన మేజిక్ షో ఆకట్టుకుంది. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, నాస్తిక కేంద్రం చైర్మన్ డాక్టర్ సమరం, వికాస్ గోరా తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సైన్స్ కమిటీ అధ్యక్షుడిగా రాజశేఖర్


జాతీయ సైన్స్ సదస్సులో నియామక పత్రం అందుకుంటున్న రాజశేఖర్


ఉంగుటూరు: జాతీయ సైన్స్ కాంగ్రెస్ కమిటీ కంప్యూటర్ విభాగం అధ్యక్షుడిగా ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కుర్రా రాజశేఖర్ ఏకాగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో ఆర్‌టీఎం విశ్వ విద్యాలయంలో 108వ జాతీయ సైన్స్ కాంగ్రెస్ సదస్సు ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించారని పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ ఈ సదస్సును ప్రారంభించారని చెప్పారు. సైంటిస్టులు, పరిశోధకులు, విద్యావేత్తలు తమ తమ రంగాల్లో పెంపొందించుకున్న పరిజ్ఞానాన్ని, నూతన ఆవిష్కరణలను ఈ సదస్సులో ప్రదర్శించారన్నారు. ప్రాముఖ్యత కలిగిన జాతీయ సైన్స్ కాంగ్రెస్ కమిటీలో కంప్యూటర్ సైన్స్ విభాగానికి తెలుగు బిడ్డ ఉషారామ కళాశాల డైరెక్టర్ కుర్రా రాజశేఖర్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని చెప్పారు. రాజశేఖర్ బాపట్ల జిల్లా కర్రావారిపాలెంకు చెందిన శ్రీనివాసరావు, నాగేంద్రమ్మ దంపతుల కుమారుడు అని తెలిపారు. రైతు కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదివి 36 ఏళ్లుగా విద్యా వ్యవస్థలో ఉత్తమ సేవలు అందించారని వివరించారు. 30 మంది విద్యార్థులు ఆయన పర్యవేక్షణలో పీహెచ్‌డీ పట్టా పొందారని వెల్లడించారు. కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మం రాజశేఖర్‌ను అభినందించారు.

ఉమా.. ది మెకానిక్ గురు

ట్రాక్టర్లకు ఏ సమస్య తలెత్తినా వాటి యజమానులకు గుర్తుకొచ్చే పేరు మెకానిక్ ఉమా. ఎంతటి మొండి ట్రాక్టరైనా ఆయన చేయి పడితే పొలాల్లో పరుగులు తీయాల్సిందే.. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలే కాదు.. తెలంగాణలోని పలు ప్రాంతాల నుంచి ట్రాక్టర్లకు ఏ సమస్య వచ్చినా వెంటనే ఉమా షెడ్డు ముందు బారులు తీరుతాయి. ఒకటి కాదు రెండు కాదు నాలుగు దశాబ్దాలకు పైగా మైలవరం కేంద్రంగా ఉమా సేవలు అందిస్తున్నారు. ట్రాక్టర్లను బాగుచేయడమే కాదు 180 మంది శిష్యులకు సైతం ఆయన శిక్షణ ఇచ్చారు. ఇప్పుడు వారంతా వేర్వేరు ప్రాంతాల్లో మంచి మెకానిక్‌లుగా పేరు పొందారు.


మైలవరంలోని ఉమా షెడ్డులో ట్రాక్టర్ రిపేరు చేస్తున్న వర్కర్‌లు

మైలవరం: నియోజకవర్గ కేంద్రమైన మైలవరంలో ఏర్పాటు చేసిన ఉమా మెకానిక్ షెడ్డు నాలుగు దశాబ్దాలకు పైగా సేవలు అందిస్తోంది. ఈ షెడ్డును 1980లో ఏర్పాటు చేశారు. ఎటువంటి మొండి ట్రాక్టర్లను అయినా గంటల్లో రిపేరు చేసి పంపడం ఉమా షెడ్డు ప్రత్యేకత. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలే కాదు.. తెలంగాణలోని మణుగూరు, ఖమ్మం, వైరా, మధిర, అల్లూరు తదితర ప్రాంతాల నుంచి ట్రాక్టర్‌లు ఉమా షెడ్డుకు తరలి వస్తున్నాయి. ఈ షెడ్డును ఏర్పాటు చేయక ముందు ట్రాక్టర్లకు రిపేరు వస్తే విజయవాడ వెళ్లి మెకానిక్‌లను వెంటబెట్టుకుని తీసుకురావాల్సి వచ్చేది.



రైతుల కోరికపై మైలవరంలో షెడ్డు

ఉమ్మడి కృష్ణా జిల్లా ముదినేపల్లి మండలం వాడపల్లికి చెందిన కఠారి ఉమామహేశ్వరరావు 1969 నుంచి 72 వరకు గుడివాడలో ట్రాక్టర్లకు మరమ్మతులు చేశారు. 1972 తరువాత ఇబ్రహీంపట్నం వచ్చారు. అనంతరం రైతుల కోరిక మేరకు తక్కువ సమయంలో ట్రాక్టర్లకు మరమ్మతులు చేసి ఇవ్వాల్సి రావడంతో 1980లో మైలవరంలో షెడ్డు ప్రారంభించారు. మైలవరం మండలం గణపవరం జమీందారు బొల్లారెడ్డి వెంకటేశ్వరరెడ్డికు చెందిన విదేశీ ట్రాక్టర్ (1952 మోడల్ ఎస్‌డీఎఫ్ ట్రాక్టర్) తోపాటు మాజీ ఎమ్మెల్యే కోమటి భాస్కరరావు తదితర ప్రముఖుల ట్రాక్టర్లకు కూడా ఇక్కడే మరమ్మతులు చేసేవారు. ఈ షెడ్డులో ఉమా వద్ద సుమారు 180 మంది పని నేర్చుకుని ఇతర ప్రాంతాల్లో మెకానిక్ షెడ్లు ఏర్పాటు చేసుకుని ఈ రంగంలో రాణిస్తున్నారు. మరి కొంత మంది ట్రాక్టర్ కంపెనీల్లో మెకానిక్‌లుగా ఉద్యోగాలు చేసుకుంటున్నారు.

రైతులకు అందుబాటులో ఉండాలనే..



రైతులకు అందుబాటులో ఉండి వారికి వీలైనంత త్వరగా ట్రాక్టర్‌లు రిపేర్ చేసి ఇవ్వాలని మైలరంలో మెకానిక్ షెడ్డు ఏర్పాటు చేశాను. గతంలో రైతులు రిపేర్‌ల కోసం విజయవాడ వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇబ్రహీంపట్నంలో ఉంటున్న నన్ను రైతులు మైలవరంలో షెడ్డు ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. వారి కోరిక మేరకు మొదట్లో భూస్వామి, కాంగ్రెస్ నాయకుడు ఎస్.రామచంద్రరావు ప్రాంగణంలో ట్రాక్టర్ మరమ్మతులు ప్రారంభించాను. అనంతరం రామకృష్ణ కాలనీలో స్థలం దొరకడంతో అక్కడ షెడ్డు ఏర్పాటుచేశాను. ఎంతో మందికి పని నేర్పించాను.

– కఠారి ఉమామహేశ్వరరావు, మెకానిక్, మైలవరం

భళా.. శ్రేయాన్

- నాలుగేళ్ల ప్రాయంలోనే జీకేలో అసమాన ప్రతిభ
- ఆల్ ఇన్ వన్ కార్యక్రమంలో స్వర్ణ పతకం సొంతం


బాల మేధావి శ్రేయాన్‌తో తల్లిదండ్రులు రామకృష్ణ, దేవయాని

నందిగామ: నాలుగేళ్ల ప్రాయమంటే... చిన్నారులకు కొన్ని పదాలు పలకడం కూడా సరిగా రాదు. అయితే ఈ చిన్నారి మాత్రం ఏకంగా తన ప్రతిభతో స్వర్ణపతకం సాధించాడు. యూకేజీ చదువుతున్న ఈ చిన్నారి పలు జనరల్ నాలెడ్జి ప్రశ్నలకు తడుముకోకుండా సమాధానాలు చెప్పి అబ్బురపరచాడు. చందర్లపాడు ఎస్‌ఐ గరికపాటి రామకృష్ణ, దేవయాని దంపతుల గారాలపట్టి జశ్విక్ శ్రేయాన్. చందర్లపాడు మండలంలోని మునగాలపల్లి గ్రామంలోని సెయింట్ లూసీ పాఠశాలో యూకేజీ చదువుతున్నాడు. ఇప్పుడు ఈ చిన్నారి వయసు నాలుగేళ్లు. మాటలు నేర్చుకుంటున్న సమయంలోనే తల్లి నోటి నుంచి వచ్చే పదాలను వెంటనే పలికేవాడు. శ్రేయాన్ ప్రతిభను గుర్తించిన దేవయాని జనరల్ నాలెడ్జి నేర్పించడం మొదలుపెట్టారు. వాటిని ఎంతో శ్రద్ధతో ఆలకించడమే కాకుండా.. జవాబులు చెప్పడం కూడా నేర్చుకున్నాడు. అదే అందరి దృష్టిని అతని వైపు తిప్పుకునేలా చేసింది. చెన్నైలోని డాక్టర్ అబ్దుల్ కలాం వరల్డ్ రికార్డ్ ఇనిస్టిట్యూట్‌లో ఇటీవల నిర్వహించిన ఆల్ ఇన్ వన్ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారి శ్రేయాన్ తన ప్రతిభతో అందరినీ మంత్రముగ్ధులను చేయడమే కాకుండా ఏకంగా స్వర్ణ పతకం సాధించాడు. కేవలం నాలుగేళ్ల ప్రాయంలోనే ఈ చిన్నారికి ఉన్న మేధో శక్తిని అందరూ కొనియాడుతున్నారు. తల్లిదండ్రులైన రామకృష్ణ, దేవయాని ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తమ గారాలపట్టి ప్రతిభకు వారు మురిసిపోతున్నారు. బాబు ఆసక్తిని గమనించి తల్లి దేవయాని ప్రోత్సహించిన కారణంగానే శ్రేయాన్ ఈ ఘనత సాధించాడని ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. శ్రేయాన్ చదువుతున్న సెయింట్ లూసీ పాఠశాలలో ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించి చిన్నారి ప్రతిభను ఉపాధ్యాయులు కొనియాడారు.





ఆహ్లాదం.. ఆనందం

- అధునాతన సదుపాయాలతో రాజీవ్‌గాంధీ పార్కు అభివృద్ధి
- పెద్ద సంఖ్యలో వస్తున్న పర్యాటకులు
- పచ్చదనంతో కనువిందు చేస్తున్న వైనం

సాక్షి ప్రతినిధి, విజయవాడ: నగరవాసులకు ఆహ్లాదం... ఆనందం కలిగించేలా నగర పాలక సంస్థ పార్కుల సుందరీకరణ చేపట్టింది. సెలవులు, సాయంత్రం వేళ సేద తీరేందుకు వీలుగా ఉండేలా ఆయా ప్రాంతాల్లోని పార్కులను అభివృద్ధి చేస్తున్నారు. ప్రధానంగా రాజీవ్‌గాంధీ పార్కును అత్యంత అధునాతనంగా పచ్చదనంతో నిండిపోయేలా తీర్చిదిద్దారు. పర్యాటకులు, సందర్శకులను విశేషంగా ఆకట్టుకునేలా పార్కులో సదుపాయాలు కల్పించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పర్యాటక రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇందులో భాగంగానే నగరంలో పండిట్ నెహ్రూ బస్టాండు ఎదురుగా 6.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రాజీవ్‌గాంధీ పార్కును రూ.6.65 కోట్లతో అభివృద్ధి చేశారు. విజయవాడ నగరంలోనే అతి పెద్ద పార్కుగా నగరవాసులకు పచ్చదనంతో పాటు, ఆహ్లాదకర వాతావరణం పంచుతోంది. వినోద సవారీలు, అడ్వెంచర్ రైడ్స్, ఫలహారం, మౌలిక సదుపాయాలు వంటి నాలుగు భాగాలుగా పార్కును అభివృద్ధి చేశారు.





వినోద సవారీలు.....

రాజీవ్ గాంధీ పార్కులో వినోద సవారీలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఇందులో 14 సవారీలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించారు. వీటిలో ఇప్పటికే 11 సవారీలు పనిచేస్తున్నాయి. వీటిలో ముఖ్యంగా 30–సీట్ల కెపాసిటీ కలిగిన కొలంబస్, 8 కార్ల కెపాసిటీ కలిగిన డ్యాషింగ్ కార్లు, 40 సీట్ల కెపాసిటీతో టొరాటోరా రైడ్, మినీ రైలు ట్రాక్‌తోపాతకాలపు రైలు, కిడ్స్ జోన్ పిల్లలతో గాలితో కూడిన ఆట, సాఫ్ట్ ప్లే ఉన్నాయి. పర్యాటకులను ఆకర్షించే విధంగా థ్రిల్లింగ్ వినోద రైడ్లు, పెద్దలు 20 సీట్ల సామర్థ్యంతో డిస్కో డాన్సర్లను ఏర్పాటు చేశారు. ఇతర వినోద గేమ్‌లు, వర్చువల్ గేమింగ్ జోన్, హాంటెడ్ హౌస్ 7డి హౌస్ ఇంకా ఇన్‌స్టాల్ చేయలేదు. క్రికెట్ నెట్ ప్రాక్టీస్, ట్రామ్పోలిన్, రోప్ , జిప్ లైన్ అత్యంత ప్రజాదరణ పొందిన రైడ్లుగా గుర్తింపు పొందాయి. రైడ్ రాక్ క్లైంబింగ్ సహజ వాతావరణంలో ఆకర్షిస్తోంది. ఫుడ్ జోన్‌లో కియోస్క్‌లు, కెఫెటేరియా, క్యాజువల్ డైన్, స్ట్రీట్ ఫుడ్ వంటివి అందుబాటులో ఉన్నాయి.

మౌలిక సదుపాయాలు...

పార్కులో వివిధ సూక్ష్మచిత్రాలు, సాఫ్ట్ ల్యాండ్ స్కేపింగ్, బోన్సాయ్ గార్డెన్, హార్డ్ ల్యాండ్ స్కేపింగ్, , మ్యూజికల్ ఫౌంటైన్లు, స్కేటింగ్ రింక్ వేయడం, పంచతత్వ వాకింగ్ ట్రాక్ ఏర్పాటుతో పర్యావరణాన్ని అందంగా తీర్చిదిద్దారు. వీటిపాటు పార్కులో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్, తాగునీటి కొళాయిలు, మరుగుదొడ్లు వంటి ప్రాథమిక సౌకర్యాలను కల్పించారు. బయో డైవర్సిటీ మ్యూజియంను అభివృద్ధి చేస్తున్నారు.

గ్రీనరీ ఆహ్లాదకరంగా ఉంది



నేను వైజాగ్ నుంచి వచ్చాను. పార్కు గురించి మా ఫ్రెండ్స్ చెబితే విన్నాను. విజయవాడ వచ్చినప్పుడు ఓ సారి చూద్దామనిపించింది. ఈ పార్కుకు చిన్నప్పుడు వచ్చాను.. అప్పటికంటే ఇప్పుడు పార్కు చాలా బావుంది. గ్రీనరీతోపాటు ఆటపాటలకు ఉల్లాసంగా గడిపేందుకు అనువుగా ఉంది. రైలు, ఎమ్యూజ్‌మెంట్ పరికరాలు చాలా బావున్నాయి. సంతోషంగా ఉంది.

అంజలి, విద్యార్థి

చూడ ముచ్చటగా బోన్సాయ్ గార్డెన్



నేను ఏలూరు నుంచి వచ్చాను. పార్కులో ఉన్న బోన్సాయ్‌గార్డెన్ చాలా బావుంది. మొక్కలతోపాటు వాటి వయస్సు కూడా బోర్డులో పెట్టడం మాకు కొంత విజ్ఞానాన్ని అందించింది. విజయవాడ అంటే ప్రకాశం బ్యారేజీ, దుర్గమ్మ గుడి వంటి సందర్శనీయ ప్రదేశాలతోపాటు ఇప్పుడు రాజీవ్‌గాంధీ పార్కు కూడా చేరింది.

మౌనిక, ఏలూరు

పర్యాటకుల మనస్సుదోచేలా



ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు బెజవాడ నగరవాసుల మనస్సు దోచేలా పార్కును అందంగా తీర్చిదిద్దాం. అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాం. పర్యాటకులకు పచ్చదనం, ఆహ్లాదం పంచేలా అభివృద్ధి చేశాం. పార్కును సందర్శించే పర్యాటకుల సంఖ్య పెరుగుతోంది. ఆన్‌లైన్‌లోనే టికెటింగ్ విధానం ప్రవేశపెడుతున్నాం.

స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నగర కమిషనర్

క్లుప్తంగా

ఆధునిక ఆలోచనలతో అభివృద్ధి



మాట్లాడుతున్న కృష్ణారావు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): ఆధునిక ఆలోచనలతో అభివృద్ధిని సాధించడంతో పాటుగా అసమానతలు లేని సమాజ సాధనకు అందరం కలిసి కృషి చేద్దామని సమతా పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు వీవీ కృష్ణారావు చెప్పారు. శనివారం సాయంత్రం సిద్ధార్థ ఆడిటోరియంలో కృష్ణారావు ఆధ్వర్యాన సంక్రాంతి ఆత్మీయ కలయిక జరిగింది. కృష్ణారావు మాట్లాడుతూ ఏడేళ్లుగా సంక్రాంతి పండుగకు ముందుగా అందరినీ కలుసుకోవాలని రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్రాంతి ఆత్మీయ కలయికను నిర్వహిస్తున్నామని చెప్పారు. పలుపార్టీల నాయకులు పాల్గొన్నారు. తొలుత రంగం సాంస్కృతిక సంస్థ సభ్యులు గీతాలు ఆలపించి నృత్యాలు చేశారు.

సరస్వతీ కళాపీఠం సేవలు ఆదర్శం

విజయవాడ కల్చరల్: శ్రీ సరస్వతీ కళాపీఠం సంగీత సేవలు ఆదర్శంగా తీసుకోవాలని బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు కొప్పరపు బలరామకృష్ణ మూర్తి అన్నారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీ సరస్వతీ కళాపీఠం ఆధ్వర్యంలో గాంధీనగర్ హనుమంతరాయ గ్రంథాలయంలో శనివారం స్వర–రాగ– సుధ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆయన మాట్లాడుతూ సంగీతం, సాహిత్యం, నృత్యం భగవదత్తమైన వరాలని వాటిని కాపాడుకోవాలని కళా సంస్థలకు సూచించారు. జోతిష్య శాస్త్రవేత్త తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నగరం సంగీత సాహిత్యాలకు వేదికగా నిలుస్తోందన్నారు. సంస్థ వ్యవస్థాపకురాలు మధిర రోజా ప్రసన్నత, పీసుపాటి సుబ్రహ్మణ్య శాస్త్రి పాల్గొన్నారు. హైదరాబాద్, విశాఖపట్నం నుంచి వచ్చిన సీనియర్ గాయకులు విజయకుమార్, మాధవి, కొమ్మినేని రత్నకుమారి, వద్దాది సూర్యకామేశ్వరి, ఉమాబలరాం, డాక్టర్ స్వర్ణకుమారి, మాడుగల రామకృష్ణ, బీహెచ్ కామేశ్వరి, మల్లిక్ మోదిని పలు గీతలను గానం చేశారు. గాయకులను ఆత్మీయంగా సత్కరించారు.

రేపు గోదా రంగనాథుడికి ముత్యాల హారతులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): ముత్యాలంపాడు సాయిబాబా మందిరంలో శ్రీవిష్ణు సహస్రనామ పారాయణ మండలి ఆధ్వర్యాన సోమవారం తెల్లవారుజామున గోదా రంగనాథుడికి ముత్యాల హారతులు ఇవ్వనున్నట్లు పారాయణ మండలి కన్వీనర్ మండలపర్తి సత్యశ్రీహరి తెలిపారు. ముత్యాలంపాడులోని మందిరంలో శనివారం మీడియా సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ భక్తులు స్వయంగా లక్ష్మీదేవికి ప్రీతికరమైన హారతులను రంగనాథుడికి సమర్పించి ఆయురారోగ్య ఐశ్వర్యం పొందాలని కోరారు. సమావేశంలో పారాయణ మండలి సభ్యులు పాల్గొన్నారు.

క్రీడలతో ఆరోగ్యం, మానసిక ఉల్లాసం

భవానీపురం(విజయవాడపశ్చిమ): క్రీడలతో ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. సంక్రాంతి పండగ పురస్కరించుకుని వెలంపల్లి యూత్, 39వ డివిజన్ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీ నుంచి 13వ తేదీ వరకు డీవీ రెడ్డి నేతృత్వంలో విద్యాధరపురం గుప్తా సెంటర్‌లోని షాదీఖానాలో నిర్వహించనున్న వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ నాకౌట్ టోర్నమెంట్ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను వెలంపల్లి శనివారం కుమ్మరిపాలెం సెంటర్‌లో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ క్రీడాకారుల చిరకాల కోరిక అయిన స్టేడియం నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించనున్నామని తెలిపారు. కార్పొరేటర్ నరేంద్ర రాఘవ మాట్లాడుతూ టోర్నమెంట్ విన్నర్ టీమ్‌కు రూ.20వేలు, రన్నరప్‌కు రూ.15వేలు మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌కు రూ.5వేలు నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. టోర్నమెంట్ ఆర్గనైజర్స్ డీవీ రెడ్డి, కెప్టెన్ ప్రభాకర్, శ్రీకాంత్‌లు మాట్లాడుతూ పోటీలో పాల్గొనే క్రీడాకారులు అప్లికేషన్, ఎంట్రీ ఫీజు తదితర వివరాలకు 7330740513, 950266679, 7995901089 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు షేక్ రెహమతున్నీసా, యరడ్ల ఆంజనేయరెడ్డి, మైలవరపు రత్నకుమారి, విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొనకళ్ల విద్యాధరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు ఏలూరు వెంకన్న, రేలంగి బుజ్జి, నల్లమిల్లి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కాల్వలు శుభ్రంగా ఉంచాలి

పాయకాపురం(విజయవాడరూరల్): కాల్వలు శుభ్రంగా ఉంచాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అమృత వైద్య సిబ్బందిని ఆదేశించారు. శనివారం 64వ డివిజన్ విలేజి కండ్రికలో ఆమె పరిసరాలను పరిశీలించారు. కాల్వల్లో వ్యర్థాలను పరిశీలించి తొలగించాలని సూచించారు. ప్రజలు చెత్తను కాల్వల్లో వేయకుండా డస్ట్‌బిన్‌ల్లో వేయాలని చెప్పారు. ప్రాథమిక ఎలిమెంటరీ పాఠశాలలో మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారానికి సంబంధించిన వివరాలను రికార్డులో పరిశీలించారు. తనిఖీల్లో స్థానిక కార్పొరేటర్ యర్రగొర్ల తిరుపతమ్మ, డాక్టర్ షేక్ బాసిద్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విశ్వసనీయతకు మారుపేరు సీఎం జగన్

వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి అవినాష్



నూతన పింఛన్లు అందజేస్తున్న దేవినేని అవినాష్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ తదితరులు

కృష్ణలంక(విజయవాడతూర్పు): విశ్వసనీయతకు మారుపేరు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ 'తూర్పు' ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. రాణిగారితోట 18వ డివిజన్‌లోని సిమెంట్ గోడౌన్‌లో శనివారం 10, 11, 12,17, 18 డివిజన్లలో అర్హత కలిగిన లబ్ధిదారులకు కొత్తగా మంజూరైన పెన్షన్లను ఆయన పంపిణీ చేశారు. అవినాష్ మాట్లాడుతూ నిరుపేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో వైఎస్సార్ పెన్షన్ కానుకను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారన్నారు. 10వ డివిజన్‌లో 17 మందికి, 11వ డివిజన్‌లో 55మందికి, 12వ డివిజన్‌లో 30 మందికి, 17వ డివిజన్‌లో 44 మందికి, 18వ డివిజన్‌లో 47 మందికి ఐదు డివిజన్లలో మొత్తం 193 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరయ్యాయన్నారు. రూ.2వేల నుంచి పెంచుకుంటూ ఈ ఏడాది రూ.2750 వరకు తీసుకొచ్చారని, వచ్చే ఏడాది జనవరిలో రూ.3వేలు పెన్షన్ ఇస్తామన్నారు. ప్రజలకు మంచి చేయడం చేతకాని చంద్రబాబు సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. కరోనాతో ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నా ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలను అందించిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. సంక్షేమ పథకాల్లో ఏటా అర్హుల జాబితాను పెంచుకుంటూ పోవడమే తప్ప ఎక్కడ తగ్గించింది లేదని, టీడీపీ నాయకులు పెన్షన్లు తొలగిస్తున్నారని అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు చంద్రబాబు పాలనకు, సీఎం జగన్ పాలనకు వ్యత్యాసాన్ని గమనించాలని కోరారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, 17వ డివిజన్ కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు ఉడుముల అయ్యపరెడ్డి, మాగంటి నవీన్, బాలరాజు, బిక్షాలురెడ్డి, పర్వతనేని బాబి, హరీష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం



డ్రైడే ఫ్రైడే ర్యాలీలో డీఎంహెచ్ఓ మాచర్ల సుహాసిని

లబ్బీపేట(విజయవాడతూర్పు): పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దూరమవుతాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ మాచర్ల సుహాసిని అన్నారు. ఆమె నగరంలో నిర్వహించిన డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. కేదారేశ్వరపేటలో కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. జిల్లా కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమం నిర్వహించి ర్యాలీలో పాల్గొన్నారు. అదే ప్రాంతంలోని లక్ష్మణ దత్తు యూపీ స్కూల్‌ను సందర్శించిన డాక్టర్ సుహాసిని, మధ్యాహ్న భోజన పథకం అమలవుతున్న తీరును పరిశీలించారు. డ్రైడే ఫ్రైడే ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. డీ వార్మింగ్, చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడంపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతీబాబు, బయాలజిస్టు సూర్యకుమార్, ఇతర మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

నలందలో క్యాంపస్ ఇంటర్వ్యూలు



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): కోటక్ లైఫ్ ఇన్సూరెన్స్ శనివారం నలంద డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. డిప్యూటీ మేనేజర్ పోస్టులకు జరిగిన ఇంటర్వ్యూల్లో 138 మంది విద్యార్థులు పాల్గొనగా, మొదటిరౌండ్ ఆన్‌లైన్ అసెస్‌మెంట్‌లో 97 మంది క్వాలిఫై అయ్యారు. రెండో రౌండ్ గ్రూప్ డిస్కషన్‌లో 40 మంది క్వాలిఫైకాగా, చివరి రౌండ్‌లో ఐదుగురు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.అనురాధ తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేనేజర్ పోస్టులకు ఎంపికైన విద్యార్థులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బి.చంద్రగిరి, టెక్నికల్ హెడ్ తిరుపతిరావు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకునేందుకే.. గడప గడపకు..



పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న అవినాష్

కృష్ణలంక(విజయవాడతూర్పు): సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. రాణిగారితోట, 17వ డివిజన్‌లోని 78వ వార్డు సచివాలయం పరిధిలోని బాపనయ్యనగర్‌లో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అవినాష్ స్థానిక కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి, కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ ప్రభుత్వం నుంచి అందిన లబ్ధిని వివరించారు. సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులతో మాట్లాడారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో అవినాష్ మాట్లాడుతూ గడప గడపకూ వెళ్తుంటే ప్రజలు తమ ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకం అందిందని, సీఎం జగనన్నకు రుణపడి ఉన్నామని సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అర్హతను బట్టి ప్రతి నెలా పెన్షన్లు మంజూరు చేస్తుంటే టీడీపీ నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తూ పింఛన్లు తొలగిస్తున్నారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీ నాయకులు ఎన్ని షో రాజకీయాలు, డ్రామాలు చేసినా ప్రజలు వారిని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కుప్పంలో కూడా ఓడిపోతానని భయంతో చంద్రబాబు తరచూ అక్కడికి వెళ్తూ ఇళ్లు కూడా కట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. 2024లో జరిగే ఎన్నికల్లో 175కు 175 గెలిచి క్లీన్ స్వీప్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, నాగవంశం కార్పొరేషన్ చైర్‌పర్సన్ బొడ్డు అప్పలకొండమ్మ, డైరెక్టర్ ఎర్నేటి సుజాత, వైఎస్సార్ సీపీ నాయకులు, ఉడుముల అయ్యపురెడ్డి, వెన్నా తిరుపతిరెడ్డి, డి.వెంకటేశ్వరరావు, అమ్మిరెడ్డి రామిరెడ్డి, గీతాకుమారి, దామోదర్, జయమ్మ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

దాసాంజనేయస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): మాచవరం దాసాంజనేయస్వామి దేవాలయంలో శనివారం ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు జరిగాయి. అర్చకులు గోదా రంగనాథస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన ధనుర్మాసం విశిష్టతను భక్తులకు వివరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమాలను ఈఓ నాగినేని భవాని, ధర్మకర్త మండలి చైర్మన్ కనపర్తి కొండలరావు పర్యవేక్షించారు.

కుమారుడు అదృశ్యం

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): కారులో స్నేహితులతో కలిసి బయటకు వెళ్లిన తన కుమారుడు కనిపించడం లేదంటూ తల్లి కొత్తపేట పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జక్కంపూడి కాలనీ బ్లాక్ నెం 183లో చావల దుర్గ, గంగాధరరావు దంపతులు నివసిస్తున్నారు. వీరికి ఇద్దరు సంతానం. కుమారుడు దుర్గాప్రసాద్ సయ్యద్ అప్పలస్వామి కళాశాలలో బీఏ రెండో సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం ఉదయం కాలేజీకి వెళ్లిన దుర్గాప్రసాద్ ఆలస్యం కావడంతో గేటు బయట ఉండగా, స్నేహితులు కారులో రావడంతో వారితో కలిసి బయటకు వెళ్లాడు. సాయంత్రమైనా తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

వర్మీ కంపోస్టుతో పర్యావరణ పరిరక్షణ



కంపోస్టును విక్రయిస్తున్న వీఎంసీ ప్రజారోగ్య విభాగం అధికారి డాక్టర్ రత్నావళి

పటమట(విజయవాడతూర్పు): సేంద్రియ ఎరువుల వినియోగంతో పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని, పంటలు, మొక్కలు ఈ ఎరువులతో పరిపుష్టిగా దిగుబడిని అందిస్తాయని వీఎంసీ ప్రజారోగ్య విభాగం అధికారి డాక్టర్ రత్నావళి అన్నారు. వీఎంసీ, హరితప్రియ ప్లాంట్ లవర్స్ సొసైటీ, రోజ్ సొసైటీ ఆఫ్ ఏపీ సంయుక్త ఆధ్వర్యంలో పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులోని సిద్ధార్థ హోటల్ మేనేజ్మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగే ఆరో రాష్ట్ర స్థాయి అగ్రికల్చర్ షో, ఐదో వార్షిక గులాబీ ప్రదర్శనలో వీఎంసీ సేంద్రియ ఉత్పత్తుల ప్రదర్శన,అమ్మకం కోసం 74 వ స్టాల్ ను ఏర్పాటు చేశామని చెప్పారు. ఇందులో నగరంలో లభించే తడి వ్యర్థాలను సేకరించి వర్మీకంపోస్ట్ ద్వారా సేంద్రియ ఎరువుగా మార్చే కంపోస్టింగ్ విధానంపై ప్రదర్శనకు వచ్చేవారికి అవగాహన కలిగించామన్నారు. ఈ ప్రదర్శనలో ఇప్పటివరకు కేజీ. రూ 10 చొప్పున 224 కేజీల వర్మీకంపోస్ట్ ఎరువును వీఎంసీ విక్రయించిందని తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్–1 ఒబేస్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు



రాణిగారితోట సచివాలయం పరిధిలో ప్రతి బుధ, శనివారాల్లో క్రమం తప్పకుండా 6 నుంచి 16 నెలల చంటిబిడ్డలకు అలాగే 5 నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు సచివాలయంలోని ఏఎన్ఎంలో, ఆశావర్కర్లు వారి పరిధిలోని చంటి బిడ్డలు, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలను వేస్తున్న దృశ్యం

- సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

వణుకూరులో జగనన్న లేఅవుట్ల పరిశీలన



జగనన్న వీఎంసీ లేఅవుట్లను పరిశీలిస్తున్న కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పటమట(విజయవాడతూర్పు): వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులతో కలసి వణుకూరు 1, 2, 3 జగనన్న ఇళ్ల లేఅవుట్లలో ఇప్పటి వరకు పూర్తైన ఇళ్లను పరిశీలించారు. జరగాల్సిన గృహ నిర్మాణ పనులు, మౌలిక వసతులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం జరిగిన పర్యటనలో ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ లేఅవుట్‌లో 24 గంటలూ విద్యుత్ ఉండటానికి త్రీ–ఫేస్ కరెంటు ఏర్పాటు చేయాలని, రోడ్లు, తాగునీటి వసతిని నెలాఖరులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో సీఆర్‌డీఏ ఈఈ ప్రవీణ్ కుమార్, లేఅవుట్ స్పెషల్ ఆఫీసర్ టి.శ్రీనివాసు, హౌసింగ్ డీఈ విజయ్ బాబు, కాంట్రాక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నలందలో సంక్రాంతి సందడి



చిన్నారులకు భోగి పళ్లు పోస్తున్న ఉపాధ్యాయులు



సంక్రాంతి లక్ష్మిని పూజిస్తున్న చిన్నారులు



హరిదాసుకు బియ్యం వద్ద వేస్తున్న ఉపాధ్యాయులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): హరిదాసుల కీర్తనలు, భోగి మంటలు, పాల పొంగళ్లు, గంగిరెద్దుల విన్యాసాలు, రంగవల్లులు, బొమ్మల కొలువు, చెరుకు గడలతో శనివారం నలంద విద్యానికేతన్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. బెంజిసర్కిల్ సమీపంలోని స్కూల్ క్రీడా మైదానం చూస్తే పట్టణానికి పల్లె తరలివచ్చిందా అనే అనుభూతిని కలిగింపజేసింది. పూరిపాకలు, వాటి ముందు రంగవల్లులు వేస్తూ చిన్నారులు, భోగి పళ్లు ఇలా సంక్రాంతి ప్రాశస్త్యాన్ని తెలియజేస్తూ వేడుకలు జరుపుకున్నారు. నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులు హుషారుగా గడుపుతూ, సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ మాదల పద్మజ మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతీ, సంప్రదాయానికి దర్పణమని వీటిని భావితరాలకు వారసత్వంగా అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులను, ప్రోత్సహించిన తల్లిదండ్రులను అభినందించారు.

గ్రూప్-1 పరీక్షకు పటిష్ట బందోబస్తు

డీసీపీ విశాల్‌గున్ని



ఆంధ్రా లయోల కాలేజీలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీసీపీ విశాల్‌గున్ని

విజయవాడ స్పోర్ట్స్: నగరంలోని 13 విద్యా సంస్థల్లో ఈ నెల 8వ తేదీ ఆదివారం జరిగే గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్షలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ పోలీస్ కమిషనర్ విశాల్‌గున్ని తెలిపారు. నగరంలోని బిషప్ అజరయ్య పాఠశాల, ఆంధ్రా లయోల కళాశాలలో జరిగే పరీక్ష ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. భద్రత దృష్ట్యా పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్, ప్రింటింగ్, సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ షాపులను మూసివేస్తున్నట్లు చెప్పారు. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అభ్యర్థులు సెల్‌ఫోన్‌లు, ఇతర విలువైన వస్తువులు తీసుకురావద్దని సూచించారు. ఈ పర్యటనలో ఆయన వెంట ఏసీపీ ఖాదర్‌బాషా ఉన్నారు.

క్యాన్సర్‌పై అవగాహనకు టీల్ కలర్ ప్రదర్శన



అయోధ్యనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద టీల్ కలర్ ప్రదర్శిస్తున్న దృశ్యం

లబ్బీపేట(విజయవాడతూర్పు): క్యాన్సర్‌పై విస్తృత అవగాహన కలిగించడానికి ఆరోగ్య కేంద్రాల వద్ద టీల్ కలర్(ఆకుపచ్చ నీలిరంగు కలిసిన)ను ప్రదర్శిస్తున్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ మార్గదర్శకాలను అనుసరించి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎన్టీఆర్ జిల్లాలోని గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ప్రాజెక్టు టీల్ వాల్‌పోస్టర్లు, టీల్ కలర్ పెయింటింగ్, లైటింగ్ ప్రదర్శన ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా తొలుత నగరంలోని అయోధ్యనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద టీల్ కలర్ లైటింగ్ ఏర్పాట చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని మాట్లాడుతూ టీల్ కలర్ ప్రదర్శన ద్వారా క్యాన్సర్‌పై విస్తృత అవగాహన కలిగించడమే కాకుండా, తొలిదశలో గుర్తించి పూర్తిగా కోలుకునేలా చేయడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అయోధ్యనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ మాచర్ల సుహాసినితో పాటు, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జె.నరసింహానాయక్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ నళినీదేవి, డీపీఎం డాక్టర్ నవీన్, ఆర్‌బీఎస్‌కే సమన్వయ అధికారి డాక్టర్ మాధవి, వైద్యాధికారులు డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ సునీల్, డాక్టర్ ప్రత్యూష, గ్రామీణ ప్రాంత వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రజకుల సమస్యల పరిష్కారానికి కృషి

కృష్ణలంక(విజయవాడతూర్పు): రాష్ట్రంలో రజకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. గవర్నర్‌పేటలోని బాలోత్సవ్ భవన్‌లో రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం రజకుల ఉద్యమ చరిత్ర–సమస్యలు–ప్రభుత్వ విధానాలు అనే అంశాలపై తయారు చేసిన సావనీర్ బుక్‌లేట్‌ను ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గురుశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.భాస్కరయ్య తదితరులు పాల్గొన్నారు.

శిరస్త్రాణం.. సురక్షితం..



వాహనచోదకులకు శిరస్త్రాణం.. శిరోధార్యమని నిబంధనలు చెబుతున్నాయి. ఈ చిత్రం చూడండి.. వాహనచోదకుడు తను హెల్మెట్ ధరించడమే కాకుండా.. పాఠశాలకు తీసుకెళ్తున్న తన పిల్లలతో కూడా హెల్మెట్ ధరింపజేసి సురక్షిత ప్రయాణం చేస్తున్న దృశ్యం నున్న శివారు ప్రాంతంలో కనిపించింది.

- సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

యువతకు 'స్ఫూర్తి'



ఆంధ్ర లయోల కళాశాలలో స్ఫూర్తి-2023 కల్చరల్ ఫెస్ట్ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో శనివారం ఎత్నిక్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో వివిధ వస్త్ర సంప్రదాయాలను వివరిస్తూ విద్యార్థులు ర్యాంప్ వాక్ చేశారు. గుజరాతీ, పంజాబీ, మరాఠీ , తెలుగు సంప్రదాయాలను ప్రతిబింబిచేలా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ రకాల స్టాళ్లు ఏర్పాటుచేశారు. విద్యార్థులు సెల్ఫీలు దిగి, కేరింతలు కొట్టారు.

-సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ







ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు అల్‌కరాజ్ దూరం

సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియన్ ఓపెన్‌నుంచి వరల్డ్ నంబర్‌వన్, స్పెయిన్‌కు చెందిన కార్లోస్ అల్‌కరాజ్ తప్పుకున్నాడు. గత కొంత కాలంగా కుడి కాలి గాయంతో బాధపడుతున్న అతను సరైన సమయంలో కోలుకోకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించాడు. గత ఏడాది సెప్టెంబర్ 12న అల్‌కరాజ్ ఏటీపీ చరిత్రలో అతి పిన్న వయసులో వరల్డ్ నంబర్‌వన్‌గా నిలిచాడు. అల్‌కరాజ్ దూరం కావడంతో డిఫెండింగ్ చాంపియన్ రాఫెల్ నాదల్ ఈ టోర్నీలో టాప్ సీడ్‌గా బరిలోకి దిగనున్నాడు.

పంత్ మోకాలికి శస్త్ర చికిత్స



కారు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న భారత క్రికెటర్ రిషభ్ పంత్‌కు ముంబైలో మోకాలి శస్త్రచికిత్స జరిగింది. డాక్టర్ దిన్షా పర్దీవాలా శుక్రవారం ఈ సర్జరీని నిర్వహించారని... ప్రస్తుతం పంత్ అబ్జర్వేషన్‌లో ఉన్నట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. అతని రీహాబిలిటేషన్ పూర్తి అయ్యే వరకు పర్దీవాలా తగిన సూచనలు ఇస్తారని, వాటిని బీసీసీఐ డాక్టర్ల పర్యవేక్షణలో అమలు చేస్తారని బోర్డు అధికారి చెప్పారు.

మండే సూర్యుడు...

సూర్యకుమార్ 51 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్సర్లతో 112 నాటౌట్

- చివరి టి20లో 91 పరుగులతో శ్రీలంకపై భారత్ ఘనవిజయం
- 2–1తో సిరీస్ వశం

రాజ్‌కోట్: సూర్యకుమార్ యాదవ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆఖరి మ్యాచ్‌లో శ్రీలంక కొట్టుకుపోయింది. టీమిండియా 91 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2–1తో కైవసం చేసుకుంది. టాస్ నెగ్గిన భారత్ మొదట 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 228 పరుగుల భారీస్కోరు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సూర్యకుమార్ (51 బంతుల్లో 112 నాటౌట్; 7 ఫోర్లు, 9 సిక్సర్లు) అజేయ సెంచరీ సాధించాడు. రాహుల్ త్రిపాఠి (16 బంతుల్లో 35; 5 ఫోర్లు, 2 సిక్సులు) మెరిశాడు. అనంతరం శ్రీలంక 16.4 ఓవర్లలో 137 పరుగులకే కుప్పకూలింది. కుశాల్ మెండిస్ (23), షనక (23) టాప్ స్కోరర్లు.

సూర్య ది గ్రేట్ ఇన్నింగ్స్

నాలుగో బంతికి ఇషాన్ కిషన్ (1) వికెట్ తీసిన లంకకు ఆ ఆనందం ఎంతో సేపు నిలవలేదు. కెరీర్‌లో రెండో మ్యాచ్ ఆడుతున్న రాహుల్ త్రిపాఠి మెరుపు బ్యాటింగ్‌తో చెలరేగగా, శుబ్‌మన్ గిల్ (36 బంతుల్లో 46; 2 ఫోర్లు, 3 సిక్సర్లు) మొదటి 9 బంతుల్లో సింగిల్ కూడా తీయలేకపోయాడు! తీక్షణ ఐదో ఓవర్లో 3 బౌండరీలు బాదిన త్రిపాఠి... కరుణరత్నే ఆరో ఓవర్లో వరుసగా రెండు సిక్సర్లు కొట్టాడు. అదే ఊపులో థర్డ్‌మ్యాన్ దిశగా షాట్ ఆడబోయి మదుషంక చేతికి చిక్కాడు. 'పవర్ ప్లే' ఆఖరి బంతికి సూర్య క్రీజులోకి వచ్చాడు. 6 ఓవర్ల పవర్ ప్లేనే అయిపోయింది. మిగతా 14 ఓవర్ల పవర్ స్ట్రోక్స్ ఎలావుంటాయో 'స్కై' చూపెట్టాడు. కవర్ డ్రైవ్, ర్యాంప్ షాట్లతో టచ్‌లోకి వచ్చిన సూర్యకుమార్ స్కోరు బోర్డును ఆద్యంతం పరుగు పెట్టించాడు. స్పిన్, పేస్, గూగ్లీ ఇలా ఏ బంతి వేసిన తన శైలి షాట్లతో చెలరేగిపోయాడు. పేస్‌తో ముఖం మీదికి వచ్చే బంతుల్ని విడిచి పెట్టలేదు. అదే పనిగా ర్యాంప్ షాట్లతో సిక్సులు, ఫోర్లుగా దంచేస్తూ 26 బంతుల్లోనే ఫిఫ్టీని అవలీలగా పూర్తి చేసుకున్నాడు. అతని షాట్లకు ఆకాశమే హద్దయ్యింది. ఫుల్ టాస్ బంతుల్ని, యార్కర్ డెలివరీల్ని మంచినీళ్ల ప్రాయంలా బౌండరీలకు తరలించాడు. ఎలా వేసినా దంచేశాడు. అతని ధాటికి మదుషంక 13వ ఓవర్లో 18 పరుగులు రాగా... తీక్షణ మరుసటి ఓవర్లో 2, 4, 6, 6, 1లతో సూర్య వేగం ఇంకాస్త పెంచాడు. ఆఖరి బంతిని ఆడిన గిల్ బౌండరీ కొట్టడంతో ఆ ఓవర్లో 23 పరుగులొచ్చాయి. కేవలం ఈ రెండు ఓవర్లలోనే భారత్ 113/2 నుంచి 154/2కు చేరింది. హసరంగ 15వ ఓవర్లో గిల్ క్లీన్‌బౌల్డయ్యాడు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా (4), దీపక్ హుడా (4) స్వల్ప వ్యవధిలోనే నిష్క్రమించినా... సూర్య బాదుడుకు అదేమంతా ప్రభావమే చూపలేదు. ఆఖర్లో జతయిన అక్షర్ పటేల్ (9 బంతుల్లో 21 నాటౌట్; 4 ఫోర్లు) చకచకా బౌండరీలు బాదాడు.


సూర్యకుమార్



18వ ఓవర్ చివరి బంతికి భారత్ స్కోరు 200కు చేరగా, 19వ ఓవర్ తొలి బంతికి సూర్యకుమార్ (45 బంతుల్లో; 6 ఫోర్లు, 8 సిక్సర్లు) సెంచరీ పూర్తయ్యింది. పొట్టి ఫార్మాట్‌లో అతనికిది మూడో సెంచరీ కావడం విశేషం.

లంక గిలగిల

భారీ లక్ష్యం చూడగానే శ్రీలంక బ్యాటర్స్ బెదిరినట్లున్నారు. క్రీజులోకి 11 మంది దిగినా... అందులో ఏ ఒక్కరు కనీసం పాతిక పరుగులైనా చేయలేకపోయారు. గత మ్యాచ్‌లో విమర్శలపాలైన భారత బౌలింగ్ ఒక్కసారిగా దెబ్బతిన్న పులిలా పంజా విసిరింది. నిసాంక (15; 3 ఫోర్లు), అవిష్క ఫెర్నాండో (1), ధనంజయ (14 బంతుల్లో 22; 2 ఫోర్లు, 1 సిక్స్), అసలంక (14 బంతుల్లో 19; 2 ఫోర్లు, 1 సిక్స్) కెప్టెన్ షనక, హసరంగ (9) ఎవరు వచ్చినా ఆడింది కాసేపే! భారీ లక్ష్యానికి తగ్గ భాగస్వామ్యం ఒక్కటంటే ఒక్కటైన నిలబడకుండా బౌలర్లు సమష్టిగా దెబ్బ తీశారు. దీంతో కనీసం 17 ఓవర్లయినా పూర్తిగా ఆడలేక ఆలౌటైంది.

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: ఇషాన్ (సి) ధనంజయ (బి) మదుషంక 1; గిల్ (బి) హసరంగ 46; త్రిపాఠి (సి) మదుషంక (బి) కరుణరత్నే 35; సూర్యకుమార్ నాటౌట్ 112; హార్దిక్ (సి) ధనంజయ (బి) రజిత 4; హుడా (సి) హసరంగ (బి) మదుషంక 4; అక్షర్ నాటౌట్ 21; ఎక్స్‌ట్రాలు 5; **మొత్తం (20 ఓవర్లలో 5 వికెట్లకు) 228.** వికెట్ల పతనం: 1–3, 2–52, 3–163, 4–174, 5–189. బౌలింగ్: మదుషంక 4–0–55–2, రజిత 4–1–35–1, తీక్షణ 4–0–48–0, కరుణరత్నే 4–0–52–1, హసరంగ 4–0–36–1.

శ్రీలంక ఇన్నింగ్స్: నిసాంక (సి) మావి (బి) అర్ష్‌దీప్ 15; మెండిస్ (సి) ఉమ్రాన్ (బి) అక్షర్ 23; ఫెర్నాండో (సి) అర్ష్‌దీప్ (బి) పాండ్యా 1; ధనంజయ (సి) గిల్ (బి) చహల్ 22; అసలంక (సి) మావి (బి) చహల్ 19; షనక (సి) అక్షర్ (బి) అర్ష్‌దీప్ 23; హసరంగ (సి) హుడా (బి) ఉమ్రాన్ 9; కరుణరత్నే (ఎల్బీ) (బి) పాండ్యా 0; తీక్షణ (బి) ఉమ్రాన్ 2; రజిత నాటౌట్ 9; మదుషంక (బి) అర్ష్‌దీప్ 1; ఎక్స్‌ట్రాలు 13; **మొత్తం (16.4 ఓవర్లలో ఆలౌట్) 137.** వికెట్ల పతనం: 1–44, 2–44, 3–51, 4–84, 5–96, 6–107, 7–123, 8–127, 9–135, 10–137. బౌలింగ్: పాండ్యా 4–0–30–2, అర్ష్‌దీప్ 2.4–0–20–3, శివమ్ మావి 1–0–6–0, అక్షర్ 3–0–19–1, ఉమ్రాన్ 3–0–31–2, చహల్ 3–0–30–2.

చేతన్ శర్మకే మళ్లీ చైర్మన్ పదవి

భారత క్రికెట్ సీనియర్ సెలక్షన్ కమిటీని ప్రకటించిన బీసీసీఐ

18 నవంబర్ 2022...పనితీరు బాగా లేదంటూ చేతన్ శర్మ నాయకత్వంలోని సెలక్షన్ కమిటీని రద్దు చేసి కొత్తగా దరఖాస్తులు కోరిన బీసీసీఐ...

7 జనవరి 2023... సెలక్టర్లలో ఒకడిగా ఎంపిక కావడమే కాదు... కమిటీ చైర్మన్‌గా చేతన్ శర్మ పునర్నియామకం...



ముంబై: భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఐదుగురు సభ్యుల కొత్త సీనియర్ సెలక్షన్ కమిటీని ప్రకటించింది. చేతన్ శర్మ (నార్త్‌జోన్) చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో సలీల్ అంకోలా (వెస్ట్), సుబ్రతో బెనర్జీ (ఈస్ట్), శివ్ సుందర్ దాస్ (సెంట్రల్), ఎస్.శరత్ (సౌత్‌జోన్) సభ్యులుగా ఉంటారు. టి20 ప్రపంచకప్‌లో భారత జట్టు వైఫల్యం అనంతరం బోర్డు రద్దు చేసిన కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించిన చేతన్ శర్మనే మరోసారి చైర్మన్ కావడం విశేషం. అయితే పేరుకు కమిటీ రద్దయినా...ఇదే బృందం న్యూజిలాండ్, బంగ్లాదేశ్ పర్యటనలకు, తాజాగా శ్రీలంకతో జరుగుతున్న సిరీస్‌కు కూడా జట్లను ఎంపిక చేసింది. టీమ్ పేలవ ప్రదర్శనపై జరిగిన సమీక్షా సమావేశంలో కూడా చేతన్ శర్మ పాల్గొన్నాడు.

ఎంపిక జరిగిందిలా...

సెలక్టర్ పదవి కోసం సుమారు 600 దరఖాస్తులు వచ్చినట్లు బీసీసీఐ ప్రకటించింది. అశోక్ మల్హోత్రా, జతిన్ పరాంజపే, సులక్షణా నాయక్ సభ్యులుగా ఉన్న బోర్డు క్రికెట్ అడ్వైజరీ కమిటీ ఇందులో అన్ని అర్హతలు ఉన్న 11 మందిని షార్ట్ లిస్ట్ చేసి జనవరి 1 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించింది. చైర్మన్‌గా గరిష్టంగా ఏడాదికి రూ. 1 కోటి వేతనం కావడంతో... ఇంతకంటే ఎక్కువగా ఆర్జిస్తున్న పలువురు మాజీ అగ్రశ్రేణి క్రికెటర్లు సెలక్టర్ కావడానికి ఇష్టపడటం లేదు.

అనుభవమిదీ...

చేతన్ భారత్ తరఫున 23 టెస్టులు, 65 వన్డేలు ఆడి 128 వికెట్లు పడగొట్టగా, సలీల్ అంకోలా 1 టెస్టు, 20 వన్డేలు ఆడి 15 వికెట్లు తీశాడు. 23 టెస్టులు, 4 వన్డేలు ఆడి 1375 పరుగులు చేసిన శివ్ సుందర్ దాస్ నేపథ్యం ఒడిషానే అయినా కెరీర్ చివర్లో విదర్భకు ఆడటంతో సెంట్రల్‌జోన్‌నుంచి అతని పేరును పరిగణలోకి తీసుకున్నారు. సుబ్రతో బెనర్జీ 1 టెస్టు, 6 వన్డేలు ఆడి 8 వికెట్లు పడగొట్టాడు. ఎస్.శరత్ ఒక్కడే అంతర్జాతీయ క్రికెట్ ఆడలేదు. అయితే దేశవాళీలో 139 మ్యాచ్‌ల ఘనమైన అనుభవంతో పాటు ఇటీవలి వరకు జూనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా పని చేయడం కూడా కలిసొచ్చింది.

టాటా ఓపెన్ విజేత గ్రీక్‌స్పూర్



పుణే: భారత్‌లో నిర్వహించే ఏకైక ఏటీపీ టోర్నీ టాటా ఓపెన్ మహారాష్ట్ర (ఏటీపీ 250) శనివారం ముగిసింది. సింగిల్స్‌లో నెదర్లాండ్స్ ఆటగాడు గ్రీక్‌స్పూర్ విజేతగా నిలిచాడు. ఫైనల్లో గ్రీక్‌స్పూర్ 4–6, 7–5, 6–3 స్కోరుతో బెంజమిన్ బోన్జి (ఫ్రాన్స్)ను ఓడించాడు. 2 గంటల 16 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో తొలి సెట్‌ను కోల్పోయినా...పట్టుదలతో ఆడిన 26 ఏళ్ల గ్రీక్‌స్పూర్ తన కెరీర్‌లో తొలి ఏటీపీ టైటిల్ సొంతం చేసుకోవడం విశేషం. మరో వైపు డబుల్స్‌లో భారత జోడి శ్రీరామ్ బాలాజీ – జీవన్ నెడుంజెళియన్ రన్నరప్‌గా నిలిచింది. ఫైనల్లో సాండర్ గిల్ – జొరాన్ వీగన్ (బెల్జియం) ద్వయం 6–4, 6–4తో శ్రీరామ్–జీవన్‌లపై విజయం సాధించింది.

దక్షిణాఫ్రికా 149/6

సిడ్నీ: ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లో దక్షిణాఫ్రికా పేలవ బ్యాటింగ్ ప్రదర్శన కొనసాగింది. మూడో టెస్టు నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి సఫారీ టీమ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. ఖాయా జోండో (39), తెంబా బవుమా (35) మాత్రమే ఫర్వాలేదనిపించారు. ఇప్పటికీ దక్షిణాఫ్రికా మరో 326 పరుగులు వెనుకబడి ఉంది. అయితే ఆసీస్ ఆధిపత్యం కనిపిస్తున్నా...టెస్టు 'డ్రా'గానే ముగియవచ్చు! చివరి రోజు ఆదివారం గరిష్టంగా వేయగలిగే 98 ఓవర్లలో మిగిలిన 14 దక్షిణాఫ్రికా వికెట్లను తీయడం ఆసీస్‌కు అంత సులువు కాదు. అంతకు ముందు వాన కారణంగా లంచ్ వరకు కూడా ఒక్క బంతీ పడలేదు. దాంతో ఓవర్‌నైట్ స్కోరు 475/4 వద్దనే తొలి ఇన్నింగ్స్‌ను ఆసీస్ డిక్లేర్ చేసింది. ఫలితంగా 195 పరుగులతో ఉస్మాన్ ఖాజా నాటౌట్‌గా నిలిచాడు. ఫ్రాంక్‌వారెల్ (197 నాటౌట్), సచిన్ (194 నాటౌట్) తర్వాత కెప్టెన్ ఇన్నింగ్స్ డిక్లేరేషన్‌తో 190ల్లో ఆగిపోయిన మూడో ఆటగాడిగా ఖాజా నిలిచాడు.

సినిమా


● పొన్నియిన్ సెల్వన్


● ఆర్ఆర్ఆర్

ఏషియన్ ఫిల్మ్ అవార్డుల్లో రెండు భారతీయ చిత్రాలు

● పొన్నియిన్ సెల్వన్‌కు ఆరు ● ఆర్ఆర్ఆర్‌కు రెండు

పదహారవ ఏషియన్ ఫిల్మ్ అవార్డ్స్‌కు సంబంధించిన నామినేషన్స్ శనివారం వెల్లడయ్యాయి. ఈ అవార్డుల్లో రెండు భారతీయ చిత్రాలు 'పొన్నియిన్ సెల్వన్ 1', 'ఆర్ఆర్ఆర్'కి నామినేషన్స్ దక్కాయి. మణిరత్నం దర్శకత్వం వహించిన 'పొన్నియిన్ సెల్వన్ 1' ఆరు విభాగాల్లో (బెస్ట్ ఫిల్మ్, బెస్ట్ ఒరిజినల్ మ్యూజిక్, బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్, బెస్ట్ ఎడిటింగ్, బెస్ట్ సినిమాటోగ్రఫీ, బెస్ట్ కాస్ట్యూమ్ డిజైన్) నామినేషన్స్ దక్కించుకుంది. విక్రమ్, 'జయం' రవి, కార్తీ, ఐశ్వర్యా రాయ్, త్రిష తదితరులు ముఖ్య తారలుగా ఈ సినిమా రెండు భాగాలుగా రూపొందింది. తొలి భాగం గత ఏడాది సెప్టెంబరు 30న విడుదలై, దాదాపు 500 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసి బాక్సాఫీస్ రికార్డును సృష్టించింది. కాగా రెండో భాగం 'పొన్నియిన్ సెల్వన్ 2' ఈ ఏడాది ఏప్రిల్ 28న రిలీజ్ కానుంది. ఇక గత ఏడాది సంచలన విజయం సాధించిన 'ఆర్ఆర్ఆర్' సినిమా రెండు విభాగాల్లో (బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్, బెస్ట్ సౌండ్) నామినేషన్ దక్కించుకుంది. ఎన్టీఆర్, రామ్‌చరణ్ హీరోలుగా రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా 2022 మార్చి 25న విడుదలై బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు రూ. 1300 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసిందీ చిత్రం. ఇక ఈ 16వ ఏషియన్ ఫిల్మ్ అవార్డ్స్‌లో నామినేషన్ దక్కించుకున్నవారు అవార్డులూ అందుకుంటారా? అనేది మార్చి 12న తెలుస్తుంది. ఎందుకంటే ఆ రోజు హాంకాంగ్‌లో ఈ అవార్డుల వేడుక జరగనుంది.

బాఫ్టా లాంగ్ లిస్ట్‌లో ఆర్ఆర్ఆర్

95వ ఆస్కార్ అవార్డుల షార్ట్ లిస్ట్ (నాటు నాటు పాట), గోల్డెన్ గ్లోబ్ నామినేషన్స్.. ఇలా ఇప్పటికే పలు అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటిన 'ఆర్ఆర్ఆర్' చిత్రం మరో ఘనతను సాధించింది. 2023 బాఫ్టా (బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్) లాంగ్ లిస్ట్‌లో చోటు దక్కించుకుంది. నాన్ ఇంగ్లిష్ విభాగంలో 'ఆర్ఆర్ఆర్'కు చోటు దక్కింది. ఇదే విభాగంలో సౌత్ కొరియన్ ఫిల్మ్ 'డెషిసన్ టు లీవ్' ఉంది. ఇక ఈ బాఫ్టా లాంగ్ లిస్ట్ డాక్యుమెంటరీ జాబితాలో ఇండియాకు చెందిన 'ఆల్ దట్ బ్రీత్స్' కూడా ఉంది. ఈ ఏడాది జనవరి 19న బాఫ్టా నామినేషన్స్ రానున్నాయి. ఫిబ్రవరి 19న అవార్డుల ప్రదానం జరుగుతుంది. మరి... లాంగ్ లిస్ట్‌లో ఉన్న చిత్రాలు నామినేషన్ దక్కించుకుని, అవార్డూ దక్కించుకుంటాయా అనేది చూడాలి.

సౌత్ కొరియన్ మూవీకి 10 నామినేషన్లు

16వ ఏషియన్ ఫిల్మ్ అవార్డ్స్‌లో సౌత్ కొరియన్ థ్రిల్లర్ 'డెషిసన్ టు లీవ్' చిత్రం 10 విభాగాల్లో (బెస్ట్ ఫిల్మ్, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ యాక్టర్, బెస్ట్ యాక్ట్రస్, బెస్ట్ సినిమాటోగ్రఫీ, బెస్ట్ ఎడిటింగ్, బెస్ట్ ఒరిజినల్ మ్యూజిక్, బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్, బెస్ట్ సౌండ్) నామినేషన్స్ దక్కించుకుంది. ఇదే సినిమా 95వ ఆస్కార్ అవార్డుల్లో ఇంటర్‌నేషనల్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో షార్ట్ లిస్ట్ కావడం మరో విశేషం. అంతే కాదు.. ఈ ఏడాది కేన్స్ చిత్రోత్సవాల్లో బెస్ట్ డైరెక్టర్ అవార్డును ఈ చిత్రదర్శకుడు పార్క్ చాన్ వూక్ అందుకున్నారు.

అయ్యో ఏంటో ...


సంతోష్ శోభన్, ప్రియా భవానీ శంకర్ జంటగా అనిల్ కుమార్ ఆళ్ల దర్శకత్వం వహించిన చిత్రం 'కళ్యాణం కమనీయం'. యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న విడుదలవుతోంది. శ్రవణ్ భరద్వాజ్ సంగీతం అందించిన ఈ చిత్రంలోని 'అయ్యో ఏంటో నాకు' అనే లిరికల్ పాటను శనివారం విడుదల చేశారు. ఈ పాటకు కృష్ణకాంత్ సాహిత్యం అందించగా, స్వీకర్ అగస్తి పాడారు. ''పెళ్లి నేపథ్యంలో సాగే ఆహ్లాదకర కథతో నూతన దర్శకుడు అనిల్ కుమార్ ఈ చిత్రం రూపొందించారు. సంక్రాంతి పండగకి వస్తున్న మా చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుంది'' అని చిత్రయూనిట్ పేర్కొంది.


● సంతోష్

"చిరంజీవిగారి జడ్జిమెంట్ పక్కాగా ఉంటుంది. 153 సినిమాలు చేసిన అనుభవం ఆయనది. అలాంటి చిరంజీవిగారు నేను చేసిన 'వాల్తేరు వీరయ్య' ఫైనల్ కాపీ చూస్తున్నారన్నప్పుడు రెండు రాత్రులు నిద్రపట్టలేదు. సినిమా చూశాక చిరంజీవిగారు నన్ను హత్తుకుని 'బ్లాక్ బస్టర్ కొడుతున్నాం బాబీ' అన్నారు.. ఆ మాటతో గర్వంగా ఫీలయ్యాను" అని డైరెక్టర్ బాబీ కొల్లి (కేఎస్ రవీంద్ర) అన్నారు. చిరంజీవి, శ్రుతీహాసన్ జంటగా రవితేజ కీలక పాత్రలో నటించిన చిత్రం 'వాల్తేరు వీరయ్య'. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 13న రిలీజ్ కానున్న సందర్భంగా బాబీ చెప్పిన విశేషాలు.

ఆ ఇద్దరిలా నేనూ సపోర్ట్ లేకుండా వచ్చా!

– దర్శకుడు బాబీ



● చిరంజీవిగారికి ఒక ఫ్యాన్ బాయ్‌గా 2003లో నా ప్రయాణం మొదలైంది. ఆయన సినిమాలో ఏదో ఒక విభాగంలో పని చేయాలనే కల ఉండేది. అలాంటిది మెగాస్టార్‌ని నేను డైరెక్ట్ చేసిన 'వాల్తేరు వీరయ్య' విడుదలవుతుండటం నా జీవితంలో స్పెషల్ మూమెంట్. ప్రెస్‌మీట్‌లో చిరంజీవిగారు నన్ను కౌగలించుకొని ముద్దు పెట్టుకున్న ఫోటోని ఫ్రేమ్ కట్టించుకుని ఇంట్లో, ఆఫీసులో పెట్టుకున్నా. ● 'వాల్తేరు వీరయ్య' కథని లాక్‌డౌన్‌కి ముందు చిరంజీవిగారికి చెప్పాను. అయితే లాక్‌డౌన్‌లో ప్రేక్షకులు ఓటీటీకి, డిఫరెంట్ కంటెంట్‌కి అలవాటు పడ్డారు. ఈ క్రమంలో అందర్నీ అలరించే కథ చెప్పాలని దృష్టి పెట్టాం.. ఆ ఆలోచనల నుంచి రవితేజగారి పాత్ర పుట్టింది. ఇద్దరి పాత్రలని సమానంగా డిజైన్ చేశాను. బీ, సీ సెంటర్ ఆడియన్స్‌తో పాటు మల్టీప్లెక్స్ ప్రేక్షకులని కూడా అలరించే అన్ని వాణిజ్య అంశాలు ఈ సినిమాలో ఉన్నాయి. ● చిరంజీవిగారు హిట్‌కి పొంగిపోరు.. ఫ్లాప్‌కి నిరుత్సాహపడరు. రవితేజగారూ అంతే. ఏ సినిమాకైనా ఇద్దరూ ప్రాణం పెట్టి చేస్తారు. ఎలాంటి నేపథ్యం లేకుండా స్వయంకృషితో ఎదిగిన చిరంజీవి, రవితేజగార్లలా నేను కూడా ఏ సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చాను. వాళ్లిద్దరితో సినిమా చేయడం నా అదృష్టం. ● సంక్రాంతికి పోటీ ఉంటుంది.. వేరే నిర్మాతలు అయితే ఒత్తిడి ఉండొచ్చేమో? అయితే నవీన్, రవిగార్లు కావడంతో ఒత్తిడి లేదు. 'వాల్తేరు వీరయ్య, వీరసింహారెడ్డి' చిత్రాలకు నిర్మాతలు ఒక్కరే కాబట్టి రెండు సినిమాలూ బాగుండాలని పాజిటివ్‌గా ఎదురు చూస్తున్నాం. గోపీచంద్ డైరెక్టర్‌గా, నేను రచయితగా ఇద్దరం చాలా కాలం ప్రయాణం చేశాం. మేమిద్దరం ఒకే బ్యానర్‌లో రెండు చిత్రాలతో సంక్రాంతికి రావడం హ్యాపీగా ఉంది. ఒకరికొకరం ఆల్ ది బెస్ట్ చెప్పుకున్నాం. ● చిరంజీవిగారిని అభిమానించే ఫ్యాన్స్ రవితేజగారిని కూడా అభిమానిస్తారు. చిరంజీవిగారి స్ఫూర్తితో ఈ స్థాయికి ఎదిగానని రవితేజగారు ఎన్నో సార్లు చెప్పారు. సైడ్ క్యారెక్టర్స్ చేసుకునే రవితేజగారు స్టార్ హీరోగా ఎదగడం చిరంజీవిగారికి కూడా ఆనందమే. ఇద్దరికీ హిందీలో మంచి మార్కెట్ ఉంది కాబట్టే ఈ చిత్రాన్ని బాలీవుడ్‌లోనూ రిలీజ్ చేస్తున్నాం.

త్రిష కాదు.. కాజల్?

అజిత్ అరవైరెండో సినిమాలో కథానాయిక ఎవరు? కొన్ని రోజులుగా చెన్నై కోడంబాక్కమ్‌లో జరుగుతున్న చర్చ ఇది. ముందుగా నయనతార పేరు వినిపించింది. ఆ తర్వాత త్రిష పేరు తెరపైకి వచ్చింది. ఇప్పుడు కాజల్ అగర్వాల్ పేరు ప్రచారంలోకి వచ్చింది. అజిత్ 62వ చిత్రానికి విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించనున్నారు. ఇందులో అజిత్ సరసన హీరోయిన్, విఘ్నేష్ భార్య నయనతార నటిస్తారనే ప్రచారం జరిగింది. కారణాలు బయటకు రాలేదు కానీ నయనతార నటించడంలేదట. ఆ తర్వాత త్రిషను సంప్రదించాలనుకున్నారని సమాచారం. అయితే త్రిష కూడా కాదట. కాజల్ అగర్వాల్‌ని ఫైనలైజ్ చేసే ఆలోచనలో యూనిట్ ఉందని సమాచారం. తల్లయ్యాక కాజల్ కొంత బ్రేక్ తీసుకుని, ఇప్పుడు మళ్లీ షూటింగ్స్ చేయడానికి రెడీ అయ్యారు. ప్రస్తుతం కమల్‌హాసన్‌తో ఆమె 'ఇండియన్ 2' చేస్తున్నారు. ఇక గతంలో అజిత్ సరసన కాజల్ 'వివేకం' (2017)లో నటించారు. సో.. మరోసారి ఈ జోడీ కుదురుతుందా? కొన్ని రోజుల్లో తెలిసిపోతుంది.





కొత్తవారిని ప్రోత్సహించాలి

– మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

''తెలుగు సినిమా పరిశ్రమకు కొత్త తరం అవసరం చాలా ఉంది. కొత్తవారు చేస్తున్న ఈ 'అష్టదిగ్బంధనం' సినిమా ఘనవిజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఎందుకంటే కొత్తవారు చేస్తున్న ప్రయత్నాన్ని ప్రోత్సహించినప్పుడే మరిన్ని కొత్త సినిమాలు వస్తాయి'' అని తెలంగాణ సినిమాటోగ్రఫీ మినిస్టర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సూర్య భరత్ చంద్ర, ఇషికా ముఖ్య తారలుగా బాబా పీఆర్ దర్శకత్వంలో మనోజ్ కుమార్ అగర్వాల్ నిర్మిస్తున్న చిత్రం 'అష్టదిగ్బంధనం'. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విడుదల చేశారు. మనోజ్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ – ''ఈ చిత్రం ద్వారా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచనున్నాం. ఒక వినూత్న కథాంశంతో బాబా పీఆర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే 80 శాతం షూటింగ్ పూర్తయింది'' అన్నారు. ''హైదరాబాద్ నేపథ్యంలో సాగే హై వోల్టేజ్ యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ ఇది'' అని బాబా పీఆర్ అన్నారు. ''నటనకు అవకాశం ఉన్న పాత్ర చేస్తున్నాను'' అన్నారు సూర్య భరత్ చంద్ర. ''తెలుగులో నాకు ఇది మూడో సినిమా'' అన్నారు ఇషికా.

సంగీత దర్శకుడు చాంద్ బాషా మృతి



నృత్యదర్శకురాలు సుచిత్ర తండ్రి, గేయ రచయిత చంద్రబోస్ మామ, సంగీత దర్శకుడు చాంద్ బాషా (92) మృతి చెందారు. హైదరాబాద్ మణికొండలోని ఆయన స్వగృహంలో శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. చాంద్ బాషా దక్షిణాదిలో పలు సినిమాలకు సంగీత దర్శకునిగా చేశారు. తెలుగులో 'ఖడ్గ తిక్కన, బంగారు సంకెళ్లు, స్నేహమేరా జీవితం, మానవుడే దేవుడు', కన్నడంలో 'అమర భారతి, చేడిన కిడికి' వంటి పలు చిత్రాలకు స్వరాలందించారాయన. చాంద్ బాషాకి ముగ్గురు అమ్మాయిలు, ఒక కొడుకు ఉన్నారు. వారిలో సుచిత్ర కొరియోగ్రాఫర్‌గా, డైరెక్టర్‌గా (2004లో 'పల్లకిలో పెళ్లికూతురు' సినిమా తెరకెక్కించారు) సుపరిచితమే. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో శనివారం ఉదయం చాంద్ బాషా అంత్యక్రియలు జరిగాయి. కాగా ఆయన మృతిపట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు.